17-8Pg1exHMNWJQE.qxdo/p:17-8Pg1exHMNWJQE.qxd 1/1/02 7:05 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ


తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
శ్రీకాకుళ
epaper.vaartha.com WWW.VAARTHA.COM
: fb.com/vaartha Digital
Published from Srikakulam ,Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem
17-8-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 197 పేజీలు: 16 వెల: 8.00

పద్మశ్రీ అవార్డు గ్రహీత పతకాలు చోరీ

భారత్‌పై సుంకాలపట్ల మెత్తబడిన ట్రంప్ 5లో

# సంక్షేమానికి రాబడులే కీలకం

## సొంత ఆదాయ వనరుల పెంపుపై దృష్టి పెట్టాలి
## 2026 ఫిబ్రవరికి స్వామిత్వ సర్వే ద్వారా గ్రామకంఠాల గుర్తింపు పూర్తి
## ఆదాయంలో లీకేజీలను అరికట్టేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం: సీఎం చంద్రబాబు



**విజయవాడ ఆగస్టు 16,ప్రభాతవార్తప్రతినిధి:** ఆదాయార్జనపై ఏపీ సీఎం చంద్రబాబు మార్గకదర్శకాలకు అనుగుణంగా అధికార అధికార యంత్రాంగం పూర్తి దృష్టిని కేంద్రీకరించింది. సంక్షేమాభివృద్ధి కార్యక్రమాల అమలుకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఏపీ సీఎం చంద్రబాబు ఆదేశించిన నేపథ్యంలో ఆ దిశలో అధికార యంత్రాంగ సన్నద్ధమవుతుంది,కీలకంగా ఏపీ ప్రభుత్వం "స్త్రీశక్తి" మహిళల ఉచిత బస్సు ప్రయాణాన్ని అందుబాటులోకి తీసుకుని వచ్చింది.ఈపథకంపై ప్రభుత్వానికి రూ.రెండు వేల కోట్లపైగా ఆర్ధిక భారం పడుతుంది.దీంతో పాటు సంక్షే పథకాలన్ని ఎటు వంటి అడ్డంకులు లేకుండా అభివృద్ధి చెందాలంటే ఆదాయం వృద్ధి కావాలన్నది సీఎం చంద్రబాబు ఉద్దేశం,తదనుగుణంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు.గత ఏడాదితో పోలిస్తే ప్రస్తుత ఆర్ధిక సంవత్సరంలో రాష్ట్ర ఆదా యంలో 8 శాతం వృద్ధి నమోదు కానుందనే అంచనాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ సందర్భంగా పరిశీలించారు. ఆదాయార్జనలో మరింత శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు. కేంద్ర నిధులు, టాక్స్ డెవల్యూ షన్‌పై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఏపీ టాక్స్ ఇన్ఫర్మేషన్ సిస్టం ద్వారా పన్ను వసూళ్లను పర్యవేక్షించాలన్నారు. సేవల రంగం ద్వారా ఎక్కువ పన్ను ఆదాయం వచ్చే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. సొంత ఆదాయ వనరులు పెంచుకునేందుకు అన్ని మార్గాలపైన దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. రాష్ట్రంలో చేపట్టే కాంట్రాక్టు పనులకు వినియోగించే వాహనాల పెట్రోలు, డీజిల్ ఉత్పత్తులను రాష్ట్రంలోనే కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. కొన్ని కాంట్రాక్టు సంస్థలు పొరుగు రాష్ట్రాల్లో పెట్రోలియం ఉత్పత్తులు కొనుగోలు చేయటంవల్ల రాష్ట్ర ఆదాయం కోల్పోతున్నామని, దీనిని అధిగమించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. కూటమి ప్రభుత్వానికి ఎక్సైజ్ ఆదాయం కంటే ప్రజారోగ్యమే ముఖ్యమని సీఎం స్పష్టం చేశారు. మరోవైపు, ఆర్ధిక లావాదేవీలకు అనుగుణంగానే భూ రిజిస్ట్రేషన్ విలువలు ఉండాలని నిర్దేశించారు. క్రయ విక్రయాలును శాస్త్రీయంగా విశ్లేషించాలన్నారు.భూమి విలువలు పెంచుకుంటూ పోవటం సరికాదని అన్నారు. మార్కెట్ విలువలు, ప్రాపర్టీ డేటా కోసం డేటా అనలటిక్స్ వినియోగించాలని అన్నారు. పన్ను ఎగవేతలను గుర్తిం చడానికి, ప్రభుత్వ ఆదాయంలో లీకేజీలను అరికట్టేందుకు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌ను వినియోగించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ఆదాయాన్ని పెంచేందుకు సమగ్ర ప్రణాళికలు చేయడంతో పాటు సాంకేతిక వినియోగంపై దృష్టి సారించాలని సూచించారు. భూమి వివరాలను జీఐఎస్ ద్వారా ల్యాండ్ మ్యాపింగ్ చేయాలని, ఈరిజిస్ట్రేషన్లు, బౌండరీలను జీఐఎస్ సహాయంతో మ్యాప్ చేయాలని సూచించారు. వాహనాల పన్ను చెల్లింపులు సక్రమంగా జరిగేలా ఆర్టీజీఎస్, సీసీ కెమెరాలను ఉపయోగించాలని సీఎం స్పష్టంచేశారు. ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించేందుకు ప్రస్తుతం ఇస్తున్న రాయితీని కొనసాగించాలని >>2




# కాల్పుల విరమణ అవకాశాలు తక్కువే

## నేరుగా ఒప్పందంచేసుకోడమే మేలు
## అసంపూర్తిగా ముగిసిన అలాస్కా చర్చలు
## తదుపరి ట్రంప్, పుతిన్ భేటీ మాస్కోలో..

**అలాస్కా, ఆగస్టు 16:** ఉక్రెయిన్ యుద్ధం నివారించేందుకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్‌తో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ నిర్వహించిన ముఖాముఖీ భేటీ ఎలాంటి ఫలితం లేకుండానే ముగిసింది. అలాస్కాలో జరిగిన ఈచర్చలు నాలుగు గంటలపాటు సాగినా ఎలాంటి ఫలితాలు ఒనగూరలేదు.ఈ చర్చలపై ట్రంప్ తన సొంత ట్రూత్ సోషల్‌మీడియాలో చేసిన వ్యాఖ్యలు కూడా సంచలనంగా మారాయి. ఉక్రెయిన్, రష్యాలునేరుగా శాంతి ఒప్పందం చేసుకోవడమే ఈ యుద్ధాన్ని ముగించేందుకు మేలైన మార్గమని అన్నారు. అయితే కాల్పుల విరమణకు నిలబడే అవకాశాలు కూడా చాలా తక్కువేనన్నారు. ఐరోపాదేశాలనేతలు, జెలెన్‌స్కీతో కూడా మాట్లాడానని దీన్నిబట్టి చూస్తే పుతిన్, జెలెన్‌స్కీలు నేరుగా ఒప్పందం చేసుకోవడమే మేలని తన పోస్టులో వివరించారు. ఇదిలా ఉంటే అలాస్కాలో భేటీ అనంతరం ఇరువురునేతలు >>2

## యుపిక్స్ మోసం కేసులో
# ముగ్గురు నిందితుల అరెస్ట్
## మీడియా సమావేశంలో వెల్లడించిన విజయవాడ సిపి రాజశేఖర్‌బాబు

**విజయవాడ,ఆగస్టు 16,ప్రభాతవార్త ప్రతినిధి:** యుపిక్స్ మోసం కేసులో ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఇదే సందర్భంలో సినిమాలకు యానిమేషన్ పేరుతో జరిగిన భారీ మోసంలో యూపిక్స్ గ్రూప్స్‌లో పెట్టుబడులు పెట్టిన వారి సంఖ్య 344 మందిగా విజయవాడ పోలీసులు లెక్క తేల్చారు. 183 మందికి ఆర్థికంగా నష్టం వాటిల్లితే, 136 మంది అయాచిత ఆర్థిక ప్రయోజనం పొందినట్లు గుర్తించారు. మరో 25 మందికి కనీస లబ్ధి కూడా చేకూరలేదని కనుగొన్నారు. మొత్తంగా 592.72 కోట్ల రూపాయల వరకు యూపిక్స్‌లో పెట్టుబడులు పెట్టారని, రూ. 201.55 కోట్లవరకు నష్టపోయినట్లు పూర్తి సాంకేతికంగా నిర్వహించిన దర్యాప్తులో బయటపెట్టారు. ఈ కేసులో మొత్తం నలుగురు కీలక నిందితులుగా విజయవాడ నగర పోలీసుకమిషనర్ ఎస్.వి. రాజశేఖర్‌బాబు పేర్కొన్నారు.విజయవాడ సత్యనారాయణ పురం పోలీసు స్టేషన్ పరిధిలోని ఆదిశేషయ్య వీధిలో యూపిక్స్ >>2

# చెరువులో పడి ఎద్దులతో సహా రైతు మృతి
## ఆలమూరులో విషాదఛాయలు

**రుద్రవరం, ఆగస్టు 16, ప్రభాతవార్త :**నంద్యాల జిల్లా రుద్రవరం మండలంలోని ఆలమూరు గ్రామ సమీపంలోని శీలబోయిన చెరువులో శనివారం ప్రమాదవశాత్తూ పడి రెండు ఎద్దులు, రైతు గోవిందిన్నె హుసేన్‌బాష(42) మృతిచెందినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తుల వివరాలమేరకు హుసేన్‌బాష గ్రామసమీపంలో ఉన్న పంట పొలాల్లో వ్యవసాయ పనులు ముగించుకుని ఇంటికి తిరిగి వస్తున్న సమయంలో దారి పక్కనే ఉన్న శీలబోయిన చెరువులో ఎద్దులను శుభ్రం చేసేందుకు బండితో సహా చెరువులోకి వెళ్లి ఎద్దులను శుభ్రం చేస్తుండగా నీటిలో శబ్దం రావడంతో ఎద్దులు ఒక్కసారిగా బెదిరి చెరువులోపల ఉన్న పెద్ద గుంతలోకి బండితో సహా >>2

# జైలు నుంచి నేరస్థుడు పరార్


మహ్మాద్ రఫీ(ఫైల్)

**ప్రొద్దుటూరు క్రైం, ఆగస్టు 16, ప్రభాతవార్త:** ప్రొద్దుటూరు సబ్ జైలు నుంచి శనివారం ఓ చోరీ కేసులో నిందితుడైన కరుడు గట్టిన నేరస్థుడు మహ్మాద్ రఫీ (27) ఉదయం 6 గంటలకు జైలు నుంచి పరారయ్యాడు. జైలు గోడ ఎక్కి ట్రాఫిక్ పీఎస్ సమీపంలో గల కరెంటు తీగలు తొలగించి పరారయ్యాడు. దీంతో జైలు సిబ్బంది నేరస్థుడి కోసం వేట ప్రారంభించారు. డీఐజీ రవికిరణ్ అతనిపై విచారణకు ఆదేశించారు. దువ్వూరు మండలం జిల్లెల్ల పంచాయతీ పెద్ద బాకరాపేటకు చెందిన దూదేకుల తిమ్మారెడ్డి మహ్మాద్‌రఫీ రాష్ట్ర వ్యాప్తంగా 40 పోలీసు స్టేషన్లలో >>2

# 'శ్రీవాణి' కోసం గందరగోళం
## పెరిగిన రద్దీతో అర్ధరాత్రి దర్శన టిక్కెట్లు
## బారులుతీరి నిరసన తెలిపిన భక్తులు



**తిరుమల, ఆగస్టు 16ప్రభాతవార్తప్రతినిధి:** వరుససెలవులు, వారాంతం రద్దీతో జనసంద్రంగా మారిన తిరుమలకొండపై >>2

# ధర్మవరంలో ఉగ్రకలకలం

## నిషేధిత ఉగ్రవాద సంస్థలతో నూర్ మహమ్మద్‌కు లింకులు, విచారణ తరువాత పూర్తి వివరాలు వెల్లడిస్తాం: ఇన్‌చార్జి డిఎస్పీ నరసింగప్ప


కొత్వాల్ నూర్ మహమ్మద్(ఫైల్), ఓటరు కార్డు

**ధర్మవరం,ఆగస్టు16 ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించుకుని దేశభక్తి భావంతో నిండి ఉన్న నేపథ్యంలో శనివారం ఉగ్రవాద కదలికలతో ఒక్కసారిగా ఉలికిపాటుకు గురైంది. శ్రీసత్యసాయి జిల్లాలో ఉగ్రవాద కదలికలు బయటపడడంతో స్థానిక ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. చెప్పాలంటే ధర్మవరంలో ఉగ్రవాద మూలాలు వెలువడడం శ్రీ సత్యసాయి జిల్లాలోనే తీవ్రకలకలం రేపింది. నిషేధిత ఉగ్రవాద సంస్థలతో స్థానికంగా ఉన్న ఓ వ్యక్తికి సంబంధాలు కొనసాగిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. అందుకు సంబంధించి పక్కాసమాచారంతో ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. దాదాపు ఐదు నిషేధిత ఉగ్రవాద సంస్థలతో ముస్లీం యువకుడు వాట్సాప్ గ్రూపులలో ఉంటూ ముస్లీం యువతను ఉగ్రవాదం వైపు ప్రేరేపించేలా పనిచేస్తున్నట్టు పోలీసులకు సమాచారం అందింది. దీంతో ఆ వ్యక్తిని నాలుగు రోజుల క్రితం ఐబీ, ఎన్ఐఏ పోలీసులు అదుపులోకి తీసుకుని లోతుగా విచారణ చేస్తున్నారు. ఏఏ ఉగ్రవాద సంస్థలతో సంబంధాలున్నాయో తెలుసుకోవడంతో పాటు,స్థానికంగా యువతను ఆ ఉచ్చులోకి లాగే ప్రయత్నాలు జరిగాయా అన్న కోణంలో పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. ఇందుకు సంబంధించి వివరాలను ధర్మవరం ఇన్చార్జ్ డీఎస్పీ నరసింగప్ప పలు వివరాలను శనివారం వెల్లడించారు. ధర్మవరం పట్టణంలోని లోనికోటకు చెందిన కొత్వాల్ నూర్ మహమ్మద్(45) నివాసముంటున్నారు.నూర్ మహమ్మద్ స్థానిక మార్కెట్ వీధిలోని ఓ ముస్లిం బిరియాని సెంటర్లో వంట మనిషిగా పనిచేస్తున్నాడు. అయితే నూర్ మహమ్మద్ వ్యవహారశైలితో పాటు నిషేధిత ఉగ్రవాద సంస్థలతో సంబంధాల గురించి కొద్ది రోజులకు సమాచారం అందింది. దీంతో రహస్యంగా పోలీసులు అతని >>2

# నాలుగు రోజులు భారీ వర్షాలు

**విజయవాడ,ఆగస్టు16,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో అల్పపీడనం ప్రభావంతో రాబోయే నాలుగు రోజుల్లో కోస్తా జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. శనివారం శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తోంది. సముద్రం అలజడిగా మారిన నేపథ్యంలో మత్స్యకారులను మంగళవారం వరకు వేటకు వెళ్లరాదని అధికారులు హెచ్చరించారు. విశాఖపట్నం, కాకినాడ, మచిలీపట్నం, గంగవరం, కళింగపట్నం ఓడరేవులకు మూడో నంబరు హెచ్చరికలు కొనసాగిస్తున్నారు. విశాఖపట్నం, కర్నూలు, విజయనగరం, పార్వతీపురం మన్యం, అనకాపల్లి జిల్లాల్లో ఓ మోస్తరు నుంచి ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అధికారులు ఇప్పటికే హెచ్చరించారు. సాయంత్రం 6 గంటల వరకు విశాఖ జిల్లాలోని పెందుర్తిలో అత్యధికంగా 8.6 సెం.మీ. వర్షం కురిసింది. మరోవైపు వాయవ్య బంగాళాఖాతంలో సోమవారం తర్వాత మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని కొన్ని నమూనాలు సూచిస్తున్నాయి. ఈ నెలాఖరు వరకు రుతుపవనాలు చురుగ్గా కదులుతాయని వాతావరణశాఖ అంచనా వేస్తోంది. వీటి ప్రభావం కారణంగా >>2

# విద్యుత్తు శాఖలో ఖాళీల భర్తీకి ఆమోదం

**విజయవాడ,ఆగస్టు16,ప్రభాతవార్తప్రతినిధి:** విద్యుత్ శాఖలో ఖాళీల భర్తీకి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తోంది. దశాబ్ద కాలం తర్వాత విద్యుత్ సంస్థల్లో ఉద్యోగాల నియామకాలు చేపట్టేందుకు ఏపీ ప్రభుత్వం ఆమోదం తెలిపింది.వివిధ కేడర్లలో ఖాళీగా ఉన్న 9,849 పోస్టుల్లో దిశలో ప్రభుత్వం ఆలోచన చేస్తుంది.వీలైనంత త్వరగా ఖాళీలున్న పోస్టుల్లో కనీసం 75శాతం భర్తీ చేయాలన్నది ప్రభుత్వ భావిస్తుంది.టెక్నికల్ కేడర్‌లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ , అసిస్టెంట్ ఇంజినీర్లు సివిల్, ఎలక్ట్రికల్, టెలికాం, ఐటీ, జూనియర్ ఇంజినీర్లు, నాన్ టెక్నికల్ కేడర్‌లో జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్, జూనియర్ అసిస్టెంట్లు, ఆపరేషన్, నిర్వహణ (ఓ అండ్ ఎం) కేటగిరీలో జూనియర్ లైన్‌మెన్, ఎనర్జీ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయనున్నారు. ఖాళీల్లో 75 పోస్టులు భర్తీ చేయాలని అధికారులు భావి స్తున్నారు. పదోన్నతులు, పదవీ విరమణ లతో చాలా పోస్టులు ఖాళీ అయ్యాయి. వివిధ కేడర్లలో 40శాతం పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ సమస్యను ఉద్యోగసంఘాలు యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లాయి. కూటమి ప్రభుత్వం మళ్లీ నియామకాలకు అనుమతించింది. డిస్కంలు, జెన్‌కో, ట్రాన్స్‌కో సంస్థల >>2



17-8pg2exHMNWJQE.qxd:17-8pg2exHMNWJQE.qxd 1/1/02 6:56 AM Page 1




శనివారం నాగార్జున సాగర్ నుంచి క్రస్ట్ గేట్ల ద్వారా విడుదలవుతున్న నీరు

# ముగ్గురు నిందితుల అరెస్ట్

>> కంపెనీని ప్రారంభించి, ఎక్కువ లాభాలు ఇస్తామని చెప్పి పెట్టుబడులు ఆకర్షించారు. కంపెనీ డైరెక్టరు, ప్రధాన సూత్రధారి నిడుమోలు వెంకట సత్యలక్ష్మీకిరణ్‌తోపాటు గుంటూరుకు చెందిన తండ్రీకుమారులు మిట్టపల్లి రాజేంద్రబాబు, మిట్టపల్లి రాజీవ్‌కృష్ణను అరెస్టు చేశామన్నారు. బైపాస్ సర్జరీ కావడంతో మరో నిందితుడి నుంచి వివరాలు సేకరించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు విజయవాడ సీపీ రాజశేఖర్‌బాబు మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ ఏడాది ఏప్రిల్ 14వ తేదీన నరసరావుపేటకు చెందిన త్రిపురమల్లు శ్రీనివాసరావు, కలవకొల్లు దిలీప్ కుమార్ సత్యనారాయణపురం పోలీసు స్టేషన్‌లో తాము మోసపోయినట్టు ఫిర్యాదు చేశారు. హాలీవుడ్ సినిమాలకు యానిమేషన్ వర్క్ జరుగుతున్నాయని, తమది అంతర్జాతీయ కంపెనీ అంటూ పెట్టుబడులు ఆకర్షించారు. తమ కంపెనీలో పెట్టుబడులు పెట్టిన వారికి రెట్టింపు లాభాలు వస్తాయంటూ ఆశ చూపించారు. నరసరావుపేటకు చెందిన ఇద్దరు బాధితులు తమతో 20 కోట్ల రూపాయలు వరకు పెట్టుబడి పెట్టించి మోసం చేశారంటూ సత్యనారాయణపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై విజయవాడ సీపీ రాజశేఖర్‌బాబు సమగ్ర దర్యాప్తును ఆదేశించారు.డీసీపీ కె.తిరుమలేశ్వర రెడ్డి, నార్త్ ఏసీపీ స్రవంతి రాయ్ ఆధ్వర్యంలో నలుగురు ఇన్స్పెక్టర్లు, ఇతర సిబ్బందితో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. ఆధునిక సాంకేతిక ఆధారాలను సేకరించిన కేసు దర్యాప్తు చేపట్టారు. ముగ్గురు నిందితులను అరెస్టు చేసిన పోలీసులు, మొత్తం యూపిక్స్‌లో ఎందరు పెట్టుబడులు పెట్టారనేది వెలుగులోకి తీసుకొచ్చారు. ఈ కేసులో అరెస్టు చేసిన ముగ్గురి నుంచి సుమారు 90 లక్షల రూపాయల విలువైన 354 గ్రాముల బంగారు ఆభరణాలు, 21 కేజీల వెండి ఆభరణాలు, ఒక కారు, ఒక ద్విచక్ర వాహనం, కంప్యూటర్లను స్వాధీనం చేసుకున్నారు. వారి బ్యాంక్ ఖాతాలను నిలిపివేయించారు. వీటితోపాటు మరో 23 కోట్ల రూపాయల విలువైన ఆస్తుల అటాచ్‌మెంట్‌కు ప్రభుత్వానికి లేఖ రాస్తున్నట్లు సీపీ తెలిపారు.నిందితులను రిమాండ్‌కు తరలించామన్నారు. 2014లో నిడుమోలు వెంకట సత్యలక్ష్మీ కిరణ్ విజయవాడలో యూపిక్స్ అనే యానిమేషన్ కంపెనీని ఏర్పాటు చేశారు. ఇందులో 70 మంది వరకు పని చేసేవారు. కిరణ్‌కి పేరు మాల్యాద్రి, అతని కొడుకు పేరు మహేశ్వర రెడ్డి, కొత్తూరి వేణుగోపాల్ రావు, మిట్టపల్లి రాజేంద్ర బాబు, అతని కుమారుడు మిట్టపల్లి రాజీవ్ కృష్ణ తదితరులు పరిచయమయ్యారు. ఏ విధంగానైనా సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో 2018లో వీళ్లంతా ఒక గ్రూప్ గా ఏర్పడి పన్నెండు నెలలకు పది లక్షలు, పన్నెండు నెలలకు కోటికి కోటి రూపాయలు ఇస్తామని చెప్పుకొచ్చారు. డిపాజిట్ చేసేవారికి అధిక డబ్బులు ఇస్తామంటూ తమ కంపెనీలో పెట్టుబడులు పెడితే తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు వస్తాయని నమ్మించారు. కొందరు వ్యక్తులు ముందుగా పెట్టుబడి పెట్టి లాభాలు సంపాదించినట్లు చూపిస్తున్నారు. ఈ క్రమంలో కొందరు పెట్టుబడులు పెట్టి అధిక లాభాలు తీసుకున్నారు. అలాగే వీరి బంధువులు, స్నేహితులతో డిపాజిట్ లు చేయించి పెట్టుబడులు చేసినందుకు కమిషన్ ఇచ్చేవారు. పెట్టుబడి ద్వారా వచ్చిన డబ్బులను నిర్వాహకులు వారి సొంత ఖాతాలలో మళ్లించుకున్నారు. ఇందులో మోసపోయిన వారిలో నరసరావుపేట, గుంటూరు, విజయవాడ తదితర ప్రాంతాలకు చెందిన వారు ఎక్కువగా ఉన్నట్లు సీపీ రాజశేఖర్‌బాబు తెలిపారు. ఈ కేసును ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని ఛేదించడంలో కీలకంగా వ్యవహరించిన అధికారులు, సిబ్బందిని నగదు రివార్డులతో సీపీ సత్కరించి అభినందించారు.

## చెరువులో పడి ఎద్దులతో సహా రైతుమృతి

>> వెళ్లాయి. దీంతో రైతు హుసేన్‌బాషతో సహా ఎద్దులకు ఊపిరాడక అక్కడికక్కడే ప్రాణాలు వదిలారు. ఇది గమనించిన పంట పొలాల్లోని రైతులు అక్కడికి చేరుకుని చెరువులో చిక్కుకుని మృతిచెందిన ఎద్దులను, హుసేన్‌బాష మృతదేహాన్ని బయటకు తీశారు. మృతునికి భార్య పర్వీన్, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

**సంఘటనాస్థలాన్ని పరిశీలించిన ఎస్ఐ:** శిలబోయిన చెరువులో ప్రమాదవశాత్తూ పడి రెండు ఎద్దులతో సహా రైతు మృతిచెందడంతో రుద్రవరం ఎస్ఐ మహమ్మద్‌రఫీ సంఘటనాస్థలాన్ని పరిశీలించారు. ప్రమాద తీరును అక్కడ ఉన్న రైతులను అడిగి తెలుసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆళ్లగడ్డ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుని భార్య పర్వీన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# జైలు నుంచి నేరస్థుడు పరార్

>> కేసులున్నాయి. ఇందులో భాగంగా వెలుగోడు, గోనిగట్ల, [illegible]కల్లు, ఉదండకొండ, చాగలమర్రి, ఆళ్లగడ్డ, నందలూరు,నందవరం, జమ్మలమడుగు, ముద్దనూరు, రాప్తాడు, గార్లదిన్నె, పెద్దమడుగూరు, సింగనమల, నంద్యాల, డోన్, దువ్వూరు, ఖాజీపేట, కలమల్ల, మైదుకూరు, రాజుపాలెం తదితర పీఎస్ పరిధిల్లో చోరీ కేసులు నమోదయ్యాయి. రాప్తాడు కేసులో మే 3న విడుదలై వరుసగా 4 దొంగతనాలు చేసి 5వచోరీ టంగుటూరులో చేస్తూ నంద్యాల వెంకట సుబ్బయ్య ఇంట్లో పట్టుకున్నారు. మహ్మద్ రఫీ యజమానిని కొట్టడంతో తలకు గాయాలయ్యాయి. చుట్టుపక్కల వారిని పట్టుకొని పోలీసులకు అప్పగించారు. ఈ కేసులో ఈనెల 13న కోర్టుకు హాజరుపరచగా వారు రిమాండ్ విధించారు. శనివారం ఉదయం 6 గంటలకు జైలు నుంచి పరారయ్యాడు. ఇతని కోసం పోలీసులు గాలిస్తున్నారు. దొంగతనాలకు పాల్పడుతున్న మహ్మద్ రఫీ ప్రస్తుతం హైదరాబాదు శంషాబాద్ రాళ్లగూడలో నివాసం ఉంటున్నట్లు తెలుస్తోంది.

# విద్యుత్తు శాఖలో ఖాళీల భర్తీకి ఆమోదం

>> అవసరాల మేరకు వెంటనే భర్తీ చేయాల్సిన కేడర్ పోస్టులను ఉన్నతాధికారులు పరిశీలిస్తున్నారు. టెక్నికల్ విభాగంలో 1,982 ఖాళీలున్నాయి. నాన్‌టెక్నికల్ విభాగంలో 1,875 పోస్టులు, ఓ అండ్ ఎంలో 5,992 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ మూడు కేటగిరీల్లో 24,489 పోస్టులు మంజూరు కాగా 9,849పోస్టులు ఖాళీలున్నాయి. సిబ్బందికి పదోన్నతుల వల్ల కేడర్ మారినా సీటు మారట్లేదు. కిందిస్థాయిలో ఏఈఈ, ఏఈ పోస్టుల భర్తీ దశాబ్దకాలంగా నిలిచిపోవడంతో నిబంధనల మేరకు సిబ్బందికి పదోన్నతులు కల్పించినా అక్కడే కొనసాగించాల్సి వస్తోంది. రెండు పోస్టుల విధులతో వారిపై పని ఒత్తిడి పెరిగింది. క్షేత్రస్థాయిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగినా వేగంగా పునరుద్ధరించలేకపోతున్నారు. జెన్‌కో, ట్రాన్స్‌కోలో ఎలాగోలా నెట్టుకొస్తున్నా, డిస్కంలో సమస్య ఎక్కువగా ఉంది. దీంతో నియామకాలు చేపట్టక తప్పదని అధికారులు గుర్తించారు. ఈ మూడు కేటగిరీల్లో 24,489 పోస్టులు మంజూరు కాగా 9,849పోస్టులు ఖాళీలున్నాయి. సిబ్బందికి పదోన్నతుల వల్ల కేడర్ మారినా సీటు మారట్లేదు. కిందిస్థాయిలో ఏఈఈ, ఏఈ పోస్టుల భర్తీ దశాబ్దకాలంగా నిలిచిపోవడంతో నిబంధనల మేరకు సిబ్బందికి పదోన్నతులు కల్పించినా అక్కడే కొనసాగించాల్సి వస్తోంది. రెండు పోస్టుల విధులతో వారిపై పని ఒత్తిడి పెరిగింది. క్షేత్రస్థాయిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగినా వేగంగా పునరుద్ధరించలేకపోతున్నారు. జెన్‌కో, ట్రాన్స్‌కోలో ఎలాగోలా నెట్టుకొస్తున్నా, డిస్కంలో సమస్య ఎక్కువగా ఉంది. దీంతో నియామకాలు చేపట్టక తప్పదని అధికారులు గుర్తించారు. గత ఐదేళ్లలో వీటీపీఎస్, కృష్ణపట్నంలో ఒక్కొక్కటి 800 మెగావాట్ల చొప్పున రెండు కొత్త ప్రాజెక్టులు ఉత్పత్తిలోకి వచ్చాయి. వాటి అవసరాల మేరకు నియామకాలు చేపట్టకుండా, ఉన్న సిబ్బందినే సర్దుబాటు చేశారు. సిబ్బంది కొరతవల్ల, థర్మల్ ప్లాంట్లలోసాంకేతిక ఇబ్బందులు తలెత్తి వెంటనే సరిదిద్దడానికి ఇబ్బందిగా మారింది. ఫలితంగా సంస్థలో అంతర్గత శిక్షణ, బయటి ప్రాంతాలకు శిక్షణ కోసం పంపే ప్రక్రియ నిలిచింది. ఈ పరిస్థితిలో మార్పుతెచ్చి విద్యుత్ సంస్థలకు పునరుజ్జీవం పోసేందుకే నియామకాలకు కూటమి ప్రభుత్వం చేపట్టింది.


విద్యుత్ కాంతులతో మెరిసిపోతున్న శ్రీశైలం డ్యామ్

# సంక్షేమానికి రాబడులే కీలకం

>> ఆదేశించారు. స్క్రాప్ వాహనాల పాలసీని కేంద్ర మార్గదర్శకాలకు అనుగుణంగా అమలు చేయాలని సీఎం సూచించారు. డ్రోన్, శాటిలైట్ టెక్నాలజీతో గనుల తవ్వకాలను గుర్తించి డేటా అనలటిక్స్ ద్వారా ఆదాయాన్ని పర్యవేక్షించాలని సీఎం స్పష్టం చేశారు. ఆర్టీజీఎస్ ద్వారా వచ్చే వివరాలతో పాటు టెక్నాలజీ ఆధారంగా రాష్ట్రంలోని మున్సిపల్ కార్పోరేషన్లలో ఆటో మ్యూటేషన్ జరగాలని ముఖ్య మంత్రి స్పష్టం చేశారు. మున్సిపల్ రికార్డుల్లో తప్పులు సవరించి జియో ట్యాగింగ్ చేయాలని సీఎం సూచించారు. ఆధార్, మొబైల్, ఎలక్ట్రిసిటీ డేటాను కూడా అనుసంధానించి పన్ను వసూళ్ళ ప్రక్రియను పటిష్టంగా నిర్వహించాలని స్పష్టం చేశారు. స్వామిత్వ సర్వే ద్వారా గ్రామకంఠాల గుర్తింపు ప్రక్రియ 2026 ఫిబ్రవరికి పూర్తి అవుతుందని అధికారులు తెలిపారు. పంచాయితీల్లో నిర్వహించే ఖాతాలను ఆడిట్ చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. అటవీశాఖ వద్ద ఉన్న ఎర్రచందనం నిల్వలతో రూ.1,500 కోట్ల మేర ఆదాయం వచ్చే అవకాశముందన్నారు.అంతర్జాతీయ మార్కెట్‌లో ఎర్రచందనం విక్రయాలపై దృష్టి పెట్టాలన్నారు. వెదురు ఉత్పత్తుల ద్వారా ఆదాయం ఆర్జించే మార్గాలను కూడా చూడాలన్నారు.సీఎం ఆదేశాలకు అనుగుణంగా ఆయా శాఖల్లో ఆదాయార్జన మార్గాలను అన్వేషించే దిశలో అధికార యంత్రాంగం చర్యలు చేపట్టింది.

# ధర్మవరంలో ఉగ్రకలకలం

>> వ్యవహారశైలిపై నిఘావేసి పక్కా సమాచారంతో గత నాలుగు రోజులక్రితం అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. తమ విచారణలో వాట్సాప్ చాట్ నూర్ మహమ్మద్ యాక్టివ్‌గా ఉన్నట్టు గుర్తించామన్నారు. అంతేకాకుండా ధర్మవరంలో నూర్ మొహమ్మద్ ఆయన కుటుంబ సభ్యులు ఎంతకాలంగా నివాసముంటున్నారు, గతంలో ఎక్కడ ఉండేవారు ఆయన సన్నిహితులు తదితర విషయాలపైనే కాకుండా గతంలో ఏం చేస్తుండే వాడో పోలీసుల విచారణలో తేలాల్సి ంది. ఏదిఏమైన అన్నికోణాల్లో సంపూర్ణ విచారణ కొనసాగించిన తరువాత వివరాలు అందజేస్తామన్నారు.

**స్థానిక యువతలో ఉగ్రవాద సానుభూతిపరులు:** ధర్మవరం కు చెందిన నూర్ మహమ్మద్ తోపాటు మరి కొంతమంది యువకులు ఈ ఉగ్రవాద కరికాల పాలకు ఆకర్షితులైనట్టుగా తెలుస్తోంది. తాజాగా ఇదే ధర్మవరంలోని ఎర్రగుంటప్రాంతానికి చెందిన ఆటో డ్రైవర్ రియాజ్ శుక్రవారం రాత్రి నో ఇండియా...ఐలవ్ పాకిస్తాన్ అంటూ వాట్సాప్ స్టేటస్ లో పోస్ట్ చేయడం. ఈ వాట్సఅప్ స్టేటస్ వీడియో ధర్మవరం సోషియల్ మీడియాలో హల్చల్ కావడంతో సమాచారం తెలుసుకున్న వన్ టౌన్ పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. నూర్ మహమ్మద్‌తో పాటు పట్టణానికి చెందిన మరి కొంతమంది ముస్లింయువకులు ఈ ఉగ్రవాద సంస్థలకు సానుభూతి పరులుగా మారినట్టు స్పష్టం అవుతోందని ఆటో డ్రైవర్ రియాజ్ తో పాటు మరికొంతమంది యువకులను అనుమానితులుగా విచారించాల్సి ఉంటుందని అంతేకాకుండా ఎన్ ఐ ఏ అధికారులు విచారణ మరింత లోతుగా నిర్వహించాల్సి న అవసరం ఉందన్నారు. **ధర్మవరంలో అధికంగా ఇతర దేశాల వలస ముస్లిం కార్మికులు**: ధర్మవరం ప్రాంతంలో చేనేత రంగాన్ని నమ్ముకుని అనేకమంది ఇతర ప్రాంతాల నుండి వచ్చి చేనేత వృత్తిలో స్థిరపడిపోయారు. చేనేత కార్మికులతో పాటు పట్టు చీరల డిజైనర్ వృత్తిని ఆధారంగా చేసుకుని బంగ్లాదేశ్ కలకత్తా ముంబై వంటి ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో ముస్లిం కుటుంబాలు ధర్మవరంలో నివాసాలు ఏర్పరచుకున్నారు. అధిక సంఖ్యలో ముస్లిం యువకులు ధర్మవరంలో నివాసం ఉండడంతో పాటు వారి కార్యకలాపాలు ఎలా ఉంటాయో ఎవరికీ తెలియదు. ప్రస్తుతం ఉగ్రవాద సంస్థల మూలాలు బయటపడడంతో ధర్మవరం ప్రాంత ప్రజలు తీవ్ర భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా బంగ్లాదేశ్ ప్రాంతానికి చెందిన రోహింగ్యాలు ధర్మవరం ప్రాంతంలో అధిక శాతం ఉన్నట్టు ధర్మవరం ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో నివాసం ఉండాలంటే ఆందోళన చెందాల్సి న పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# నాలుగు రోజులు భారీ వర్షాలు

>> ఈ నెలాఖరు వరకు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురవనున్నాయి. ఇప్పటికే కురిసిన వానలకు రాష్ట్రంలో పలు గ్రామాల్లో పంటల పొలాలను వరద ముంచెత్తింది. పంట నష్టంతో రైతుల ఆవేదన చెందుతున్నారు ఈ సంవత్సరం నైరుతి సాధారణం కంటే ముందుగానే వచ్చాయి. కానీ జూన్, జులై నెలల్లో చాలా జిల్లాల్లో లోటు వర్షపాతం తక్కువగా నమోదైంది. వైఎస్సార్ కడప, పల్నాడు, గుంటూరు, అన్నమయ్య, చిత్తూరు, శ్రీపొట్టిశ్రీరాములు బాపట్ల, నెల్లూరు, శ్రీసత్యసాయి, తిరుపతి, జిల్లాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఎదుర్కొంటున్నాయి.బంగాళాఖాతంలో ఇటీవల ఏర్పడిన అల్పపీడనం కారణంగా మూడు రోజులుగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో వర్షాలు ఆశాజనకంగా ఉన్నాయి. దీంతో గుంటూరు, ప్రకాశం, ఎన్టీఆర్, పల్నాడు, బాపట్ల, కృష్ణా జిల్లాలు లోటు వర్షపాతం నుంచి అధిక వర్షపాతం నమోదైన జాబితాలోకి చేరాయి. జూన్ నెల తర్వాత ఇప్పటివరకు గుంటూరులో అత్యధికంగా సగటున 40.6 శాతం అధిక వర్షపాతం నమోదైంది.

# కాల్పుల విరమణ అవకాశాలు తక్కువే

>> మాత్రం ఫలప్రదంగా ముగిసాయని ప్రకటించారు. 2022లో అమెరికా అధ్యక్షుడుగా ట్రంప్ ఉంటే ఉక్రెయిన్‌పై యుద్ధం జరిగేదే కాదని ఈసందర్భంగా పుతిన్ ప్రకటించడంచూస్తుంటే ఒకరినొకరు ప్రస్తుతించుకున్నట్లే కనిపిస్తోంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య జరిగిన ఈ భేటీ ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలకవచ్చని ప్రపంచవ్యాప్తంగా అంచనాలు వెలువడ్డాయి. కానీ ఈ భేటీ ఎలాంటి ఒప్పందం లేకుండానే ముగియడంతో ఉక్రెయిన్ ప్రజలు, ఆ దేశ పాలకులకు తీవ్ర నిరాశను మిగిల్చింది. అయినప్పటికీ భవిష్యత్తులో చర్చలు కొనసాగే అవకాశం ఉందని ఇరు పక్షాలు సంకేతాలు ఇచ్చాయి. తదుపరి రౌండ్ చర్చలు మాస్కోలో జరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ప్రధానంగా ఉక్రెయిన్ సంక్షోభంపైనే చర్చ జరిగింది. ఈ యుద్ధాన్ని త్వరితగతిన ముగించడం గురించి ఇద్దరు నాయకులు మాట్లాడుకున్నారని అధికారులు వెల్లడించారు. తమ మధ్య జరిగిన సంభాషణ చాలా ఉత్పాదకంగా సాగిందని ట్రంప్, పుతిన్ ఇద్దరూ అభిప్రాయపడ్డారు. అయినప్పటికీ ఉక్రెయిన్ యుద్ధం ముగింపునకు దారితీసే ఏ ఒక్క నిర్దిష్ట ఒప్పందంపై కూడా వారు ఒక అంగీకారానికి రాలేకపోయారు. ఈ భేటీ ఒక పరిష్కారానికి మార్గం వేస్తుందని ఆశించిన వారికి ఇది కొంత నిరాశ కలిగించింది. అయినప్పటికీ భవిష్యత్ చర్చలకు ఈ సమావేశం ఒక వేదికను ఏర్పాటు చేసిందని చెప్పవచ్చు. ప్రస్తుత సమావేశం ముగిసిన తర్వాత రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తదుపరి రౌండ్ చర్చలను మాస్కోలో నిర్వహించాలని ట్రంప్‌కు ప్రతిపాదించినట్లు సమాచారం. ఈ ప్రతిపాదనపై ట్రంప్ సానుకూలంగా స్పందించారు. ఈ పరిణామం ఉక్రెయిన్ సంక్షోభాన్ని పరిష్కరించడానికి రష్యా సిద్ధంగా ఉందనే సంకేతాలను పంపింది. అయితే మాస్కోలో జరిగే తదుపరి చర్చలు ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీ, ఐరోపా దేశాల సహకారంపై ఆధారపడి ఉంటుందని పుతిన్ వ్యాఖ్యానించారు. ట్రంప్ కూడా ఉక్రెయిన్‌పైనే బాధ్యతను మోపుతూ జెలెన్స్కీ ఒక పరిష్కారాన్ని కనుగొనాలని సూచించారు. ముఖ్యంగా ట్రంప్ మీడియాతో మాట్లాడుతూ ఒప్పందం చేసుకోవాలని జెలెన్స్కీకి సూచిస్తానన్నారు. అయితే వాళ్లు అందుకు నిరాకరించే అవకాశం ఉందని.. కానీ కచ్చితంగా పుతిన్‌జెలెన్స్కీల సమావేశం జరుగుతుందని తాను ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. అందులో తాను కూడా చేరే అవకాశం ఉందన్నారు. అయితే పుతిన్‌తో ఏయే అంశాల గురించి మాట్లాడారు, ఇంకా దేని గురించి మాట్లాడాల్సి ఉందని అడగ్గా ట్రంప్ సమాధానం చెప్పేందుకు నిరాకరించారు. కానీ అంతకుముందే పుతిన్ మీడియాతో మాట్లాడుతూ జెలెన్స్కీతో భేటీ అయ్యేందుకు తాను వ్యతిరేకం కాదని, కొన్ని షరతులకు తప్పనిసరిగా అంగీకరించాలన్నారు. సంతకాలు చేయడానికి శాంతి ఒప్పందం సిద్ధంగా ఉన్నప్పుడే భేటీ ఉంటుందని చెప్పుకొచ్చారు. రష్యా ఆక్రమించిన భూభాగాలనుంచి వైదొలగాలని, భవిష్యత్తులో యుద్ధం జరిగితే రక్షణ కల్పించాలని, నాటో సభ్యత్వానికి అడ్డంకులు సృష్టించకూడదన్న జెలెన్స్కీ డిమాండ్లను ఈ భేటీలోప్రస్తావనకు రాలేదనే తెలుస్తోంది. అందువల్లనే జెలెన్స్కీ మాట్లాడుతూ ఈ చర్చలవల్ల పుతిన్ లాభపడినట్లుగా ఉందని, యుద్ధం ముగింపు పుతిన్‌కు సుతరాము ఇష్టంలేనట్లుగా ఉందని ఆరోపించారు.

**పుతిన్‌కు ఆయుధ సత్తా ప్రదర్శన:** చర్చల సందర్భంగా అలాస్కా ఎయిర్‌బేస్‌లో బీ2 బాంబర్లు పుతిన్ ట్రంప్‌లు ఇరువురు నడిచి వస్తున్న సందర్భంలోనే చక్కర్లు కొట్టాయి. వీటితోపాటే కొన్ని బీ2 బాంబర్లను ఎయిర్‌బేస్‌లో మోహరించడాన్ని చూస్తుంటే ట్రంప్ తమవద్ద ఉన్న ఆయుధ సామర్థ్యాన్ని పుతిన్‌కు ప్రదర్శించారని తెలుస్తోంది. ఎలాగైనా పుతిన్‌ను యుద్ధ విరమణకు ఒప్పిస్తామని చెప్పిన ట్రంప్ సమావేశం ఫలితం లేకుండానే ముగియడంతో కొంతమే నిస్పృహ అసహనం ఉన్నట్లు కూడా ట్రంప్ వైఖరిలో కనిపించింది. పుతిన్ చెప్పిన డిమాండ్లు ఇటు ట్రంప్‌కు సైతం ఆమోదయోగ్యంగా లేనట్లుగా తెలుస్తోంది. తొలివిడత టర్కీలోను, మలివిడత రియాద్‌లోను జరిగిన చర్చల తర్వాతనే ఉక్రెయిన్ యుద్ధంపై శాంతి ఒప్పందానికి ట్రంప్ అహరహం కృషిచేసారు. అయితే ఏడేళ్ల తర్వాత పాశ్చాత్య దేశం భూభాగంలో తొలిసారి అడుగుపెట్టిన పుతిన్‌కు రెడ్‌కార్పెట్ స్వాగతం లభించినా చర్చల సారాంశం మాత్రం లీక్ కాలేదు. సరికదా అర్థాంతరంగానే ముగిసినట్లయింది.

## సర్పంచ్ ఎన్నిక తారుమారు: సుప్రీం కోర్టులో ఓట్ల లెక్కింపుతో న్యాయం

**పానిపట్, ఆగస్టు 16:** ఏళ్లతరబడి న్యాయంకోసం పోరాడినా ఫలితం దక్కని ఒక సర్పంచ్ అభ్యర్థికి సుప్రీం జోక్యంతో న్యాయం జరిగింది. హర్యానాలోని పానిపట్‌జిల్లాలో సుదీర్ఘ వివాదంలో నడుస్తున్న సర్పంచ్‌పదవిలో నిజాయితీగా తానేనెగ్గినట్లు విజేత నిరూపించుకున్నాడు. దేశ చరిత్రలో మొట్టమొదటి సరిగా సుప్రీం కోర్టు లోపల జడ్జి ముందు కోర్టు హాలులో ఒక సర్పంచ్ ఎన్నిక ఓట్ల లెక్కింపు జరిగింది. అతని పోరాటం ఫలించింది. 51 ఓట్ల మెజారిటీ వచ్చిందని తెలింది. గతంలో జరిగిన లెక్కింపులో లోపం జరిగిందని వెల్లడి అయ్యింది. కోర్టును ఆశ్రయించిన అభ్యర్థి విజేతగా ప్రకటించారు. ఈ ఆశ్చర్యకర ఘటన హర్యానాలోని పానిపట్ జిల్లాలో జరిగింది.జిల్లాలోని బువానా లఖు గ్రామంలో సర్పంచ్ పదవిపై ఎప్పటి నుంచో వివాదం ఉంది. మూడేళ్ల క్రితం 2022 నవంబర్ 2వ తేదీన సర్పంచ్ ఎన్నికలు జరగాయి. ఆ సమయంలో అభ్యర్థి మోహిత్ మాలిక్ విజయం సాధిస్తారని అంతా అనుకున్నారు. కానీ కౌంటింగ్ జరగ్గా, మరో అభ్యర్థి కుల్దీప్ గెలిచారు. అయితే ఓట్ల లెక్కింపులో ఏదో పొరపాటు జరిగిందని అప్పుడే మోహిత్ అనుమానించారు. వెంటనే అధికారులతో వారించినా, లాభం లేకుండా పోయింది. బూత్ నంబర్ 69లో ఫలితాన్ని పొరపాటుగా మార్చారని మోహిత్ అన్నారు.



'శ్రీవాణి' టిక్కెట్ల కోసం బారులు తీరిన భక్తులు

# 'శ్రీవాణి' కోసం గందరగోళం

>> భక్తుల ప్రభావం 10,500 రూపాయలు శ్రీవాణి బ్రేక్ దర్శనాలపై చూపింది. ఉచిత సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్ల కోసం బారులుతీరిన విధంగానే శ్రీవాణి దర్శన టిక్కెట్లకు శుక్రవారం అర్ధరాత్రి ఒంటి గంటనుండే కౌంటర్‌ప్రాంతంలో భారీగా భక్తులు క్యూలైన్లలో నిలబడ్డారు. ఆఫ్‌లైన్‌లో 800 టిక్కెట్లకోసం రెండువేలమంది వరకు భక్తులు నిలబడటంతో అంతా గందరగోళంగా మారింది. దీంతో ఉన్నఫళంగా వేకువజామున రెండుగంటల ప్రాంతంలోనే శ్రీవాణి బ్రేక్ దర్శన టిక్కెట్లు జారీని టిటిడి మొదలుపెట్టింది. అయితే నిర్ణీత సమయం ఉదయం 10గంటలకు జారీచేసే టిక్కెట్లను అర్ధరాత్రి వేళ జారీచేయడంతో కొంతవరకు భక్తుల్లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో గంటసమయంలోనే 800 టిక్కెట్లు శనివారం దర్శనానికి పూర్తిగా జారీ అయ్యాయి. ఇక చేసేదిలేక కౌంటర్ల ప్రాంతంలో క్యూలైన్లలో నిలబడి నిరీక్షిస్తున్న భక్తులు దర్శన టిక్కెట్లు అందకపోవడంతో అన్నమయ్యభవనం ఎదుట నిరసనకు దిగారు. రోడ్డుపైకి రావడంతో ఆందోళన చేయడంతో టిటిడి విజిలెన్స్ సిబ్బంది, తిరుమల పోలీసులు భక్తులకు సర్దిచెప్పే ప్రయత్నాలు చేశారు. అయినా అధికశాతమంది భక్తులు తమకు దర్శన టిక్కెట్లు ఇవ్వాలని డిమాండ్‌తో నినాదాలు చేశారు. ఆ సమయంలో తిరుమలలో భక్తులు ఆందోళన చేస్తే కేసులు పెడతామని పోలీసులు హెచ్చరించడంతో భక్తులు వెనక్కి తగ్గారు. ఇదే సమయంలో శ్రీవాణి దర్శన టిక్కెట్లకు డిమాండ్ ఏర్పడుతుండటంతో ఆఫ్‌లైన్‌లో దర్శన టిక్కెట్ల కోటాను మరో 500వరకు పెంచాలంటూ టిటిడి ఛైర్మన్‌కు పలువురు భక్తులు తమ వినతిపత్రాన్ని అందించారు. కాగా తిరుమలలోని శ్రీవాణి దర్శన టిక్కెట్లు జారీచేసే కౌంటర్‌ల వద్దభక్తులు శుక్రవారం రాత్రి రద్దీ ఎక్కువగా ఉండటంతో టిక్కెట్లు దొరకని భక్తులు తమ అసహనం, ఆందోళన వ్యక్తం చేయడంతో గందరగోళంగా మారింది. అయినా శ్రీవాణి దర్శనానికి రెండురోజులు సమయం తిరుమలలో ఓపిక లేని భక్తులు నిరసనలకు దిగుతున్నారు. వారాంతం,వరుసగా మూడురోజులు సెలవులు రావడంతో శ్రీవాణి టిక్కెట్లకు భారీగా డిమాండ్ పెరిగింది. ఏదో ఒక దర్శనంలో శనివారం శ్రీకృష్ణాష్టమి కావడంతో త్వరగా ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకువెళదామని భక్తులు తాపత్రయం పడుతున్నారు. సాధారణరోజుల్లోనే 10,500 రూపాయల దర్శనాలకు విపరీతమైన భక్తుల రద్దీ ఉంటుంది. ఇక ప్రత్యేక రోజుల్లో,వరుససెలవులతో మరింతగా డిమాండ్ పెరిగింది. రోజువారీగా సరాసరి 1,500వరకు శ్రీవాణి బ్రేక్ టిక్కెట్లు జారీచేయాలనేది సామాన్యభక్తుల నుండి వినిపిస్తున్న వాదనలు.

రోజుకు సుమారుగా లక్షమంది వరకు భక్తులు ...30వేలమంది వరకు ఎటువంటి దర్శన టిక్కెట్లు, టోకెన్లు లేకుండా సాధారణ సర్వదర్శనంలో సామాన్యభక్తులు తిరుమలకు వస్తున్నారు. ఈ నేపథ్యంలో కొండపై ఆఫ్‌లైన్‌లో జారీచేసే శ్రీవాణి 800దర్శనం టిక్కెట్లు కోసం భక్తుల నుండి పెద్దగా డిమాండ్ ఉంది. వేంకటేశ్వరస్వామిని ఆనందనిలయంలో మొదటిగడప కులశేఖరపడివద్ద నిలబడి వీక్షించే అవకాశం ఉండటంతో ఈ దర్శనాలకోసం విపరీతమైన డిమాండ్ కనిపిస్తోంది.

ఎటువంటి సిఫార్సులు లేకుండా..ఎవరీ ప్రమేయం అవసరం లేకుండా నేరుగా శ్రీవాణి కౌంటర్‌ల క్యూలైన్‌కు చేరుకుంటే ముందు వచ్చినవారికి ముందుగా టిక్కెట్లు జారీ చేస్తారు. ఇందుకు వరుస నంబర్లతో టోకెన్ జారీచేసే విధానం ఉంది. సాధారణరోజుల్లోనే తిరుమలలో 800 శ్రీవాణి బ్రేక్ దర్శనాల టిక్కెట్ల కోసం వెయ్యిమంది నుండి 1200మంది భక్తులు వరకు బారులుతీరి ఉంటున్నారు. అంత డిమాండ్ ఉండటంతో ప్రస్తుతం శ్రీవాణి టిక్కెట్లు మరో 500 వరకు ఆఫ్‌లైన్‌లో జారీ చేయాలనే విజ్ఞప్తులు భక్తుల నుండి వ్యక్తమవుతోంది. ఈ టిక్కెట్లు పొందిన భక్తులకు ఏరోజుకారోజు సాయంత్రం 4.30గంటలకు వైకుంఠమ్ 1 క్యూకాంప్లెక్స్‌ద్వారా శ్రీవారి దర్శనం చేయిస్తున్నారు. డిమాండ్‌తో తిరుమలలో శ్రీవాణి టిక్కెట్లు పెంచాలనేది అధికశాతంమంది భక్తుల నుండి వ్యక్తమవుతున్న అభిప్రాయం. మరీ టిటిడి అధికారులు ఆ దిశగా కసరత్తుచేస్తారనేది భక్తులు కూడా కోరుతున్నారు.

# సిద్ధమవుతున్న సచివాలయ సౌదాలు

### 900 మీటర్ల గాజు వంతెన ఐకానిక్ టవర్లతో అనుసంధానం

**విజయవాడ.ఆగస్టు16,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతిలో నిర్మితమవుతున్న సచివాలయ సౌదాలకు సంబంధించిన సవివరణాత్మక డిజైన్లను త్వరలో అందుబాటులోకి రానున్నాయి. లండన్‌కు చెందిన ఫోస్టర్స్ సంస్థ రూపొందిస్తున్న నమూనాలు తుది దశకు చేరుకున్నాయి. అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్ సముదాయంలో వేర్వేరుగా నిర్మిస్తున్న ఐదు టవర్లను వంతెనతో ఒకదానితో ఒకటి అనుసంధానించనున్నారు. ఉక్కుతో నిర్మించే డయాగ్రిడ్ ఆకృతులను అమరావతి లోనే బిగించనున్నారు. రాష్ట్ర పరిపాలనా వ్యవస్థ మొత్తాన్ని ఒకే గొడుగు కిందకు తెచ్చేలా అమరావతిలో నిర్మిస్తున్న ఐకానిక్ టవర్ల నిర్మాణం వేగంగా సాగుతోంది. టవర్లను మొత్తం 68 లక్షల 88వేల 64 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మిస్తున్నారు. జీఏడీ టవర్‌ని బేస్‌మెంట్, గ్రౌండ్ ఫ్లోర్‌కాకుండా 47 అంతస్తులుగా నిర్మించనున్నారు. ఇందులోనే సీఎం కార్యాలయం రానుంది. దీని టెర్రస్‌పై హెలిప్యాడ్‌ను నిర్మిస్తారు. మిగిలిన నాలుగు హెచ్‌వోడీ టవర్లు 39 అంతస్తులతో నిర్మించనున్నారు.ఒక టవర్ నుంచి మరో టవర్‌లోకి మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, సందర్శకులు సులువుగా వెళ్లేందుకు వీలుగా వంతెనను నిర్మిస్తారు. దీనిని ఆకర్షణీయంగా గ్లాస్‌తో 900 మీటర్ల పొడవుతో రూపొందించనున్నారు. ఇది మూడో అంతస్తులో రానుంది. ఇందులో శీతలీకరణ యంత్రాలు కూడా ఏర్పాటు చేయనున్నారు. టవర్లకు అనుబంధంగా ఎనిమిది ఎమినిటీస్ బ్లాక్‌లు ఒక్కొక్కటి గ్రౌండ్‌ఫ్లోర్ కాకుండా మూడు అంతస్తులతో నిర్మిస్తారు. వీటిల్లో సమావేశ మందిరాలు, డిస్పెన్సరీలు, క్రెచ్‌లు, క్యాంటీన్‌లు, గ్రంథాలయాలు, తదితర వసతులు ఉంటాయి. ఎత్తైన ఈ భవనాల్లో అగ్ని ప్రమాదం సంభవిస్తే ఎదుర్కొనేందుకు వీలుగా భారీ అగ్నిమాపక శకటాలతో ప్రత్యేక ఫైర్ స్టేషన్ కూడా ఏర్పాటు చేయనున్నారు. దీని కోసం వివిధ దేశాల్లోని నమూనాలను ఇప్పటికే పరిశీలించారు. ప్రతి టవర్ వద్ద 50 మీటర్లు పొడవు, వెడల్పుతో పెద్ద పోర్టికోలు కూడా నిర్మిస్తారు. వైఎస్సార్సీపీ అధికారంలో ఉన్న ఐదేళ్ల పాటు నీటిలోనే ఉన్న టవర్ల వద్ద నేల సామర్థ్యాన్ని గుత్తేదారు సంస్థలు పరీక్షించాయి. 1000 టన్నుల బరువును వేసి పరీక్షించగా సానుకూల ఫలితాలు వచ్చాయి. ఐకానిక్ టవర్ల ఆకృతులు డయాగ్రిడ్ విధానంలో రూపొందించారు. ప్రతి టవర్‌కు సగటున 15 నుంచి 20వేల టన్నుల మేర ఉక్కును వినియోగించనున్నారు. ఇప్పటికే సీఆర్డీఏ అధికారులు పలు రాష్ట్రాల్లోని ఉక్కు కర్మాగారాలను సందర్శించారు. టవర్ల పనులను దక్కించుకున్న మూడు గుత్తేదారు సంస్థలు అమరావతిలోనే వర్క్‌షాపులను ఏర్పాటు చేసేందుకు సీఆర్డీఏ అధికారులను అనుమతి కోరారు. దీనికి 10 ఎకరాల స్థలం కేటాయించమని అడిగాయి. భారీ పరిమాణంలో డయాగ్రిడ్ ఆకృతులను ఇతర ప్రాంతాల్లో ఫ్యాబ్రికేట్ చేసి ఇక్కడకు తీసుకురావాలంటే సమయం వృథా కానుంది. ఇటువంటి సమస్యలేమీ లేకుండా సైట్‌లోనే యూనిట్‌ను ఏర్పాటు చేస్తే రవాణా పరమైన ఇబ్బందులు ఉండవంటున్నారు.

## వారం - వర్జ్యం

17-08-2025, ఆదివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
శ్రావణ మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, కృష్ణపక్షం
నవమి రా. 7.26
రోహిణి రా. 3.18
వర్జ్యం : ఉ.8.37-10.08
దు.సా. 4.47-5.38
రాహుకాలం - సా. 4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** వృత్తి వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు. వస్తువులు కొనుగోలుచేస్తారు.

**వృషభం :** కుటుంబసభ్యుల నుండి సహాయ సహకారాలు అందుకుంటారు. ఆభరణాలు కొనుగోలుచేస్తారు.

**మిథునం:** సన్నిహితులు మిత్రులనుండి ముఖ్య సమాచారం అందుకుంటారు.

**కర్కాటకం :** దూరప్రాంతాల నుండి వచ్చిన సమాచారం ఆనందం కలిగిస్తుంది. వాహన సౌఖ్యం.

**సింహం:** వృత్తి వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి.

**కన్య :** ప్రముఖుల నుండి ఆహ్వానాలు అందుకుంటారు. స్థలాలు కొనుగోలుచేస్తారు.

**తుల :** నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. ఇంటాబయటా అనుకూల స్థితి.

**వృశ్చికం:** జీవితభాగస్వామి సలహాతో కీలక నిర్ణయాలు తీసుకుంటారు. సోదరుల కలయిక.

**ధనుస్సు:** ఆర్థిక పరిస్థితి సానుకూలంగా ఉండదు. ఖర్చులు అదుపు చేసుకోవడానికి ఎంతగానో కృషిచేస్తారు.

**మకరం:** వివాదాలకు, కోపతాపాలకు దూరంగా ఉండండి. చాకచక్యంగా వ్యవహరించి ముందుకుసాగుతారు.

**కుంభం:** వృత్తి వ్యాపారాలలో ఎదురైన ఆటంకాలు తొలుగుతాయి. కాంట్రాక్టులు దక్కుతాయి.

**మీనం :** కొన్ని పనులు అప్రయత్నంగా పూర్తికాగలవు. ఆర్థికాభివృద్ధిని సాధిస్తారు.

– శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# వైఎస్ భారతి కూడా జీరో చార్జితో పులివెందుల నుంచి అమరావతికి బస్సులో రావొచ్చు

## ఎపిడబ్ల్యుజెఎఫ్ ఛైర్‌పర్సన్ పీతల సుజాత

విజయవాడ,ఆగస్టు16,ప్రభాతవార్తప్రతినిధి: వైఎస్ భారతి కూడా జీరో ఛార్జీతో పులివెందుల నుంచి అమరావతికి బస్సులో రావొచ్చని ఏపీడబ్ల్యూజేఎఫ్ ఛైర్ పర్సన్, మాజీ మంత్రి పీతల సుజాత అన్నారు. ప్రతి మహిళ సంక్షేమాన్ని సీఎం చంద్రబాబు ప్రభుత్వం కోరుకుంటుందన్నారు. దివంగత ఎన్టీఆర్ మహిళల హక్కుల కోసం అనేక సంస్కరణలు తీసుకొచ్చారని గుర్తు చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు ద్వాక్రా అనే విత్తనం వేసారన్నారు,ఇప్పుడు ఆ పథకం ద్వారా కోటి మంది మహిళలు వాళ్ల కుటుంబాలకు ఆసరగా నిలిచేలా చేశారని ఆమె కొనియాడారు. మహిళలకు అవకాశాలు కల్పిస్తే ఏదైనా చేస్తారని, అద్భుతాలు సృష్టిస్తారని పీతల సుజాత ధీమా వ్యక్తం చేశారు. మహిళల కోసం స్త్రీ శక్తి పథకాన్ని ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి చంద్ర బాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్‌లకు రాష్ట్ర మహిళల తరఫున ధన్య వాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి మహిళలకు ఇచ్చిన కానుక స్త్రీ శక్తి పథకమని పేర్కొన్నారు. రాఖీ పండుగలా ఈ స్త్రీ శక్తి పథకాన్ని కూడా మహిళలంతా చిరస్థాయిగా గుర్తుపెట్టుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. మహిళల కోసం ఇలాంటి మంచి పథకాన్ని ప్రవేశపెడితే వైసీపీ పేటీఎం బ్యాచ్ వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్త్రీ శక్తి పథకంపై విమర్శలు చేయడం వైసీపీ నాయకుల దిగ జారుడు తనానికి నిదర్శనమని విమర్శించారు. ఆడబిడ్డలను వృద్ధిలోకి తీసుకు రావాలన్న సిద్ధాంతమే తెలుగుదేశం పార్టీ విధానమన్నా రు. అధికారంలోకి వచ్చిన ఏడాది లోపే చంద్ర బాబు హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నా మన్నారు. ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికీ తల్లికి వందనం అందజేశామని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇస్తామని చెప్పి.. ఒక్కరికే పరిమితం చేశారని ఆరోపించారు. అమరావతి అభివృద్ధి, పోలవరం నిర్మాణం, రహదారుల విస్తరణ వంటి అనేక కార్యక్రమా లను రూ.వేల కోట్లతో చేపడు తున్నట్లు పేర్కొన్నారు. రాబోయే నాలుగేళ్లలో మరిన్ని పథకాలను అమలు చేసి రాష్ట్రాన్ని ప్రగతి పథంలో తీసుకెళ్తామని సుజాత స్పష్టం చేశారు.



## అమరావతిలో సుప్రీంకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలి

### న్యాయవాది కునుకు రవిశంకర్

విజయవాడ, ఆగస్టు 16, ప్రభాతవార్త : నూతన రాజధాని అమరావతిలో రీజనల్ సుప్రీంకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ మెంబర్, సుప్రీంకోర్టు న్యాయవాది కునుకు రవిశంకర్ డిమాండ్ చేశారు. శనివారం విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ దక్షిణ భారత ప్రజలకు సుప్రీంకోర్టుకు వెళ్ళాలంటే అధిక వ్యయ ప్రయాసలున్నాయని, దానికోసం దక్షిణాధి ప్రజలకు సుప్రీంకోర్టు సేవలందు బాటులో వుండేలా అమరావతిలో శాశ్వత సుప్రీంకోర్టు బెంచ్ వుండాలన్నారు. కార్యక్రమం లో అడ్వకేట్ ఎం రాజశేఖర్, విబి శంకర్‌రావు, టిఎస్ విజయ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ రైల్వే జోన్ ఆశావహులను నిరాశపరిచిన కేంద్రం

### - సిబ్బంది లేకుండా అధికారులను నియామకం

గుంతకల్లు రైల్వే, ఆగస్టు 16,ప్రభాతవార్త విశాఖ కేంద్రంగా భారతీయ రైల్వేలో కొత్తగా ఏర్పాటు కానున్న దక్షిణ కోస్తా రైల్వే జోన్‌పై ఆశలు పెట్టుకున్న ఆశావాహుల ఆశలను కేంద్రం మరోమారు నిరాశ పరిచింది. ఈ ఏడాది జనవరిలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ దక్షిణ కోస్తా రైల్వే జోన్ ప్రధాన కార్యాలయానికి శంకుస్థాపన చేసి వెళ్లారు. అనంతరం కేంద్రం దాదాపు ఆరు నెలలకు జూన్‌లో సందీప్ మాథూర్‌ను దక్షిణ కోస్తా రైల్వే జోన్ తొలి జనరల్ సెక్రటరీగా నియమించింది. అడపాదడపా ఆయా విభాగాలకు సంబంధించి జోనల్ ప్రిన్సిపల్ అధికారులను నియమిస్తోంది తప్పిస్తే, వాస్తవానికి జోన్ ఎప్పటి నుంచి విధులు నిర్వర్తించేది ఇంతవరకు తెలుపలేదు. రైల్వే జోన్ అధికారికంగా పనిచేయాలంటే కేంద్రం గెజిట్ నోటిఫికేషన్‌ను జారీ చేయాలి. అయితే కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ జారీచేయడంలో అలసత్వంతో ఎందుకు వ్యవహరిస్తోందనేది ఎవరికి అంతుబట్టడం లేదు. ఈ విషయమై స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కేంద్రప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేస్తోందనే ఆశతో ఎదురు చూసిన రాష్ట్ర ప్రజలకు కేంద్రం మరోమారు నిరాశ పరిచింది. ఈ విషయమై కేంద్రప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రకటన వెలువడకపోవడంతో ప్రజలకు చివరికి నిరాశే మిగిలింది. కంటితుడుపు చర్యగా అడపాదడపా అధికారులను నియమిస్తే ఫలితం లేదు. ఆయా విభాగాలకు సంబంధించిన అధికారిక కార్యకలాపాలను, విధులను నిర్వర్తించాలంటే సిబ్బంది పాత్ర అత్యంత కీలకం. సిబ్బంది లేకుండా అధికారులను నియమిస్తే ప్రయోజనం శూన్యం. విశాఖ కేంద్రంగా కొత్తగా ఏర్పాటు కానున్న దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఆచరణలో ఎప్పటి నుంచి కార్యరూపం దాలుస్తుందో పేర్కొంటూ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేస్తేనే స్పష్టత వస్తుంది, అంతవరకు సంధిగ్ధమే.

# వెంకన్న దర్శనానికి 40గంటలు

## - అఖిలాండం వద్ద కొబ్బరికాయలు కొట్టి వెనుదిరుగుతున్న సామాన్యభక్తులు



తిరుమల,ఆగస్ట్ 16ప్రభాతవార్తప్రతినిధి: దేశవ్యాప్తంగా వరుసగా మూడురోజులు సెలవులు రావడంతో కలియుగవైకుంఠం తిరుమల భక్తజనసంద్రంగా మారింది. శనివారం వేకువజామునకే తిరుమలలో వైకుంఠమ్ 1,2, క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లన్నీ భక్తులతో నిండిపోయి గోగర్భమ్‌డ్యామ్ వరకు ఐదుకిలోమీటర్లు ఆలయం వెలుపలకు చేరాయి. దీంతో సాధారణ సర్వదర్శనానికి 40గంటలు సమయంపైగానే భక్తులు దర్శనానికి నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది. భారీగా పెరిగిన భక్తులతో కొండంతా గందరగోళంగా మారింది. చిన్నపిల్లలు, వృద్దులు, మహిళలు క్యూలైన్లలో నిలబడే ఓపికలేక ఆలయం ముందు అఖిలాండం వద్ద కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకుని వెనుదిరుగుతున్నారు. లడ్డూవితరణశాలలో భక్తులు బారులుతీరి నిలబడినా ఒక్కో భక్తునికి 2లడ్డూలు విక్రయిస్తున్నారు. వైకుంఠమ్ కంపార్టుమెంట్లలో ఉన్న భక్తులకు 18గంటలు దర్శనానికి పడుతుండగా వెలుపల క్యూలైన్లలో ఉన్న భక్తులు కంపార్టుమెంట్లకు చేరుకునేందుకు మరో 18గంటలుసమయంపైగానే పట్టే సూచనలు ఉన్నాయి. భక్తులు క్యూలైన్లలో గోవిందా...గోవింద నామస్మరణ చేస్తున్నారు. ముందుగానే రద్దీని ఊహించిన టిటిడి అధికారులు భక్తులకు నిరంతరాయంగా శ్రీవారి సేవకులతో పాలు, అన్నప్రసాదాలు, తాగునీరు, కాఫీ పంపిణీ చేస్తున్నారు. భక్తులు కూడా సంయమనం పాటించాలని, తమ దర్శన సమయం వచ్చేవరకు ఓపికతో క్యూలైన్లలో సకల సౌకర్యాలు అందుకోవాలని టిటిడి అదనపు ఇఒ చిరూమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, పేష్కార్ రామకృష్ణ, వింగ్ విఎస్ఒ ఎన్టీవిరామ్‌కుమార్ ,ఆల్లం సురేంద్ర పర్యవేక్షిస్తున్నారు. పూర్తిగా విజిలెన్స్ సిబ్బంది, తిరుమల పోలీసులు సేవాభావంతో భక్తులకు సేవలందిస్తున్నారు. శనివారం సాయంత్రానికి 47 వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. వెంగమాంబ అన్నదానభవనంలో 90 వేలమంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. తిరుమల నుండి తిరుగుప్రయాణమయ్యే భక్తులు బస్సులకోసం బస్టాండ్లలో తోపులాట తప్పడంలేదు. బస్సులకోసం పరుగులుతీస్తున్నారు. ట్యాక్సీలు 150 రూపాయలు భక్తులను నిలువుదోపిడీ చేస్తున్నారు.

## శ్రీకృష్ణుడు చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలి మంత్రి నారా లోకేష్

విజయవాడ,ఆగస్టు 16,ప్రభాతవార్త ప్రతినిధి: శ్రీకృష్ణుడు చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని మంత్రి నారా లోకేష్ పిలుపు నిచ్చారు. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ప్రజలందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఇవాళ దుష్ట శిక్షణ,శిష్ట రక్షణకు శ్రీకృష్ణుడు అవతరించిన పర్వదినమని, గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ తమ జీవితాన్ని ఆనందంగా తీర్చిదిద్దుకోవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. మరోవైపు మాజీ ప్రధాని వాజ్‌పేయి వర్ధంతి సందర్భంగా లోకేష్ ఘన నివాళులర్పించారు. నమ్మిన సిద్ధాంతాల కోసం చివరి వరకు కట్టుబడిన వ్యక్తి వాజ్‌పేయి అని కొనియాడారు. కష్టాలను ఓర్పులో అద్భుతమైన దార్శనికత ప్రదరి ్శంచాలన్నారు. ఆర్థిక,మౌలిక సంస్కరణల తో దేశ రూపురుఖలు మార్చారు. తనదైన ప్రసంగాలతో అందర్నీ మంత్రముగ్ధుల్ని చేసే వారు. ప్రధానిగా దేశానికి ఆయన చేసిన సేవలు స్మరించుకుందాం' అంటూ పోస్టు చేశారు.

# గోమాతలను పరిరక్షించుకోవాలి

## గోపూజ నిర్వహించిన టిటిడి ఇఒ జె.శ్యామలరావు



తిరుమల,ఆగస్ట్ 16ప్రభాతవార్తప్రతినిధి: హిందూ సనాతన ధర్మంలో గోమాతలను పరిరక్షించుకోవడంతోబాటు గోపూజ ద్వారా విశిష్టతను తెలియజేస్తున్నామని టిటిడి ఇఒ జె.శ్యామలరావు అన్నారు. తిరుపతిలోని ఎస్వీగోశాలలో పిండమార్పిడి విధానం ద్వారా మేలురకమైన దేశవాళీ గోజాతిని అభివృద్ధి చేయడానికి టిటిడి,ఎస్వీ పశువైద్యవిశ్వవిద్యాలయంతో పరస్పరం ఒప్పందం చేసుకున్నామన్నారు. పిండమార్పిడి విధానంలో ఇప్పటివరకు 47 మేలురకాల "సాహివాల్"జాతి దూడలు జన్మించినట్లు తెలిపారు. గోకులాష్టమి పర్వదినం సందర్భంగా శనివారం ఉదయం ఎస్వీగోశాలలో గోవులకు పూజలు చేసి వాటికి దాణా,పచ్చిగడ్డి తినిపించారు. ఈ సందర్భంగా ఇఒ శ్యామలరావు మాట్లాడుతూ భక్తుల భాగస్వామ్యంతో గోవులను రక్షించుకుందామని, సంస్కృతిని కాపాడుకుందామని పిలుపునిచ్చారు. వేదాలు,పురాణాల్లో సకలదేవతా స్వరూపాలైన గోవులను భక్తుల భాగస్వామ్యంతో రక్షించుకోవడం ద్వారా భారతీయ హైందవ సంస్కృతిని కాపాడుకుందామని అన్నారు. ఎస్వీగోశాలలో 2,789 గోవులు ఉన్నాయని, 1,827 ఆవులు, 962 ఎద్దులు, 7 ఏనుగులు, ఐదు గుర్రాలు ఉన్నాయన్నారు. ప్రతిరోజూ తిరుమల,తిరుపతి,తిరుచానూరు గోశాలలతోబాటు అలిపిరి వద్ద గోప్రదక్షిణశాలలో గోపూజ నిర్వహించడం జరుగుతుందన్నారు. తిరుమల శ్రీవారి ఆలయంతోబాటు ఇతర అనుబంధ ఆలయాల్లో పూజాకైంకర్యాలకోసం, తిరుమలలో భక్తులకు పంపిణీ కోసం పాలు పంపిణీచేస్తున్నామన్నారు.

దేశవాళీ గోసంరక్షణలో భాగంగా ఇప్పటి వరకు 539 దేశవాళీ గోవులను దాతల సహకారంతో తీసుకుని రావడం జరిగిందన్నారు. దేశవ్యాప్తంగా 195 ఆలయాలకు ఉచితంగా ఆవు,దూడలను గుడికోగోమాత పథకం ద్వారా అందించామన్నారు. ఈ సందర్భంగా అన్నమాచార్య కళాకారులు సంకీర్తనల ఆలాపన, డిపిపి కళాకారులు భజనలు, కోలాటలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తుడ ఛైర్మన్, టిటిడి బోర్డు సభ్యుడు సి.దివాకర్‌రెడ్డి, టిటిడి సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ, గోశాల ఇన్‌ఛార్జి సంచాలకుడు శ్రీనివాసులు,భక్తులు పాల్గొన్నారు.

## ఎపి కేడర్-2023 బ్యాచ్‌కు చెందిన ఐఎఫ్ఎస్ అధికారులకు పోస్టింగులిచ్చిన ప్రభుత్వం

విజయవాడ,ఆగస్టు 16,ప్రభాతవార్త ప్రతినిధి: ఏపీ కేడర్-2023 బ్యాచ్‌కు చెందిన యువ ఐఎఫ్ఎస్ అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం పోస్టింగులిచ్చింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఆదేశాలు వెంటనే అమల్లోకి వస్తాయన్నారు. కొల్లూరు వెంకట శ్రీకాంత్‌ను సబ్ డిఎఫ్ఓ,వెంకటగిరికి,కొప్పుల బాలరాజును లక్కవరం సబ్ డిఎఫ్ఓగాను,నీరజ్ హన్స్‌ను డోర్నాల సబ్ డిఎఫ్ఓగాను,గరుడ్ సంకేత్ సునీల్‌ను ప్రొద్దుటూరు సబ్ డిఎఫ్ఓగాను,బబిత కుమారిని గిద్దలూరు సబ్ డిఎఫ్ఓగాను పోస్టింగ్‌లు ఇచ్చారు.

## సూపర్ స్టార్ రజనీకాంత్‌కు సిఎం చంద్రబాబు అభినందన

విజయవాడ.ఆగస్టు16,ప్రభాతవార్తప్రతినిధి: చిత్ర పరిశ్రమలో 50 అద్భుతమైన సంవత్సరాలు పూర్తి చేసుకున్నందుకు సూపర్ స్టార్ రజనీకాంత్‌కు సీఎం చంద్రబాబు నాయుడు అభినందనలు తెలిపారు. తన అద్భుతమైన కెరీర్‌లో, ఆయన తన ఐకానిక్ నటనతో లక్షలాది మందిని అలరించడమే కాకుండా, సామాజిక అవగాహన పెంచడానికి తన చిత్రాలను ఒక మాధ్యమంగా ఉపయోగించుకున్నారని చంద్ర బాబు తెలిపారు. ఆయన మాటలు సామాజిక సమస్యలపై ప్రతిబింబించడానికి ప్రేరణనిచ్చా యన్నారు. ఆయన సందేశాలు లెక్కలేనన్ని జీవితాలను తాకాయని చెప్పుకొచ్చారు. ఆయన నడకలో, సంభాషణలు పలకడంలో, హావభావ విన్యాసంలో ప్రత్యేకతను చూపిస్తారని తెలిపారు. ఈ మేరకు "ఎక్స్"వేదికగా రజనీకాంత్‌కు తన హృదయపూర్వక శుభాకాంక్షలను తెలియజేస్తు న్నట్లు సీఎం చెప్పుకొచ్చారు. సీఎం చంద్రబాబు ట్వీట్‌కు సూపర్ స్టార్ రజనీకాంత్ స్పం దించారు. చంద్రబాబు మాటలు, హృదయ పూర్వక శుభాకాంక్షలు తనను నిజంగా కదిలిం చాయని ఎక్స్ వేదికగా చెప్పుకొచ్చారు. మీ దయగల సందేశం చాలా అర్థం అయిందని తెలిపారు. మీలాంటి వ్యక్తుల ప్రేమ, స్నే హంతో.. సినిమా ద్వారా తన ఉత్తమమైన సందేశాలను అందిస్తానని రజినీ పేర్కొన్నారు. తనకు శుభాకాంక్షలు తెలిపినందుకు సీఎం చంద్రబాబుకు రజనీకాంత్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# ఇక రాష్ట్రంలో వాల్మీకి విప్లవం

## - రాష్ట్ర నాయకుడు కనుమకుంట సుకుమార్ బాబు

పుంగనూరు, ఆగస్టు 16, ప్రభాతవార్త రాష్ట్రంలో మరోసారి వాల్మీకుల విప్లవం మొదలవుతుందని చిత్తూరు జిల్లా వాల్మీకి సంఘం అధ్యక్షుడు, రాష్ట్ర వాల్మీకి సంఘ నాయకుడు కనుమ కుంట సుకుమార్ బాబు అన్నారు. శనివారం ఉదయం ఉమ్మడి చిత్తూరు జిల్లాల వాల్మీకి సంఘాల నాయకుల సమావేశం పట్టణంలో జరిగింది. ఈ సందర్భంగా సుకుమార్ బాబు మాట్లాడుతూ బోయ,వాల్మీకులకు ఎస్టీ హోదా కల్పిస్తామని అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఇంతవరకు స్పందించలేదని అన్నారు. అంతరించిపోయే దశలో ఉన్న వాల్మీకులను తక్షణమే ఎస్టీలుగా ప్రకటించాలని వాల్మీకి కులస్తులకు పునర్జీవనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రపంచంలో అంతరించిపోయే దశలో ఉన్న వాల్మీకి కులస్తులు కనిపించాలంటే ఆంధ్రప్రదేశ్లో మళ్లీ వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించాలని సూచించారు. ఇందుకోసం తాము దశాబ్దాలు తరబడి పోరాటం చేస్తున్నా, ప్రభుత్వాలు విస్మరించాయని, ఇదే నిర్లక్ష్యం కొనసాగితే వాల్మీకి విప్లవం తప్పదని హెచ్చరించారు. ఇందుకోసం రాష్ట్రస్థాయిలో కార్యాచరణకు సిద్ధపడతామని అన్నారు. వాల్మీకుల ఎస్టీ రిజర్వేషన్ పునరుద్ధరణ పై జిల్లాస్థాయి ప్రతినిధుల సమావేశంలో కుప్పం సురేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లోని వాల్మీకి, బోయ కులస్తులకు ఎస్టీ రిజర్వేషన్ పునరుద్ధరించాల్సిన చారిత్రక అవసరం ఉందన్నారు. వాల్మీకులను ఎస్టీలుగా చేరుస్తామని మాట తప్పిన గత ప్రభుత్వం మట్టిలో కలిసిపోయిందని పేర్కొన్నారు. చిత్తశుద్ధి కలిగిన కూటమి ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల నుంచి తీరుకున్న తర్వాతనే, ఇప్పుడు తాము తమ డిమాండ్ నెరవేర్చాలని, ఎన్నికలలో తమ ఇచ్చిన హామీ వెంటనే అమల్లోకి తీసుకురావాలని కోరుతున్నామన్నారు. ఈ ప్రభుత్వం కూడా పట్టించుకోని పక్షంలో వాల్మీకి విప్లవం తప్పదన్నారు. ఈ సమావేశంలో సీనియర్ వాల్మీకి సంఘ నాయకులు కుప్పం సురేష్, రిటైర్డ్ డిఎస్పి సుకుమార్ బాబు, అద్దాల నాగరాజు, న్యాయవాది ఎల్. భాస్కర్, డాక్టర్ సుబ్రహ్మణ్యం, మాడి శంకరప్ప, వి కోట జయ చంద్ర, రెంటకుంట్ల నరసింహులు, బొమ్మనపల మునిస్వామి, కొలిమి శ్రీనివాసులు, టైలర్ శ్రీనివాసులు, పెద్ద పంజాని గంగప్ప, ఏ. కొత్తకోట చిన్న, కే. రెడ్డప్ప, సోమల శంకరప్ప తదితరులు పాల్గొన్నారు.



## - స్త్రీ శక్తి పథకం మహిళలకు సిఎం చంద్రబాబు వరం!

నర్సాపురం డిపోలో తనిఖీలు చేస్తున్న ఆర్టీసి వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం

కుప్పం, ఆగస్టు 16 ప్రభాతవార్త రాష్ట్రంలో ఉన్న ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ఎపిఎస్ ఆర్టీసీ లక్ష్యమని ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం పేర్కొన్నారు. శనివారం పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురం ఆర్టీసీ డిపోను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా డిపో నిర్వహణ, అధికారులు, సిబ్బందిపై వివిధ అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో ఆర్టీసీని లాభాల బాట పట్టించేందుకు చర్యలు చేపట్టామన్నారు. త్వరలోనే ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులో రానున్నాయన్నారు. తద్వారా ఆర్టీసీ నష్టాల బాట నుంచి లాభాల బాటలో పయనిస్తుందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం స్త్రీ శక్తి పథకం సిఎం చంద్రబాబునాయుడు మహిళలకు అందించిన వరం అన్నారు. సుమారు 8వేల దాకా బస్సులు స్త్రీ శక్తి పథకంకు కేటాయించడం జరిగిందన్నారు. అనం తరం ఆర్టీసీ బస్సు ఎక్కి ఉచిత ప్రయాణం చేస్తున్న మహిళలతో ఆయన మాట్లాడారు.

ఉచిత ప్రయాణం పట్ల మహిళలు, యువతులు, వృద్ధులు సంతోషం వ్యక్తం చేస్తూ ఈ పథకం తమకు ఎంతో ఉపయుక్తకరంగా ఉందని పేర్కొన్నారు. రాష్ట్ర విద్య, మౌలిక వసతుల కార్పోరేషన్ ఛైర్మన్ రాజశేఖర్, కుప్పం గంగమ్మగుడి ఛైర్మన్ బిఎంకె రవిచంద్ర, డిపో మేనేజర్, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## బంగారువాకిలిలో శాస్త్రోక్తంగా కృష్ణాష్టమి

### కాళీయమర్ధనుడికి అభిషేకాలు



తిరుమల,ఆగస్ట్ 16ప్రభాతవార్తప్రతినిధి: కలియుగవైకుంఠం తిరుమలలో శ్రీకృష్ణాష్టమి జన్మదినం పురస్కరించుకుని బంగారు వాకిలిలోని ముఖమండపంలో గోకులాష్టమి ఆస్థానం శాస్త్రోక్తంగా జరిపించారు. ఆలయ అర్చకులు, వేదపండితులు టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం పాల్గొన్నారు. ఆలయంలోపల బంగారు వాకిలిలో గరుడాళ్వార్‌సన్నిధికి ఎదురుగా సర్వభూపాల వాహనంపై శ్రీకృష్ణస్వామిని, ఉగ్రశ్రీనివాసమూర్తికి, శ్రీదేవిభూదేవి అమ్మ వార్లను కొలువుదీర్చారు. అక్కడ అర్చకులు వేదమంత్రోచ్చరణల నడుమ శ్రీకృష్ణస్వామికి పాలు,పెరుగు, తేనె, నెయ్యి, చందనం, కొబ్బరిజలంతో ఏకాంత తిరుమంజనం నిర్వ హించారు. అనంతరం ప్రత్యేక నివేదినలు చేశారు. ప్రతి ఏడాది శ్రావణమాసంలో అష్టమితిథిన ఈ పర్వదినం జరుగుతుంది. శనివారం గోకులాష్టమి కావడంతో మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. సాక్షాత్తు ద్వాపరయుగంలో శ్రీకృష్ణపరమ్మాతుడే కలియుగంలో శ్రీవేంక టేశ్వరస్వామిగా ఆవిర్భవించారని భావించి ఈ వేడుకలు జరుగుతాయి. అంతకుముందు శనివారం ఉదయం గోగర్భమ్‌డ్యామ్ ఉద్యానవనంలో కాళీయమర్ధనుడికి ఉద్యానవనవిభాగం ఆధ్వర్యంలో విశేష అభిషేకాలు, పూజలు చేశారు. ప్రసాద నివేదిన ,స్థానిక యువకులు ఉట్టి కొట్టి భక్తులకు అన్నదానం చేపట్టారు. కాగా ఆదివారం మధ్యాహ్నం తిరుమలలో ఉట్లోత్సవం వేడుకగా జరగనుంది.

## తిరుత్తణి సుబ్రమణ్యస్వామికి పట్టువస్త్రాలు సమర్పణ



తిరుమల,ఆగస్ట్ 16ప్రభాతవార్త ప్రతినిధి: తమిళనాడులోని తిరుత్తణిలో వెలసిన శ్రీవళ్లీదేవసమేత సుబ్రమణ్యస్వామికి ఆడికృత్తిక పర్వ దినాన పట్టువస్త్రాలు సమర్పించే భాగ్యం కలగడం ఆనందదాయక మని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు తెలిపారు. చిత్తూరు,తిరుపతిజిల్లాలు ,కర్నాటక, తమిళనాడు సరిహద్దుల నుండి లక్షలాదిమంది భక్తులు తిరుత్తణికి చేరుకుంటున్నారని, వారందరికీ స్వామివారి అనుగ్రహం కలగాలని కోరుకున్నారు. ఆడికృత్తిక సందర్భంగా శనివారం ఉదయం టిటిడి తరపున ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఆలయ పేష్కార్ రామకృష్ణ, పిఎస్ ప్రసన్నకుమార్‌తో కలసి తిరుత్తణికి వెళ్ళారు. అక్కడ ఉదయం ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. తమిళనాడు దేవాదాయశాఖ జాయింట్ కమిషనర్ రమణి, తిరుత్తణి ఆలయ ఛైర్మన్ శ్రీదర్ ,ఆలయ అర్చకులకు టిటిడి పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం ఆలయంలోనికి చేరుకున్న బిఆర్‌నాయుడుకు స్వామివారి దర్శనం చేయించి వేదాశీర్వచనం అందించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన నాయుడుకు తిరుత్తణి ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.

## గోవిందుని సేవలో న్యాయమూర్తులు



తిరుమల,ఆగస్ట్ 16ప్రభాతవార్తప్రతినిధి: గోకులాష్టమి పర్వదినాన శనివారం ఉదయం ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని పలువురు న్యాయమూర్తులు దర్శించుకున్నారు. అందరికి మంచి జరగాలని, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. శనివారం ఉదయం గుజరాత్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సునీత్‌అగర్వాల్, చెన్నై హైకోర్టున్యాయమూర్తి జస్టిస్ జ్యోతిరామన్, విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ దామా శేషాద్రినాయుడు కుటుంబసభ్యులతో కలసి తిరుమలకు వచ్చార. సినీనిర్మాత దగ్గుబాటి సురేశ్‌బాబు ఉదయం తిరుమలకు చేరుకుని ఆలయంలోనికి వెళ్ళారు. అందరూ వేర్వేరుగా విఐపి బ్రేక్‌లో స్వామివారిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు .ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## గుండెపోటు వచ్చిన భక్తుడికి సిపిఆర్ చేసి ప్రాణాలుకాపాడిన పోలీస్ కానిస్టేబుల్!



తిరుమల,ఆగస్ట్ 16ప్రభాతవార్తప్రతినిధి: అసలే తిరుమల భక్తజనసంద్రంగా మారిన సమయంలో ఓ భక్తుడు తీవ్రమైన గుండెపోటుకు గురై క్రిందపడిపోయాడు. ఈ ఘటన ఆలయానికి పడమరమాఢవీధిలో చోటుచేసుకుంది. అక్కడే విధుల్లో ఉన్న తిరుమల 1టౌన్ పోలీస్ కానిస్టేబుల్ గుర్రప్ప సమయస్ఫూర్తితో వెంటనే ఆ భక్తునికి సిపిఆర్ చేయడంతో ప్రాణాలు కాపాడగలిగాడు. తిరుమల అదనపు ఎస్పీ రామకృష్ణ, డిఎస్పీ విజయశేఖర్ తెలిపిన వివరాల మేరకు.. తెలంగాణ రాష్ట్రం సంగారెడ్డిజిల్లా కందిమండలం మామిడిపల్లికి చెందిన మేడం శ్రీనివాసులు(61) కుటుంబంతో కలసి తిరుమలకు వచ్చారు. శుక్రవారం రాత్రి స్వామివారి దర్శనం చేసుకున్నారు. కుటుంబసభ్యులతో పాటు రాత్రి 9.30గంటలకు లడ్డూ వితరణశాలలో లడ్డూలను తీసుకున్నారు. లడ్డూ కౌంటర్ల నుండి వెలుపలకు వచ్చిన అతను పడమరమాఢవీధిలో వెళ్తుండగా ఒక్కసారిగా క్రిందపడ్డాడు. అక్కడే విధుల్లో ఉన్న కానిస్టేబుల్ గుర్రప్ప వెంటనే అతని వద్దకు చేరుకుని సమయస్ఫూర్తితో సిపిఆర్ చేసాడు. వెంటనే అక్కడ నుండి అతనిని అంబులెన్స్‌లో అశ్వినీ ఆస్పత్రికి తరలించాడు. ప్రథమచికిత్స చేయడంవల్ల భక్తుడి ప్రాణాలు కాపాడగలిగారని వైద్యులు తెలిపారు. అనంతరం శ్రీనివాసులును మెరుగైన వైద్యంకోసం తిరుపతి స్విమ్స్‌కు తరలించారు. ప్రస్తుతం స్విమ్స్‌లో కోలుకోవడంతో అతనిని శనివారం మధ్యాహ్నం స్వగ్రామానికి బయలుదేరి వెళ్ళారు. అయితే భక్తుల రద్దీవేళ తనకెందుకులే అన్నట్లు గాక మానవతాదృక్పదంతో వ్యవహరించి సమయస్ఫూర్తితో భక్తుడి ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్ గుర్రప్పను ఆ కుటుంబం కృతజ్ఞతలు తెలిపింది. తిరుమల 1టౌన్ సిఐ విజయకుమార్, స్టేషన్ రైటర్ ఏఎస్ఐ మోహన్‌నాయుడు, సిబ్బంది కానిస్టేబుల్‌ను అభినందించారు.

## కపిలేశ్వరుని ఆలయంలో ఆడికృత్తిక పూజలు



తిరుపతి,ఆగస్ట్ 16ప్రభాతవార్తప్రతినిధి: టిటిడి ఆధ్వర్యంలోని తిరుపతిలో ఉన్న శైవాలయం కపిలేశ్వరస్వామి ఆలయంలో కొలువైన వళ్ళీ దేవయాని సమేత సుబ్రమణ్యస్వామికి ఆడికృత్తిక పూజలు వేడుకగా జరిపించారు. ఆలయ అర్చకులు ఉదయం సుబ్రమణ్యస్వామి ఉత్సవర్లకు పాలు, పెరుగు,తేనె,విబూది, చందనం, కొబ్బరిజలంతో స్నపనతిరుమంజనం నిర్వహించారు. మధ్యాహ్నం మూలవర్లకు అభిషేకం చేశారు. సాయంత్రం ఉత్సవమూర్తులు ఆలయ తిరువీధుల్లో ఊరేగించి భక్తులకు దర్శనం కల్పించారు. ఆడికృత్తిక ఉత్సవాన కపిలేశ్వరుని ఆలయంలో ఈ పూజలు జరిపించడం ఆనవాయితీ. ఈ కార్యక్రమంలో ఆలయ ఎఇఒ సుబ్బరాజు, ఆలయ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఆలయ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు. హారోంహర మురుగా నామంతో కపిలతీర్థం ప్రతిధ్వనించింది.

17-08pg6exHMNWJQE.qxd:17-08pg6exHMNWJQE.qxd 1/1/02 7:00 AM Page 1



# వర్షాకాలంలో రైలు మార్గాల నిర్వహణపై అప్రమత్తంగా ఉండాలి

## - ప్రత్యేక భద్రతా సమావేశంలో రైల్వే జిఎం ఎస్‌కె శ్రీవాత్సవ



వర్షాకాలంలో రైలు మార్గాల నిర్వహణపై జరిగిన సమీక్షలో మాట్లాడుతున్న రైల్వే జీఎం శ్రీవాత్సవ

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 16,ప్రభాతవార్త** ప్రస్తుత వర్షాకాలంలో రైలు మార్గాల నిర్వహణను నిత్యం అప్రమత్తంగా ఉంటూ సమర్థవంతంగా ఎదుర్కోవాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవ అన్నారు. శనివారం రైల్వే నిలయం నుండి ప్రత్యేక భద్రతా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. రైల్వే జోన్ పరిధిలోని వివిధ డివిజన్లలో రుతుపవనాల ప్రభావంపై రైల్వే సిబ్బంది సన్నద్ధత,భద్రతపై ఈ సమావేశంలో ఆయన సమీక్షించారు. జోన్‌కు చెందిన వివిధ విభాగాల ప్రధాన అధికారులతో పాటు సికింద్రా బాద్,హైదరాబాద్, విజయవాడ, గుంతకల్లు, గుంటూరు, నాందేడ్ డివిజన్‌లకు చెందిన డిఆర్ఎంలు, సంబంధిత ఉన్నతాధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో వంతెనలు, సొరంగాలు వాటి నిర్వహణ స్థితిపై ప్రాథమిక దృష్టిని పెట్టాలని సూచించారు. అత్యవసర పరికరాల లభ్యతను ఏదైనా సంఘటన జరిగినప్పుడు అవసరమైన ఇసుక, బండరాళ్లు,పైపుల వంటి అవసరమైన వస్తు సామాగ్రి నిల్వలను కూడా ఆయన సమీక్షించారు. భారీ వర్షాలు కురిసిన పక్షంలో ప్రమాదానికి గురయ్యే వంతెనలు, ట్యాంక్ బండ్‌ల వద్ద రేయింబవళ్లు పర్యవేక్షించేందుకుగాను పెట్రోలింగ్ సిబ్బందిని ముందు జాగ్రత్తగా నియమించాలని ఆయన అధికారులను ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో అవసరమైన తక్షణ చర్యలు చేపట్టేందుకు 24గంటలు రైలు మార్గాలను పర్యవేక్షించాల్సిన అవసరం ఉందన్నారు. సైడ్ వాటర్ డ్రెయిన్లు,వాటర్‌వేలను శుభ్రపరచడం, నిర్వహించడంతో పాటు రైలు కమ్మిలపై వరదనీరు ప్రవహించకుండా,రైలు సాఫీగా నడిచేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలియజేశారు. పరికరాల సురక్షితమైన పని విధానాలను, రైలు కార్యకలాపాలకు సంబంధించిన రిజిస్టర్ల సరైన నిర్వహణ, అవసరమైన అన్ని వర్షాకాల జాగ్రత్తలు చేపట్టాలని ఆయన అధికారులకు, సిబ్బందికి సూచించారు. పర్యవేక్షక సిబ్బంది జోన్ స్థాయి కార్యచరణను నిరంతరం పర్యవేక్షించాలని, ఏవైనా సమస్య ఉత్పన్నం అయిన పక్షంలో తక్షణమే హాజరు కావాలని,వీలైనంత త్వరగా పరిస్థితిని సరిదిద్దాలన్నారు. గ్రూప్ మీటింగ్‌లు, వ్యక్తిగత కౌన్సిలింగ్ సెషన్‌ల ద్వారా భద్రతా కేటగిరీ సిబ్బందికి క్రమం తప్పకుండా అవగాహన కల్పించాలని ఆయన అధికారులకు సూచించారు.

# గణనాధునికి ఘనంగా గ్రామోత్సవం

**కాణిపాకం, ఆగస్టు 26 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారికి శనివారం రాత్రి గ్రామోత్సవంను అత్యంత ఘనంగా నిర్వహించారు. కాణిపాకం ఆలయంలో గోకులాష్టమి పండుగ పర్వదినం సందర్భంగా స్వామివారికి గ్రామోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి కాణిపాకంకు చెందిన ధనంజయ యాదవ్,దేవరాజులు యాదవ్, రేణుగోపాల్ యాదవ్, రాజేంద్ర యాదవ్‌లు ఉభయదాతలుగా వ్యవహరించారు. ఈమేరకు ఆలయంలో ఉదయం స్వామి వారం మూలవిరాట్‌కు ఉభయదారులచే ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అలాగే రాత్రి అర్చకస్వాములు సిద్ధి బుద్ధి సమేత గణనాధుని ఉత్సవమూర్తులను అలంకార మండపంలో వుంచి అలంకరించి వేదపండితుల మంత్రోచ్ఛరణ నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించి ధూపదీప నైవేద్యాదాలను సమర్పించారు. అనంతరం అలంకరించిన మూషిక వాహనంపై స్వామి, అమ్మవార్లను వుంచి మంగళవాయిద్యాలు నడుమ గ్రామ పురవీధుల గుండా ఘనంగా ఊరేగించారు. ఈకార్యక్రమంలో ఆలయ ఈఓ పెంచల కిషోర్, అధికారులు, అర్చకులు వివిధ ప్రాంతాలనుండి వచ్చిన భక్తులు, ఉభయదారులు పాల్గొన్నారు.

# మట్టిలో మాణిక్యాలను ప్రభుత్వ స్కూల్ ద్వారా వెలికి తీయడమే లక్ష్యం :మంత్రి నారాయణ



**నెల్లూరు, ఆగష్టు 16, ప్రభాతవార్త-వైద్యం** నాణ్యమైన విద్య లేక.. ఎంతో మంది ప్రతిభ కలిగిన విద్యార్థులు చదువుకోలేకపోతున్నారని, వారికి కార్పొరేట్ తరహాలో విద్యను అందించడమే తన లక్ష్యమని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని 15 ఉన్నత పాఠశాలను వీఆర్ హైస్కూల్ తరహాలోనే అభివృద్ధి చేస్తానన్నారు. శనివారం నగరంలోని 9వ డివిజన్ చిన్న బాలయ్య, 14వ డివిజన్‌లోని మల్లెల సంజీవయ్య, 45వ డివిజన్లోని నగర పాలక ఉన్నత పాఠశాలలను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మున్సిపల్ పాఠశాలల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. రాబోయే జూన్ మాసం నాటికి నగరంలోని 15 ఉన్నత పాఠశాలలను అన్ని హంగులతో పూర్తి స్థాయిలో తీర్చిదిద్దుతామన్నారు. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన పీ4 విధానంలో అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వ నూతన విద్యా విధానాన్ని అనుసరించి నర్సరీ నుండి 12వ తరగతి వరకు ఒకే ప్రదేశంలో పాఠశాలలు ఉండే విధంగా చర్యలు చేపడతామన్నారు. త్వరలోనే ఎస్టిమేట్స్ తయారు చేయించామని ఆదేశించామన్నారు. నిన్న ప్రారంభించిన స్త్రీ శక్తి పథకానికి మహిళల నుంచి అనూహ్య స్పందన వచ్చిందన్నారు. మహిళల ఆనందానికి హద్దులు లేవని అన్నారు. రాష్ట్రంలో ఖజానా ఖాళీగా ఉన్నా చంద్రబాబు అపార అనుభంతో రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నారన్నారు. అదేవిధంగా నెల్లూరు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామన్నారు. నగర ప్రజలకు మంచినీటి సౌకర్యంతో పాటు అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ కూడా త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. కాలువలకు ఇరు వైపులా గోడలు నిర్మించి, స్లాబు సైతం వేస్తామని అప్పుడు మాత్రమే దోమలు లేని నగరంగా తీర్చిదిద్దే అవకాశం ఉంటుందన్నారు. నగరంలోని అల్లీపురం, దొంతాలి డంపింగ్ యార్డుల్లో ఎన్నో ఏళ్లుగా పేరుకుపోయిన చెత్తను పూర్తి స్థాయిలో తొలగిస్తామన్నారు. ఏసీ నగర్లోని మల్లెల సంజీవయ్య పాఠశాలలో కరాటే సాధన చేస్తున్న విద్యార్థులతో మంత్రి ఫొటోలు దిగి మెరిట్ సాధించిన కరాటే విద్యార్థులకు మెడల్స్ అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ నందన్‌తో పాటు టీడీపీ సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి కువ్వారపు బాలాజీ, 9వ డివిజన్ పాకాల పెంచలయ్య, నాగేశ్వరరావు, సురేష్, సుబ్బలక్ష్మి, మంగమ్మ, 14వ డివిజన్ కార్పొరేటర్ రక్తం ప్రతాప్‌రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ పసుపులేటి మల్లిఖార్జున, క్లస్టర్ ఇన్‌ఛార్జీ ఉచ్చి భువనేశ్వర్ ప్రసాద్, 15వ డివిజన్ ప్రెసిడెంట్ చౌదరి, 45వ డివిజన్ పుట్ట అజయ్‌రెడ్డి, వేనాటి శ్రీకాంత్‌రెడ్డి, పోకల రవి, ఎద్దు మహేష్, టీడీపీ ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డా.కత్తి పద్మారావుకు విమలాశాంతి సాహిత్య జీవిత సాఫల్య పురస్కారం

**అనంతపురం, ఆగస్టు 16 ప్రభాతవార్త బ్యూరో** తెలుగు సాహిత్యంలో విశేషమైన కృషి చేసి, ఏడు పదుల వయసు పైబడిన ఒక ప్రముఖ సాహితీవేత్తకు ఇస్తున్న విమలాశాంతి సాహిత్య జీవిత సాఫల్య పురస్కారాన్ని 2025 సంవత్సరానికి గాను ప్రముఖ కవి, సాహితీవేత్త డా.కత్తి పద్మారావుకు అందజేయాలని నిర్వాహకులు నిర్ణయించారు. రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రముఖ సాహిత్య వేత్తలు ఆచార్య రాచపాళెం చంద్రశేఖర రెడ్డి (రాయలసీమ), కె.పి అశోక్ కుమార్(తెలంగాణ), గంటేడ గౌరునాయుడు(కోస్తా) జ్యూరీ సభ్యులుగా, మా సాహిత్య సంస్థ సూచించిన నియమ నిబంధనలను అనుసరించి, కొంతమంది సుప్రసిద్ధ సాహిత్య కురువృద్ధుల పేర్లను, వారి అపారమైన నిబద్ధ సాహిత్య కృషిని పరిగణనలోకి తీసుకొని, డా.కత్తి పద్మారావుని ఏకగ్రీవంగా మా విమలాశాంతి సాహిత్య జీవిత సాఫల్య పురస్కారం 2025 కోసం ఎంపిక చేశారు అని ప్రముఖ కవి, సాహితీవేత్త శాంతి నారాయణ ఒక ప్రకటనలో తెలియజేశారు. జ్యూరీ సభ్యుల ఏకగ్రీవ ఎంపికను సగౌరవంగా ఆనందంగా ఆమోదిస్తూ డా.కత్తి పద్మారావుకు ఈ పురస్కారాన్ని ప్రకటిస్తున్నాను అని ఆయన తెలియజేశారు. మహా సంస్కృతాంధ్ర భాషాపండితుడు, కవి, గొప్ప చరిత్రకారుడు, సామాజిక తత్వవేత్త, బుద్ధిస్టు, అంబేద్కరిస్టు, మూర్తీభవించిన దళిత బహుజన స్త్రీవాది, హేతువాది, మహా మానవతావాది కత్తి పద్మారావు ఆయన వెల్లడించారు. కట్టెల మోపు, ఈ యుగం మాది, ఒక అస్పృశ్యుని యుద్ధగాథ, తెలుగు సాహిత్య చరిత్ర, ఆత్మగౌరవ స్వరం వంటి శతాధిక గ్రంథ కర్తే కాదు, దళిత మహోద్యమ వ్యవస్థాపకుడు, అంబేద్కరిజమే తన వాక్కు, వాగ్స్వరంగా, శ్వాసా ధ్యాసగా, నడకగా జీవిస్తున్న మహా నిబద్ధ జీవనశిల్పి అని ఆయన వెల్లడించారు



# ఇంద్రకీలాద్రిలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 16, ప్రభాతవార్త** దుర్గమ్మవారి ఆలయంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. శనివారం శ్రీకృష్ణ స్వామివార్లకు అభిషేకాలు, పూజాదికాలు వేదోక్తంగా నిర్వహించారు. అనంతరం చూడముచ్చటగా అలంకరించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. ఇఓ వికె శీనా నాయక్ దంపతులు ఈ పూజల్లో పాల్గొన్నారు. దేవస్థానం స్థానాచార్యులు, వైదిక కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం ధూప, దీప నివేదనలను సమర్పించి భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు. దుర్గమ్మవారి ఆలయంలోని వైద్యసహాయ కేంద్రం పూర్తిస్థాయిలో అందుబాటులోకి తేవాలని ఇఓ వికె శీనా నాయక్ ఆదేశించారు. శనివారం ఆయన ఆలయంలోని వైద్య కేంద్రాన్ని పరిశీలించి చిన్నపాటి ఇరుకుగదిలో ఆరోగ్యకేంద్రం నిర్వహించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విశాలంగా వెలుగు బాగా వుండేలా వైద్యకేంద్రం ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. దుర్గమ్మవారి ఆలయంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి శనివారం విస్సన్నపేటకు చెందిన గణపవరపు ఉమాదేవి, వెంకట విజయ రామసాయి సతీమణి పేరున రు.1,00,116లను విరాళంగా అందించారు. అలాగే గొల్లపూడికి చెందిన గణేష్‌ట్రాన్స్‌పోర్ట్ యజమాని వివి రామప్రసాద్ దంపతులు రు.1,01,116ల విరాళాన్ని వారి కుటుంబసభ్యులు జ్యోతిర్మయి, కుమారులు తిరుమలేష్, కోడలు మానస్వి, రెండో కుమార్డు సాయి తేజేష్ లు అందించారు. ఇదేవిధంగా శ్రీ అమ్మవారి ఉచిత ప్రసాద వితరణకు రు.1,00,116ల విరాళాన్ని విజయవాడలోని శ్రీ దుర్గాభవాని ధర్మ ప్రచార పరిషత్ కు చెందిన ధారపు వెంకట రామప్రసాద్, సతీమణి ఇందుమతి, వారి తల్లిదండ్రులు ధారపు కేశవరావు, లక్ష్మి కాంతమ్మ, మామ చింత వెంకటేశ్వరరావు, నాగమణి దంపతుల పేరిట విరాళంగా అందించారు. ఆయా దాతలకు దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన అనంతరం వారికి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు.

# పోలవరం కాపర్‌డ్యామ్ స్వల్ప కుంగుబాటు

## పది అడుగుల వెడల్పు ఎనిమిది అడుగుల లోతు చిన్నగొయ్యి

**హైదరాబాద్, ఆగస్టు 16,ప్రభాతవార్త:** పోలవరం ప్రాజెక్టులో ఎగువ కాఫర్ డ్యాం ఎడమ వైపు ఎగువన స్వల్పంగా కూలిపోవడం నీటిపారుదలశాఖ అధికారులు గర్తించారు .పోలవరం ప్రాజెక్టు కాఫర్ డ్యాం వద్ద మట్టి కుంగడంతో ఎన్‌డిఎస్‌ఎ కేంద్రప్రభుత్వం సౌజన్యంతో ఆంధ్రప్రదేశ్‌లో నిర్మిస్తున్న పోలవరం డ్యాంభద్రతపై చర్చకు దారి తీసింది.సిడబ్ల్యుసి అధికారి చంద్రశేఖర్ అయ్యర్ నేతృత్వంలో పోలవరం డ్యాం కోసం నిర్మించిన నిర్మాణాలు గతంలో కొట్టుకుపోయి భారీగా ఆర్థిక నష్టం కలిగింది.ప్రస్తుతం 10 అడుగుల వెడల్పు. 7 నుంచి 8 అడుగుల లోతున చిన్నగోతి ఏర్పడింది. శుక్రవారం ఉదయం దీన్ని గుర్తించిన అధికారులు యుద్ధప్రాతిపదికన ఆ ప్రాంతాన్ని పటిష్ఠపరిచే పనులు పూర్తిచేశారు. ప్రస్తుతం పోలవరం వద్ద గోదావరి నీటిమట్టం +28 మీటర్ల వద్ద ఉంది. పైగా ఎగువనే నిర్మాణంలో వాడిన మెటీరియల్ మట్టి పడిపోయింది తప్ప దిగువ నుంచి ఎలాంటి సమస్య లేదు. దిగువన ఇప్పటికే బట్రస్ డ్యాం నిర్మాణం పూర్తి చేసినందువల్ల ఎగువ కాఫర్ డ్యాం కట్టడానికి వచ్చిన సమస్య ఏమీ లేదని జలవనరుల శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ నరసింహమూర్తి తెలిపారు. ఆయనతో పాటు పోలవరం ఎస్‌ఈ రామచంద్రరావు ఆ ప్రాంతాన్ని సందర్శించినారు. మట్టి మెటీరియల్ జారినంత మేర పటిష్ఠపరిచే పనులు చేయించారు. ప్రధాన జలాశయం నిర్మాణమయ్యే లోపు నీటిని మళ్లించేందుకు వీలుగా నిర్మించిన తాత్కాలిక కట్టడమే ఇది. ఎగువ కాఫర్ డ్యాం కడుతారు. దీనికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకే విదేశీ నిపుణుల బృందం సిఫార్సు మేరకు బట్రస్ డ్యాం నిర్మించారు. ఎగువ కాఫర్ డ్యాం పైనుంచి పోశమ్మ గండి వైపు (అల్లూరి సీతారామరాజు జిల్లా) నుంచి వాహనాలు కూడా ప్రయాణిస్తున్నాయి. 2022 ఆగస్టులో గోదావరికి భారీ వరదలు వచ్చాయి. అప్పట్లో మరింత పరద పెరుగుతుందేమోనన్న ఉద్దేశంతో ఎగువ కాఫర్ డ్యాం వెడల్పు 9 మీటర్లు ఉండేలా,ఎత్తు మరో 2 మీటర్ల మేర పటిష్ఠం చేశారు. అలా పైన పెంచిన ప్రాంతంలో మాత్రమే ఇప్పుడు కొద్దిగా జారిందని అధికారులు వివరించారు. మళ్లీ వాహనాల రాకపోకలు కూడా ప్రారంభమయ్యాయని, సమస్య ఏమీ లేదని తెలిపారు. నిరంతరం పర్యవేక్షణ ఏర్పాటు చేశామని వెల్లడించారు.



# సర్దార్ గౌతు లచ్చన్న జయంతి సందర్భంగా సిఎం చంద్రబాబు నివాళి

**విజయవాడ,ఆగస్టు16,ప్రభాతవార్త ప్రతినిధి:** విలువల కోసం నిరంతరం కృషి చేసిన సర్దార్ గౌతు లచ్చన్న యావత్ జాతికి ఒక స్ఫూర్తి దాయకులని సీఎం చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లోని తన కార్యాలయంలో చంద్రబాబు నాయుడు గౌతు లక్షన్న 116వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి సీఎం చంద్రబాబు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానిస్తూ సమాజంలో సమానత్వం, న్యాయం, మానవత్వం బలంగా స్థిరపడతాయి. ఆయన ఆలోచనలు, ఆయన పోరాట పటిమ కొత్త తరానికి ప్రేరణగా నిలుస్తాయి. ఆధునికత, మారుతున్న విలువల మధ్య యువతకు దిశా నిర్దేశం కావలసిన సమయం ఇదన్నారు. అలాంటి సందర్భంలో గౌతు లచ్చన్న జీవితం ఒక మార్గదర్శక దీపం. ఆయన కృషి ద్వారా సమాజం కోసం త్యాగం అంటే ఏమిటో, నిజమైన ప్రజాసేవ అంటే ఏమిటో తెలుసుకోవచ్చు. సమాజంలో శాశ్వత మార్పు రావాలంటే త్యాగం, పట్టుదల, నిజాయితీతో కూడిన నాయకత్వం అవసరం. అలాంటి అసమాన్య నేతలలో ఒకరు సర్ధార్ గౌతు లచ్చన్న. ఆయన జీవితమంతా పేదల కోసం, కూలీల కోసం, వెనుకబడిన వర్గాల కోసం అంకితమైంది. సాధారణ కుటుంబం నుండి వచ్చినా, సమాజంలో న్యాయం నెలకొల్పడమే తన కర్తవ్యమని భావించి, అన్యాయానికి ఎదురు నిలిచిన ధైర్యవంతుడు ఆయన. గౌతు లచ్చన్న జీవితం ఒక ఉద్యమ గాథ.

సామాన్య ప్రజల కోసం, బలహీన వర్గాల హక్కుల కోసం ఎన్ని కష్టాలు వచ్చినా వెనక్కి తగ్గని స్వభావం ఆయనకు ఉన్నది. రాజకీయాలు ఆయనకు అధికారం కోసం మార్గం కాదు, సేవ కోసం వేదిక. సమాజంలో సమానత్వం నెలకొల్పడమే ఆయన ప్రధాన ఆశయం అని అన్నారు.

# ఉద్యమాల నిప్పుకణిక డా.సర్దార్ గౌతులచ్చన్న

## గౌతు లచ్చన్న శతజయంతి సభలో మంత్రులు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, సవిత, అనగాని సత్యప్రసాద్ తదితరులు



**విజయవాడ, ఆగస్ట్ 16,ప్రభాత వార్తప్రతినిధి:** సమాజంలో అస మానతలను తొలగించేందుకు డా. సర్ధార్ గౌతు లచ్చన్న చేసిన పోరాటాలు, రైతు బడుగు బలహీన వర్గాల కోసం చేసిన నిరసనలు, నిరాహార దీక్షలు, రైలు రోకోలు ఆయన ధైర్యసాహసాలకు నిదర్శనమని, గౌతు లచ్చన్న పదవులు కోసం కాకుండా ప్రజల కోసం పోరాడారని అందుకే ఆయనను నేటికీ ఉద్యమాల నిప్పుకణికగా గౌరవంగా స్మరించుకుంటామని రాష్ట్ర వ్యవసాయ,సహకార, మార్కెటింగ్, పశుసంవర్థక, మత్స్యశాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. డా. సర్ధార్ గౌతు లచ్చన్న 116 జయంతిని రాష్ట్ర ప్రభుత్వం బీసీ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హాజరై సర్ధార్ గౌతు లచ్చన్న విగ్రహానికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో గౌతు లచ్చన్న పేరు ఒక అజరామరం అని, సామాజిక న్యాయం కోసం, అణగారిన వర్గాల కోసం, రైతు కూలీల కోసం, వెనుకబడిన వర్గాల కోసం తన జీవితాన్ని అంకితం చేసుకున్న మహానుభావుడు లచ్చన్న అని అన్నారు. తెలుగునాడు స్వాతంత్ర్యం కోసం పోరాడిన రోజుల నుండే ఆయన జీవితానికి ఉద్యమాలే పునాది. సాదాసీదా కుటుంబంలో పుట్టినా, లక్ష్యమున్న నాయకుడిగా ఎదిగి, న్యాయం కోసం కఠినంగా నిలబడిన "సర్దార్" అన్న బిరుదును ప్రజలే అందచేశారని తెలిపారు. రాజకీయాల్లో ఎప్పటికీ మాయమవని ఒక వెలుగుదీపంలా ఆయన కీర్తి నిలిచిపోయిందని, నిజాయితీ, అంకితభావం, ధైర్యం ఈ మూడు గౌతు లచ్చన్న వ్యక్తిత్వానికి ప్రతిరూపాలని అన్నారు. ప్రజల కోసం నిరంతరం కృషి చేసిన లచ్చన్న , యావత్ జాతికి ఒక స్ఫూర్తి ప్రదాత అని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. సమాజంలో సమానత్వం, న్యాయం, మానవత్వం బలం గా స్థిరపడ తాయి. ఆయన ఆలోచ నలు, ఆయన పోరాట పటిమ కొత్త తరానికి ప్రేరణగా నిలు స్తాయి. ఆధునికత, గ్లోబలైజేషన్ ప్రభా వంతో మారుతున్న విలువల మధ్య యువతకు దిశా నిర్దేశం కావలసిన సమయం ఇది. అలాంటి సందర్భంలో గౌతు లచ్చన్న జీవితం ఒక మార్గదర్శక దీపం. ఆయన కృషి ద్వారా సమాజం కోసం త్యాగం అంటే ఏమిటో, నిజమైన ప్రజాసేవ అంటే ఏమిటో తెలుసుకోవచ్చు. సమాజంలో శాశ్వత మార్పు రావాలంటే త్యాగం, పట్టుదల, నిజాయితీతో కూడిన నాయకత్వం అవసరం. అలాంటి అసమాన్య నేతలలో ఒకరు సర్దార్ గౌతు లచ్చన్న. ఆయన జీవితమంతా పేదల కోసం, కూలీల కోసం, వెనుకబడిన వర్గాల కోసం అంకితమైంది. సాధారణ కుటుంబం నుండి వచ్చినా, సమాజంలో న్యాయం నెలకొల్పడమే తన కర్తవ్యమని భావించి, అన్యాయానికి ఎదురు నిలిచిన ధైర్యవంతుడు ఆయన. గౌతు లచ్చన్న జీవితం ఒక ఉద్యమ గాథ. సామాన్య ప్రజల కోసం, బలహీన వర్గాల హక్కుల కోసం ఎన్ని కష్టాలు వచ్చినా వెనక్కి తగ్గని స్వభావం ఆయనకు ఉన్నది. రాజకీయాలు ఆయనకు అధికారం కోసం మార్గం కాదు, సేవ కోసం వేదిక. సమాజంలో సమానత్వం నెలకొల్పడమే ఆయన ప్రధాన ఆశయం అని అన్నారు. రైతు పట్ల ఆయనకున్న అనుబంధం అంతులేనిది. రైతు హక్కుల కోసం న్యాయస్థానాల వరకు వెళ్లి పోరాడిన వ్యక్తి ఆయనే. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడాలంటే రైతే బలపడాలని ఆయన ఎప్పుడూ నమ్మారు. పేద కూలీలకు, శ్రామికులకు, గిరిజనులకు ఎప్పటికీ అండగా నిలిచిన నాయకుడు.

# బుడమేరును ప్రక్షాళన చేయండి

## రాష్ట్ర బిఎస్పీ అధ్యక్షుడు బందెల గౌతమ్ కుమార్



విజయవాడ,ఆగస్టు16,ప్రభాతవార్తప్రతినిధి: గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా విజయవాడ నగర ప్రజలు పరివాహక ప్రాంతాల ప్రజలు తీవ్ర ఆందోళన గురవుతున్నారని బహుజన్ సమాజ్ పార్టీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్ అన్నారు. తక్షణమే బుడమేరు ప్రక్షాళన చేయాలని విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ. సీఎం చంద్రబాబు ప్రభుత్వం వచ్చిన తర్వాత బుడమేరు ప్రక్షాళన చేస్తానని...ఇప్పుడేమో బుడమేరు రాదు.. ప్రజలు అధర్య పడొద్దు అంటూ అబద్ధపు మాటలు చెబుతున్నారని తక్షణమే బుడమేరును ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు. గత సెప్టెంబర్ లో విజయవాడ పరిసర ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని తెలిపారు. బుడమేరు వస్తుందన్న విషయం అధికారులకు ప్రభుత్వానికి తెలిసిన ప్రజలు ఎవరిని ముందుగానే హెచ్చరించిన సందర్భాలు లేవన్నారు. చిన్నపాటి వర్షం పడుతుంటేనే నగరంలోని ప్రజలు బెంబేలెత్తిపోతున్నారని వారికి భరోసా కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. విజయవాడ నగరాన్ని వరదలు ముంచెత్తిన విషయంలో భాగంగానే నగరంలో సగ భాగం దాదాపు పది రోజులు పాటు వరద బురదలోని చిక్కుకొని ఉందన్నారు... కొందరు ప్రాణాలు కూడా కోల్పోయార న్నారు.

# కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ముఖ్యమంత్రి జగన్

**విజయవాడ,ఆగస్టు16,ప్రభాతవార్తప్రతినిధి:** అధర్మం ఎంత బలంగా ఉన్నా - అది తాత్కాలికం. ధర్మం ఎంత నెమ్మదిగా ముందుకెళ్లినా - అది శాశ్వతం. శ్రీకృష్ణుని జీవితం దీనికి నిదర్శనం." ఈ కృష్ణాష్టమి మీకు శాంతిని, ప్రేమను, విజయాన్ని తీసుకు రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ అందరికీ కృష్ణాష్టమి శుభాకాంక్షలు. "ఎక్స్"వేదికగా శుభాకాంక్షలు తెలిపారు ఆయన కృష్ణతత్వం జీవితం ఆమోఘమన్నారు."అధర్మం ఎంత బలంగా ఉన్నా - అది తాత్కాలికం. ధర్మం ఎంత నెమ్మదిగా ముందుకెళ్లినా - అది శాశ్వతం. శ్రీకృష్ణుని జీవితం దీనికి నిదర్శనం." ఈ కృష్ణాష్టమి మీకు శాంతిని, ప్రేమను, విజయాన్ని తీసుకు రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ అందరికీ కృష్ణాష్టమి శుభాకాంక్షలు అని జగన్ తన పోస్టులో పేర్కొన్నారు.

# నటునిగా స్వర్ణోత్సవం జరుపుకుంటున్న రజినీకాంత్‌కు డిసిఎం పవన్ శుభాకాంక్షలు

**విజయవాడ,.ఆగస్టు 16,ప్రభాతవార్తప్రతినిధి:** సూపర్ స్టార్ రజినీకాంత్ సినీ రంగ ప్రవేశం చేసి 50 ఏళ్లు పూర్తి చేసుకున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు.సినీ జీవితంలో స్వర్ణోత్సవం చేసుకుంటున్న సూపర్ స్టార్ రజినీకాంత్ కి ఈ సందర్భంగా ఆయన హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తరాలు మారుతున్నా రజినీకాంత్ అంటే.. సినీ ప్రియుల్లో ఆ ఆనందోత్సాహాల వన్నె తగ్గలేదని చెప్పారు. ఆ స్థాయి అభిమానులను దక్కించుకున్న అగ్రశ్రేణి కథానాయకుడు రజనీకాంత్ అని కొనియాడారు. నటుడిగా 5 దశాబ్దాల ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్నారని ప్రశంసించారు. వెండి తెరపై'సూపర్ స్టార్ రజిని' అని టైటిల్ కనిపించగానే థియేటర్ ఏ విధంగా మార్మోగుతుందో పలుమార్లు తాను చెన్నైలో చూశానని ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ గుర్తు చేసుకున్నారు. నటుడిగా ఆయన ప్రయాణం ఎందరికో స్ఫూర్తిగా నిలిచిందన్నారు. ప్రతినాయక పాత్ర పోషించినా.. కథానాయకుడిగా మెప్పించినా రజినీకాంత్ తనదైన స్టైల్‌ను చూపించి ప్రేక్షకుల మదిలో చెరగని ముద్ర వేశారంటూ ప్రశంసించారు. రజనీ నడకలో.. సంభాషణలు పలకడంలో.. హావభావ విన్యాసంలో ప్రత్యేకతను చూపిస్తారని పేర్కొన్నారు. రజినీకాంత్ స్టైల్స్‌కి నవతరం ప్రేక్షకుల్లోనూ అభిమానులున్నారన్నారు. నటుడిగా శిఖరాగ్ర స్థాయికి చేరిన రజినీకాంత్ మహావతార్ బాబాజీ భక్తుడిగా ఆధ్యాత్మిక విషయాలు, యోగా సాధనపై ప్రత్యేక శ్రద్ధ చూపడం.. ఆయనలో భక్తి భావాన్ని, ధార్మిక విశ్వాసాలను తెలియజేస్తుందని తెలిపారు. నటుడిగా స్వర్ణోత్సవ సంబరాలు చేసుకుంటున్న రజినీకాంత్ మరిన్ని విభిన్న పాత్రలతో సినీ ప్రియులను మెప్పించాలని తాను ఆకాంక్షిస్తున్నానని స్పష్టం చేశారు పవన్. రజినీకాంత్‌కి సంపూర్ణ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు అందించాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నానన్నారు.

# కటకటాల వెనుకకు ఉగ్రవాది!

## నూర్ మహమ్మద్ పై దేశద్రోహం కేసు నమోదు!

**ధర్మవరం,ఆగస్టు16(ప్రభాతవార్త)** ధర్మవరంలో ఎన్ఐఏ, ఐబి పోలీస్ అధికారుల తనిఖీల్లో ఆధారాలతో సహా పట్టుబడిన నూర్ మహమ్మద్ కటకటాల పాలయ్యాడు. శనివారం ధర్మవరంలో తనిఖీలు నిర్వహించి ఉగ్రవాది నూర్ మహమ్మద్ నివాసంలో లభ్యమైన 16 మొబైల్ సిమ్ లు, ఒక సాటిలైట్ మొబైల్ తో పాటు ఉగ్రవాద సాహిత్యం స్వాధీనం చేసుకోవడంతో పాటు నూర్ మహమ్మద్ సాగించిన కార్యకలాపాలపై విచారణ నిర్వహించారు. ఎన్ఐఏ అధికారులు నిర్వహించిన లోతైన విచారణలో అనేక కీలక విషయాలు వెలుగు చూశాయి. దాదాపు పాకిస్తాన్ కు చెందిన 29 సోషల్ మీడియా ఉగ్రవాద గ్రూపులలో కీలక సభ్యుడిగా నూరు మహమ్మద్ ఉగ్రవాద కార్య కలాపాలు కొనసాగించినట్టు ఆధారాలతో సహా బయటపడ్డాయి. దీంతో పోలీసు అధికారులు నూర్ మహమ్మద్ ను న్యాయస్థానం ముందు హాజరు పరిచి దేశద్రోహం కేసు నమోదు చేసి జ్యుడిషియల్ రిమాండ్ కు తరలించినట్టు తెలిపారు . భారీ పోలీసు బందోబస్తు మధ్య కదిరి అదనపు జ్యుడీషియల్ న్యాయాధికారి ఎదుట ఉగ్రవాదిని హాజరపరిచారు ధర్మవరం పోలీసులు. పరిశీలించిన న్యాయాధికారి పి.లోకనాథం ఉగ్రవాదిని ఈ నెల 29 వరకు జ్యుడిషల్ కస్టడీకి ఆదేశించారు. ఉగ్రవాద నిందితుడిని కడప సెంట్రల్ జైలుకు భారీ పోలీసు బందోబస్తుల మధ్య తరలించినట్టు పోలీసు వర్గాలు తెలిపాయి.

# కోనలో వైభవంగా పెనుశిల లక్ష్మీనృసింహుని కళ్యాణోత్సవం

**రాపూరు (నెల్లూరు), ఆగష్టు 16, ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శనివారం శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున 4.30కి స్వామి వారి మూలమూర్తికి అభిషేకం గోపూజ, పూలాంగి సేవ నిర్వహించారు. శ్రీ కృష్ణాష్టమి పర్వదినం సందర్బంగా ఉదయం స్వామి వారి ఉత్సవ మూర్తులకు స్నపన తిరుమంజనం(అభిషేకం) నిర్వహించారు. ఉదయం 9.30కి స్వామి వారి ఆస్థాన మండపంలో స్వామి వారికి ఉభయ దేవేరులైన ఆధిలక్ష్మి,చెంచులక్ష్మి అమ్మవార్లతో వేదపండితులు,వేద మంత్రోచ్ఛరణలతో కళ్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం స్వామి,అమ్మవార్లను తిరుచ్చిపై వుంచి తిరుచ్చిఉత్సవం నిర్వహించారు. తదుపరి స్వామి అమ్మవార్లకు సహస్ర దీపాలంకరణ మండపంలో ఊంజల్ సేవ నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన భోజన,వసతి ఏర్పాట్లను ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో సినియర్ సహాయకుడు పాలవల్లి లక్ష్మి నారాయణ, ఎఇ వినోద్, సిబ్బంది నరసింహా, వెంకటసుబ్బయ్య, తదితరులు పర్యవేక్షించారు.స్వామి వారి పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా ఆలయ ప్రధానార్చకులు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, అర్చక స్వాములు గుండ్లూరు శశి స్వామి, మధు స్వామి, వర్ధన్ స్వామి, వెంకట బాలజీ స్వామి, వినోద్ స్వామి, నాగరాజు స్వామి, సాయి స్వామి తదితరులు నిర్వహించారు.

17-8Pg5.qxd:17-8Pg5.qxd 1/1/02 5:47 AM Page 1



# హిమాచల్ వరదల్లో భారీ నష్టం

## 257 మందికిపైగా మృతి, మరో 200 మంది ఆచూకీ గల్లంతు





**సిమ్లా, ఆగస్టు 16:** హిల్‌స్టేట్ హిమాచల్ ప్రదేశ్‌ను భారీ వర్షాలు అతలాకుతలం చేశాయి. క్లౌడ్‌బరస్ట్, ఆకస్మిక వరదలకు భారీగా ఆస్తి, ప్రాణ నష్టం సంభవించింది. ఈ ఏడాది జూన్ 20న రుతుపవనాలు ప్రారంభమైనప్పటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా 250 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీ తెలిపిన వివరాల ప్రకారం రుతుపవనాలు ప్రారంభమైనప్పటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా 257 మంది ప్రాణాలు కోల్పోయారు. అందులో వర్షం కారణంగా సంభవించిన ప్రమాదాలు.. కొండ చరియలు విరిగిపడటం, ఆకస్మిక వరదలు, క్లౌడ్‌బరస్ట్‌లు, ఇళ్లు కూలిపోవడం, నీటిలో మునిగిపోవడం, విద్యుత్ షాక్ వంటి ప్రమాదాల కారణంగా 133 మంది మరణించగా, రోడ్డు ప్రమాదాల్లో 124 మంది ప్రాణాలు కోల్పోయారు. అత్యధికంగా మండి జిల్లా తీవ్రంగా ప్రభావితమైంది. ఈ జిల్లాలో వర్షం కారణంగా సంభవించిన ప్రమాదాల్లో 26 మంది మరణించారు. ఆ తర్వాత కాంగ్రాలో 28 మంది, చంబాలో 10 మంది, కులులో 11 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇక బిలాస్‌పూర్, కిన్నౌర్, సిమ్లా, సిర్మౌర్, సోలన్, లాహౌత్‌స్పితి, హామీర్‌పూర్, ఉనాలో కూడా మరణాలు సంభవిం చాయి. రోడ్డు ప్రమాదాల కారణంగా మండి (21), చంబా (20), సిమ్లా (15), కాంగ్రా (12), కిన్నౌర్‌లో 12 మరణాలు సంభవించాయి. ఇక ఇప్పటి వరకూ 331 మంది గాయపడ్డారు.

ఈ వర్షాలకు భారీగా ఆస్తి నష్టం కూడా సంభవించింది. రోడ్డు, విద్యుత్ లైన్లు, నీటి సరఫరా పథకాలు వంటి ప్రజా మౌలిక సదుపాయాలూ తీవ్రంగా దెబ్బతిన్నాయి. వేలాది ఇళ్లు ధ్వంసమయ్యాయి. మరికొన్ని పాక్షికంగా దెబ్బతిన్నాయి. రూ.లక్షలు విలువ చేసే పంటలు నీటిపాలయ్యాయి. కొండచరియలు విరిగిపడటం, వరదలకు రోడ్లు కొట్టుకుపోవడం వంటి కారణాలతో రాష్ట్ర వ్యాప్తంగా మూడు జాతీయ రహదారులు సహా 455 రోడ్లు బ్లాక్ అయ్యాయి. కులు జిల్లాలో 73 రోడ్లు మూసివేశారు. ఆ తర్వాత మండిలో 58, సిమ్లాలో 58 రోడ్లను అధికారులు మూసివేశారు. విద్యుత్ సరఫరా కూడా పూర్తిగా దెబ్బతిన్నది. కులులో 145, సిమ్లాలో 63 సహా మొత్తం 681 ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతిన్నాయి. 182 నీటి సరఫరా పథకాలు ప్రభావితమయ్యాయి. రానున్న రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. దీంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అనవసరమైన ప్రయాణాలను నివారించాలని, వాతావరణ శాఖ అధికారుల సూచనలను పాటించాలని విజ్ఞప్తి చేశారు.

### విఖ్రోలిలో విరిగిపడిన కొండచరియలు

#### ఇద్దరు మృతి, మరో ఇద్దరికి గాయాలు

**ముంబయి, ఆగస్టు 16:** వాణిజ్య రాజధాని ముంబైని భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న కుండపోత వర్షాల కారణంగా నగరంలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. విఖ్రోలి ప్రాంతంలో ఓ ఇంటిపై కొండచరియలు విరిగిపడటంతో ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు దుర్మరణం చెందగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనతో స్థానికంగా విషాద ఛాయలు అలముకున్నాయి. విఖ్రోలిలోని జన్‌కల్యాణ్ సొసైటీలో శనివారం ఈ దుర్ఘటన జరిగింది. ప్రమాదం జరిగిన సమయంలో ఓ కుటుంబం లోని నలుగురు సభ్యులు ఇంట్లోనే ఉన్నారు.



ఒక్కసారిగా ఇంటిపై కొండచరియలు విరిగిపడటంతో వారు శిథిలాల కింద చిక్కుకుపోయారు. ఈ ఘటనలో షాలు మిశ్రా, సురేశ్‌చంద్ర మిశ్రా అక్కడికక్కడే మృతి చెందారని అధికారులు తెలిపారు. సమాచారం అందుకున్న సహాయక బృందాలు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని ఆర్తి మిశ్రా, రితురాజ్ మిశ్రాలను రక్షించి రాజావాడి ఆసుపత్రికి తరలించాయి. శనివారం ఉదయం నుంచి కురుస్తున్న వర్షాలతో ముంబైలోని గాంధీ నగర్, కింగ్స్ సర్కిల్ సహా అనేక లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. రోడ్లు, రైల్వే ట్రాక్‌లపైకి భారీగా వరద నీరు చేరడంతో నగరంలో జనజీవనం పూర్తిగా స్తంభించింది. భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ముంబై, రాయ్‌గడ్ జిల్లాలకు అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరిస్తూ ఖిరెడ్ అలర్ట్‌ఖి జారీ చేసింది. పరిస్థితి తీవ్రత దృష్ట్యా ప్రజలు అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావద్దని ముంబై పోలీసులు హెచ్చరించారు. నగరంలో పలుచోట్ల రోడ్లపై నీరు నిలిచిపోయి, దారి సరిగా కనిపించని పరిస్థితులు ఉన్నాయని వారు తెలిపారు. అత్యవసర సహాయం కోసం 100, 112, 103 నంబర్లకు ఫోన్ చేయాలని సూచించారు.


మరోవైపు, బృహన్‌ముంబై మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ) కూడా సహాయక చర్యలను ముమ్మరం చేసింది. తమ సిబ్బంది క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నారని, అత్యవసర సాయం కోసం 1916 నంబరును సంప్రదించాలని కోరింది. ప్రమాదం జరిగిన ప్రాంతంలో శిథిలాలను పూర్తిగా తొలగించామని, ముందు జాగ్రత్త చర్యగా సమీపంలోని ఇళ్లను ఖాళీ చేయించామని అధికారులు వెల్లడించారు.



## చషోటి వరద ప్రాంతాల్లో సీఎం ఓమర్ అబ్దుల్లా పర్యటన

**శ్రీనగర్, ఆగస్టు 16:** జమ్ము కశ్మీరులోని కిష్త్‌వార్ జిల్లాలో గురువారం కురిసిన కుండపోత వర్షానికి వరదలు ముంచెత్తిన విషయం తెలిసిందే. ఈ విపత్తులో 60 మందికిపైగా మరణించగా 100 మందికిపైగా గాయపడ్డారు. చషోటీ గ్రామంలో గురువారం వచ్చిన ఆకస్మిక వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. తాజాగా చషోటి గ్రామాన్ని జమ్ము కశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా సందర్శించారు. అక్కడ జరుగుతున్న సహాయక చర్యలను పర్యవేక్షించారు. మరోవైపు బాధిత కుటుంబాలకు జమ్ము కశ్మీర్ ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. విపత్తులో మరణించిన కుటుంబాలకు రూ.2లక్షలు, తీవ్రంగా గాయపడినవారికి రూ.లక్షచొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. స్వల్పంగా గాయపడిన వారికి రూ. 50 వేలు అందించనున్నట్లు తెలిపింది. ఇక ఈ ప్రమాదంలో పూర్తిగా దెబ్బతిన్న నిర్మాణాలకు రూ.లక్ష, తీవ్రంగా దెబ్బతిన్న నిర్మాణాలకు రూ.50వేలు, పాక్షికంగా దెబ్బతిన్న నిర్మాణాలకు రూ.25 వేలు చొప్పున ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి అందించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. కిష్త్‌వార్ జిల్లాలో ఆకస్మిక కుంభవృష్టికి ఇద్దరు సీఆర్‌పీఎఫ్ జవాన్లు సహా దాదాపు 65 మంది ప్రాణాలు కోల్పోయారు. 160 మందికిపైగా గాయపడ్డారు. వీరిలో 38 మంది పరిస్థితి విషమంగా ఉన్నది. మరో 200 మంది వరకు గల్లంతయ్యారు. మారుమూల పర్వత ప్రాంతంలోని ఓ గ్రామంపై మేఘ విస్ఫోటం సంభవించి గ్రామాన్ని వరద ముంచెత్తినట్లు అధికారులు తెలిపారు. గల్లంతైన వారిని రక్షించేందుకు సహాయక బృందాలు గాలిస్తున్నాయి. మచైల్ మాతాదేవి యాత్రకు వెళ్లే మార్గంలో వాహనాలు వెళ్లగల చివరి గ్రామం చషోటీని కుంభవృష్టి ముంచెత్తినట్లు అధికారులు చెప్పారు. హిమాలయ పర్వత శ్రేణుల్లో కొలువై ఉన్న చండీమాత ఆలయంలో జరుగుతున్న వార్షిక మచైల్ మాత యాత్రలో పాల్గొనేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు చషోటీ గ్రామానికి చేరుకున్నపుడు ఈ ఘటన జరిగింది.

## 18న వాషింగ్టన్‌లో ట్రంప్‌తో జెలెన్‌స్కీ భేటీ



**అలాస్కా, ఆగస్టు 16:** ఉక్రెయిన్ తో యుద్ధానికి ముగింపు పలకడం కోసం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడువ్లాదిమిర్ పుతిన్ అలాస్కాలో భేటీ అయ్యారు. ఆ భేటీ జరిగిన కొన్ని గంటలకే మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తో,యూరోపియన్ యూనియన్ నేతలతో ట్రంప్ ఫోన్‌లో మాట్లాడారు. సోమవారం జెలెన్‌స్కీ, ట్రంప్ ఇద్దరూ వాషింగ్టన్‌లో భేటీ కానున్నట్లు సమాచారం. వైట్‌హౌస్ ప్రెస్ సెక్రెటరీ కరోలిన్ లీవిట్ ఈవిషయాన్ని వెల్లడించారు. అలాస్కాలో సమావేశం అనంతరం తిరుగు ప్రయాణంలో ట్రంప్ జెలెన్‌స్కీతో ఫోన్ మాట్లాడినట్లు తెలిపారు. ఇదే విషయాన్ని జెలెన్‌స్కీ 'ఎక్స్' వేదికగా ధ్రువీకరించారు. ట్రంప్‌తో గంటన్నరకు పైగా ఫోన్‌లో మాట్లాడానని అన్నారు. శాంతి ఒప్పందానికి తాము సిద్ధంగా ఉన్నామని ట్రంప్‌కు తెలిపినట్లు చెప్పారు. పుతిన్‌తో సమావేశంలో చర్చించిన ముఖ్య విషయాలను ట్రంప్ తనకు తెలియజేసినట్లు వెల్లడించారు. శాంతి ఒప్పందంపై ఉక్రెయిన్‌కు మద్దతుగా నిలుస్తున్న యూరోపియన్ నాయకులకు జెలెన్‌స్కీ కృతజ్ఞతలు తెలిపారు.

## ఇక జెలెన్‌స్కీ చేతుల్లోనే..పుతిన్‌తో భేటీ తర్వాత ట్రంప్

**వాషింగ్టన్, ఆగస్టు 16:**అలాస్కా వేదికగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు పుతిన్ మధ్య జరిగిన జరిగిన కీలక భేటీ ఎటువంటి ఒప్పందం లేకుండానే ముగిసింది. డీల్ పూర్తికావడంపై నిర్ణయం ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ చేతుల్లోనే ఉందని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఫాక్స్ న్యూస్ ప్రతినిధి సియాన్ హానిటీతో మాట్లాడుతూ ఇదే విషయాన్ని ఆయనకు సూచిస్తానని చెప్పారు.'ఒప్పందం చేసుకోవాలని జెలెన్‌స్కీకి సూచిస్తా. కానీవాళ్లు అందుకు నిరాకరించే అవకాశంఉంది. రష్యా చాలా శక్తిమంతమైన దేశం.పుతిన్-జెలెన్‌స్కీల సమావేశం జరుగుతుందని ఆశిస్తున్నా.అందులో నేను కూడా చేరే అవకాశంఉంది' అని ట్రంప్ పేర్కొన్నారు.



### చైనా అద్భుత సృష్టి..

## ఇకపై రోబోలు కూడా పిల్లను కంటాయి..

**బీజింగ్, ఆగస్టు 16:** శాస్త్రసాంకేతిక విషయంలో చైనా అన్ని దేశాల కంటే ఓ అడుగు ముందే ఉంటుంది. అన్ని విషయాల్లో దేవుడి సృష్టికి ప్రతి సృష్టి చేయడానికి ప్రయత్నిస్తూ ఉంది. కొన్నింటిలో విసయం కూడా సాధించింది. ఈ నేపథ్యంలోనే 'ప్రెగ్నెన్సీ రోబో'ను రూపొందిస్తోంది. సాధారణంగా పిల్లలు కనడంలో ఇబ్బంది ఉన్న భార్యాభర్తలు సరోగసిని ఆశ్రయిస్తూ ఉంటారు. సరోగసిలో భాగంగా భార్యభర్తల నుంచి శుక్రకణాలు, అండాలు సేకరించి వేరే మహిళ గర్భం ద్వారా పిల్లలను కనేలా చేస్తారు. అయితే ఇది బాగా ఖర్చుతో కూడుకున్న పని. పైగా ఇండియాలో వాణిజ్య సరోగసి బ్యాన్‌లో ఉంది. చైనా ప్రయోగం విజయవంతం అయితే మాత్రం సరోగసి కోసం వేరే మహిళలు అవసరం లేదు. రోబోలే పిల్లలను కంటాయి. చైనాకు చెందిన కైవా టెక్నాలజీ ఈ అద్భుత సృష్టికి తెరతీసింది. రోబోలు, మనుషుల పిల్లల్ని ఎలా కంటాయన్న అనుమానం అక్కర్లేదు. ఆ రోబోల్లో కృత్రిమ గర్భాశయాన్ని ఏర్పాటు చేస్తారు. అందులో అండం వృద్ధి చెందుతుంది. 9 నెలల తర్వాత శిశువు బయటకు వస్తుంది. రోబో గర్భంలో బిడ్డ పెరుగుతున్నంత వరకు పైపు ద్వారా పోషకాలను అందిస్తారు. ఈ ప్రోటోటైప్ వచ్చే యేడాది మార్కెట్‌లోకి వచ్చే అవకాశం ఉంది. అయితే, ఈ ప్రెగ్నెన్సీ రోబోల ధర లక్ష యూవాన్లు.అదే మన ఇండియన్ కరెన్సీలో చెప్పాలంటే 11 లక్షల రూపాయలుపైనే ఉంటుంది. కైవా టెక్నాలజీ అధినేత డాక్టర్ హాంగ్ కీఫెంగ్ మాట్లాడుతూ 'కృత్రిమ గర్భాశయం తయారీ ఇప్పటికే పూర్తయింది. దాన్ని రోబో కడుపులో అమర్చి పరీక్ష చేయడం మాత్రమే మిగిలి ఉంది. ఇకపై మనుషులు, రోబోలు కలిసి పిల్లల్ని కనొచ్చు. న్యాయపరమైన, సమాజపరమైన సమస్యలకు సంబంధించి ప్రభుత్వ అధికారులతో చర్చలు జరుపుతున్నాం' అని అన్నారు.

## నేడు రూ. 11,000 కోట్లతో జాతీయ రహదారి ప్రాజెక్టులు ప్రారంభించనున్న ప్రధాని

**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** దేశ రాజధానిలో రెండు కీలకమైన నేషనల్ హైవే ప్రాజెక్టులను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదివారం ప్రారంభించనున్నారు. ఢిల్లీ-ఎన్‌సిఆర్ ప్రాంతంలో మెరుగైన కనెక్టివిటీ, రోడ్లపై రద్దీని తగ్గించేందుకు ఈ కీలక ప్రాజెక్టులను ఉద్దేశించారు. సుమారు రూ. 11,000 కోట్ల విలువైన ఈ రెండు ప్రాజెక్టులను రోహిణిలో మధ్యాహ్నం 12.30 గంటలకు ప్రధానమంత్రి ప్రారంభించనున్నారు. తర్వాత అక్కడి వేదిక నుంచి ప్రసంగిస్తారు. ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వే ఢిల్లీ సెక్షన్, అర్బన్ ఎక్స్‌టెన్షన్ రోడ్-2 ప్రాజెక్టులు ప్రభుత్వ సమగ్ర ప్రణాళికలో భాగంగా ప్రారంభమవుతున్నాయి. దేశ రాజధానిలో మెరుగైన అనుసంధానం, ప్రయాణ సమయాన్ని తగ్గించడం, ఢిల్లీ, పరిసర ప్రాంతాల్లో రద్దీని తగ్గించడం ఈ ప్రాజెక్టుల ముఖ్యోద్దేశం.

# పాకిస్థాన్‌ను ముంచెత్తిన వరదలు: 307 మంది మృతి



**కరాచి, ఆగస్టు 16:** దాయాది దేశం పాకిస్థాన్‌ను భారీ వర్షాలు, ఆకస్మిక వరదలు అతలాకుతలం చేస్తున్నాయి. గత రెండు రోజులుగా పాక్ వ్యాప్తంగా కుంభవృష్టి కురుస్తోంది. ఈ వర్షానికి మెరుపు వరదలు సంభవించాయి. నదులు, వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. రోడ్లు, ఇళ్లను వరద ముంచెత్తింది. భారీ వర్షానికి పలు చోట్ల ఇళ్లు, చెట్లు కూలిపోయాయి. కుండపోత వర్షాల కారణంగా అనేక చోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. రోడ్లు కొట్టుకుపోయాయి. ఈ కుంభవృష్టి కారణంగా రెండు రోజుల్లోనే దాదాపు 300 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. ఉత్తర పాకిస్థాన్‌లో భారీ వర్షాలకు సంభవించిన ఆకస్మిక వరదలకు గత 48 గంటల్లో కనీసం 321 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు శనివారం తెలిపారు. అత్యధికంగా ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లోనే 307 మంది మరణించినట్లు ప్రావిన్షియల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ తెలిపింది. వంద మందికిపైగా గాయపడ్డారు. అనేక మంది వరద ప్రవాహంలో కొట్టుకుపోయారు. గల్లంతైన వారి కోసం రెస్క్యూ టీమ్స్ గాలింపు చేపడుతోంది. వరదలకు సంబంధించిన షాకింగ్ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌అవుతున్నాయి. మరోవైపు రానున్న రోజుల్లో భారీనుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశంఉందని పాక్‌వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈహెచ్చరికలతో అప్రమత్తమైన అధికారులుప్రజలుజాగ్రత్తగాఉండాలని సూచిస్తున్నారు.

# పద్మశ్రీ అవార్డు గ్రహీత పతకాలు చోరీ



**కోల్‌కతా, ఆగస్టు 16:** పద్మశ్రీ అవార్డు గ్రహీత, స్విమ్మింగ్ క్వీన్ బులా చౌదరి ఇంట్లో దొంగలు పడ్డారు. ఆమె ప్రతిభకు గుర్తింపుగా వచ్చిన పలు ప్రతిష్ఠాత్మక పతకాలు, మెమెంటోలు ఎత్తుకెళ్లారు. పశ్చిమబెంగాల్‌లోని హుగ్లీ జిల్లాలోని ఆమె పూర్వీకుల ఇంట్లో ఈ చోరీ జరగడంతో తాను జీవితంలో సంపాదించుకున్న సర్వం కోల్పోయానంటూ బులా చౌదరి ఆవేదన వ్యక్తం చేశారు. దొంగలు నేను జీవితాంతం కష్టపడి, ఎంతో అంకితభావంతో సాధించిన అన్నింటినీ దోచుకుపోయారు. క్రీడల్లో గెలుచుకున్న ఆరు బంగారు పతకాలతో సహా అన్ని మెడల్స్, పద్మశ్రీ పతకం కూడా ఎత్తుకెళ్లారని చౌదరి తెలిపారు. తనకు వచ్చిన మెమెంటోలు కూడా దోచుకున్నారని, అయితే అర్జున్ అవార్డు, టెన్జింగ్ నార్గే అవార్డులను దొంగలు వదిలేశారని చెప్పారు. బహుశా సైజులో చిన్నవిగా ఉండ టంతో అర్జున్ అవార్డును, టెన్జింగ్ నార్గే అవా ర్డులను దొంగలు గుర్తించినట్టు లేదని అన్నారు. హిందర్ మోటార్ రెసిడెన్స్‌లో చోరీ జరగడం ఇది మూడోసారని ఆమె చెప్పారు. హిందర్ మో టార్ రెసిడెన్స్ తాళం వేసి ఉంటుంది. అప్పుడ ప్పుడు చౌదరి వెళ్లి చూసుకుంటారు. ప్రస్తుతం ఆమె కోల్‌కతాలోని కస్బా ఏరియాలో కుటుంబ సభ్యులతో ఉంటున్నారు. ఆమె పూర్వీకుల ఇంటిని అక్కడికి కొద్ది దూరంలో ఉంటున్న ఆమె సోదరుడు మిలన్ చౌదరి అప్పుడప్పుడు వెళ్లి చూసుకుంటూ ఉంటారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా హాలిడే కావడంతో మిలన్ తన సోదరి సూచనల మేరకు ఆ ఇంటిని శుభ్రం చేయించేందుకు వెళ్లారు. లోపలకు వెళ్లగానే ఆయన దిగ్భ్రాంతికి గురయ్యారు. వెనుక గేటు తెరిచి ఉండి, గదిలోని వస్తువులు ఎవరో కొల్లగొట్టారు. విషయం తెలిసిన వెంటనే చౌదరి అక్కడకు వెళ్లారు. గతంలో కూడా తన ఇంట్లో దొంగతనాలు జరిగాయని, పోలీసులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోయిందని చౌదరి వాపోయారు. దొంగలు నా మెడల్స్ ఎందుకు ఎత్తుకెళ్లారు? ఆ మెడల్స్ వల్ల వాళ్లకు ఏమాత్రం డబ్బులు రావు. అవి నా జీవితంలో సాధించిన విలువైన ఖజానా. నా కెరీర్‌లో సాధించిన విజయాలకు గుర్తులు. ఇల్లు ఖాళీగా ఉండటంతో ప్రతిసారి దొంగలు నా ఇంటిని టార్గెట్ చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై దర్యాప్తు జరుపుతున్నట్టు పోలీసులు తెలిపారు.

# భారత్‌పై అదనపు సుంకాలపట్ల మెత్తబడిన ట్రంప్



**అలాస్కా, ఆగస్టు 16:** రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత్‌పై సెకండరీ టారిఫ్‌లు విధించే విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కాస్త మెత్తబడినట్లు కనిపిస్తోంది. ప్రస్తుత పరిస్థితుల్లో భారత్‌పై ఆంక్షలు విధించాల్సిన అవసరం రాకపోవచ్చని ఆయన సంకేతాలు ఇచ్చారు. రష్యా ఇప్పటికే భారత్ రూపంలో ఒక కీలకమైన ఆయిల్ క్లయింట్‌ను కోల్పోయిందని ఆయన వ్యాఖ్యానించడం గమనార్హం. పుతిన్‌తో భేటీ కోసం అలాస్కా పర్యటనకు వెళ్తూ ఎయిర్ ఫోర్స్ వన్ విమానంలో ట్రంప్ మాట్లాడారు. పుతిన్ ఒక కీలకమైన ఆయిల్ క్లయింట్‌ను కోల్పోయారు. అదే భారత్. ఆ దేశం సుమారు 40 శాతం చమురును కొనుగోలు చేసేదని ఆయన అన్నారు. ఒకవేళ నేను సెకండరీ టారిఫ్‌లు విధించాల్సి వస్తే, అది వారికి చాలా నష్టం కలిగిస్తుంది. అవసరమైతే నేను ఆ పని చేస్తాను. బహుశా ఆ అవసరం రాకపోవచ్చని ట్రంప్ అన్నారు. వాస్తవానికి, ఆగస్టు 27 నుంచి భారత్‌పై 25 శాతం సెకండరీ టారిఫ్‌లు అమల్లోకి వచ్చే అవకాశం ఉందని వార్తలు వచ్చాయి. అలాస్కాలో ట్రంప్, పుతిన్ మధ్య చర్చలు సఫలం కాకపోతే భారత్‌పై ఆంక్షలు మరింత పెరగవచ్చని అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెస్సెంట్ కూడా హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ట్రంప్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

# అలా చేస్తే ట్రంప్‌ను నోబెల్‌కు నామినేట్ చేస్తా: హిల్లరీ క్లింటన్



**వాషింగ్టన్, ఆగస్టు 16:** తననుతాను గొప్ప మధ్యవర్తిగా, ప్రపంచ శాంతి దూతగా ఆవిష్కరించుకునేందుకు ఉబలాటపడుతున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఆయన ప్రత్యర్థి హిల్లరీ క్లింటన్ బంపర్ ఆఫర్ ఇచ్చారు. ఉక్రెయిన్, రష్యా యుద్ధాన్ని ఆపినట్లయితే ట్రంప్‌ను నోబెల్ శాంతి బహుమతికి ప్రతిపాదిస్తానని హిల్లరీ చెప్పారు. అయితే ఒక షరతు ఉందంటూ ట్విస్ట్ ఇచ్చారు. ఉక్రెయిన్ తన భూభాగాన్ని రష్యాకు వదులుకోవాల్సిన అవసరం లేకుండా రష్యా, ఉక్రెయిన్ యుద్ధాన్ని ట్రంప్ ముగించాలని పేర్కొన్నారు. అలా చేసినట్లయితే అమెరికా అధ్యక్షుడిని నోబెల్ శాంతి బహుమతికి నామినేట్ చేస్తానని వెల్లడించారు. రేజింగ్ మోడరేట్స్ పాడ్‌కాస్ట్‌లో ఇచ్చిన ఇంటర్వ్యూలో హిల్లరీ ఈ మేరకు ప్రకటన చేశారు. నిజాయితీగా చెప్పాలంటే, ఉక్రెయిన్ తన భూమిని దురాక్రమణదారు దేశానికి వదిలివేయాల్సిన అవసరంలేని విధంగా ఇప్పటి వరకు మనం చూడని విధంగా పుతిన్‌కు వ్యతిరేకంగా దృఢంగా నిలబడగలిగే విధంగా మూడేళ్లుగా సాగుతున్న ఈ యుద్ధాన్ని ముగించేలా చూడాలని హిల్లరీ పేర్కొన్నారు. ట్రంప్ దాని రూపశిల్పి అయితే ఆయనను నోబెల్ బహుమతికి ప్రతిపాదిస్తానన్నారు. కాగా, రష్యా, ఉక్రెయిన్ మధ్య మూడేండ్లుగా సాగుతున్న యుద్ధాన్ని ముగించడమే ప్రధాన అజెండాగా అలాస్కాలో ట్రంప్, పుతిన్ భేటీ కొనసాగింది.

## సంక్షిప్తంగా..

### కాక్‌పిట్ డోర్ తెరిచే ఉంచి నడిపిన పైలట్ సస్పెన్షన్




**లండన్, ఆగస్టు 16:** విమానం నడుపుతున్న తనను చూసి కుటుంబ సభ్యులు మురిసిపోవాలనుకున్నాడో ఏమో గానీ, ఓ పైలట్ చేసిన పని అతడి ఉద్యోగానికే ఎసరు తెచ్చింది. లండన్‌లోని హీత్రూ నుంచి న్యూయార్క్ వెళ్తున్న బ్రిటిష్ ఎయిర్‌వేస్ విమానంలో ప్రయాణ సమయంలో కాక్‌పిట్ డోర్‌ను తెరిచే ఉంచి, ఉగ్రవాద నిరోధక చట్టాలను ఉల్లంఘించిన ఆరోపణలపై సస్పె న్షన్‌కు గురయ్యాడు. ఇటీవల హీత్రూన్యూ యార్క్ విమానంలో ఓ పైలట్ కాక్‌పిట్ డోర్‌ను మూయకుండానే విమానాన్ని నడిపాడు. అదే విమానంలో ప్రయాణిస్తున్న తన కుటుంబ సభ్యులకు, తాను విమానాన్ని ఎలా ఆపరేట్ చేస్తానో చూపించాలనే ఉద్దేశంతోనే ఇలా చేసినట్లు తెలుస్తోంది. అయితే, విమానం గాల్లో ఉండగా కాక్‌పిట్ డోర్ తెరిచి ఉండటాన్ని గమనించిన ప్రయాణికులు, సిబ్బంది తీవ్ర ఆందోళనకు గురయ్యారు.

### 'ఎయిర్ కెనడా' సిబ్బంది సమ్మె: 700 సర్వీసులపై ప్రభావం



**ఒట్టావా, ఆగస్టు 16:** వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ ఫ్లయిట్ అటెండెంట్ల సమ్మె నేపథ్యంలో ఎయిర్ కెనడా కీలక నిర్ణయం తీసుకుంది. సమ్మె నోటీసు గడువు శనివారంతో ముగియడంతో.. ఎయిర్ కెనడా, అనుబంధ సంస్థ ఎయిర్ కెనడా రూజ్ కార్యకలాపాలు నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. థర్డ్ పార్టీ నిర్వహిస్తున్న ఎయిర్ కెనడా ఎక్స్‌ప్రెస్ సేవలు మాత్రం కొనసాగుతాయని తెలిపింది. తాజా పరిణామంతో రోజుకు 1.3లక్షల మంది ప్రయాణికులపై ప్రభావం పడనుంది. కెనడాలో అతిపెద్ద విమానయాన సంస్థగా ఉన్న ఎయిర్ కెనడా నిత్యం 700 సర్వీసులు నడిపిస్తోంది. ఇందులో 10 వేల మంది ఫ్లయిట్ అటెండెంట్లు పనిచేస్తున్నారు. విమానప్రయాణ సమయంలో ప్రయాణికుల భద్రత, సౌకర్యాలకు వీరిదే బాధ్యత. అయితే, వేతనాల పెంపునకు సంబంధించి కెనడియన్ యూనియన్ ఆఫ్ పబ్లిక్ ఎంప్లాయిస్ ఈ నెల 13న మూడు రోజుల సమ్మె నోటీసు ఇచ్చింది. నేటితో ఆ గడువు ముగియగా ఇప్పటికీ ఒప్పందం కుదరకపో వడంతో సమ్మె ప్రారంభమైనట్లు ఉద్యోగసంఘం వెల్లడించింది.

### ఓట్లచోరీపై రాహుల్ వ్యంగ్యోక్తుల విడియో



**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** ఓట్ చోరీకి పాల్పడుతోం దంటూ ఎన్నికల కమిషన్‌పై వరుస విమర్శలు గుప్పిస్తున్న కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ మరోసారి ఓట్ల చౌర్యంపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. హాస్యం, వ్యంగ్యం మేళవించిన స్పూఫ్ వీడియోను శనివారంనాడు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో షేర్ చేశారు. బాలీవుడ్ చిత్రం లాపతా లేడీస్ స్ఫూర్తితో ఈ వీడియోను రూపొందించారు. రహస్యంగా, దొంగతనంగా ఇక వద్దు, ప్రజలు మేలుకొన్నారని రాహుల్ ఆ వీడియోతో పాటు ఒక పోస్ట్ చేశారు. ఆ వీడియోలో ఒక మధ్యవయస్కుడు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు వస్తాడు. ఏమి పోయిందని అధికారి అడుగుతాడు. ఆ వ్యక్తి కొద్ది సేపు ఆగి నా ఓటు అని చెబుతాడు. ఆశ్చర్య పోవడం ఆ పోలీసు అధికారి వంతవుతుంది. ఓటు ఎత్తుకెళ్లడం ఎవరికైనా ఎలా సాధ్యమ వుతుంది? అని ఆయన అడుగుతాడు. నకిలీ ఓట్లద్వారా లక్షలాది ఓట్లు చోరీ అవుతున్నాయని ఆ మధ్యవయస్కుడు జవాబిస్తాడు. ఒకరి ఓటును దోచుకోవడం అంటే ఒకరి హక్కును దోచుకోవడమే అనే సందేశంతో వీడియో ముగుస్తుంది.

### అల్లుడిని స్తంభానికి కట్టేసి కొట్టిన అత్తమామలు

#### ఒడిశా భువనేశ్వర్‌లో చోటు చేసుకున్న ఘటన



**భువనేశ్వర్, ఆగస్టు 16:** అల్లుడిని అతడి అత్తమామలు స్తంభానికి కట్టేసి కొట్టారు. రాత్రంతా అతడిని అలాగే కట్టేసి ఉంచారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు మరునాడు ఉదయం అక్కడకు చేరుకున్నారు. కట్లు విప్పి అతడిని విడిపించారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నారు. ఒడిశాలోని గజపతి జిల్లాలో ఈ సంఘటన జరిగింది. జలాంత బలియార్‌సింగ్ అనే వ్యక్తిఏడాది కిందట భార్య సుభద్ర మాల్చి సోయేను కొట్టాడు. ఇది తెలిసి గ్రామపెద్దలు అతడ్ని పిలిపించారు. అతడి భార్యను కొన్ని నెలలపాటు పుట్టింట్లో ఉండాలని సూచించారు. దీంతో ఆమె పుట్టింటికి వెళ్లిపోయింది. ఈ గృహహింస కేసుపై ఏడాదిగా కోర్టులో విచారణ కొనసాగుతున్నది. కాగా, ఆగస్ట్ 14 రాత్రి వేళ జలాంత బలియార్‌సింగ్ కిరాణా సరుకులు కొనేందుకు తన అత్తమామలు నివసించే గ్రామానికి వెళ్లాడు. అక్కడ వారు కనిపించడంతో తీవ్ర వాగ్వాదం జరిగింది. దీంతో అత్తింటి వారు అతడిని ఒక స్తంభానికి కట్టేసి కొట్టారు.

## చైతన్యనగర్‌లో పోలీసు.. జనమైత్రి

**రాజవొమ్మంగి, అగస్టు 16, ప్రభాతవార్త**



జడ్డంగి చైతన్యనగర్ లో శనివారం జడ్డంగి పోలీసులు జనమైత్రి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్. ఐ చిన్నబాబు మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. సారా, గంజాయి, మత్తు పదార్థాలు జోలికి పోవద్దని అన్నారు. గంజాయి సాగు, రవాణా, అమ్మడం, సహకరించడం నేరమని అన్నారు. ఉజ్వలమైన భవిష్యత్తును పాడు చేసుకోవద్దని ఎస్. ఐ సూచించారు. ఆన్ లైన్ అప్పులు చేసి మోసపోవద్దని అన్నారు. బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. అక్రమ విద్యుత్ తో వన్యప్రాణులను వేటాడటం నేరంతో బాటు ప్రాణాలకే ముప్పు అని వివరించారు. ఈకార్యక్రమంలో ఎస్. ఐ చిన్నబాబు, కానిస్టేబుల్ జయరామ్, సిబ్బంది, చైతన్యనగర్ వాసులు పాల్గొన్నారు.

## జడ్డంగి పాఠశాలకు వాటర్ ఫిల్టర్స్ అందించిన పూర్వ విద్యార్థులు

**రాజవొమ్మంగి, ఆగస్టు 16, ప్రభాతవార్త**



జడ్డంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన 2001 సం. పదో తరగతి పూర్వ విద్యార్థులు రూ. 30 వేలు విలువైన రెండు ప్యూరిఫైడ్ వాటర్ ఫిల్టర్స్ శుక్రవారం హెచ్. యం ఐ. డి. కె. వి. ప్రసన్నకుమారికు గ్రామ పెద్దలు చేతులు మీదుగా అందించారు. విద్యార్థులు అందరూ సురక్షిత నీటిని త్రాగాలని ప్యూరీ ఫైడ్ వాటర్ ఫిల్టర్స్ ను ఇస్తున్నట్లు పూర్వ విద్యార్థులు అన్నారు. కార్యక్రమంలో హెచ్. యం . ఐ. డి. కె. వి. ప్రసన్నకుమారి, విద్యాకమిటీ చైర్మన్ అడపా మల్లేశ్వరరావు, పూర్వవిద్యార్థులు ఆర్. రంగనాథ్, కె. శివకుమార్, జి. గంగాధర్, టి. వీరబాబు, కె.వి.వి.ఎన్ రెడ్డి జి.ఎస్.ఎస్.ఉమాశంకర్, ఎస్. క్రాంతిరేఖ, టి. వరలక్ష్మి, ఏ. శివపార్వతి, వి.నూకరత్నం, వి. మరియా, డి. రమాదేవి, జి.పద్మ, పి. మాదవి, గ్రామపెద్దలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బలిజిపాడులో 40 మందికి వస్త్రాలు పంపిణీ

**రాజవొమ్మంగి, ఆగస్టు 16, ప్రభాతవార్త**



వంచంగి సర్పంచ్ స్వర్గీయ కూంద్రు కాంతం జ్యాపకార్థం కుమారుడు వైస్సార్సీపీ నాయకులు కూంద్రు అర్జున్ 15 తేదీన బలిజిపాడు గ్రామంలో 40 మంది వృద్ధ మహిళలకు చీరలను పంపిణీ చేశారు బలిజిపాడు ఎంపిపి పాఠశాలలో 40 మంది విద్యార్థినీ, విద్యార్థులకు పెన్నులు, నోట్ పుస్తకాలు, పలకలు, స్వీట్స్ పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ లు కొర్రాబు పద్మ, తొంటా ఆదిరాజు, మాజీ సర్పంచ్ కె. మునలయ్య, క్రీస్తు పరిచర్య వ్యవస్థాపకులు డి. డి. ఎస్. మనోహర్ రాజు, దైవజనులు కె. కరుణకుమార్, మంపా నరసింహ, కుడే లక్ష్మణ్, దూరిపల్లి రత్నరాజు, చవల చిన్నబాబు, సత్యనారాయణ రెడ్డి, మఠం చంద్రశేఖర్, ఉపాధ్యాయులు చదల సత్యనారాయణ, గుమ్మడి శ్రీరామ్మూర్తి, స్థానికులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో కృష్ణాష్టమి వేడుకలు.. సింగవరంలో అన్నసంతర్ప

**కొయ్యూరు, ఆగస్టు 16, ప్రభాతవార్త**



మండలంలోని సింగవరం, బాలారం తదితర గ్రామాలలో శనివారం కృష్ణాష్టమి వేడుకలను భక్తులు ఘనంగా నిర్వహించుకున్నారు. సింగవరం గ్రామంలో భక్తులు భారీ అన్నసంతర్పణ నిర్వహించగా మండల కేంద్రం నుండి కాక చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు తరలివెళ్లి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సింగవరం నుండి కొయ్యూరు వరకు కోలాటాలతో, నృత్యాలతో నిర్వహించిన శ్రీకృష్ణుని ఊరేగింపు భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. రాత్రి సింగవరంలో సాంప్రదాయంగా ఉట్టికొట్టే కార్యక్రమాన్ని నిర్వహించి చూపరులకు కనువిందు చేశారు. ఇదిలా ఉండగా పలు గ్రామాలలోని తల్లిదండ్రులు తమ పిల్లలను శ్రీకృష్ణుడు రూపంలో తయారుచేసి, మురిసిపోతూ తద్వారా శ్రీకృష్ణుడిపై ఉన్న భక్తి భావాన్ని చాటుకున్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు...

**అరకు రూరల్, ఆగస్టు 16; ప్రభాతవార్త**



అరకులోయ మండలం పెద్దలబుడు పంచాయతీ తాంగులగూడ గ్రామంలో వేంచేసియున్న వేణుగోపాల స్వామి దేవాలయములో ఆలయ అర్చకుడు కిల్లో మోహన్, మాజీ ఎంపీటీసీ కిల్లో కుమార్, మోహన్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ఉదయం 6 గంటల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి తమ గోత్రనామాలతో అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కిల్లో కుమార్, మోహన్ మాట్లాడుతూ ప్రతి ఏడాది లాగా ఈ ఏడాది కూడా అంగరంగ వైభవంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించామని స్వామివారిని దర్శించుకోవడానికి చుట్టుప్రక్కల గ్రామాల నుండి వచ్చిన భక్తులకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. అలాగే మధ్యాహ్నం 12 గంటల నుండి ఆలయ ప్రాంగణంలో 2000 మంది భక్తులకు అన్న సమారాధన కార్యక్రమం కూడా ఏర్పాటు చేశామన్నారు. అనంతరం సాయంత్రం నాలుగు గంటల నుండి 5 గంటల 30 వరకు భక్తులచే ఉట్టు కొట్టే కార్యక్రమం కూడా ఏర్పాటు చేశామన్నారు. అలాగే సంస్కృతిక కార్యక్రమాలు, గిరిజన సంప్రదాయ నృత్యం దింసా కార్యక్రమములు, ఏర్పాటు చేశామన్నారు. సాయంత్రం 6 నుండి స్వామివారికి యధావిధిగా పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, మరుసటి రోజు స్వామివారిని పల్లకిలో పురవీధులలో ఊరేగింపు కార్యక్రమం కూడా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## పేదల పక్షాన పోరాడే ఏకైక పార్టీ సిపిఐ

### అల్లూరి జిల్లా మహా సభలలో సిపిఐ కార్య దర్శి రామకృష్ణ వెల్లడి

**రంపచోడవరం. ఆగస్టు 16, ప్రభాతవార్త**




సిపిఐ పార్టీ అల్లూరి సీతారామరాజు జిల్లా మహా సభలు ఈ రోజు రంపచోడ వరంలో ఘనంగా ప్రారంభం అయ్యాయి. ముందుగా సిపిఐ పార్టీ శ్రేణులు మధ్యాహ్నం ఫారెస్ట్ చెక్ పోస్ట్ నుండి భారీ ర్యాలీ గా అంబేద్కర్ సెంటర్ మీదగా సభా ప్రాంగణం కు చేరుకున్నారు. అనంతరం స్టేట్ బ్యాంకు వద్ద ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈ సభకు ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ హాజరయ్యారు. ఈ జిల్లా మహాసభల కు జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ముందుగా రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం విధానాలను ఎండ గట్టారు. పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కారం చూపడం లో చంద్రబాబు , మోడీ ఇద్దరూ విఫలం చెందారని అన్నారు. త్వరలోనే సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పోలవరం నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోసం తానే స్వయం గా ఈ ప్రాంతం లో పోరాటం చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. గిరిజన ప్రజలు సమస్యలు అంటే ఈ ప్రభుత్వాలకు పట్టడం లేదని ఎంత సేపు మోడీ కార్పొరేట్ ల సేవలోనే తరిస్తూ అంబానీ అదానిల కు ఈ దేశ సంపద దోచి పెడుతున్నాడని అన్నారు. ఈ దేశం లో వందేళ్ల చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ, కాంగ్రెస్ పార్టీలు మాత్రమే అని తాము పేద ప్రజల పక్షాన పోరాటం చేస్తున్నామని అందుకే పేద ప్రజలు, కార్మికులు, కర్షకులు ఎర్ర జెండా వెంటే ఉంటారని అన్నారు. రాష్ట్ర సహాయ కార్యదర్శి జె వి సత్య నారాయణ మాట్లాడుతూ కేంద్ర హోమ్ మంత్రి ఎప్పుడు మావోయిస్టుల ను అంతం చేయడమే మా ఎజెండా అంటూ వరుస ఎన్కౌంటర్ లు చేస్తున్నారని గిరిజన ప్రజల సమస్యలపై ఎప్పుడైనా మాట్లాడారా అని ప్రశ్నించారు. రైతు సంఘం ప్రధాన కార్యదర్శి ప్రసాద్ మాట్లాడుతూ ప్రజల బాగోగులు కోసం పోరాటం చేసే ఏకైక పార్టీ సిపిఐ అని రైతు ల పక్షాన అనేక పోరాటాలు చేసామని పోలవరం సమస్యలు పై కూడా అనేక పోరాటాలు చేస్తూనే ఉన్నామని అన్నారు. ఈ మహా సభలో రాష్ట్ర కార్య వర్గం సభ్యులు దేగ ప్రభాకర్, జాతీయ సమితి సభ్యులు తాటిపాక మధు, జిల్లా కార్యదర్శి పొట్టిక సత్య నారాయణ తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమం లో రంపచోడవరం డివిజన్ కార్యదర్శి జుత్తుక కుమార్, మహిళా నాయకురాలు దుర్గ, అల్లూరి జిల్లా 23 మండలాల నుండి సిపిఐ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో ఈ మహా సభలకు హాజరయ్యారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**రంపచోడవరం, ఆగస్టు 16, ప్రభాతవార్త**



రంపచోడవరం జీవీకే పాఠశాల నందు కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం కృష్ణాష్టమి సందర్భంగా జీవీకే పాఠశాల నుండి అంబేద్కర్ సెంటర్ వరకు పిల్లలతో ర్యాలీ నిర్వహించారు. స్థానిక రామాలయం వద్ద పిల్లలతో కోలాట కార్యక్రమం చేపట్టారు. అనంతరం పాఠశాల వద్ద ఉట్టిని ఏర్పాటు చేసి పిల్లలచే ఉట్టిని కొట్టించారు. ఈ సందర్భంగా పాఠశాల పిల్లలు రాధాకృష్ణ వేషధారణలో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో హిందూ ధర్మ ప్రచారకులు గుడ్లఅంక శ్రీనివాస్ రెడ్డి, నల్లమిల్లి రామారెడ్డి, అర్చకులు అద్దంకి వెంకటేశ్వరరావు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 18న మండల కేంద్రంలో బాబు షూరిటీ.. మోసం గ్యారంటీ

### - జెడ్పిగెస్ట్ హౌస్‌లో వైసిపి కార్యకర్తలతో ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు సమావేశం

**కొయ్యూరు, ఆగస్టు 16, ప్రభాతవార్త**



ఈ నెల 18న మండల కేంద్రంలో పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు ఆధ్వర్యంలో బాబు షూరిటీ.. మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించనున్నట్టు వైసిపి పార్టీ మండల అధ్యక్షులు బిడిజన అప్పారావు, ఉపాధ్యక్షుడు నర్సి కృష్ణ తెలిపారు. అదే రోజు వైసీపీ కార్యకర్తలతో జెడ్పి గెస్ట్ హౌస్ లో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ, వైస్ ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, వైసీపీ కార్యకర్తలు, శ్రేణులు అభిమానులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## తాజంగిలో అంబరాన్నంటిన శ్రీకృష్ణ జన్మాష్టమి సంబరాలు

**చింతపల్లి ఆగస్టు 14 ప్రభాతవార్త**



మండలంలోని తాజంగి పంచాయతీ కేంద్రంలో శ్రీకృష్ణ జన్మాష్టమి సంబరాలు అంబరాన్ని అంటాయి. గ్రామంలోని రాధాకృష్ణుల మందిరం వద్ద శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను పురస్కరించుకొని ప్రత్యేక పూజా. కార్యక్రమాలు, అన్నసంతర్పణ కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక సర్పంచ్ వంతల మహేశ్వరి, వార్డు సభ్యుడు కిల్లో సదాశివ, వైకాపా నాయకులు కోరాబు అంగద రావు, వంతల బాబురావు తదితరులతో పాటు గ్రామ పెద్దలు, అశేష భక్త జనం తరలివచ్చి రాధాకృష్ణుల ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధికంగా తరలివచ్చిన భక్తజన సందోహాన్ని నియంత్రించేందుకు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఏర్పాటుచేసిన ఉట్టి కొట్టే కార్యక్రమం, గిరిజన సాంప్రదాయ దింసా నృత్యాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి ఏటా శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించడం తమ పూర్వీకుల నుండి వస్తున్న ఆచారం అన్నారు. ఎన్నో ఏళ్లుగా నిర్వహిస్తున్న శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు ప్రతి ఏటా భక్తుల సంఖ్య పెరుగుతూ వస్తుందన్నారు. వయసుతో నిమిత్తం లేకుండా ప్రతి ఒక్కరూ ఈ వేడుకలలో ఉత్సాహంగా పాల్గొనడం సంతోషకరమన్నారు. భారతీయ ఆదివాసి గిరిజన సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించేలా నిర్వహించిన ఈ వేడుకలో రాధాకృష్ణుల వేషధారణలతో పాటు వివిధ వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ పర్వదినాన్ని పురస్కరించుకొని గోపికల నడుమ ఉట్టి కొట్టే కార్యక్రమం ఆద్యంతం భక్తులు, చూపరులను విశేషంగా ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సహా వందలాదిగా తరలివచ్చిన భక్తులు గిరిజన సంప్రదాయ నృత్యాలతో అలరించారు.

## గిరిజన ప్రాంతానికి ఉచిత బస్సు సర్వీస్ వర్తింపజేయాలి

### : ఐద్వా డిమాండ్

**అరకు రూరల్, ఆగస్టు 16, ప్రభాతవార్త**




గిరిజన ప్రాంతానికి ఉచిత బస్ సర్వీస్ వర్తించేలా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని ఐద్వా డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యులు వి వి జయ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా ప్రవేశ పెట్టిన ఉచిత బస్సు ప్రయాణం గిరిజన ప్రాంతానికి వర్తింప చేయకపోవడం సమంజసం కాదన్నారు. గిరిజన ప్రాంతానికి అనేక కారణాలు చెబుతూ, స్త్రీలకి ఉచిత బస్సు సర్వీసు లేకుండా చేయడం అత్యంత దుర్మార్గమన్నారు. మహిళలు బస్సులో ప్రయాణిస్తే బస్సు సామర్థం చాలదని, కుంటిసాకులు చెప్పడం ప్రభుత్వం కు తగదన్నారు. రాష్ట్రమంతా ఉచిత బస్సు సర్వీసు ఇచ్చి కేవలం గిరిజన ప్రాంతంలో మహిళలకి ఉచిత బస్సు సర్వీసు ఇవ్వకపోవడం ప్రభుత్వం యొక్క అంతరార్థం ఏమిటని ప్రశ్నించారు. తక్షణమే గిరిజన ప్రాంతంలో కూడా ఉచిత బస్సు సర్వీస్ అందుబాటులోకి తీసుకురావాలి, అలాగే గిరిజన ప్రాంతానికి బస్సులు రాకపోకలు తగ్గించారని, అల్లూరు జిల్లా కు తగ్గట్టుగా బస్ సర్వీసులు అదనంగా పెంచాలన్నారు. సామాన్యులకు అందుబాటులో ఉండే పల్లె వెలుగు బస్సులును అదనంగా పెంచాలని ఐద్వా తరపున డిమాండ్ చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర కమిటీ జిల్లా జాయింట్ సెక్రెటరీ కె శశికళ, జిల్లా ఉపాధ్యక్షులు కుమారి జిల్లా కమిటీ సభ్యులు సన్యాసమ్మ పాల్గొన్నారు.

## కృష్ణాష్టమి సందర్భంగా గర్భిణీ స్త్రీలకు రొట్టెలు, పండ్లు పంపిణీ

**అరకు రూరల్, ఆగస్టు 16, ప్రభాతవార్త**



అరకులోయలో శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి లో గర్భిణీ స్త్రీలకు రొట్టెలు, పాలు, పండ్లు పంపిణీ చేసిన మానవ హక్కుల నేర నిరోధిక సంఘం రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు కమిడి కృష్ణకుమారి, బి వి కే స్కూలు కరస్పాండెంట్ కృష్ణారావు. ఈ సందర్భంగా కృష్ణకుమారి మాట్లాడుతూ పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే తగిన పౌష్టిక ఆహారం తీసుకోవాలని, పుట్టిన పిల్లలకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలనీ, పిల్లవానికి సూర్యరశ్మి తగిలేటట్లుగా చూసుకోవాలని, పుట్టిన పిల్లల్ని శుభ్రంగా చూసుకోవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో రాజు, ఈశ్వరరావు, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు

## రాజవొమ్మంగిలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**రాజవొమ్మంగి, ఆగస్టు 16, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి శివాలయం వీధిలో ఉన్న శ్రీకృష్ణాలయం వద్ద శనివారం కృష్ణాష్టమి ఆలయం కమిటీ సభ్యులు కొప్పు సూరిబాబు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. స్వామివారికి భక్తులు నైవేద్యాలు ప్రసాదాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు మధ్యాహ్నం 11గం.ల నుంచి అన్నసంతర్పణ నిర్వహించారు సాయంత్రం ఉట్టుకొట్టే కార్యక్రమాలతో పాటు స్వామివారికి భజనా కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు చప్పా లక్ష్మణరావు, సిహెచ్ రాజు బాబు, ఈగల శ్రీకాంత్, పెదిరెడ్ల సత్యనారాయణ, సిహెచ్ బాలరాజు, తూపాటి వీర్రాజు, స్థానిక ప్రజాప్రతినిధులు గొల్లపూడి పెద్దిరాజు, ముప్పన కేశవ్, భారీగా భక్తులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణుడి వేషధారణలో అలరించిన చిన్నారులు

**పాడేరు, ఆగస్ట్ 16, ప్రభాతవార్త**



శ్రీకృష్ణాష్టమి సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుడి వేషధారణలో అందర్నీ ఆకర్షించారు. చిన్నారులను శ్రీకృష్ణుడుగా అలంకరించేందుకు వారి తల్లి దండ్రులు ఎంతగానో శ్రమించి శ్రీకృష్ణుడు రూపంలో అందంగా ముస్తాబు చేసి ఆ చిన్నారులు శ్రీకృష్ణుడులా రూపంలో ఆకర్షణీయంగా కనిపించడంతో వారి పిల్లలను చూసుకుంటూ తల్లిదండ్రులు మురిసిపోయారు. శ్రీకృష్ణుడిగా ముస్తాబు అయిన చిన్నారుల చేతిలో పిల్లనగ్రోవి.. అలాగే చిన్ని కుండలో వెన్న కనిపించేలా తెల్లటి దూదే..తలలో నెమలి ఈక.. శ్రీకృష్ణుడు వేషధారణలో ముస్తాబు చేయడమే కాకుండా..శ్రీకృష్ణుడు ఉట్టి కొట్టడం..అలాగే వెన్న దొంగ తనం చేసే దృశ్యాలు..యశోద వెన్న దొంగ చేసిన దృశ్యాలతో పాటు యశోదా శ్రీ కృష్ణుడుని లాలించి నిద్రపుచ్చే దృశ్యాలు తో చిన్నారులు ఆటపాటలతో శ్రీకృష్ణాష్టమి వేడుకలను అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో ఘనంగా నిర్వహించారు.చిన్నారులు ఉన్న ప్రతీ ఇంట్లో శ్రీకృష్ణుడు గా ముస్తాబు చేసి వారి పిల్లల్లో చిన్ని కృష్ణుడ్ని చూసుకుంటూ మురిసిపోయిన తల్లిదండ్రుల్లో ఆయా ఇళ్లల్లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు.



## సాంప్రదాయ పద్ధతిలో కృష్ణాష్టమి వేడుకలు

**మాకవరపాలెం ఆగస్టు 16, ప్రభాతవార్త**



మాకవరపాలెంలో కృష్ణాష్టమి వేడుకలు అత్యంత సాంప్రదాయ పద్ధతుల్లో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు శనివారం మండలకేంద్రం మాకవరపాలెం ఎగువ కాలనీలో వేంచేసిన కృష్ణుని ఆలయ వద్ద కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం తెల్లవారుజాము నుంచే భక్తులు విపరీతంగా తరలివచ్చి కృష్ణుని ప్రత్యేక పూజా ద్రవ్యాలతో పూజించారు. గ్రామ పెద్దలు, యువకులు సహకారంతో రుత్తల నాని ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. కృష్ణాష్టమి పురస్కరించుకొని శ్రీకృష్ణుని ఆలయాన్ని సర్వాంగ సుందరంగా విద్యుత్ దీపాలతో ప్రత్యేక ఆకర్షణగా అలంకరించారు. కృష్ణుని పూజలలో పాల్గొనేందుకు మహిళలు భారీ సంఖ్యలో తరలిరాగా అర్చకుల సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఎగువ కాలనీ శ్రీకృష్ణుని గుడి వద్ద భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. శనివారం సాయంత్రం కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణుని ఆలయ కమిటీ సభ్యులు రుత్తల నాని మాట్లాడుతూ మాకవరపాలెం ఎగువ కాలనీలో కృష్ణుని ఆలయ వద్ద గత కొన్ని సంవత్సరాలుగా కృష్ణాష్టమి వేడుకలతో పాటు, ప్రత్యేక రోజులలో ఆధ్యాత్మిక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కృష్ణాష్టమి వేడుకల్లో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన గా పండితుల వేదమంత్రాలు నడుమ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు నాని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా గ్రామ పెద్దలు, యువకులు, ఉత్సవ కమిటీ సభ్యులు సహకారంతో భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు నాని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని వాజ్‌పేయి వర్ధంతి వేడుకలు

**కసింకోట, ఆగస్టు 16, ప్రభాతవార్త**



కశింకోట మండలంలోని తాళ్లపాలెం రన్ వే 5 హోటల్ వద్ద భారత రత్న గ్రహీత, మాజీ ప్రధాన మంత్రి అటల్ బీహారీ వాజ్ పేయ్ 7వ వర్ధంతి కార్యక్రమం జరిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పొనగంటి అప్పారావు, మండల అధ్యక్షులు అప్పికొండ అప్పారావు, అసెంబ్లీ సోషల్ మీడియా కో కన్వీనర్ పంచాద గంగరాజు, మండల ప్రధాన కార్యదర్శి ఉప్పలపు చిట్టిబాబు, మండల కార్యదర్శి. శ్రీనివాస్, మండల యువమోర్చ అధ్యక్షులు అప్పలరాజు, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జంపపాలం గ్రామంలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ..

### - వైసిపి బలోపేతానికి అందరూ సమిష్టిగా కృషి చేయాలి: కరణం ధర్మశ్రీ

**ఎలమంచిలి, ఆగస్టు 16, ప్రభాతవార్త**





మండలంలోని జంపపాలెం తరంగాలపాలెం షేక్ కిల్ పాలెం గ్రామాలలో వైఎస్ఆర్సిపి నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ ఆధ్వర్యంలో బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలతో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ధర్మశ్రీ మాట్లాడుతూ గ్రామ కమిటీలను త్వరగా పూర్తి చేయాలని, చంద్రబాబు మోసాలను ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు తెలియజేయాలని సూచించారు. పార్టీని బలోపేతం కోసం అందరూ సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. ఎన్నికల సమయంలో చంద్రబాబు ఇచ్చిన హామీలన్నీ ఇప్పటికీ నెరవేర్చలేదని ఎప్పటికైనా ప్రజలను ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోదుపు గోవిందు, బొద్దపు ఎర్రయ్య దొర, జడ్పిటిసి సేనాపతి సంధ్యా రాము, కో ఆప్షన్ సభ్యులు దూది నరసింహమూర్తి, ఎంపీటీసీలు సర్పంచులు, స్థానిక వైసీపీ నేతలు, ఎల్లపు శ్రీరాములు, మహేష్, తరంగలపాలెం సర్పంచ్ శాంతి శంకర్, వైస్ ప్రెసిడెంట్ రమణాజీ, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చోడవరంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

### - స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్ రాజు

**చోడవరం, ఆగస్టు 16, ప్రభాతవార్త**



చోడవరం పట్టణంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు చోడవరంలో స్వయంభు విఘ్నేశ్వర స్వామి వారి ఆలయం ప్రక్కన ఉన్న ప్రధాన వేణుగోపాలస్వామి ని చోడవరం ఎమ్మెల్యే కే ఎస్ ఎన్ ఎస్ రాజు ప్రధమ పూజలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించారు ముందుగా ఆలయ కమిటీ ఎమ్మెల్యే ను పూర్ణకుంభంతో సాదరంగా ఆహ్వానించారు అలాగే ద్వారకా నగర్, చందకి వీధి వేణుగోపాల స్వామి ఆలయాల్లో భక్తులు భారీగా పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు

## పాయకరావుపేట శ్రీకృష్ణాలయంలో టిడిపి నేతల ప్రత్యేక పూజలు

**పాయకరావుపేట ఆగస్టు 16, ప్రభావతవార్త**



శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా పట్టణ టిడిపి నాయకులు పలువురు పట్టణంలోని కృష్ణ వీధిలో గల శ్రీకృష్ణాలయంలో కొలువైన గోపాలుడు,హృషీకేశుడు,దేవదేవుడు శ్రీకృష్ణుని దర్శించి తరించారు. శ్రీ కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా పట్టణ టిడిపి నాయకులు టీడీపీ సీనియర్ నాయకులు,తుని అసెంబ్లీ నియోజకవర్గం పెదిరెడ్డి చిట్టిబాబు ఆ పార్టీ శ్రేణులతో కలిసి శనివారం ఆలయంలో కొలువైన దేవదేవుడు గోవిందుడు,శ్రీకృష్ణ జనార్ధనుడిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఉన్న టిడిపి సీనియర్ నాయకులు చింతకాయల రాంబాబు,పల్లా విలియం కేరి,పెదిరెడ్డి శ్రీను, జూరెడ్డి ప్రసాద్,దువ్వు శ్రీనివాస్, సహా ఆ పార్టీ నాయకులు నమ్మి శ్రీను,ములుకుర్తి నాగేశ్వరావు,రాజు, నమ్మి గోపి,యాదవ్ యూత్ సభ్యులు పలువురు ఆ దేవదేవుడు ఆబాల గోపాలుడు,దేవదేవుడు శ్రీకృష్ణుని దర్శించి తరించారు.

## ఉత్తమ అధికారులకు ప్రశంస పత్రాలు

**గొలుగొండ ఆగస్ట్ 15 ప్రభాతవార్త**



మండలంలో వివిధ శాఖలో పనిచేస్తున్న అధికారులు జిల్లా కేంద్రంలో నిర్వహించిన 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో హోంమంత్రి వంగలపూడి అనిత, జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందుకున్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో పథకం ఏపీవో సూర్యమణి, విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్, రెవెన్యూ కార్యదర్శి రాజు, ఉపాధి పథకం సిబ్బంది ఇంజనీరింగ్ కన్సల్టెంట్ డివి స్వామి,సాంకేతిక సహాయకుడు యమ్ . దినేష్,ఎర్రవరం ఫీల్డ్ అసిస్టెంట్ అప్పలరాజు ఉత్తమ సేవలకు జిల్లా కలెక్టర్ హోంమంత్రి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్నారు. విద్యుత్ శాఖ జిల్లా అధికారి చేతుల మీదుగా ఇంజనీరింగ్ అధికారి ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. స్వాతంత్ర వేడుకల్లో ప్రశంసా పత్రాలు అందుకోవడం ఆనందంగా ఉందని ఇటువంటి గుర్తింపు పొందడం హర్షం వ్యక్తం చేశారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
ఆదివారం 17, ఆగస్టు 2025




# నెంబర్ వన్‌గా విశాఖి

## సమస్యలు పరిష్కారానికి గంటాకు లోకేష్ హామీ

భీమిలి, ఆగస్ట్ 16, ప్రభాతవార్త

వేగంగా అభివృద్ధి చెందడానికి విశేష అవకాశాలున్న భీమిలి నియోజకవర్గానికి భవిష్యత్‌లో మరిన్ని ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు రానున్నాయని ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తెలిపారు. దేశంలోనే అత్యుత్తమ సిటీగా రూపాంతరం చెందే వనరులు పుష్కలంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఐటీ సహా విద్యా, టూరిజం రంగాల్లో వివిధ ప్రతిపాదనలపై చర్చించడానికి లోకేష్‌ను ఉండవల్లిలో 8వ పేజీలో

# సర్దార్ గౌతు లచ్చన్నను ఆదర్శంగా తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



విశాఖపట్నం ప్రతినిధి, ఆగస్టు 16, ప్రభాతవార్త

భావితర పౌరులందరూ సర్దార్ గౌతు లచ్చన్న జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని దేశ అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. సర్దార్ గౌతు లచ్చన్న 116వ జయంతి సందర్భంగా శనివారం ఉదయం గ్రీన్ పార్క్ హెూటల్ జంక్షన్ వద్ద గల సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహానికి పూలమాలలంకరణ చేసి జయంతి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ 8వ పేజీలో

# మరో 24 గంటల్లో భారీ వర్షాలు



8లో

## కోస్తా జిల్లాలు అలెర్ట్ -వరుస అల్పపీడనాలతో అప్రమత్తమైన యంత్రాంగం



# అన్నసమారాధనలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

విశాఖపట్నం ప్రతినిధి, ఆగస్ట్ 16, ప్రభాతవార్త

39వ వార్డు పరిధిలో లక్ష్మీ టాకీస్ వద్ద గల ప్రసన్న అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో స్థానిక జనసేన పార్టీ నేత రాజు ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ 8వ పేజీలో

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపన చేసిన మేయర్ పీలా, ఎమ్మెల్యే వంశీకృష్ణ



విశాఖపట్నం ప్రతినిధి, ఆగస్ట్ 16, ప్రభాతవార్త

75 లక్షలతో పలు అభివృద్ధి పనులకు జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాస్, స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సౌత్ టిడిపి ఇంచార్జ్ శ్రీ సుధాకర్, కార్పొరేటర్ అప్పల రత్నం, కూటమి నేతలు పాల్గొన్నారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ త్రాగునీటి, డ్రైనేజీ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని అన్నారు. ఎన్నికల ముందు ఎన్నికల తర్వాత ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నామని అన్నారు. తమ దృష్టికి వచ్చిన ప్రతి పని పూర్తి చేస్తామని, కూటమి ప్రభుత్వంలో సమపాలన, సంక్షేమ పాలన, ప్రజాభీష్ట పాలన జరుగుతుందని అన్నారు. ఏవీఎన్ కాలేజీ సమీపంలో ఉన్న పంపు హౌస్ నందు సుమారు సుమారు రూ.37.25 లక్షల వ్యయంతో చంద్రబాబు నాయుడు కాలనీ, కోడిపందాల వీధి, జాలారిపేట, పిల్ల అప్పన్న క్లబ్ రోడ్డు తదితర ప్రాంతాలలోని నీరు కలుషితం కాకుండా ప్రజలకు మెరుగైన తాగునీరు అందించేందుకు నూతన పైపులైన్లను వేసేందుకు, అలాగే సుమారు రూ.37.75 లక్షల వ్యయంతో పెద్దమ్మ వారి ఆలయం 8వ పేజీలో

## రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌ను కలిసిన

# జిసిసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్



పాడేరు, ఆగష్టు16, ప్రభాతవార్త

రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి,టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నుమర్యాదపూర్వకంగా విజయవాడ ఉండవల్లి నివాసంలో శనివారం కలిసి నూతన గిరిజన సహకార సంస్థ గిఫ్ట్ ప్యాక్‌ను అందించారు. ఈ సందర్భంగా అరకు పార్లమెంట్ పరిధిలో ఉన్న గిరిజనులు ఎదుర్కొం టున్న మౌలిక సదుపాయాల లోపాలు, రహదారి, విద్య, ఆరోగ్య రంగాల సమస్యలు, అభివృద్ధి అవసరాలపై సమగ్రంగా వివరించారు. అలాగే గిరిజన సహకార సంస్థ పనితీరు, సహకార సంఘాల బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు, గిరిజన సహ కార సంస్థలో నూతన ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, గిరిజన రైతులు, మహిళా సంఘాలకు అవసరమైన మద్దతు అంశాలను నారా లోకేష్ దృష్టికి తీసుకువచ్చారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధి పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉందని, సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని నారా లోకేష్ హామీ ఇచ్చారు.

# 200 అడుగుల జాతీయ జెండా ప్రదర్శన



## దేశభక్తి చాటిన వాసవి క్లబ్

అనకాపల్లి, ఆగస్ట్ 16, ప్రభాతవార్త

అనకాపల్లిలో 200 అడుగుల జాతీయ జెండా తో వాసవీ క్లబ్ వారు అద్భుతమైన ప్రదర్శనతో దేశభక్తి చాటారు. 79వ స్వాతంత్ర దినోత్స వం సందర్భంగా వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ వి 216 ఏ ఆధ్వర్యంలో వాసవి క్లబ్బు ఇంటర్నేషనల్ అధ్యక్షులు వాసవియన్ డైమండ్ స్టార్ కెసిజిఫ్ ఇరుకుల్ల రామకృష్ణ ఆదేశం ప్రకారం జిల్లా గవర్నర్, వాసవియన్ గోల్డెన్ స్టార్ కెసిజిఫ్ కొల్లూరు పార్వతి(పూర్ణిమ)200 అడుగుల జాతీయ జెండాను ఊరేగింపుగా నెహ్రూ చౌక్ నుండి పెరుగు బజార్ జంక్షన్ వరకు ర్యాలీగా ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వాసవి క్లబ్ అనకాపల్లి అధ్యక్షులు వెలగా కాశీపతి, కార్యదర్శి హరినాథ్, సభ్యులు కుసుమంచి నాగేశ్వరరావు, గంగరాజు, సుబ్బారావు, వాసవి క్లబ్ కపుల్స్ కార్యదర్శి సీతారాం, కాశన్న, కృష్ణమూర్తి, మిత్ర కేసిజిఎఫ్ క్లబ్ అధ్యక్షులు వేణు ఆర్‌సి నాగేశ్వరరావు, 8వ పేజీలో



# పోలీసుల వేధింపులకు యువకుడి మృతి

## ప్రకంపనలు సృష్టిస్తున్న సూసైడ్ నోట్ -పోలీస్ స్టేషన్ ముట్టడికి యత్నం -గ్రామస్తుల ఆందోళన



అనకాపల్లి, ఆగస్ట్ 16, ప్రభాతవార్త

పోలీసుల వేధింపులకు ఒక యువకుడు బలి అయ్యాడు. చేయని నేరం తనపై మోపి వేధించడంతో గడ్డి మందు తాగి కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచాడు. దీంతో ఆగ్రహం పట్టలేని గ్రామస్తులు ఆందోళనకు దిగడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇందుకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. బుచ్చియ్యపేట మండలం, అయి తంపూడి గ్రామంలో ఇటీవల రెండు దొంగతనాలు జరిగాయి. మార్చి 28న జరిగిన ఈ దొంగతనంతో ఎటువంటి సంబంధం 8వ పేజీలో

# బడుగు , బలహీన వర్గాల ఆరాధ్య దైవం గౌతు లచ్చన్న



విశాఖపట్నం ప్రతినిధి, ఆగస్ట్ 16, ప్రభాతవార్త

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు రైతు బాంధవుడు- అణగారిన వర్గాల ఆశాజ్యోతి, సర్దార్ గౌతు లచ్చన్నను బడుగులు ఆరాధ్య దైవంగా భావిస్తారని ఆంధ్ర ప్రదేశ్ బీసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ స్టేట్ ప్రెసిడెంట్ పోలాకి శ్రీనివాసరావు కొనియాడారు. విశాఖ. జిల్లా గ్రీన్ పార్క్ హెూటల్ కూడలి లో విశాఖ సౌత్ ఎమ్మెల్యే వంశీ కృష్ణతో పాటు సర్దార్ లచ్చన్న 116వ జయంతి వేడుకల సందర్భంగా వారి విగ్రహానికి పలువురు బీసీ నేతలు పూలమాలలు సమ ర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ లచ్చన్న శ్రీకాకుళం జిల్లా పలాస ప్రాంతంలోని, బలహీన వర్గాలకు చెందిన కులానికి 8వ పేజీలో

## సర్దార్ గౌతు లచ్చన్నను..

7వ తరువాయి ..

జిల్లా ప్రజలందరికీ సర్దార్ గౌతు లచ్చన్న జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. దేశభక్తితో ఎన్నో త్యాగాలను, ఉప్పు సత్యాగ్రహం వంటి అనేక పోరాటాలు చేసి మనకు స్వాతంత్ర్యం రావడంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత 35 సంవత్సరముల పాటు శాసనసభ్యులుగా పనిచేసి ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం, ప్రజల కోసం పోరాడిన యోధుడని అన్నారు. అటువంటి మహనీయుని పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం ఆనందదాయక మన్నారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు, అభినందనలు తెలియజేశారు. సర్దార్ గౌతు లచ్చన్న జయంతి వేడుకలను రాష్ట్ర పండుగగా జరుపుకోవడానికి అవకాశం కల్పించిన రాష్ట్ర ప్రభు త్వంకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా బీసీ స్టడీ సర్కిల్లో ఉన్న విద్యార్థిని విద్యార్థుల సౌకర్యార్థం కంప్యూటర్లు, కాంపిటేటివ్ ఎగ్జామ్స్ ప్రిపేర్ అవుతున్న వారికి స్టడీ మెటీరియల్ అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్దార్ గౌతు లచ్చన్న కుటుంబ సభ్యులు యార్లగడ్డ వెంకన్న చౌదరి, సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రామారావు, ప్రొఫెసర్ వివేకానంద మూర్తి, కేశాని వెంకటేశ్వరరావు, శెట్టిబలిజ సంఘం ప్రెసిడెంట్ గుత్తుల మధుసూదన రావు, శ్రీశయన సంఘం సెక్రటరీ ఒమ్మిడి రమణ, ఇతర అధికారులు, బీసీ సంక్షేమ హాస్టల్స్ విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపన

7వ తరువాయి ..

రోడ్డు పిల్ల అప్పన్న క్లబ్ రోడ్డు శాలిపేట ప్రధాన రహదారి విశాఖ సెంట్రల్ షాపింగ్ మాల్ రోడ్డు కుమ్మర వీధి అఫీషియల్ కాలనీ ప్రజాపిత బ్రహ్మ కుమారిస్ కేంద్రం విద్యా లయం భవనం తదితర ప్రాంతాలలో భూగర్భ డ్రైనేజీ మ్యాన్ హోల్స్ ఓవర్ ఫ్లో అవకుండా పైపులైన్లను మార్చేందుకు శంఖుస్థాపన చేసామని అన్నారు. అలాగే జలారిపేట, పిల్ల అప్పన్న క్లబ్ కోడిపందాల వీధి, అఫీషియల్ కాలనీ, సాలిపేట వీధులలో త్రాగునీరు సరఫరా పైప్ లైన్లు, పంపు హౌస్ నందు కొత్త మోటార్స్, భూగర్భ మరుగునీటి పైపు లైన్లు పునరుద్ధరణ పనుల చేయు నిమిత్తం రూ.75 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశామని చెప్పారు. ఎన్నికల ముందు ఎన్నికల తర్వాత హామీ ఇచ్చిన మేరకు ప్రతి పనిని పూర్తిచేసే మళ్లీ ఎన్నికలకు వెళ్తానని తెలిపారు కూటమి ప్రభుత్వం నిరంతరం సంక్షేమ పాలన, సమపాలన, ప్రజాభీష్ట పాలనకు అనుగుణంగా పనిచేస్తుందని తెలిపారు. ఆగస్టు 15న చరిత్రలో నిలిచిపోయే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో స్థానిక వార్డు కూటమి అధ్యక్షులు యజ్ఞశ్రీ, రమణ కూటమి నేతలు కార్పొరేటర్ భాస్కర్, రవి, జోగి రాజు, వినయ్, రుప, ఇంజనీరింగ్ అధికారులు, పలువురు నేతలు పాల్గొన్నారు.


## అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

7వ తరువాయి ..

కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు. స్వామివారికి దర్శనం అనంతరం ప్రత్యేక హారతిని స్వామివారికి అందజేశారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని కాసేపు వడ్డించారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ శ్రీకృష్ణుడు దైవమై రక్షిస్తూ, గురువులా నేర్పిస్తూ, స్నేహితుడై వెన్నంటే నిలుస్తున్న నందగోపాలుని ఆశీస్సులు ప్రజలందరీ పైన ఉండాలని,అందరికీ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సాదిక్, మాజీ కనకమాలక్ష్మి చైర్మన్ సింహాచలం, స్థానిక కూటమి వార్డు అధ్యక్షులు చిన్న, దానేష్ కూటమి నేతలు లడ్డు బాయ్, ప్రణీత్ స్థానిక ఆలయ కమిటీ పెద్దలు పాల్గొన్నారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధులు గౌతు లచ్చన్న జయంతి సందర్భంగా పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సంవత్సరం ఆయన 116వ జయంతి ప్రభుత్వం అధికారిక కార్యక్రమంగా నిర్వహించామని తెలిపారు. గౌతు లచ్చన్న స్వాతంత్ర్య సమరయోధుడు మాత్రమే కాకుండా, ప్రముఖ రాజకీయ నాయకుడు, బడుగు బలహీన వర్గాల కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయ సామాజికవేత్త. ఆయన చూపిన మార్గదర్శకత్వం సమాజానికి ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకం" అని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు స్థానిక కూటమి నేతలు పాల్గొన్నారు.

## పోలీసుల వేధింపులకు యువకుడి మృతి

7వ తరువాయి ..



లేని ముచ్చకర్ల కృష్ణమూర్తి (23)ని పోలీసులు ఇరికించి జైలుకు పంపారని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. వాస్తవానికి గ్రామంలో ఇద్దరు యువకులు ఈ దొంగతనానికి పాల్పడ్డారు. వీరికి హెడ్ కానిస్టేబుల్ అర్జున్, కానిస్టేబుల్ గణేష్‌తో ఉన్న పరిచయాలతో ఈ కేసులో రామకృష్ణను ఇరికించారు. జైలు నుంచి బయటకు వచ్చిన రామకృష్ణ ఈనెల 4వ తేదీన గ్రామంలో తనను ఇరికించిన యువకులు ఇద్దరినీ గట్టిగా నిలదీసాడు. దీంతో ఈ యువకులు తమకున్న పరిచయాలు మేరకు మళ్ళీ రామకృష్ణను స్టేషన్‌కు రప్పించారు. స్టేషన్‌లో ఏం చేసారో తెలియదు కానీ రామకృష్ణ ఇంటికి వచ్చి బోరున విలపించాడని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. చేయని నేరం, మరోవైపు పోలీసులు వేధింపులతో మనస్తాపానికి గురైన రామకృష్ణ అదేరోజు గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీంతో హుటాహుటిన విశాఖ కేజీహెచ్‌కు తరలిం చారు. చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందారు. చికిత్స పొందుతున్న సమయంలోనే తనపై పోలీ సులు, గ్రామంలో ఇద్దరు యువకులు కక్ష కట్టి అక్రమంగా ఇరికించి వేధిస్తున్నారని, తన చావుకు వీరే కారణం అంటూ స్వహస్తాలతో రాసిన సూసైడ్ లెటర్ ఇపుడు పోలీసు వర్గాలలో ప్రకంపనలు సృష్టిస్తోంది. పోలీసులు వేధింపులే యువకుడి బలవన్మరణానికి కారణమంటూ అతడి కుటుంబ సభ్యులు శుక్రవారం రాత్రి కోఆపరేటివ్ సొసైటీ కూడలిలో రోడ్డుపై బైఠాయించి ఆందోళనకు దిగారు. పోలీస్ స్టేషన్ వైపు వెళ్లేందుకు యత్నించగా పోలీసులు వారిని అడ్డుకున్నారు. వారంతా పోలీస్ స్టేషన్ వైపు రాకుండా పోలీసులు మోహరించారు. సీఐ కోటీశ్వరరావు, ఎస్సై శ్రీని వాసరావు, చుట్టుపక్కల స్టేషన్ల నుంచి రప్పించిన పోలీసులు అక్కడకు చేరుకున్నారు. ఆందోళనకారులతో చర్చలు జరిపి వారికి నచ్చ జెప్పేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు.

## బడుగు, బలహీన వర్గాల ఆరాధ్య దైవం

7వ తరువాయి ..

చెందిన వారన్నారు. తన 17 ఏండ్ల వయస్సులోనే స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్న యువకిశోరం వారన్నారు.33 ఏండ్ల వయసులో క్విట్ ఇండియా ఉద్యమానికి దక్షిణ భారతదేశం నుండి నాయకత్వం వహించారన్నారు. ఉప్పు సత్యాగ్రహం, విదేశీ వస్త్ర బహిష్కరణ, శాసనోల్లంఘన ఉద్యమాలు నిర్వహించి ప్రజలచే "సర్దార్"బిరుదుతో పిలిపించుకున్న మొట్టమొదటి స్వాతంత్ర్య సమరయోధుడన్నారు. పోలాకి శ్రీనివాస రావు బీసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ స్వాతంత్ర్యానికి పూర్వం ఆ తరువాత కూడా రాజకీయాలను వారు తీవ్రంగా ప్రభావితం చేశారన్నారు. 5 సార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీగా,మరోసారి ఎమ్మెల్సీగా సమర్థవంతంగా పనిచేసిన బడుగు వర్గాల నాయకులు వారన్నారు. మొట్టమొదటి ఆల్ ఇండియా కిసాన్ మహాసభను మన రాష్ట్రంలో నిర్వహించిన వాడిగా వారు మన రాష్ట్రంలో పుట్టడం మనకు గర్వకారణమన్నారు. ఆంధ్రప్రదేశ్ బీసీ ఉద్యోగులు సంఘం రాష్ట్ర మహిళా కార్యదర్శి బురిడీ కళ్యాణి మాట్లాడుతూ బడుగు వర్గాలకు దేవాలయ ప్రవేశం కల్పించడం కోసం, హరిజనవాడల్లో హరినామ సంకీర్తనలు పాడిస్తూ వారికి ఆలయ ప్రవేశం కల్పించి, అంటరానితనం నిషేధం చేసి చూపించారన్నారు. అసిస్టెంట్ కమిషనర్ అఫ్ పోలీస్ కే. లక్ష్మణ మూర్తి మాట్లాడుతూ జై ఆంధ్ర ఉద్యమం చేపట్టి పరిపాలనా సౌలభ్యం కోసం చిన్న రాష్ట్రాల ఏర్పాటు ఆవశ్యకతను ఆనాడే గుర్తించి పోరాడిన నాయకుడు గౌతు లచ్చన్న అన్నారు. అట్టి గొప్ప మహానాయకుని జయంతి-వర్ధంతులను ప్రభుత్వమే నిర్వహించడం అభినందనీయమని, అందుకు సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వానికి బీసీ సంక్షేమ సంఘం విశాఖ జిల్లా తరఫున కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు.ఇంకా ఈ కార్యక్రమంలో పలువురు బీసీ నాయకులు పాల్గొని ప్రసంగించారు.

## శ్రీ గీతాభవన్లో శ్రీ కృష్ణ జన్మాష్టమి ఉత్సవం

విశాఖపట్నం ఆగస్టు 16 ప్రభాతవార్త



వన్ టౌన్ ఏరియా రాజప్ప నాయుడు వీధి శ్రీ గీతా భవనంలో శ్రీ గీతా ప్రచార సమితి వారి ఆధ్వర్యంలో సాంప్రదాయ రీతిలో శ్రీకృష్ణ జన్మాష్టమి ఉత్సవాలు ఘనంగా నిర్వ హించారు. ముందుగా శ్రీకృష్ణ భగవానుని ఉత్సవమూర్తికి మంగళధ్వని వేదమంత్రములతో పంచామృత అభిషేకం నిర్వహించారు. అనంతరం తులసితో అర్చన, ప్రత్యేక పూజలు, ఉట్టికొట్టే సంబరం, శ్రీకృష్ణ వేషధారణ, ఉయ్యాల ఉత్సవం ఘనంగా నిర్వహించి ధూప దీప నైవేద్యాలు మంత్రపుష్పం సమర్పించారు. వేడుకగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఎం.వనజా దేవి కోశాధికారి జివిఆర్ ప్రసాద్ జి.లక్ష్మీనరసింహ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు విచ్చేసిన వారందరికీ తీర్థ ప్రసాదములు అందజేశారు.

## 200 అడుగుల జాతీయ జెండా ప్రదర్శన

7వ తరువాయి ..

వనిత క్లబ్ నుంచి అధ్యక్షులు లత, కార్యదర్శి లక్ష్మీ తాయారు, సుశీల, ఉప్పల లక్ష్మీ, వనిత రూరల్ క్లబ్ అధ్యక్షులు రత్నం, సబ్బవరం రూరల్ క్లబ్ నుంచి అధ్యక్షులు, సభ్యులు సంతోష్ మరియు సబ్బవరం స్కూల్ పిల్లలు, కెపివి స్వామి, వి వి బుచ్చిరాజు, జిల్లా క్యాబినెట్ సెక్రెటరీ అడ్మినిస్ట్రేషన్ కెవి సత్యనారాయణ, జిల్లా క్యాబినెట్ సెక్రెటరీ సర్వీసెస్ బి వి సత్యనారాయణ, ఆర్.సి. జంగాల ఫణి, జెడ్.సీ. లు కొల్లూరు సాయి కిషోర్, నాగుమళ్ళ జగన్, బీవీఎన్ రామారావు, సాయి కుల్వంత్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి పోలీస్ శాఖ ఏర్పాట్లు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం అనంతరం వాసవి జిల్లా వి 216 ఏ తరపున గవర్నర్ అందరినీ సత్కరించారు.

## మరో 24 గంటల్లో...

విశాఖపట్నం ప్రతినిధి, ఆగస్ట్ 16, ప్రభాతవార్త

దక్షిణ ఛత్తీస్ ఘడ్ పరిసర ప్రాంతాల్లో అల్పపీడనం కొనసాగుతోంది. సోమవారం నాటికి వాయవ్య బంగాళాఖాతం దానికి ఆనుకుని ఉన్న పశ్చిమ బంగాళాఖాతంలో మరో అల్ప పీడనం ఏర్పడుతుంది. వీటి ప్రభావం తో రానున్న మూడు రోజులు పాటు కోస్తాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడతాయని విపత్తుల శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఒడిస్సా, ఉత్తరాంధ్ర సమీపంలో అల్పపీడనం కొనసాగుతోంది. ఇదే సమయంలో ఏపీ వ్యాప్తంగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో ఉత్తర కోస్తా. దక్షిణ కోస్తాకు అధికారులు ఎల్లో అలెర్ట్ జారీ చేశారు. అల్పపీడనం కారణంగా తీరం వెంబడి గంటకు 40-50 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది. సముద్ర మట్టానికి 7.5కి.మీ ఎత్తులో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. దీని ప్రభావంతో 24 గంటల్లో ఉత్తర కోస్తా, దక్షిణ కోస్తా జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు విపత్తుల శాఖ అధికారులు చెబుతున్నారు. విశాఖ జిల్లాలో గడిచిన 24 గంటల్లో పెందుర్తిలో 66.4 మి.మీతో భారీ వర్షం కురిసింది. జిల్లాలోని పద్మనాభంలో 28.6. ఆనందపురంలో 15.6, మిగిలిన ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు పడినట్లు విశాఖపట్నం వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ నెల 18 వరకు మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని అధికారులు హెచ్చరిస్తున్నారు. కళింగపట్నం, విశాఖపట్నం, గంగవరం, కాకినాడ, మచిలీపట్నం పోర్టుల్లో మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. కాగా ఈనెల 18న బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకావం ఉందని వాతావరణ శాఖ నిపుణులు అంచనా వేస్తున్నారు. అదేజరిగితే ఈనెలాఖరు వరకు రాష్ట్ర వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉంది. కాగా రానున్న మూడు రోజులు వాతావరణం క్రింది విధంగా ఉండనున్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ వివరించారు. ఆదివారం అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, కోనసీమ,తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు, మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. సోమవారం తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. మంగళవారం శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీవర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు.

## నేడు భువనేశ్వరి దేవికి అదివాస మహోత్సవం



జగదాంబ, ఆగష్టు 16,ప్రభాతవార్త

శ్రీ భువనేశ్వరి దేవి ఆరాధన పీఠం, ఓం భువనేశ్వరి సంస్థాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో యాతపాలెం గ్రామం చెల్లాయమ్మ తోటలో గల భువనేశ్వరి దేవి అమ్మవారికి "సంపంగి పత్రి "తో అదివాస మహోత్సవాన్ని ఈ నెల 17వ తేదీన ఆదివారం ఘనంగా నిర్వహించనున్నట్లు ట్రస్ట్ నిర్వాహకులు మురళి కృష్ణ తెలిపారు. 17న ఉదయం పండితులు, పెద్దలతో యధావిధిగా అమ్మవారికి సుగంధ ద్రవ్యాలు, దివ్య పంచామృతాలతో మంగళ స్నానం చేయిస్తారన్నారు. భక్తులు అమ్మవారికి పూజలు చేసుకోడానికి చీర, జాకెట్టు, రామఫలం, తమలపాకు తదితరాలతో పూజలు చేసుకొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని మురళి కృష్ణ కోరారు.

## బాల్యం నుంచే దేశభక్తిపై చిన్నారుల్లో చైతన్యం తేవాలి

### -భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

జగదాంబ, ఆగష్టు 16, ప్రభాతవార్త



బాల్యం నుంచే దేశభక్తిని పెంచే కార్యక్రమాలు చేపట్టడం ఎంతో అవసరమని మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. శనివారం నిబాంగ్ పేజ్ -3 ఆధ్వర్యంలో నిర్వహించిన "తిరంగ ఫ్యాషన్ వాక్" కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ దేశభక్తి చాటి చెప్పే వస్త్రాలను ధరించి చేపట్టే ఫ్యాషన్ వాక్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. జాతీయ జెండా దుస్తులు, సైనికుల దుస్తులు, మహనీయుల వేష ధారణలో పోటీల్లో పాల్గొని అందర్నీ ఆశ్చర్యపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్యం నుంచే దేశభక్తిపై పిల్లల్లో చైతన్యం కలిగించేలా ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు.నేషనల్ స్థాయిలో ఐదు బంగారు పతకాలు, 11 సిల్వర్, ఆరు బ్రాంజ్ ఏషియన్ ఛాంపియన్షిప్‌లో 2025లో ఘనత సాధించిన ఖుషీల్ బెండిని ఎమ్మెల్యే గంటా తో పాటు ప్రముఖులు సత్కరించారు.నిబాంగ్ పేజ్ -3 నిర్వాహకుడు పి.దుర్గాప్రసాద్ మాట్లాడుతూ దేశభక్తిని పెంపొందించాలన్న ఉద్దేశ్యంతో చిన్నారులకు ఫ్యాషన్ వాక్ నిర్వహించామన్నారు.ఎమ్మెల్యే గంటాతో విజేతలకు మెమెంటోలు, సర్టిఫికెట్లు అందజేసారు. ఈ కార్యక్రమంలో కైట్స్ పాఠశాల వ్యవస్థాపకుడు కే కిరణ్ కుమార్, డైరెక్టర్ పి నిరుపమ, యాంకర్ వింధ్య, ఉపాధ్యాయులు అధ్యాపకులు, పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు, చిన్నారులు పాల్గొన్నారు.

## రామాయణం సారాన్ని వివరించడమే "విక్టరీ ఆఫ్ గుడ్ ఓవర్ ఈవిల్" : తాలారి ఆనంద్ మహేష్

విశాఖపట్నం, ఆగస్టు 16, ప్రభాతవార్త



"విక్టరీ ఆఫ్ గుడ్ ఓవర్ ఈవిల్" అనే పుస్తకం రామాయణ యొక్క తక్కువ-తెలిసిన కథలు మరియు పాత్రలను కుశనాబా కింగ్ యొక్క దృక్కోణాల నుండి షుర్పనాఖ మరియు రావణ రథసారహిత వరకు కూడా అన్వేషిస్తుంది. ఈ పుస్తకం ఆధునిక పాఠకుల కోసం తాజా అంతర్దృష్టులను అందించడానికి ప్రయత్నిస్తోంది, మతం మరియు స్వయం సహాయక అంశాలను మిళితం చేస్తుంది. రచయిత తాలారి ఆనంద్ మహేష్ తెలిపారు. వాల్మీకి ఇతిహాసం నుండి అనువదించబడిన సంస్కరణలో పాతుకుపోయిన ఈ పుస్తకం దీనిని సృజనాత్మక కథతో రచించడం జరిగింది. ఈ పుస్తకం నాయకులు, విద్యార్థులు, కుటుంబాలు, నిపుణుల కోసం అవసరమైన జీవిత పాఠాలను అందిస్తుందని ఆయన అన్నారు. రామా, లక్ష్మణ్, హనుమాన్, రావణకు మించి, ఈ పుస్తకం రామాయణ తరచుగా విస్మరించబడిన పాత్రలలోకి ప్రవేశిస్తుంది రాక్షసాస్, సైడ్ స్టోరీస్ మరియు రామాయణం క్షణాల నుండి సూక్ష్మ జీవిత పాఠాలను అందించడానికి ప్రయత్నిస్తుంది. ఇది రామాయణంపై ఆధునిక ప్రపంచవ్యాప్త టేక్, తద్వారా మతం మరియు ప్రాంతాన్ని మించి, నేటి పరిస్థితులు మరియు సవాళ్ళ కోసం అర్థం చేసుకున్న ఇతిహాస్ ద్వారా సార్వత్రిక జ్ఞానాన్ని అందిస్తుంది. ఈ రచయిత మాట్లాడుతూ "మన ఆధునిక ప్రపంచంలో పురాతన జ్ఞానం యొక్క ఆన్స్ చిత్యాన్ని అర్థం చేసుకోవడానికి మరియు ప్రతిబింబించే నా ప్రయత్నాన్ని ప్రతిబింబిస్తుంది. 'రామాయణ జ్ఞానాన్ని అన్‌లాక్ చేయడం' చాలా మంది భారతీయులకు మరియు ప్రపంచ పౌరులకు కూడా సంబంధించినది, ఎందుకంటే వారిలో చాలామంది పూర్తి రామాయణాన్ని చదవలేదు, మరియు చాలా మంది భవిష్యత్తులో దీనిని ప్రయత్నించే అవకాశం కూడా లేదు. అందువల్ల, నా పుస్తకం ప్రాప్యత భాషలో లోతైన బోధనలను సులభతరం చేస్తుంది, మన ఇటిహాస్‌ను అందరికీ జీవన మార్గదర్శకంగా మారుస్తుంది. కళా ప్రక్రియలో కొన్ని పుస్తకాలు ఉన్నప్పటికీ, నా పుస్తకం ఇతరులకన్నా విస్తృతమైన కథలు మరియు దృక్పథాలను అందిస్తుంది అని నేను నమ్ముతున్నాను"

### రచయిత గురించి

ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూర్ జిల్లాలోని వినుకోండలో జన్మించిన తాలారి ఆనంద్ మహేష్ ఢిల్లీ లో పెరిగారు, అక్కడ నేను సెంట్రల్ స్కూల్లో చదువుకున్నరు 1999 లో సింబియోసిస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మీడియా అండ్ కమ్యూనికేషన్‌లో మీడియా అండ్ కమ్యూనికేషన్ కోర్సులో చేరి 2001 లో ఎస్ ఐ ఎం సి నుండి పట్టా పొందారు. ప్రైవేట్ మరియు పబ్లిక్ రంగాలలో పబ్లిక్ రిలేషన్స్ అండ్ కార్పొరేట్ కమ్యూనికేషన్లకు సంబంధించిన పాత్రలను పోషించారు

## పెందుర్తి పోలీసుల మానవతా స్పందన

### మతిస్థిమితం లేని వృద్ధురాలని ఓల్డ్ ఏజ్ హోమ్‌కి తరలింపు



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాల తనిఖీలు జరుగుచుండగా, పెందుర్తి జంక్షన్ వద్ద ఒక బస్సులో సుమారు 60 ఏళ్ళ వృద్ధురాలను బస్సు డ్రైవర్, కండక్టర్ పోలీసులు గమనించారు. ఆమెకు మతి స్థిమితం సరిగా లేనట్టు గుర్తించారు.. తక్షణమే స్పందించిన పెందుర్తి ఇన్స్పెక్టర్ కె.వి.సతీష్ కుమార్ ఆమెను సంరక్షణార్థం లోయల ఓల్డ్ ఏజ్ హోమ్, పెందుర్తిలో జాయిన్ చేయించారు. ప్రస్తుతం ఆమె వివరాలు తెలుసు కునేందుకు చర్యలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణి కులు, స్థానిక ప్రజలు పోలీసుల మానవతా దృక్పథానికి అభినందనలు తెలిపారు. ఆమె ఫోటో చూసి ఎవరైనా గుర్తించి, ఆమె కుటుంబ సభ్యుల వివరాలు తెలుపగలిగిన పక్షంలో, దయచేసి పెందుర్తి ఇన్స్పెక్టర్ కె.వి.సతీష్ కుమార్ మొబైల్ నెంబర్: 9440796039కు సమాచారం అందించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

## నెంబర్ వన్‌గా విశాఖ..

7వ తరువాయి ..

శనివారం భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కలిశారు. టీసీఎస్, గూగుల్, కాగ్నిజెంట్, సత్వ, సిఫీ వంటి అగ్రశ్రేణి ఐటీ కంపెనీలను తన నియోజకవర్గం పరిధిలోని ఐటీ సెజ్‌కు తీసుకువచ్చినందుకు లోకేష్‌కు గంటా అభినందనలు తెలియజేశారు. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న మధురవాడలో డిగ్రీ కాలేజీ.. పద్మనాభం మండలంలో జూనియర్ కాలేజీ మంజూరు చేస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. విశాఖలో సినిమా పరిశ్రమను ప్రోత్సహించడం కోసం 2015లో శంకుస్థాపన చేసిన ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్‌కు తిమ్మాపురంలో 5 ఎకరాల స్థలం ఇచ్చినప్పటికీ, సాంకేతిక కారణాల వల్ల స్థలం అందజేయ లేదని లోకేష్ దృష్టికి తీసుకువెళ్లగా, వాటిని సరి చేస్తూ జీఓ విడుదలకు కృషి చేస్తానన్నారు. టీడీపీ అధికారంలో ఉండగా ఎండాడ వద్ద కాపు భవన్ కోసం ఇచ్చిన ఎకరం స్థలాన్ని వైసీపీ ప్రభుత్వం అర ఎకరానికి కుదించిన అంశాన్ని చెప్పారు. పద్మనాభం, ఆనందపురం, భీమిలి రూరల్ మండలాల్లో 7 గ్రామాల్లో 3 వేల ఎకరాల ఇనాం భూముల్లో సాగు చేసుకుంటున్న రైతులు పడుతున్న కష్టాలను తెలియజేశారు. నగరంలోని ఎంవీపీ కాలనీ, సాగర్ నగర్ మాదిరిగా భోగాపురం- భీమిలి మధ్యలో అత్యాధునిక మౌలిక సౌకర్యాలతో ఒక శాటిలైట్ టౌన్ షిప్ ప్రతిపాదించాల్సిన అవసరాన్ని లోకేష్‌కు నివేదించారు. 2014-19లో ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేసిన చిల్లపేట చెరువు సుందరీకరణకు.. తగరపువలస ఆర్టీసీ బస్ కాంప్లెక్స్ నిర్మాణానికి నిధులు మంజూరయ్యేట్లు చూడాలని కోరారు. మధురవాడ జోన్ పరిధిలోకి వచ్చే 4 వార్డుల్లో ఉన్న లక్షన్నర జనాభా అవసరాల కోసం 100 పడకల సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ ఏర్పాటు చేయాలన్నారు. ఆనందపురం మండలంలో 100 ఎకరాల్లో మహిళలకు ప్రత్యేక ఎస్.ఈ.జెడ్. ప్రతిపాదన కార్యరూపం దాల్చేలా చూడాల ని.. అధునాతన సౌకర్యాలతో మార్కెట్ నిర్మించి, ఆనందపురం పూల మార్కెట్‌ను తరలించాలని చెప్పారు. పద్మనాభం మండలంలో 13 కిలోమీటర్ల అయినాడ- రేవిడి మెయిన్ రోడ్డును తక్షణమే చేపట్టాలన్నారు. గంటా ప్రస్తావించిన సమస్యల పరిష్కారం పట్ల లోకేష్ సానుకూలంగా స్పందించారు. యువగళం అనుభవాల తో వాయిస్ ఆఫ్ పీపుల్ పేరుతో రాసిన పుస్తకాన్ని లోకేష్ అందజేశారు.

## శ్రీకృష్ణాలయాన్ని దర్శించిన మండల టిడిపి నేతలు

### శ్రీకృష్ణాలయంలో దేవదేవుడు శ్రీకృష్ణునికి ప్రత్యేక పూజలు చేసిన మండల టిడిపి చీఫ్ చించలప ప్రదీప్, పట్టణ శాఖ అధ్యక్షులు యాళ్ల వరహాలు బాబు



పాయకరావుపేట ఆగస్టు 16, ప్రభాతవార్త

మాధవ, మధుసూదనుడు, హృషీకేశుడు, దేవదేవుడు శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా మండల టిడిపి నాయకులు పలువురు పట్టణంలోని కృష్ణ వీధిలో గల శ్రీకృష్ణాలయంలో కొలువైన శ్రీకృష్ణుని దర్శించి తరించారు. శ్రీ కృష్ణ జన్మదినోత్సవ వేడుకల్లో భాగంగా మండల టిడిపి అధ్యక్షులు చించలప ప్రదీప్, పట్టణ శాఖ అధ్యక్షులు యాళ్ల వరహాలుబాబు ఆ పార్టీ శ్రేణులతో కలిసి శనివారం ఆలయంలో కొలువైన దేవదేవుడు గోవిందుడు,శ్రీకృష్ణ జనార్ధనుడిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఉన్న టిడిపి సీనియర్ నాయకులు పెంకె గోవిందు, ఆ పార్టీ నాయకులు సహా యాదవ్ యూత్ సభ్యులు పలువురు ఆ దేవదేవుడు ఆబాల గోపాలుడు శ్రీకృష్ణుని దర్శించి తరించారు.

## 69వ ఏపిడబ్ల్యూజే ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయండి..

### చింతపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దేశెట్టి సతీష్, ప్రధాన కార్యదర్శి దయానంద్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు వన రాజు ప్రధాన కార్యదర్శి కే.అప్పలరాజు

చింతపల్లి, ఆగస్టు 16, ప్రభాతవార్త

ఏపీడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు చింతపల్లి ప్రెస్ క్లబ్ పరిధిలో అన్ని మండల కేంద్రాల్లో నేడు ఏపీడబ్ల్యూజే 69వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని చింతపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దేశ సతీష్ తెలిపారు. ఏపీడబ్ల్యూజే 69వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టామన్నారు. ప్రెస్ క్లబ్ పరిధిలోని కొయ్యూరు గూడెం కొత్త వీధి చింతపల్లి మండలం అలాగే సీలేరు కేంద్రంలో యూనిట్ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ఏపీడబ్ల్యూజే సంఘం పాత్రికేల్లెంత విధిగా మొక్కలు నాటడం నిరుపేదలకు అన్నదానం చేయడం రోగులకు పండ్లు రొట్టెలు వంటివి పంపిణీ చేయడం కార్యక్రమాలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్క జర్నలిస్టు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంత చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వసుపరి దయానంద్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు మరియు ప్రధాన కార్యదర్శి వన రాజు, ఏ అప్పలరాజు, ప్రధాన కార్యదర్శి వెయ్యల శ్రీనివాసరావు, పాంగి సురేష్, ఖాసిం వల్లి, గబ్బడి నాగేశ్వరరావు, పద్మరాజు, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు పాల్గొన్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, ZAINAB JALNAWALA W/O YUSUF JALNAWALA previously called ZAINEB JALNAWALA R/O FLAT NO. 201, PNO.70, GOLLALA VEEDHI, YENDADA, VIZAG now changed my name from ZAINEB JALNAWALA to ZAINAB JALNAWALA. Henceforth I will be called as ZAINAB JALNAWALA for all purposes. (Ro.No.18913)


★ I, YELLAPU BHUVANI SHANKERJI S/O YELLAPU VENKATA RAMANA previously called YELLAPU BHAVANI SHANKERJI R/O 45-47-23/1, VAISAKHI ROYAL FNO.109,80 FEET ROAD, AKKAYYAPALEM VIZAG now changed my name from YELLAPU BHAVANI SHANKERJI to YELLAPU BHUVANI SHANKERJI. Henceforth I will be called as YELLAPU BHUVANI SHANKERJI for all purposes. (Ro.No. 18912)

★ I, DAMISETTI YOGEESWARI W/O KALLURI SHANKARA RAO previously called KALLURI YOGISWARI R/O 58-14-89/3/13, FNO.401, SRI SRI VAIBHAV HILLS APTS., MARRIPALEM, VIZAG now changed my name from KALLURI YOGISWARI to DAMISETTI YOGEESWARI. Henceforth I will be called as DAMISETTI YOGEESWARI for all purposes. (Ro.No.18910)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

# మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి సేవలు మరువలేనివి



గాజువాక,ఆగష్టు 16,(ప్రభాతవార్త

మాజీ ప్రధాని భారత రత్న అటల్ బిహారీ వాజపేయి వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం గాజువాక బిజెపి కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్ర మంలో బీజేపీ నేతలు వాజిపాయ్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. గాజువాక భాజపా నాయకులు కర్ణంరెడ్డి నరసింగరావు మాట్లాడుతూ నేడు ప్రపంచంలో అత్యధిక సభ్యులు ఉన్న ఏకైక రాజకీయ పార్టీ భారతీయ జనతా పార్టీ అని అన్నారు. ఈ పార్టీకి వ్యవస్థాపక అధ్యక్షులు అటల్ బిహారీ వాజపేయి అని అన్నారు. ఆయన దేశ ప్రధాని ఉన్న సమయంలో జాతీయ రహదారులను అభివృద్ధి చేయడం ద్వారా దేశంలో ఒక రాష్ట్రం నుండి మరొక రాష్ట్రానికి సునాయాసంగా వేగంగా ప్రయాణం చేయ గలుగుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో కృష్ణాష్టమి వేడుకలు

ఆరిలోవ, ఆగష్టు 16,(ప్రభాతవార్త



స్థానిక 12వ వార్డ్ పెదగదిలి శ్రీకృష్ణ యువజన సేవా సంఘం అధ్యక్షులు ఒమ్మి వెంకట అప్పారావు ఆధ్వర్యంలో శనివారం కృష్ణాష్టమి పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఉదయం నుండే భక్తులు శ్రీకృష్ణుని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా గొలగాని శ్రీనివాస్ హాజరయ్యారు. కృష్ణుని వేషధా రణలో మోహిత్ అందరిని ఆకట్టుకున్నాడు. కృష్ణ భజనలు, నృత్యాలు సాంస్కృతిక కార్యక్రమాల్లో అందరినీ అలరించాయి. సాయంత్రం ఉట్టికొట్టే కార్యక్రమంలో భాగంగా కమిటీ సభ్యులతో పాటు గ్రామ స్తులు చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ వేడుకలలో కమిటీ సభ్యులు ధూళి రఘు, బొట్ట రమణ, పెసల శ్రీనివాసరావు, ఒమ్మి ఈశ్వరరావు, కడుపుట్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

## - హాజరైన ఆరిలోవ సిఐ హెచ్. మల్లేశ్వరరావు

ఆరిలోవ, ఆగష్టు 16, ప్రభాతవార్త



స్థానిక 13వ వార్డు ఆరిలోవ కాలనీ దుర్గా బజారులో గల నాయుడు పోలి క్లినిక్ ఆధ్వర్యంలో కీర్తిశేషులు రాపేటి సన్యాసిరావు జ్ఞాపకార్థం ఉచిత వైద్య శిబిరాన్ని శనివారం ఏర్పాటు చేశారు. ఎం.జీ.ఎం సెవెన్ హిల్స్ మార్కెటింగ్ మేనేజర్ రామ్ మనోజ్ నేతృత్వంలో డాక్టర్ శ్రీనివాస్, సిబ్బంది రోగులకు బిపి, షుగరు, కంటి పరీక్షలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆరిలోవ సీఐ హెచ్.మల్లేశ్వరరావు, ఎస్.ఐ రామ్ దాస్ హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఇటువంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన డాక్టర్ ఆర్.ఎస్.నాయుడును సీఐ అభినందించారు. ఈ సందర్భంగా గ్రామ అధ్యక్షులు పిఐ బాలరాజు మాట్లాడుతూ డాక్టర్ నాయుడు గత 24 ఏళ్లగా పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలందిస్తూ అందరి మన్ననలు పొందుతున్నా రని, అంతేకాక ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి పేద ప్రజలకు తన వంతు సేవలను అందిస్తున్నా రని పేర్కొన్నారు. శివారు గ్రామాల్లో నుంచి 120 మంది పైగా రోగులు వివిధ పరీక్షలు చేయించుకున్నట్లు నిర్వాహకులు డా. ఆర్ఎస్ నాయుడు తెలిపారు.

# 23న డాటా ప్రోలో జాబ్ డ్రైవ్

## పోస్టర్ ఆవిష్కరించిన డైరెక్టర్లు ప్రసాద్



విశాఖపట్నం, ఆగస్టు 16, ప్రభాతవార్త

డేటా ప్రో కంప్యూటర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వ ర్యంలో జరగనున్న జాబ్ డ్రైవ్ పోస్టర్‌ను డైరెక్టర్ రంగినేని సాయి ప్రసాద్, డైరెక్టర్ సిద్ధవరపు ప్రసాద్, జనరల్ మేనేజర్ కిశోర్ వర్మ, ఎంవిపి సెంటర్ మేనేజర్ రవి ఆవిష్క రించారు. ప్రతి నెలా మూడవ శనివారం జాబ్ డ్రైవ్ నిర్వహించడం డేటాప్రో సంప్రదా యం. అయితే ఈసారి ప్రభుత్వ సెలవు కారణంగా, కార్యక్రమాన్ని నాలుగవ శనివారం, ఆగస్టు 23, ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ఉద్యోగ మేళాలో మిరాకిల్ సాఫ్ట్‌వేర్ సిస్టమ్స్, బెలా మాంక్స్, ఆల్ హాండ్స్ గ్లోబల్ ప్రైవేట్ లిమిటెడ్, కాన్‌సెంట్రిక్స్, టాటా ఎలక్ట్రానిక్స్, తాయో ల్యాబ్స్, సుదర్శిని సొల్యూ షన్స్ వంటి ప్రముఖ కంపెనీలు పాల్గొంటున్నాయి. మరికొన్ని కంపెనీలు కూడా ఈ డ్రైవ్‌లో చేరనున్నాయి.

# గౌతు లచ్చన్న సేవలు స్ఫూర్తిదాయకం : తోట వాసుదేవరావు



విశాఖపట్నం, ఆగస్టు 16, ప్రభాతవార్త

దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ పాలకులను ఎదిరించి పోరాడిన ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు సర్దార్ గౌతు లచ్చన్న బడుగు బలహీన వర్గాలకు అందించిన సేవలు స్ఫూర్తిదాయకమైనవని విశాఖపట్నం జిల్లా శ్రీ శయన కుల సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులు తోట వాసుదేవరావు అన్నారు. గౌతు లచ్చన్న 116వ జయంతి సందర్భంగా శనివారం జిల్లా కోర్టు ఎదురుగా ఉన్న లచ్చన్న విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తోట వాసుదేవరావు మాట్లాడుతూ గౌతు లచ్చన్న జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని తాము ఎప్పటినుండో కోరిన కోర్కెను ఎట్టకేలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కార్యరూపంలోకి తెచ్చినందుకు ప్రత్యేకంగా ఆయనకు ధన్యవాదాలు తెలిపారు.పలాస కేంద్రంగా కొత్త జిల్లా ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో ఆ జిల్లాకు లచ్చన్న పేరు పెట్టాలని విజ్ఞప్తి చేసారు.నేటి సమాజానికి గౌతు లచ్చన్న చూపిన ధైర్యం, ఆయన చరిత్రను తెలియజేసేందుకు విశాఖపట్నం జిల్లా షీలానగర్ నుండి అనకాపల్లి మధ్యలో ప్రభుత్వం ఐదు ఎకరాల భూమిని కేటాయించి స్మృతి వనం, మ్యూజియంను ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యంగా అప్పట్లో రాష్ట్ర అభివృద్ధి, బడుగుల భూముల పరిరక్షణకు గౌతు లచ్చన్న చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోయాయని తోట వాసుదేవరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మడ్డి ప్రసాద్, తోట శేఖర్,బొంగు సత్తిరాజు, గడ్డి తిరుపతిరావు, తోట హరికృష్ణ, జె రమణ, కె.రవి, దొంపాక భాస్కర వెంకట రమణ తోట హరిశంకర్ ముడ్డి చిట్టిబాబు, పైల నాగేశ్వరరావు, జలుమూరి చిట్టిబాబు,ముడ్డి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మద్దిగ్రామంలో భక్తి శ్రద్ధలతో శ్రీకృష్ణుని జన్మాష్టమి వేడుకలు ప్రారంభం



పద్మనాభం,ఆగస్టు 16, ప్రభాతవార్త

మండలంలో మద్దిగ్రామంలో త్రైత సిద్ధాంత సంస్థ ఆధ్వర్యంలో శనివారం శ్రీకృష్ణుని జన్మాష్టమి వేడులు భక్తి శ్రద్ధలతో ప్రారంభమ య్యాయి. ఈ సందర్భంగా గ్రామంలో పైడి తల్లిమ్మ అమ్మవారి ఆలయం సమీపంలో సంస్థ సభ్యులు ఏర్పాటు చేసిన మండపంలో శ్రీకృష్ణుని విగ్రహాన్ని ప్రతిష్టించారు. అనం తరం ఎంపీపీ రాంబాబు, సర్పంచ్ సన్యాసమ్మ, వైసీపీ, టీడీపీ యూత్ అధ్యక్షులు కె.సత్యనారాయణ, బి.సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ బుగత శ్రీను, భీమిలి మండల వైసిపీ అధ్యక్షుడు గాడు శ్రీను ప్రత్యేక పూజలు చేసారు. అలాగే శ్రీకృష్ణుడు చరితంను సంస్థ ప్రతినిధులు భక్తులకు వివరించారు. తొమ్మిది రోజుల పాటు ఈ ఉత్సవాలు జరుగుతాయని అన్నారు.

# విపత్తు నిర్వహణలో జీవీఎంసీ అత్యంత అప్రమత్తం : జివిఎంసి కమిషనర్ శ్రీ కేతన్ గార్గ్

విశాఖపట్నం, ఆగస్టు 16 ప్రభాతవార్త



భారీ వర్షాలు, వరదలు, గాలివానలు, వడగళ్ల వాన వంటి సహజ విపత్తులను సమర్థంగా ఎదుర్కొనేందుకు మహా విశాఖ పట్నం నగరపాలక సంస్థ అన్ని విభాగాలు తక్షణ చర్యలు వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించదమైన దని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పత్రికా ప్రకటన ద్వారా శనివారం తెలియజేశారు.కమిషనర్ వివ రిస్తూ భారత వాతా వరణ శాఖ – అమరావతి వాతావరణ కేంద్రం సమాచారం మేరకు రాష్ట్రంలో వర్షాలు అధికంగా కురుస్తున్నాయని, మూడు రోజులు పాటు వర్షాలు కురిసే అవకాశం ఉంద న్నారు. విశాఖ నగరంలో భారీ వర్షాలు, ఉరుములు, మెరు పులు, బలమైన గాలులు వీచే అవకాశం ఉన్నందున ఇప్పటికే జీవీఎంసీ అప్రమత్తంతో ముందస్తుగా ప్రత్యేక చర్యలను చేపట్టిందన్నారు. కొండవాలు, లోతట్టు, మురికివాడ ప్రాంతాల ప్రజలకు రక్షణ కల్పించే దిశగా శిధిలావస్థలోనున్న భవనాలను గుర్తించి నగరంలో గల పటిష్టమైన సామాజిక భవనాలు, పాఠశాల భవనాలను అత్యవసర ఆశ్రయాలుగా సిద్ధం చేసామని, నగరంలో డ్రైనేజీ లైన్లు, మేన్ హోల్స్, అధికంగా నీరు పారే ప్రదేశాలను గుర్తించి నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవడమైనదని, త్రాగునీటి సరఫరాలో అంతరాయం లేకుండా ,అలాగే నీటి కాలుష్యం జరగకుండా చర్యలు చేపట్టాలని, వర్షాల కారణంగా దెబ్బతిన్న వీధి దీపాలను వెంటనే మరమ్మతు చేయడం, కూలిన, విరిగిపడిన చెట్లను వెంటనే తొలగించేలా చర్యలు చేపట్టడమైనదని, బలమైన గాలులు వీచే అవకాశం ఉన్నందున నగరంలో శిధిలావస్థలోనున్న హోర్డింగులను గుర్తించి వాటిని వెంటనే తొలగించే ప్రక్రియ చేపట్టాలని, అగ్ని ప్రమాదాలు సంభవించినట్లయితే ప్రజల రక్షణ దిశగా జీవీఎంసీ రీజినల్ అగ్నిమాపక అధికారి తగు చర్యలు చేపడుతున్నారని, అత్యవసర పరిస్థితుల్లో స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో అవసరమగు తక్షణ చర్యలు చేపట్టాలని, అలాగే వర్షాలు కారణంగా అప్రమత్తంగా ఉండేందుకు జీవీఎంసీ వాహనాలను, జనరేటర్ లను, చెట్లను తొలగించే యంత్రాలను, జెసిబిలను, ట్రక్కులను, ఇంధనాలను, సమాచార రేడియో హ్యాండ్ సెట్ లను, తదితర అవసరమగు పరికరాలను సిద్ధం చేయాలని, అలాగే జోనల్, సచివాలయ పరిధిలో గల అధికారులను, ఉద్యోగులను, సిబ్బందిని రక్షణ చర్యలు దిశగా సిద్ధంగా ఉండాలని జీవీఎంసీ అధికారులకు, ఇంజనీర్లకు, జోనల్ కమిషనర్లకు ఆదేశాలు జారీ చేయడమైనదని కమిషనర్ తెలిపారు. అలాగే ప్రజా అవగాహన దిశగా నగరంలో గల ప్రజలు గృహాల్లో విద్యుత్ పరికరాలను జాగ్రత్తగా వాడాలని, పిల్లలను నీరు నిలిచిన ప్రదేశాల్లో ఆడనివ్వకూడదని,వర్షపు నీటిలో ప్రయాణం చేయకుండా ఉండాలని, చెట్లు,హోర్డింగులు, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు, విద్యుత్ స్తంభాలు క్రింద, శిధిలావస్థ భవనాల్లో ప్రజలు ఉండరాదని ప్రజలకు కమిషనర్ సూచించారు. అత్యవసర సహాయ కేంద్రంగా జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో గల సిటీ ఆపరేషన్స్ సెంటర్ నందు జీవీఎంసీ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడమైనదని ప్రజలు ఎటువంటి సమస్యలు ఎదుర్కొన్నా వెంటనే జీవీఎంసీ కంట్రోల్ రూమ్‌లో గల టోల్ ఫ్రీ నెంబర్ 1800 4250 0009 కు ప్రజలు సమాచారం తెలిపి సంప్రదించాలని, అలాగే జోనల్ కార్యాలయాల్లో సంప్రదించవచ్చునని, జీవీఎంసీ అధికారులు, ఉద్యోగులు,సిబ్బంది సమన్వయంతో సహాయం అందిస్తారని ప్రజలకు కమిషనర్ తెలిపారు.

# పద్మనాభం, వెంకటాపురం గ్రామాలలో ఘనంగా బాలగోకులం

పద్మనాభం, ఆగస్టు 16, ప్రభాతవార్త

పద్మనాభం గ్రామంలో వేంచేసియున్న కుంతీమాధవస్వామి ఆలయంలో గుడిలోవ విజ్ఞాన విహార్ పాఠశాల యాజమాన్యం, వెంకటాపురం గ్రామంలో యాదవులు శనివారం శ్రీకృష్ణుని జన్మాష్టమి సందర్భంగా ఘనంగా బాలగోకులం కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లల శ్రీకృష్ణుడు వేషదారణలు, వారు చెప్పిన శ్లోకాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అలాగే వెంకటాపురం గ్రామంలో ఉట్టికొట్టే సంబరంను కోలాహలంగా నిర్వహించారు. ముందుగా గ్రామంలో ఉన్న శ్రీకృష్ణుడు మందిరంలో స్వామికి ప్రజలు విశేష పూజలు చేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాంబాబు, ఎంపిటీసీలు లక్ష్మీనాయుడు, సూరప్పడు, నాయకులు ఎర్రినాయుడు, తాలాడ పద్మనాభం, తాలాడ పైడిరాజు పాల్గొన్నారు.

# దళితుల ఐక్యతపై బీజేపీ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ పేరిట కుట్ర

## ఫర్ రాక్స్ అండ్ మాల మహానాడు నేషనల్ ప్రెసిడెంట్ దాడి రత్నాకర్



విశాఖపట్నం, ఆగస్టు 16, ప్రభాతవార్త

దళితుల ఐక్యతపై ఎస్సీ వర్గీకరణ పేరుతో బిజెపి ప్రభుత్వం కలిసి కుట్ర చేస్తుందని ఫర్ రాక్స్ అండ్ మాల మహా నాడు నేషనల్ ప్రెసిడెంట్ దాడి రత్నాకర్ ఆరోపించారు. ఈ మేరకు శనివారం డాబాగార్డెన్స్ వీజేఎఫ్ ప్రెస్ క్లబ్ నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. సామాజిక వర్గంపై పగబట్టేసి తొక్కేసే కార్యక్రమాన్ని భుజాన్ని వేసుకుని నడిపిస్తున్నాడని తెలిపారు. అన్ని రాజకీయ పార్టీలు మాల సామాజిక వర్గంపై తెలుగు రాష్ట్రాల్లో కత్తిగట్టాయని దళితులను ముఖ్యంగా మాలలను హెఊల్సేల్గా వాడుకున్నటువంటి జగన్మోహన్‌రెడ్డి దీనిపై కనీసం నోరు మెదపడకపోవడం అత్యంత బాధాకరం అన్నారు. కులాన్ని మతాన్ని రెచ్చగొట్టి దేశాన్ని విభజించి దేశాన్ని అమ్ముకునే పనిలో మెఆడీ అతని గుజరాతీ పరిహారం పడిరదని మండి పడ్డారు. అందుకే తన పబ్బం గడుపుఉంటూ ఉన్నాడని ఆరోపించారు. రిజర్వేషన్ పేరుతో ఎంగిలి మెతుకులు పడేసి అందులో వాటాల కోసం కొట్టుకు చావండి అనే ఉద్దేశంతోనే ఈఎస్సీ వర్టీకరణ తలపై కి తేవడం జరిగిందన్నారు. ఈ దేశంలో అన్ని రాజ్యాంగ వ్యవస్థల్ని మెఆడీ నిర్వీర్యం చేశారన్నారు.

# అత్యుత్తమ సేవ పురస్కారం అందుకున్న పోక్సో కోర్టు విశాఖపట్నం స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బత్తి రాజశేఖర్

విశాఖ క్రైమ్ – ప్రభాతవార్త



79వ భారత స్వతంత్ర దినోత్సవం పురస్క రించుకుని శుక్రవారం అనకాపల్లి జిల్లాలో అత్యుత్తమ సేవ పురస్కారంను పోక్సో కోర్టు విశాఖపట్నం స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బత్తి రాజశేఖర్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర హోమ్ మంత్రి వంగలపూడి అనిత చేతుల మీద అందుకున్నారు. అనకాపల్లి జిల్లా కలెక్టర్, అనకాపల్లి ఎస్పీ తుహిన్ సిన్హా, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, టీడీపీ సీనియర్ నాయకులు పీలా గోవింద్ ఇతరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీకృష్ణాష్టమి ఉత్సవాలు



గాజువాక,ఆగష్టు 16,ప్రభాతవార్త

పెదగంట్యాడ ముసలినాయుడుపాలెం శ్రీవంశీకృష్ణా ఆలయంలో శ్రీ కృష్ణ జన్మా ష్టమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఆలయ కమిటీ చైర్మన్ కిలాని ముసలయ్య ఆధ్వర్యంలో వేద పండితులు తెల్లవారు జామున అభిషేకాలు నిర్వహిం చారు. ముఖ్య అతిథులుగా డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరాజు బిజెపి నాయకులు కరణంరెడ్డి నరసింగరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ మహావిష్ణువు ఎనిమిద అవతారం శ్రీకృష్ణుడని అన్నారు. దుష్ట శిక్షణ..శిష్ట రక్షణ అన్న గీతోపదేశంతో మానవాళికి దిశానిర్దేశం చేసారని అన్నారు. కురుక్షేత్రం యుద్ధంలో దర్మం వైపున నిలబడి గెలిపించారని అన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి రోజూ విశేష పూజలు జరుగుతాయని తెలిపారు. ఇరవై ఐదవ తేదీన అనుపు ఉత్సవం రోజు ఉట్టి కొట్టే కార్యక్రమం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పెంటా రావు జిలకర్ర భువనేశ్వరి గూటూరు శంకరరావు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్ కమ్మంపాటి హరిబాబుని కలిసిన దాడి సత్యనారాయణ, లక్ష్మణ్‌కుమార్

విశాఖపట్నం, ఆగస్టు 16, ప్రభాతవార్త



ఒడిశా రాజధాని భువనేశ్వర్‌లోని రాజ్ భవన్‌లోని శనివారం మాజీ డిప్యూటీ మేయర్, నేషనల్ కన్స్యూమర్ రైట్స్ జాతీయ వైస్ చైర్మన్ దాడి సత్యనారాయణ, ఆయన తో పాటు డి లక్ష్మణ్‌కుమార్ వెంకటేష్‌లు ఒడిశా గరవర్నర్ కమ్మంపాటి హరిబాబుని మర్యాద పూర్వకంగా కలిసారు. గవర్నర్‌కి శుభాకాం క్షలు తెలియజేశారు. నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ తరపున వినియోగదారుల సమస్యలపై విస్తృతంగా చర్చించారు. వినియోగదారుల హక్కుల పరిరక్షణకు అవసరమైన చర్యలను వివరించారు. గవర్నర్ హరిబాబు సానుకూలంగా స్పందించారు.

# నేడు నక్కపల్లిలో మోడల్ పోలీస్ స్టేషన్‌కు శంకుస్థాపన.!

## ఏర్పాట్లు పూర్తి.. నిర్మాణానికి ముందుకు వచ్చిన “హెటిరో” సంస్థ..!



నక్కపల్లి, ఆగస్టు 16, ప్రభాతవార్త

నక్కపల్లి సర్కిల్ కేంద్రంగా రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత ఆధ్వ ర్యంలో మోడల్ పోలీస్ స్టేషన్ ను నిర్మిం చేందుకు సిద్ధమయ్యారు. ఇందుకు సంబంధించి నక్కపల్లి పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న పోలీస్ పెట్రోల్ బంకు పక్కన పాత పోలీస్ క్వార్టర్స్ ప్రాంగణం లో నిర్మించేందుకు నిర్ణయించారు. ఈ మేరకు రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత చేతులమీదుగా ఆది వారం ఉదయం ఏడు గంటల 15 నిమిషాలకు శంకుస్థాపన చేయనున్నారు. ఈ శంకుస్థాపనకి రాష్ట్ర హెూం మంత్రితో పాటు డీజీపీ గుప్తా హాజరవుతున్నారు. శంకుస్థాపన చేసే ప్రాంగణానికి సంబంధించి ఏర్పాట్లను అడిషనల్ ఎస్పీ దేవ ప్రసాద్, డి.ఎస్.పి పోతిరెడ్డి శ్రీనివాస్ దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. ఈ స్థలంలో మూడు అంతస్తులు సామర్థ్యం కలిగిన మోడల్ పోలీస్ స్టేషన్‌ను నిర్మించేందుకు రెండు కోట్ల 52 లక్షలు ఖర్చు చేసేందుకు ముందుకు వచ్చిన హెటిరో చైర్మన్, రాజ్యసభ సభ్యులు, డా.బండి పార్థసారథి రెడ్డికి రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత, డిజిపి గుప్తా, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హాలు అభినందనలు తెలిపారు. సిఎస్ఆర్ నిధుల్లో భాగంగా ఈ పోలీస్ స్టేషన్‌ను నిర్మిస్తున్నారని సర్కిల్ సిఐ కె.కుమార్ స్వామి తెలిపారు. ఇప్పటికే ఏర్పాట్లు అన్ని పూర్తయ్యాయని, ఈ మోడల్ పోలీస్ స్టేషన్ భూమి పూజ కార్యక్రమాన్ని జయప్రదం చేసేం దుకు పోలీసులతో పాటు ప్రజలందరూ సహకరించాలని కుమార్ స్వామి కోరారు. ఆయనతోపాటు సిఐలు లద్దు రామకృష్ణ, జి.అప్పన్న, ఎస్సైలు కే.సన్న బాబు, ట్రైనీ ఎస్సై సాహిబా అంజుమ్ ఉన్నారు.

# జిల్లా వినియోగదారుల ఫోరం కోర్టు ఆవరణలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ సంబరాలు



(విశాఖ క్రైమ్ – ప్రభాతవార్త)

జిల్లా వినియోగదారుల ఫోరం న్యాయ మూర్తి జి.తనూజ, రెండవ వినియోగ దారుల ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ సంబరాలు ఘనంగా జరిగాయి ఈ మేరకు వినియోగ వినియోగదారుల ఫోరం అధికారులు అందించిన వివరాలు ఎలా ఉన్నాయి ఉదయం 9 గంటలకు న్యాయ మూర్తి తనూజ రెడ్డి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల త్యాగాలవల్ని మనకి ఈరోజు స్వేచ్ఛ జీవితం లభించిందని గుర్తు చేశారు ఈ సందర్భంగా స్వాతంత్ర సమరయోధులను స్మరించు కోవడం మనందరి బాధ్యత అన్నారు. సత్వర న్యాయం కక్షిదారులకు అందించడమే కన్స్యూమర్ ఫోరం ముఖ్య ముఖ్య ఉద్దేశం అని ఆమె అన్నారు. రెండవ జిల్లా కన్స్యూమర్ ఫోరం న్యాయమూర్తి కూడా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ జూనియర్ న్యాయవాదులు కన్యవర్ ఫోరం సిబ్బంది పాల్గొన్నారు. సీనియర్ న్యాయవాదులు రామచంద్రారెడ్డి, నా కుమారస్వామి, శ్రీధర్, మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణష్టమి సందర్భంగా అన్నదాన కార్యక్రమం

## టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ

విశాఖపట్నం, ఆగస్టు 16, ప్రభాతవార్త



శ్రీకృష్ణాష్టమి సందర్భంగా యలమంచిలి నియోజకవర్గంలోని అచ్చుతాపురం మండలం మోసయ్యపేట గ్రామాల్లో కూటమి నాయకులతో కలిసి కృష్ణాష్టమి వేడుకల్లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కర్రి సాయి కృష్ణ పాల్గొని అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. ఈకార్యక్రమంలో విశాఖ డైరీ డైరెక్టర్ రమాకుమారి టిడీపీ మునగపాక మండల అధ్యక్షుడు విజయ్, ఐటిడిపి సోషల్ మీడియా అధ్యక్షుడు శ్రీరామమూర్తి నాయకులు సరిపల్లి ప్రసాద్ కిల్లాడ దేములు, పూర్రె రవి, పూర్రె రాజు యాదవ్‌తో పాటు కూటమి నాయకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి ప్రసాదాన్ని స్వీకరించారు.

Main tab page 7_2_Main tab page 7_2.qxd 8/16/2025 10:06 PM Page 1






# ప్రజల సహకారంతో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి

**మాకవరపాలెం ఆగస్టు 16 ప్రభాతవార్త**

విద్యార్థులు లేక ప్రభుత్వ పాఠశాలలో వెలవెలపోయి మూతపడుతున్న తరుణంలో విద్యార్థుల సంఖ్య పెంచి పాఠశాల పురోగతికి దోహదపడుతున్న శెట్టిపాలెం ప్రజలు అభినందనీయులు. మాకవర పాలెం మండలం శెట్టిపాలెం ఎంపీ యూపీ స్కూల్ విద్యార్థుల సంఖ్యతో పాటు మౌలిక వసతుల కల్పనకు నడుం బిగించిన సర్పంచ్ అల్లు రామునాయుడుకు ప్రజల నుంచి పూర్తిస్థాయిలో సహకారం అందుతుంది. దీనిలో భాగంగానే పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం అంటూ గ్రామంలోని హరికృష్ణ, రాజేశ్వరి దంపతులు ముందుకు వచ్చి రూ, 10000 విరాళంగా అందజేశారు. ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి ప్రాథమిక విద్యను ప్రోత్సహిస్తున్నప్పటికీ ప్రజలలో విశ్వాసం సన్నగిల్లి ప్రైవేటు పాఠశాలలను ఆశ్రయిస్తున్న విషయం తెలిసిందే. దీనిలో భాగంగా అన్ని పాఠశాలు మాదిరిగానే శెట్టి పాలెం ఎంపీపీ స్కూల్ లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గి 16 చేరుకుంది. పాఠశాల మూతపడితే గ్రామానికి నష్టం జరుగుతుందని సర్పంచ్ అల్లు రామునాయుడు నడుంబిగించి తన వంతు ప్రయత్నం ప్రారంభించారు. ప్రైవేటు పాఠశాలలో చేర్పిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులను ఉపాధ్యాయులతో కలిసి వెళ్లి వారిలో అవగాహన కల్పించే ప్రయత్నం చేశారు. ప్రభుత్వ ప్రోత్సాహంతో పాటు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉండే ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య దొరుకుతుందని తల్లిదండ్రులను ఒప్పించారు. దీనిలో భాగంగానే సర్పంచ్ నాయుడు చొరవతో విద్యార్థుల హాజరు 16నుంచి 67 సంఖ్య



పెరిగింది. పాఠశాలకు ప్రభుత్వం అందించే రాయితీతోపాటు స్థానిక ప్రజల సహకారం ఎంతో అవసరం అన్న సర్పంచ్ పిలుపుమేరకు దాతల విరాళం ఇచ్చేందుకు ముందుకు వస్తున్నారు. పాఠశాల అభివృద్ధికి రూ, 10000 విరాళం అందించిన హరికృష్ణ రాజేశ్వరి దంపతులను రామునాయుడు ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ పాఠశాలకు ప్రజల సహకారం ఎంతో అవసరమని ప్రతి ఒక్కరూ పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని నాయుడు పిలుపునిచ్చారు.

## వాజపేయికి ఘనంగా నివాళులు.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



భారత మాజీ ప్రధాని దివంగత నేత అటల్ బిహారి వాజపేయి వర్ధంతి సందర్భంగా స్థానిక బిజెపి కార్యాలయం వద్ద శనివారం మండల పార్టీ అధ్యక్షులు పోలినాటి నానాజీ ఆధ్వర్యంలో తన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అటల్ బిహారీ వాజ్ పాయి లాంటి వ్యక్తి జీవితాన్ని నిత్యం చదువుకోవాలని, ఆ జీవితం ప్రతి ఒక్కరికి మార్గదర్శకమని కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాకలపాటి రవి రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోసూరు శ్రీనివాసరావు, కొలనాటి శివ, వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## ఘనంగా 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు...

**ఎలమంచిలి, ఆగస్టు 16, ప్రభాతవార్త**



పట్టణంలోని స్థానిక సిపి పేట ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలల్లోని ప్రధానో పాధ్యాయురాలు సుంకర గీతామాధురి ఆధ్వర్యంలో 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల స్కూల్ కమిటీ చైర్మన్ హైమా వతి జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం స్వతంత్ర దినోత్సవ పురస్క రించుకొని పాఠశాలలోని విద్యార్థులకు క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కొటారు సాంబ, కౌన్సిలర్ చిరంజీవి, హరి చేతుల మీదుగా బహుమతులను విద్యార్థులకు అందజేశారు. అనంతరం రిటైర్డ్ఉపాధ్యాయుడు పుల్ల వెంకటరమణ విద్యార్థులకు స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొటారు సాంబ, చిరంజీవి మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు...

**ఎలమంచిలి,ఆగస్టు 16, ప్రభాతవార్త**



మున్సిపాలిటీ పరిధిలోని ఎర్రవరం గ్రామంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామునుండే కృష్ణునికి భారీ స్థాయిలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కృష్ణాష్టమి వేడుకల్లో కూటమి నాయకులు మాజీ వైస్ ఎంపీపీ పిట్టా శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ వెస్టర్ కోకన్వీనర్ కరణం రవికుమార్, కౌన్సిలర్ సంతోష్ , ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు.. పాల్గొన్న చైర్ పర్సన్ రమాకుమారి

**ఎలమంచిలి ఆగస్టు 16, ప్రభాతవార్త**



కృష్ణాష్టమి సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోని పలుచోట్ల భక్తిశ్రద్ధలతో వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని కాకి వాని వీధిలో గల కృష్ణుని ఆలయంలోని మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమాకుమారి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం భారీ స్థాయిలో అన్న ప్రసాదనా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలోని మున్సిపాలిటీ పరిధిలో గల భక్తులు భారీ స్థాయిలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం ఆలయం ఆవరణలో కోలాటం నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ చిరంజీవి,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్రతి నెల ఆర్థిక సహాయం

**ఎలమంచిలి, ఆగస్టు 16, ప్రభాతవార్త**



పట్టణములో రైల్వే స్టేషన్ రోడ్డు లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జరిగిన కార్యక్రమంలో పౌర సేవా సంఘం అధ్యక్షులు పుల్లా వెంకటరమణ పదవ తరగతి చదువుతున్న ఐదుగురు విద్యార్థులకు ప్రతినెల 1000 రూపాయల అందిస్తామని తెలియజేశారు. ఈ ఆర్థిక సహాయం ఇంటర్మీడియట్ పూర్తయ్యే వరకు అందజేస్తానని ఈ సందర్భంగా తెలియ జేశారు. పట్టణానికి చెందిన ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ బిఎస్ బంగారు శెట్టి, ధర్మసాయి స్టీల్స్ అండ్ సిమెంట్ ట్రేడర్స్ ఆర్థిక సాయంతో గత సంవత్సరం పదవ తరగతిలో మొదటి మూడు స్థానాలు పొందిన విద్యార్థులకు ప్రస్తుతం ఆరు నుండి పదవ తరగతి విద్యార్థులకు 20 మందికి 10000 రూపాయలు ప్రైజ్ మనీ అందజేశారు. ఈ సందర్భంగా బంగారు శెట్టి మాట్లాడుతూ వచ్చే మార్చిలో జరుగు పదో తరగతి పరీక్షల్లో పాఠశాలలోని మొదటి స్థానం పొందిన వారికి 5000 రూపాయలు 500 మార్కుల దాటిన ప్రతి విద్యార్థికి 2000 రూపాయలు నగదు బహుమతి అందిస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు భవాని, అధ్యాపకులు మల్లిపాటి సత్యనారాయణ సహచర ఉపాధ్యాయులు , పౌర సేవా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఎర్రవరంలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు..

**ఎలమంచిలి, ఆగస్టు 16, ప్రభాతవార్త**



మున్సిపాలిటీ పరిధిలోని ఎర్రవరం గ్రామంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు భారీ ఎత్తున పాల్గొని శ్రీకృష్ణుని అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ధూళి అప్పల చిట్టి, పిట్టా శ్రీనివాసరావు, వియ్యపు సత్తిబాబు, కోన శంకర్రావు, గొల గాని సన్నిబాబు, నంబూరి నీలాద్రి, కిలాడి సత్తిబాబు పాల్గొన్నారు.

## శ్రీ ప్రకాష్‌లో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి సంబరాలు

**పాయకరావుపేట, ఆగస్టు 16 ప్రభాతవార్త**





స్థానిక శ్రీ ప్రకాష్ విద్యా సంస్థలలో శ్రీ కృష్ణుని జన్మదినోత్సవం సందర్భంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా ఇక్కడి చిన్న బాలవనం నుండి 2వ తరగతి చిన్నారులు శ్రీ కృష్ణుడు సహా గోపికల వేషధారణలో చూపరులను అలరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు శ్రీ కృష్ణుడుని పూజించి, వెన్న,మీగడలను నైవేద్యంగా సమర్పించిన మీదట భక్త జనాల నడు మఆనందోత్సాహాలతో ఉట్టి సంబరాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు కృష్ణ శతక పద్యాలు పఠించి కృష్ణుడి జననం తో పాటు ఆయన లీలలను నృత్యగానాలతో ఆహుతులను అలకరించారు. ఈ సందర్భంగా పాల్గొ న్నఉపాధ్యాయులు శ్రీ కృష్ణుడి జన్మవృత్తాంతాన్ని కళ్ళకు కట్టినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సహా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పెదబోదుగల్లం హైస్కూల్లో ఘనంగా స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని పెద్ద బోధి గల్లం ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు ఎస్ జయ శ్రీ ఆధ్వర్యంలో 79 వ స్వాతంత్ర దినోత్స వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని సర్పంచ్ మునిషా బేగం ఎగురవేశారు. అనంతరం ఎం.ఏ. రజాక్ సర్పంచ్ ఫాతిమున్నీషా బేగం, గొర్ల గోవిందరావు తదితరులు చేతుల మీదుగా శ్రిపాద సత్యదేవశర్మ గతేడాది పదవతరగతిలో ఫస్ట్ వచ్చిన విద్యార్థినికి 10000/ నగదు బహుమతి అందజేశారు. అనంతరం ఆటలపోటీలు,వ్యాసరచన,చిత్రలేఖనం వంటిపోటీలలో విజేతలకు బహుముతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలతో పాటు ఉపాధ్యాయులు ఎన్ వి ఎస్ ఆచార్యులు ఎస్ పాల్గొన రావు వి పద్మావతి దవర సింగ్ నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## గణేష్ పుట్టినరోజు వేడుకల్లో "బోడపాటి"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



జనసేన పార్టీ ఆఫీస్ లో ఉపమాక పంచాయతీ జనసేన పార్టీ అధ్యక్షులు పాము గణేష్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. సివిల్ సప్లై డైరెక్టర్ బోడపాటి శివ దత్త ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్ర మంలో ఆకేటి గోవిందరావు, ఎలమంచిలి చంద్రరావు, జోగారావు,బంగారు రాజు, అర్జలి శీను, తులసీరావ్, బత్తిన గోవిందు, సాయి,గొర్ల శ్రీను, గోదాటి సత్తిబాబు, మన బాల బుజ్జి,మహేష్, గోవిందు నాయకులు పాల్గొన్నారు.

## ఉత్తమ అధికారిగా ప్రశంసాపత్రం అందుకున్న డిటి "నారాయణరావు"

**నక్కపల్లి, ప్రభాతవార్త**







మండలానికి చెందిన వివిధ శాఖల అధికారులకు 79 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ,జాయింట్ కలెక్టర్ జాహ్నవి, ఎస్పీ తుహిన్ సిన్హా ల ఆధ్వర్యంలో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు. డిప్యూటీ తాసిల్దార్ జి వి ఎస్ నారాయణరావు, వీఆర్వో మూర్తి, వీఆర్ఏ మహేష్ లు ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఉత్తమ సేవా ప్రశంసా పత్రాలు అందుకున్న మండల స్థాయి అధికారులకు ఆర్డీవో వివి రమణ, తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి, పలువురు ప్రజాప్రతినిధులు, సాటి ఉద్యోగులు అభినందనలు తెలిపారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



కృష్ణాష్టమి సందర్భంగా మండలంలోని పలుచోట్ల భక్తిశ్రద్ధలతో వేడుకలను ఆటపాటలతో పాటు సాంస్కృతిక కార్యక్ర మాలు నేపథ్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు మండలంలోని వేంపాడు, నెల్లిపూడి, ఉద్దండపురం, డిఎల్ పురం, జానకయ్య పేట, సీతంపాలెం, గొడిచర్ల, దేవవరం, చిన్నదొడ్డుగల్లు శివారు గొల్లపేట, ఉపమాక, శివారు గ్రామాల్లో శనివారం శ్రీకృష్ణ యూత్ యువజన సంఘం ఆధ్వర్యంలో శ్రీ కృష్ణుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయము శ్రీకృష్ణుడి విగ్రహము గ్రామములో లోని పురవీధుల్లో ఊరేగించి తాడిపెద్దు భజనలతో నిర్వహించారు. కృష్ణుని ఆలయం ఆవరణలో భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం చేపట్టారు. సాయంత్రము ఉట్టు కొట్టు కార్యక్రమం నిర్వహించారు. పలువురు రాజకీయ ప్రముఖులతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## కసింకోటలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**కసింకోట, ఆగస్టు 16, ప్రభాతవార్త**



మండల కేంద్రమైన కసింకోట కోనేరు గట్టున గల శ్రీ యశోదకృష్ణ ఆలయంలో శనివారం శ్రీ యశోద కృష్ణ యాదవ్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షులు భరణికాన బాబురావు, భరణికాన నరసింహమూర్తి, మాజీ వైస్ ఎంపీపీ వేగి గోపికృష్ణ, మాజీ ఎంపీపీ పంచదార లక్ష్మీ, మాజీ డిసిసిబి డైరెక్టర్ సిదిరెడ్డి శ్రీనివాసరావు, సీఐ గొలగాని అప్పారావు, అనకాపల్లి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కరక సోమునాయుడు తదితరులు పాల్గొని శ్రీకృష్ణుని దర్శించుకున్నారు.ఇంకా ఈ సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు, గ్రామ ప్రజలు, యాదవులు శ్రీకృష్ణ భగవానుడికి ప్రత్యేక అలంకరణ, పూజలు మంత్రోచ్చారణతో తెలిపారు. అనంతరం భారీ ఎత్తున 6వేల మందికి అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అనకాపల్లి జిల్లా యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షులు భరణికాన బాబురావు చేతుల మీదుగా ప్రారంభించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం పూజా కార్యక్రమాలు అనంతరం కోలాటాలు, తోడపెద్దు సేవ లు, భజనలు వంటి పలు సంస్క ృతిక కార్యక్రమాల నడుమ కసింకోట పుర వీధుల్లో ఉట్లు కొట్టుచూ ఉట్ల సంబరం నిర్వహించారు. అనంతరం స్వామివారిని నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ యశోద యాదవ సంక్షేమ సంఘం ప్రతినిధులు వై. ఎ రాజు, పంచదార్ల సూరిబాబు, మొల్లి అప్పారావు, పల్లా రమణ, దాకారపు శ్రీనివాసరావు, ఒ మ్మి సత్యనారాయణ, పంచదార్ల శ్రీనివాసరావు, పుర్రె గోపి, పల్లా ముసిలి అప్పారావు, జిల్లా యాదవ సంక్షేమ సంఘం మాజీ ఉపాధ్యక్షులు నంబారు సత్యారావు, పల్లా రాకేష్, పంచదారల రమణ, బిజెపి నాయకులు శిష్టి అప్పారావు ఆలయ అర్చకులు రాయవరపు నాగేశ్వరరావు, రాయవరపు నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో కృష్ణాష్టమి

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని వేంపాడు గ్రామంలో శ్రీకృష్ణాష్టమి సందర్భంగా ఉట్టు కొట్టేందుకు పోటీ పడుతున్న యువకులు గోపాల.. గోపాల టు పరుగులు పెట్టారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ కుంచె మధు,యాదవ సంఘం నాయకులు పళ్ళరాంబాబు దర్శించుకున్నారు.

## సోషల్ వెల్ఫేర్ విద్యార్థినికి ప్రథమ బహుమతి.. పలువురు అభినందనలు.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



రాష్ట్ర రాజధానిలో శుక్రవారం జరిగిన 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా పెరేడ్ కార్యక్రమంలో నక్కపల్లి బాలయోగి రెసిడెన్షియల్ పాఠశాలకు చెందిన విద్యార్థిని పదో తరగతికి చెందిన ఎం .లలిత కుమారి చురుగ్గా పాల్గొన్న సందర్భాన్ని బట్టి అడిషనల్ కార్యదర్శి సునీల్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి లభించింది. ఆ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా అభినందనలు సీల్డ్ అందుకున్నారు. ఆ పెరేడ్ లో పాల్గొన్న విద్యార్థులందరికీ రాష్ట్రస్థాయిలో సునీల్ రాజ్ కుమార్ చేతుల మీదుగా ధ్రువపత్రాలు అందజేశారు. రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి సాధించిన లలిత కుమారుని ప్రిన్సిపాల్ ఉషారాణి, అధ్యాపకులు సువర్ణ తో పాటు పలువురు అభినందించారు.

## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

**నక్కపల్లి, ప్రభాతవార్త**



పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలం లో సీఎం సహాయ నిధికి ఇప్పటివరకు దరఖాస్తు చేసుకున్న బాధిత కుటుం బాలు అందరికీ చెక్కులు మంజూరయ్యాయని పాయక రావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ చెప్పారు. ఈ సందర్భంగా కాగితకు చెందిన గుమ్మెళ్ళ గోవిందతోపాటు పలువురికి చెక్కులను రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు శుక్రవారం పార్టీ కార్యాలయం అందజేశారు. ఈ సందర్భంగా ఈ సంవత్సర కాలంలో ఐదు కోట్ల రూపాయల వరకు సీఎం సహాయ నిధి నుంచి పాయకరావుపేట నియోజకవర్గం వచ్చిందని ,దీని అంతటికి రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత కృషి కారణమని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ,ఉప ముఖ్యమంత్రి ,మంత్రి నారా లోకేష్ లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గింజలు లక్ష్మణరావు, పట్టణ అధ్యక్షులు అడ్డూరి లోవరాజు, లీగల్ సెల్ కన్వీనర్ కర్రీ ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

## పాఠశాలకు ఫ్యాన్లు వితరణ

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని వేంపాడు ఉన్నత పాఠశాలలో జరిగిన 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఈ సందర్భంగా విజేతలకు బహుమతులు అందజేశారు. చదువుకున్న పాఠశాలకు కల్లేపల్లి బాబ్జి రాజు కుమారుడు సతీష్ రాజు 15 ప్యాన్లు తన తండ్రి చిన్న అప్పలరాజు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏడిద నూకరత్నం, ఎంపిటిసి కుంచెం మధు, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు అయినంపూడి బంగారు రాజు, సీనియర్ టిడిపి నాయకులు కల్లేపల్లి చిన్నప్పర్రాజు( బాబ్జి రాజు), ఉప సర్పంచ్ అయినప్పుడు అప్పలరాజు, స్కూల్ చైర్మన్ సూరిబాబు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## శక్తి పథకంలో కొప్పిశెట్టి

**నక్కపల్లి, ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా మహిళలకు బస్సు బస్సుల్లో ప్రయాణించే సౌకర్యం శుక్రవారం తో ప్రారంభించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ మహిళలు ప్రయాణిస్తున్న బస్సులో పాయకరావుపేట నియోజకవర్గం కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ పాల్గొని వారితోపాటు సంతోషం వ్యక్తం చేశారు. ఏపీఎం శ్రీనివాసరావు ఉన్నారు.

## వారి త్యాగాలు మర్చిపోలేనివి.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



స్వాతంత్రం కోసం మహాత్ములు చేసిన త్యాగాలను ఎన్నటికీ మరిచిపోలేమని మండల కేంద్రంలోని పలుచోట్ల జరిగిన 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర వైకాపా నేత వీసం రామకృష్ణ, పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ ,సర్పంచి నేతల జయ రత్నకుమారి లు అన్నారు. నక్కపల్లి పంచాయతీ వద్ద జాతీయ జెండాను ఎగురవేసిన సర్పంచ్ నేతల జయ రత్నకుమారి తో పాటు పలుచోట్ల జరిగిన కార్యక్రమాల్లో రామకృష్ణ, వెంకటేష్, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ లు పాల్గొని మాట్లాడారు. వీరితోపాటు బిజెపి కార్యాలయం వద్ద పార్టీ మండల శాఖ అధ్యక్షులు పోలినాటి నానాజీ ఎగురవేశారు .ఈ కార్యక్రమాల్లో కోసూరు శ్రీనివాసరావు, అడ్డూరి లోవరాజు, పెద్దిరెడ్డి రమేష్, మీసాల బాబులు, కొప్పిశెట్టి వీరబాబు, కర్రీ వెంకట సత్యనారాయణ (కేవీ), అల్లాడ సన్యాసిరావు, కొండబాబు, గొడుగులు బంగార్రాజు ,మామిడి వరహాలు బాబు, కొలనాటి దుర్గాప్రసాద్, (బిసి) కోసూరు శ్రీనివాసరావు, దేవరపు వెంకట సత్తయ్య, ఎల్లేటి సత్యనారాయణ ,ముద్దా శ్రీనివాసరావు, నవర నూకరాజు శర్మ, కొల్లాటి నానాజీ ,సురేష్, పంచాయతీ కార్యదర్శి చిన్ని కుమార్ లు ఉన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



రాష్ట్ర హోం మంత్రివర్యులు వంగలపూడి అనితమ్మ స్వగృహం నందు రాజయ్యపేటలో గల పిక్కి లోవరాజు, తండేల దేముడు, అనారోగ్య కారణంగా సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పిక్కి లోవరాజు, 43961 చెక్కు, తండేల దేముడు కు 33,332 రూపాయల చెక్కులను పాయకరావుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, నక్కపల్లి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు ల చేతుల మీదుగా శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పిక్కి సత్తియ్య, టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి గంగరాజు, సొసైటీ ప్రెసిడెంట్ పిక్కి కోదండరావు, యూనిట్ఇంచార్జ్ వాసపల్లి శివాజీ, సిరిపల్లి అప్పలరాజు, వాసుపల్లి రాము, చోడిపల్లి అప్పలరాజు, చోడిపల్లి కోదండరావు,ఐ టి డి పి ఇంచార్జ్ కారే తాతాజీ, తండేల అప్పలరాజు, తదితరులు పాల్గొన్నారు.

Main tab page 62_Main tab page 62.qxd 8/16/2025 10:10 PM Page 1






## ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**పాడేరు, ఆగస్ట్ 16,(ప్రభాతవార్త**





భక్తుల పుర ప్రజలు సహాకారంతో గిరి కైలాస క్షేత్రము శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి వారి సమేత శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవాలయం వద్ద ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు శనివారం నిర్వహించారు. ముందుగా శ్రీకృష్ణ భగవానునికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి పాటలు,కీర్తనలను ఆలపించారు. చిన్నారులు శ్రీకృష్ణుని గోపికల వేషధారణలో అందర్నీ అలరించారు. స్వామివారి పాటలకు నృత్య మాడారు. భక్తులకు భగవద్గీతల పంపిణీ ప్రసాద పంపిణీ చేశారు. శ్రీకృష్ణ భగవానుని యొక్క దివ్య సందేశాన్ని ప్రజలకు ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు రామం వివరించారు. ఈ కార్యక్రమంలో రామం పంతులు, ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు రమాదేవి దంపతులు, ఆలయ ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటరత్నం, శివరాత్రి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కొట్టగుల్లి రామారావు భాగ్యలక్ష్మి , సిద్ధనాతి కొండలరావు,కొమ్మోజి వెంకటరమణ, దేశీది బాబు రావు, బొడ్డు ముకుందరావు, కిముడు ప్రభాకర్ రావు, కాత్యాయన, వంతెనిబా రాజబాబు, గాయత్రి, కొట్టగుల్లి పోతురాజు, కటారి శ్రీనివాస్ నాయుడు, మదగ ధర్మారావు, శ్రీనాథ్ శ్రీను, సురేష్, జ్యోతి, సత్యవతి, మయూరి, రత్నకుమారి, లకే రత్నా భాయ్, మోదస్వరూప, మహిళా సేవా బృంద సభ్యులు చిన్నారులు పాల్గొన్నారు

## విజ్ఞాన భారతి పాఠశాలలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుక

**అరకులోయ, ఆగస్టు 16, ప్రభాతవార్త**



అరకులోయ విజ్ఞానభారతి పాఠశాల (వి.బి.ఎ) లో శనివారం శ్రీకృష్ణాష్టమి వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకలో విద్యార్థులు కృష్ణుడు, గోపిక వేశాధారణ ధరించి, ఉట్టి కొట్టి సంబరంను వైభవంగా జరిపారు. అలాగే విద్యార్థులు వివిధ ఆట పాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన భారతి పాఠశాల ప్రధానాచార్య కె.వెంకట్రావు, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు..

### - గోపిక, కృష్ణుడి వేషధారణలో అలరించిన చిన్నారులు

**ముంచంగిపుట్టు ఆగస్టు 16, ప్రభాతవార్త**





అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగి పుట్టు మండలంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. పిల్లలు కృష్ణుడు, గోపికల వేషధారణలతో గృహాలన్నీ కళకళలాడాయి.సకల లోకేశ్వరుడు, ఆర్తస్వరూపుడైన కృష్ణుని యొక్క ఆవిర్భావం జరిగిన రోజు శ్రీకృష్ణాష్టమి పర్వదినం. కృష్ణం వందే జగద్గురుమ్ అని సకల జాతుల వారు ఆ పరమాత్మను స్తుతిస్తారు. ముంచంగిపుట్టు మండలంలో శ్రీకృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం గ్రామాలలో పలు నివాస గృహాలలో బాలకృష్ణుని పూజలతో కళకళలా డాయి. ఉదయాన్నే లేచి అభ్యంగన స్నానం ఆచరించి, గుమ్మాలకు మామిడి తోరణాలు కట్టి పసుపు, కుంకుమలతో గడపలను అలంకరించారు. కృష్ణయ్యను ఇంటిలో ఆహ్వానిస్తూ ఇంటి ముంగిళ్ళలో కృష్ణుని పాదాలు అందంగా వేశారు. కృష్ణుని తులసి మాలలతో అలంకరించి, పారి జాత పూలతో పూజించి, ఆవుపాలతో పాయసం, వెన్నను సమర్పించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వ హించారు. ఆయా నివాస గృహాలలో చిన్నపిల్లలను బాలకృష్ణునిగా, రాధాకృష్ణులుగా అలంకరించి వారిలోని కన్నయ్యను చూసుకుంటూ కృష్ణాష్టమి పండుగను ఆనందోత్సవాలతో జరుపుకున్నారు.

## అంబులెన్స్ ఉన్నా లేనట్టే, లేకపోయినా ఉన్నట్టే..!

### - రాజేంద్రపాలెం, కంఠారం పీహెచ్సీల్లో రోగుల కష్టాలు

**కొయ్యూరు ఆగస్టు16 ప్రభాతవార్త**



రోగులు, ముఖ్యంగా గర్భిణీలు బాలింతలను అత్యవసర తరలింపుకు ఉపకరించే అంబులెన్సులు మండలంలోని రాజేంద్రపాలెం, కంఠారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉన్నా లేనట్టే, లేకపో యినా ఉన్నట్టే.. విధంగా తయారయింది. మండల కేంద్రమైన రాజేంద్రపాలెం పీహెచ్సీకి ఇటీవలే నూతన అంబులెన్స్ మంజూరైనప్పటికీ, డ్రైవర్ లేకపోవడంతో ఉన్నా లేనట్లే క్రింద మారింది. శుక్రవారం ఒక గర్భిణీ ని మారుమూల కునుకూరు నుండి పీహెచ్సీకి తరలించ డానికి హెచ్ వి ఇతర సిబ్బంది అంబులెన్స్ ఉండి కూడా డ్రైవర్ లేక వారు పడ్డ కష్టాలు అన్నీ ఇన్నీ కావు. ఇక మండలంలోని కంఠారం పీహెచ్సీలో డ్రైవర్ ఉన్నప్పటికీ, అంబులెన్స్ పాడవడంతో ఆ పరిధి రోగులకు, గర్భిణీలు బాలింతలకు అంబులెన్స్ ఉండి కూడా లేనట్టుంది.

## మద్దిబందల రామాలయంలో ఏకాహం

**రాజవొమ్మంగి, ఆగస్టు 16, ప్రభాతవార్త**



చిలిపిత పంచాయితీ మద్దిబందల గ్రామంలో గల శ్రీ కోదండ రామాలయంలో శనివారం పూజలను చేసి, ఏకాహం భజనలను ప్రారంభించారు. ఆలయం నిర్మించి ఎని మిది సంవత్సరాలు అయిన సందర్భంగా గిరిజన అర్చ కులు కాకర అర్జునరావు గ్రామానికి చెందిన కాకర రాజ బాబు, సత్యవేణి దంపతులతో సీతారామ కళ్యాణ పూజలు నిర్వహించారు. గ్రామస్తులు అందరూ రామ కళ్యాణం లో పాల్గొని పూజలను చేశారు. అనంతరం జరిగిన అన్న దానంలో భక్తజనం పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరిం చారు. ఏకాహం లో భాగంగా ఆలయంలో లోతావారిధీపు, జడ్డంగి, వనకరాయి, వెంకటనగరం, లోదొడ్డి, తూర్పులక్ష్మీ పురం, ఇ. అన్నవ రం, పడిమిచదక, సర్వంపేటపాడు, మాలయపాకల గ్రామాల నుండి భజన బృందాలు తరలివచ్చి 24 గంటలు ఏకాహం భజనలను చేశారు. ఈకార్యక్రమంలో కాకర అర్జునరావు, కాకర దంపతులు, ఆపూరి పండుబాబు, కొప్పిల శ్రీనివాస్ రెడ్డి, ఆదినారాయణరెడ్డి, ఆపూరి హరికృష్ణ, కాకర సత్తి బాబు, కాకర శ్రీనుబాబు, జర్తా శంకురమయ్య, కాకర రాజబాబు,ఖారే ఎత్తునభక్తులు పాల్గొన్నారు.

## మొక్కలను ప్రతీ ఒక్కరూ పెంచాలి..

**రాజవొమ్మంగి, ఆగస్టు 16, ప్రభాతవార్త**



మానవ మనుగడతో బాటు ఆర్థికంగా అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ మొక్కలను నాటాలని విద్యాకమిటీ చైర్మన్ కేపూరి గంగాధర్ అన్నారు. శనివారం జడ్డంగి పంచాయితీ చిన్నయ్యపాలెం గ్రామ ఎంపిపి పాఠశాల ఆవరణలో కొబ్బరి మొక్కలను ఉపాధ్యాయులతో కలిసి గంగాధర్ నాటారు. పాఠశాలలో బాగా చదువుతున్న గూడెం కమలనాథ్ కు గంగాధర్ రూ. 1,000 నగదును ఇచ్చి ప్రోత్సహించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు తిరుమలేష్, ఉపాధ్యాయులు మిరియాల రమేష్ బాబు, వెలుగు వి. ఓ. ఏ కేపూరి శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు

# శభాష్ రామములు.. ఉత్తమ సేవలకు గుర్తింపు

**- 79వ స్వాతంత్ర దినోత్సవం వేడుకల్లో జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ డివిజనల్ పిఆర్ఓ రాములును ఆప్యాయంగా పలకరించారు. రిటైర్డ్ అవుతున్నారట అవును సార్ తిరిగి ఔట్సోర్సింగ్ లో తీసుకుంటూ జాయిన్ అవుతారా ..? అలాగే సార్ రాములు సమాధానం**

**పాడేరు, ఆగస్టు 16, ప్రభాతవార్త**

పనిచేసేది ఎక్కడైనా ప్రశంసలు పొందడం ఆయనకు నిత్యకృత్యం. విధి నిర్వహణలో అంకిత భావం, పనితీరులో కచ్చితత్వం ఆయనకు అధికారుల మన్ననలు తెచ్చిపెడుతున్నాయి. దీంతో స్వతంత్ర, గణతంత్ర దినో త్సవ వేడుకల్లో తరచుగా ఆయనకు ప్రశంసాపత్రాలు లభిస్తుండడం రివాజుగా మారింది. జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో డివిజనల్ పౌర సంబంధాల శాఖ అధి కారిగా ఐటిడిఏ ప్రత్యేక ప్రచార విభాగం సహాయ ప్రాజెక్టు అధికారిగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న పండు రాములు 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్క రించుకుని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ చేతుల మీదుగా శుక్రవారం ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. సమాచార పౌర సంబంధాల శాఖలో సహాయ పౌర సంబంధాల శాఖ అధికా రిగా పనిచేస్తున్న రాములు పనితీరును మెచ్చిన ప్రాజెక్టు అధికారి ప్రత్యేకంగా ఐ.టి.డి.ఎ. కార్యాలయానికి డిప్యూటేషన్ పై నియమించుకు న్నారు. దీంతో ఐదు సంవత్సరాలు ఆయన ఐ.టి.డి.ఎ. కార్యాలయంలోనే సేవలు అందిస్తూ మధ్య మధ్యలో కొంతకాలం పాటు విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో పౌర సంబధాల శాఖ అధి కారిగా పనిచేసారు. రాములు ఎక్కడ పనిచేసినా విధి నిర్వహణలో ఆయన చూపించే అంకిత భావం, పనితీరులో ఏకాగ్రత వంటి లక్షణాలు ఉన్నత అధికారుల మన్ననలకు దారితీస్తూ స్వాతంత్ర, గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భాల్లో ప్రశంసాపత్రా లకు ఎంపిక చేస్తుండడం పరిపాటిగా మారింది. ఐ.టి.డి.ఎ. అమలు చేస్తున్న గిరిజన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేయడంలో కీలక పాత్ర వహిస్తున్న రాములు పనితీరును ప్రాజెక్టు అధికారి బాలాజి ప్రత్యేకంగా గుర్తించి గణతంత్ర దినోత్సవ సంబరాల్లో జిల్లా స్థాయిలో అవార్డుకు సిఫార్సు చేసారు.దీంతో గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ వినయ్ చంద్ రాములుకు అవార్డును బహుకరించి విధి నిర్వహణలో ఆయన చూపుతున్న అంకితభావాన్ని అభినందించారు. విశాఖ, శ్రీకాకుళం, విజయనగరం జిల్లా కలెక్టర్లతో అవా సమాచారశాఖ ఎపిఆర్ఓగా రాములు అవార్డులను అందు కున్నారు. విధి నిర్వహణలో అంకిత భావం: విధినిర్వాహణలో ఆ శాఖాధికారులు చేసిన సూచనలు, ఆదేశాలను పాటిస్తూ సకాలంలో ఉన్నతాధికారులు వృత్తిపరంగా సూచించిన పనులను ఎంతో కమిట్మెంట్తో చేస్తూ ఉన్నతధికారుల వద్దే కాకుండా తాను పని చేసిన ప్రతీ జిల్లా కలెక్టర్ వద్ద అలాగే ఐటిడిఎ ప్రాజెక్టు అధికారుల వద్ద ప్రశంసలు అందుకుంటూ తన కెరీర్లో ఎటువంటి మచ్చలేకుండా పనిచేస్తూ శభాష్ రాములు అంటూ ఉన్నతాధికారులు మన్ననలు పొందుతూ విధులు నిర్వహిస్తున్నారు. పాడేరు సమాచారశాఖ డివిజనల్ పబ్లిక్ రిలేషన్ అధికారి రాములు ఎపిఆర్ ఒగా శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ జిల్లాల్లో పనిచేస్తూ పలువురు



మన్ననలు, ప్రశంశలు పొందుతూ వస్తున్నారు. ఐటిడిఎ ప్రాజెక్టు పరిధిలో మూడు జిల్లాల్లో కూడా ఎపిఆర్ ఒగా పనిచేస్తూ ప్రభుత్వ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను స్థానిక పాత్రికేయులకు అందజేస్తూ తన వంతుగా ప్రభుత్వ పథకాలను పత్రికల్లో ప్రచారం చేసేలా కృషి చేస్తూ పి. రాములు విధులను నిర్వహిస్తూ ఉన్నారు. అందరితో స్నేహపూర్వకంగా ఉంటూ పిఒలు, జిల్లా కలెక్టర్ల వద్ద విధులు నిర్వహిస్తూ మన్ననలు పొందుతూ వస్తున్నారు. డివిజనల్ పిఆర్ఓ పి.రాములు సేవలను మొదటి సారిగా గుర్తిస్తూ 2002 సంవత్సరంలో పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారిగా పనిచేసిన జి. వెంకట్రామిరెడ్డి చేతుల మీదుగా ఉత్తమ ప్రశాంసా పత్రాన్ని అందుకున్నారు. 2006 సంవత్సరం 2007 సంవత్స రంలో వరుసగా రెండు సార్లు ఉత్తమ ఉద్యోగిగా అవార్డును అప్పటి ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి ఎ. శరత్ చేతుల మీదుగా రాములు అందుకున్నారు. పాడేరు నుంచి శ్రీకాకుళం బదిలీ అయిన రాములు 2008 సంవత్సరంలో శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ నాగులాపల్లి శ్రీకాంత్ చేతుల మీదుగా ఉత్తమ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. మళ్లీ 2012 సంవత్సరంలో పాడేరుకు బదిలీ పై వచ్చి అప్పటి ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి శ్రీకాంత్ ప్రభాకర్ చేతుల మీదుగా రాములు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. 2014 సవంత్సరంలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఐటిడిఎ పిఒగా ఉన్న ప్రస్తుత జిల్లా కలెక్టర్ వి.వినయ్చంద్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. 2016 సంవత్సరంలో అప్పటి ఐటిడిఎ పిఒ ఎం, హరినారాయణన్ ఉత్తమ సేవా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. 2017 సంవత్సరంలో రాములు విజయనగరం బదిలీపై వెళ్లగా అక్కడ విధినిర్వాహాణలో ఉత్తమ సేవలు అందించడంతో 2018లో అక్కడ జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డును అందుకున్నారు. మళ్లీ పాడేరు బదిలీ కావడంతో 2018 సంవత్సరంలో ఐటిడిఎ పిఒ డికె బాలాజీ చేతుల మీదుగా ఉత్తమ ప్రశంసా పత్రాన్ని రాములు అందుకున్నారు. 2020 గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎపిఆర్ ఒ గా పి.రాములు సేవలను గుర్తించి విశాఖలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్ చేతుల మీదుగా ఎపిఆర్ ఒగా రాములు ఉత్తమ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. 2022 గణతంత్ర దినోత్సవంలో 2023 స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా అప్పటి కలెక్టర్ సుమిత్ కుమార్ చేతుల మీదుగా అవార్డును అనుకున్నారు. రాములు సర్వీస్ కెరీర్లో మొత్తం 16 అవార్డులను స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అందుకుంటూ ఉన్నతధికారుల మన్ననలు పొందుతూ వస్తున్నారు. ఈ సందర్భంగా పాడేరు డివిజనల్ పిఆర్ఓ రాములు మాట్లాడుతూ అవార్డు తీసుకున ప్రతీసారి బాధ్యతలు పెరుగుతాయన్నారు. అంతేకాకుండా అంకిత భావంతో పనిచేయాలని బావిస్తామన్నారు. ప్రభుత్వ ప్రచార కార్యక్రమాలు చేయడానికి నిరంతరం శ్రమిస్తానన్నారు. వృత్తిని దైవంగా బావించి సమాచార శాఖ ప్రతిష్టను పెంచడానికి కృషి చేసి ప్రభుత్వ సంక్షే, అభివృద్ధి పథకాలను ప్రచారం చేస్తానని పిఆర్ ఒ పి. రాములు అన్నారు. ఈనెల 31వ తేదీన ఆయన పదవి విరమణ చేయనున్నారు.

## విజ్ఞాన భారతి పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**చింతపల్లి ఆగస్టు 16 ప్రభాతవార్త**



మండలంలోని స్థానిక విజ్ఞాన భారతి పాఠశాల విజ్ఞాన భారతిలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ జి మోహన్ రావు మాట్లాడుతూ పాఠశాల దశ నుండి విద్యార్థిని విద్యార్థులకు భారతీయ సంస్కృతి సాంప్రదాయాలుతో పాటు భారతీయ విలువలను నేర్పించాలని ఉద్దేశంతో పాఠశాలలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. దీని ద్వారా భావితరాలకు భారతదేశము యొక్క సంస్కృతి సాంప్రదాయాలు తెలిసే అవకాశం ఉందన్నారు. చిన్నారి విద్యార్థినీ విద్యార్థులు గోపికలుగా చిన్నికృష్ణులుగా అలంకరించుకొని సందడి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన చార్యులు పి. వెంకటేష్, ఆర్ఎస్ఎస్ ఖండ కార్యవహ కె శ్రీనివాసరావు, పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బలపం కోరుకొండ రహదారిని నిర్మించాలి

### - ఎంపీపీ కోరాబు అనూష దేవి.. జడ్పిటిసి పోతురాజు బాలయ్య

**చింతపల్లి ఆగస్టు 16 ప్రభాతవార్త**



మండలంలోని మారుమూల శివారు గ్రామమైన బలపం కోరుకొండ, రాళ్ల గడ్డ రహదారిని బీటీ రోడ్డుతో నిర్మించాలని ఎంపీపీ కోరబు అనూష దేవి, జడ్పిటిసి పోతురాజు బాలయ్య విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్ర ఒరిస్సా సరిహద్దు గ్రామమైన బలపం కోరుకొండ రాళ్లగడ్డ లోతు గడ్డ ప్రధాన రహదారి నుంచి రోడ్డు గుంతలతో ఏర్పడి అధ్వానంగా తయారైంది అన్నారు. ఈ రహదారిలో ఒరిస్సాకు చెందిన 30 గ్రామాలు, చింతపల్లి మండలం కుడుము సారి పలపం పంచాయితీ పరిధిలో 56 గ్రామాల ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. రోడ్డు అధ్వానంగా తయారవడంతో వాహనాలు ప్రయాణించడం లేదన్నారు. సాహసం చేసి ద్విచక్ర వాహరదారుడు ప్రయాణం చేసినప్పటికీ తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు అన్నారు. కోరుకొండలో పీహెచ్సీ ఉన్నప్పటికీ రోగులను ,గర్భిణీ స్త్రీలను తీసుకువెళ్లాలంటే కనీసం అంబులెన్స్ కూడా వెళ్లలేని పరిస్థితి ఉందన్నారు. దీంతో అతి కష్టం మీద వారిని ఆసుపత్రికి తరలించడం జరుగుతుందన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి బలపం కోరుకొండ తారు రోడ్డునిర్మాణానికి ప్రజలను మంజూరు చేయాలని వారు కోరారు. అలాగే గిరిజన సహకార సంస్థ మైదాన ప్రాంతం శెట్టిపల్లిలో నిర్మించ తలపెట్టిన కాఫీ ప్రాసెసింగ్ యూనిట్ ను చింతపల్లిలోనే ఏర్పాటు చేయాలని వారు కోరారు. కాఫీ ప్రాసెసింగ్ యూనిట్ కు కావలసిన స్థలం ఐటిడిఏ, డైరీ ఫారానికి సంబంధించిన స్థలం సుమారు 1200 ఎకరాల ప్రభుత్వ భూములు ఖాళీగా ఉన్నాయన్నారు. కాఫీ ప్రాసెసింగ్ యూనిట్ మైదాన ప్రాంతంలో ఏర్పాటు చేయడం వల్ల గిరిజన నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు ఉండవన్నారు. గిరిజన నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా కాఫీ ప్రాసెసింగ్ యూనిట్ ను చింతపల్లిలోని ఏర్పాటు చేయాలని లేని పక్షంలో ఆమరణ నిరాహార దీక్షలు చేపడుతామని అన్నారు.

## ముంచంగిపుట్టు మండల మోటారు యూనియన్ ఎన్నిక ఏకగ్రీవం..

### - అధ్యక్షులుగా కిల్లో బలరాం, ఉపాధ్యక్షులుగా పాంగి. మధు

**ముంచంగిపుట్టు ఆగస్టు 16, ప్రభాతవార్త**



ముంచంగిపుట్టు మండల నూతన మోటార్ యూనియన్ ఎన్నిక శనివారం ఏకగ్రీవంగా జరి గింది. ఎన్నిక అనంతరం నూత నంగా ఎన్నికైన మోటార్ యూనియన్ జై గంగమ్మ తల్లి యూనియన్ గా నామకరణం చేశారు. ఈ సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కమిటీ నాయకులు మాట్లాడుతూ అందరూ కలిసికట్టుగా యూనియన్ ను ముందుకు తీసుకువెళ్తామని, అదేవిధంగా మోటార్ యూనియన్ లో ఎవరికీ ఎటువంటి సమస్యలు వచ్చిన వారి సమస్య పరిష్కారానికి, వారిని అన్ని విధాల ఆదుకుంటామని ఈ సందర్భంగా వారు తెలిపారు.ఏకగ్రీవంగా జరిగిన ఈ ఎన్నికల్లోయూనియన్ ప్రెసిడెంట్ గా కిల్లో. బలరాం వైస్ ప్రెసిడెంట్ గా పాంగి. మధు,సెక్రటరీ గా కె. సాగర్, జాయింట్ సెక్రటరీ గాఎస్. కిశోర్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో వాహన యజమానులు వి. అర్జున్ ,కె. కోటి,కె. విష్ణు,కె.లోకేష్ ,కె. కామేష్ ,కె. భీముడు,డి. సాయి,కె. గిరి శేఖర్ ,జి. చందన్ ,డి. నగేష్ ,కె. దామోదర్ ,జి. చిన్న ,వి. రమేష్ ,పి. సుమన్ ,ఎల్. దాసు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకు ప్రశంసా పత్రాలు

**పాడేరు,ఆగస్టు 16, ప్రభాతవార్త**



79 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అల్లూరి సీతారామ రాజు జిల్లా లో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులకు,పోలీస్ అధికారులకు,వైద్యులకు,ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు వివిధ శాఖల్లో ఉత్తమ సేవలు అందించిన వారికి ప్రశంసా పత్రాలను అల్లూరి జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ చేతుల మీదుగా 238 మందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్,జెసి అభిషేక్ గౌడ తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత బస్సు ప్రయాణం నిబంధనలు ఇవే

**పాడేరు, ఆగస్ట్ 16,ప్రభాతవార్త**

ఆర్టీసీ అధికారులు ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను ఆర్టీసీ అధికారులు పక్కగా అమలు చేయాలని ఆర్టీసీ అధికారులు పేర్కొన్నారు. షరతులతో అర్హతగల ఉత్పత్తులలో (పాలేవెలగు, అల్ట్రా పల్లెవెలగు, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్ప్రెస్ మరియు ఎక్స్ప్రెస్) అన్ని ఘాట్ రూట్ సేవల్లో స్త్రీ శక్తి పథకాన్ని అమలు చేయాలని సూచించారు: ప్రయాణీకుల భద్రత దృష్ట్యా ఘాట్ రోడ్ భాగంలో నిలబడి ఉన్న ప్రయాణీకులను అనుమతించకూడదు. ప్రయాణీకుల భద్రత పట్ల అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోండి. సప్తగిరి ఎక్స్ప్రెస్ మరియు గ్రీన్ సప్తగిరి బస్సులలో స్త్రీ శక్తి పథకం వర్తించదని కూడా దీని ద్వారా పునరుద్ఘాటించారు.

## ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవం

**పాడేరు,ఆగస్టు16, ప్రభాతవార్త**



79వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని మేజర్ పంచాయతీ మరియు సెంటెన్స్ స్కూల్ పాడేరులో అంగరంగ వైభవంగాను మేజర్ పంచాయతీ సర్పంచ్ కొట్ట గుల్లి ఉషారాణి మరియు టిడిపి రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పంచాయతీ వైస్ ప్రెసిడెంట్, ఈవో, వార్డు మెంబర్లు, ఎంపీటీసీలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు. 79వ స్వతంత్ర దినోత్సవం పురస్కరించుకొని పంచాయితీ కార్మికులకు సుమారుగా 25 మందికి సర్పంచ్ ఉషారాణి, కొట్టగుల్లి సుబ్బారావు చేతులమీదుగా ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి విశిష్ట అతిధులుగా మాజీ మంత్రి మణి కుమారి , టూరిజం డైరెక్టర్ రమేష్ నాయుడు, ఉప సర్పంచ్ బూరెడ్డి రామునాయుడు మాజీ సర్పంచ్ వర్తన పిన్నయ్య దొర, వినయ్,దొర గ్రామ వార్డు మెంబర్లు ,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## శెట్టి రవీంద్ర మరణం తీరనిలోటు: సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి

**ముంచంగి పుట్టు, ఆగస్టు 16, ప్రభాతవార్త**




అల్లూరి సీతారామరాజు జిల్లా డుంబ్రిగుడ మండలం తూటంగి పంచాయతీ గేదలబంధ గ్రామానికి చెందిన శెట్టి రవీంద్ర శుక్రవారం నాడు కేజీ హెచ్ లో చికిత్స పొందుతూ హఠత్మరణం చెందారు విషయం తెలుసుకున్న దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి టీడీపీ నాయకులు గేదెలబంధ గ్రామంలో చేరుకొని శెట్టి రవీంద్ర పార్దివా దేహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు .అనంతరం టీడీపీ డివిజన్ నాయకుడు దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ శెట్టి. రవీంద్ర మరణం కుటుంబానికి తీరని లోటని తక్కువ రోజులో ప్రజా అభిమానాని పొందిన వ్యక్తి అని ఆయన అన్నారు. శెట్టి రవీంద్ర కుటుంబాన్నికి ప్రగాఢ సానుభూతి శాంతపం తెలిపి ధైర్యంగా ఉండాలని ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని దారేలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సాగర సుబ్బారావు,అండీభ సర్పంచ్ తామర్ల సత్యనారాయణ, క్లస్టర్ ఇంచార్జి త్రినాథ్, టీడీపీ నాయకులు మహేష్, బుక్క రాజేంద్ర పాల్గొన్నారు.

## దేశంకోసం తొలి ప్రాణ త్యాగం చేసింది ఆదివాసి

### - భారత్ ఆదివాసి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజాబాబు

**చింతపల్లి ఆగస్టు 16 ప్రభాతవార్త**




భారతదేశ స్వాతంత్రం కోసం తొలుత ప్రాణత్యాగం చేసి దేశం కోసం ప్రాణాలు అర్పించింది ఆదివాసి అయిన బాబా తెల్కా మంగ్జి అని కానీ చరిత్రలో ఆ విషయం మాత్రం చెప్పడం లేదని భారత ఆదివాసి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు ఆవేదన వ్యక్తం సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1600సంవత్సరంలో వ్యాపారం కోసం భారతదేశంలోకి వచ్చిన బ్రిటిష్ వారు దేశాన్ని హస్తగతం చేసుకుని పరిపాలన కొనసాగిస్తున్న తరుణంలో మొట్ట మొదట బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా 1784లో బాబాతిల్కా మాంగ్జీ పోరాడి బ్రిటిష్ ప్రభుత్వం చేత ఉరి తీయబడ్డాడు అన్నారు. కానీ చరిత్రలో ఈ విషయాన్ని చెప్పడం లేదని 1857 లో జరిగిన సిపాయిల తిరుగుబాటులో మంగళ పాండే కంటే 73 సంవత్సరాల ముందే బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన బాబా తెల్కా మాంగ్జీ 1750 ఫిబ్రవరి 11న ఉమ్మడి బీహార్ రాష్ట్రంలో గల సుల్తాన్గంజ్ లో జన్మించారని 1770లో విపరీతమైన కరువు కారణంగా మరియు విలియం పిట్ ద యంగర్ చేత ప్రభావితమైన కోర్ట్ ఆఫ్ డైరెక్టర్స్ ఆదేశాల అనుసారంగా కోర్ట్ ఆఫ్ డైరెక్టర్ జమీందారికి పదేళ్ల సెటిల్మెంట్ 1800 జారీ జారీ చేసిందన్నారు. దాంతో స్థానిక జమీందారులు మరియు సంకేతాలు గ్రామస్తుల మధ్య చర్చలు జరిపేందుకు అవకాశం దక్కిందన్నారు. బాబా తిక్క మాంగ్జీ అగస్థాన్ క్లీన్ ల్యాండ్ బ్రిటిష్ కమిషనర్(లెఫ్టినెంట్) మరియు రాజ్ మహల్ పై గలీల్ అనే ఆయుధంతో దాడి చేయగా అతను చనిపోయాడు అన్నారు. బ్రిటిష్ వారు బాబా తిల్కా మాంగ్జీ నిర్వహించి తిలాపూర్ అడవిని చుట్టుముట్టారని చాలా వారాలపాటు తెల్కా మనుషులు బ్రిటిష్ వారికి దొరకకుండా తిరిగారని చివరకు 1784లో పట్టుబడగా బాబా తెల్కా ని గుర్రం తోకకు కట్టి బగల్పూర్ కలెక్టర్ నివాసానికి ఈడ్చుకు వెళ్లి అక్కడ ఉన్న మర్రి చెట్టుకు అతని మృతదేహాన్ని వేలాడదీశారన్నారు. స్వాతంత్రం బాబా తెల్కా మాంగ్జీ ఉరి తీసిన ప్రదేశంలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేసి, బగల్పూర్ విశ్వవిద్యాలయానికి ఆయన పేరుతో విశ్వవిద్యాలయం ఏర్పాటు చేశారని, అలాగే రాజ్యాంగ రచన కమిటీలో సభ్యుడు మరియు 5,6వ రూప శిల్పి అయిన జైపాల్ సింగ్ ముండా పేరుని కూడా ఎక్కడా ప్రస్తావించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన వారిని స్మరించుకోవడం, వారిని చరిత్రకు పరిచయం చేయడం ఎంతైనా అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years



## నెంబర్ వన్‌గా విశాఖ

### సమస్యలు పరిష్కారానికి గంటాకు లోకేష్ హామీ

భీమిలి, ఆగస్టు 16, ప్రభాతవార్త

వేగంగా అభివృద్ధి చెందడానికి విశేష అవకాశాలున్న భీమిలి నియోజకవర్గానికి భవిష్యత్ లో మరిన్ని ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు రానున్నాయని ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ తెలిపారు. దేశంలోనే అత్యుత్తమ సిటీగా రూపాంతరం చెందే వనరులు పుష్కలంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఐటీ సహా విద్యా, టూరిజం రంగాల్లో వివిధ ప్రతిపాదనలపై చర్చించడానికి లోకేష్‌ను ఉండవల్లిలో శనివారం భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కలిశారు. టీసీఎస్, గూగుల్, కాగ్నిజెంట్, సత్వ, సిఫీ వంటి అగ్రశ్రేణి ఐటీ కంపెనీలను తన నియోజకవర్గం పరిధిలోని ఐటీ సెజ్‌కు తీసుకువచ్చినందు కు లోకేష్‌కు గంటా అభినందనలు తెలియజేశారు. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న మధురవాడలో డిగ్రీ కాలేజీ.. పద్మనాభం మండలంలో జూనియర్ కాలేజీ మంజూరు చేస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. విశాఖలో సినిమా పరిశ్రమను ప్రోత్సహించడం కోసం 2015లో శంకుస్థాపన చేసిన ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్‌కు తిమ్మాపురంలో 5 ఎకరాల స్థలం ఇచ్చినప్పటికీ, సాంకేతిక కారణాల వల్ల స్థలం అందజేయలేదని లోకేష్ దృష్టికి తీసుకువెళ్లగా, వాటిని సరి చేస్తూ జీఓ విడుదలకు కృషి చేస్తానన్నారు. గంటా ప్రస్తావించిన సమస్యల పరిష్కారం పట్ల లోకేష్ సానుకూలంగా స్పందించారు. యువగళం అనుభవాలతో వాయిస్ ఆఫ్ పీపుల్ పేరుతో రాసిన పుస్తకాన్ని లోకేష్ అందజేశారు.

## బొబ్బిలిలో అన్నదాత సుఖీభవ ట్రాక్టర్ రాలి

బొబ్బిలి ఆగస్టు 16 ప్రభాతవార్త



కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషికి కృతజ్ఞతగా అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకానికి కృతజ్ఞతలు తెలుపుతూ ట్రాక్టర్ రాలి ఎమ్మెల్యే నిర్వహించారు. శనివారం ఆంజనేయ స్వామి ఆలయం నుండి బొబ్బిలి ఏఎంసీ కార్యాలయం వరకు మండలంలో ఉన్న ట్రాక్టర్లతో ర్యాలీ ఎమ్మెల్యే ఆర్‌విఎస్ కేకే రంగారావు బుటా చైర్మన్ చెంచులక్ష్మి నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. సూపర్ సిక్స్‌లో మాట ఇచ్చిన విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో కూటమి ప్రభుత్వం వ్యవసాయ రైతుల అవసరమా నిమిత్తం వారి ఖాతాలో ఏడాదికి 20000 జమ చేయనుంది మొదటి విడతగా 7000 రూపాయలు రాష్ట్రములో 47.86 లక్షల రైతుల ఖాతాలో జమ చేయడం జరిగింది బొబ్బిలి నియోజకవర్గంలో 35054 మంది రైతులకు 24.14 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి నియోజకవర్గ నాయకులు అల్లాడి భాస్కరరావు చింతల్ రామకృష్ణ నడుచుపల్లి వెంకట నాయుడు సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు

## వాసవిమాతకు వెండి కాసులు పేరు బహూకరణ




గరివిడి ఆగస్టు,16 ప్రభాతవార్త

గరివిడి వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో గల వాసవి మాతకు పదివేల రూపాయలు విలువ చేసే వెండి కాసులపేరుని మధుర వాడకు చెందిన రామ్ హర్షిత్ వక్కలగడ్డ అనే భక్త విద్యార్థి బహూకరించారు. తన తండ్రి రామకృష్ణ జ్ఞాపకార్థం అమ్మవారికి వెండి ఆభరణం బహూకరించామని ఆ విధ్యార్థి తెలిపారు. వెండి ఆభరణాన్ని ఆర్యవైశ్య సంఘ నాయకులు వివిఎస్ఎస్ఎన్ గుప్తా, అమరా సతీష్,ఆలయ అర్చకులుకి హర్షిత్ అందించారు.

## స్త్రీశక్తి పథకం దెబ్బకి ఆటో కార్మికులు విలవిల

### మొదటి రోజే బస్సులు ఫుల్ ఆటోలు నిల్

శృంగవరపుకోట,ఆగస్టు16,ప్రభాతవార్త



స్త్రీశక్తి తోడుంటే ఏశక్తినైనా సాధించవచ్చునని పెద్దలు చెబుతుంటారు. అలాంటి స్త్రీలను స్త్రీశక్తి పథకం పేరిట కూటమి ప్రభుత్వం లాగేసుకుంది. ఇంకెముంది స్త్రీలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించి మాపొట్ట కొట్టారని ఆటో కార్మికులు అప్పుడే వాపోతున్నారు. చిన్న పనైనా పెద్ద పైనైనా ఎక్కువగా ఆటోలో తరుచూ ప్రయాణించేది మహిళలలే అన్న విషయం అందరికీ తెలిసిందే. ఇక మగవాళ్ళ విషయంకొస్తే ఆటో ప్రయాణం చేసే సంఖ్య తక్కువే మరి. ప్రస్తుతం ఉచిత బస్సు ప్రయాణం కాదుగానీ పథకం అమలు చేసిన మరుసటి రోజు నుంచే ఒకపక్క మహిళలు బస్సు కోసం ఎదురుచూస్తుంటే మరోపక్క ప్రయాణికులు లేక ఆటో కార్మికులు విలవిల కొట్టుకుం టున్నట్లు తెలుస్తుంది. మొన్నటికి నిత్యం ప్రయాణికులతో ఆటోలు కళకళలాడుతూ ప్రయాణిస్తుండేవి.ప్రస్తుతం పరిస్థితి విస్సుగా మారిపోయింది.మొదటి రోజు మహిళలతో బస్సులు ఫుల్ అయితే ఆటోలు మాత్రం ప్రయాణికుల లేక నిల్ అయిపోయాయి.చూడండి ప్రయాణికుల కోసం ఆటో కార్మికులు ఎంతగానో ఎదురు చూస్తున్న దృశ్యం. మరి ప్రభుత్వమే మమ్మల్ని ఆదుకోవాలని ఆటో కార్మికులు నుంచి ఆవేదనలు వ్యక్తమవుతున్నాయి.

## ఆశావర్కర్లకు తీపి కబురు అందించిన కూటమి ప్రభుత్వం

### ఎమ్మెల్యే బేబీ నాయనని కలిసి కృతజ్ఞతలు తెలిపిన ఆశావర్కర్లు

రామభద్రపురం, ఆగస్టు16,ప్రభాతవార్త



రాష్ట్రవ్యాప్తంగా ఆశావర్కర్లకు సంబంధించి సుదీర్ఘకాలంగా ఉన్న పలు అంశాలపై కూటమి ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. అందులోభాగంగా, ఆశావర్కర్లు ఈరోజు బొబ్బిలి కోటలో శాసనసభ్యులు ఆర్.వి. ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన)ని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. వాటిలో ప్రధానంగా ప్రస్తుతం రిటైర్మెంట్ వయస్సు 60 సంవత్సరాలుగా ఉండగా, దానిని 62 సంవత్సరాలకు పెంచారు (దీని వలన సుమారు 42,000 మంది ఆశా వర్కర్లు, వచ్చే రెండు సంవత్సరాలు అదనంగా పనిచేసే అవకాశం లభిస్తుంది). ఆశావర్కర్లు పదవీ విరమణ చేసేనాటికి, గరిష్టంగా రూ1,50,000 వరకు గ్రాట్యుటీ చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆశావర్కర్లకు 6నెలల పాటు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని ఉత్తరువులు జారీ చేసింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బేబీనాయన మాట్లాడుతూ, ఆశా వర్కర్లు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రాథమిక ఆరోగ్య సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ఆర్థిక భరోసా కల్పించిందని, ఆశావర్కర్ల సంక్షేమం కోసం గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు.

## ప్రజా దర్బార్‌లో సమస్యలు పరిష్కారం : ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి

కురుపాం, ఆగస్టు 16, ప్రభాతవార్త



ప్రజా సమస్యలు తెలుసుకుని ఆ సమస్యలు పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. శనివారం క్యాంప్ కార్యాలయం గుమ్మలక్ష్మీపురంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి ప్రజలు తమ సమస్యలు తెలుపుతూ వినతి పత్రాలు అందజేశారు. సమస్యలు విన్న ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు తెలియజేస్తూ వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. సమస్యలు త్వరగా పరిష్కరించడానికి నా వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే జగదీశ్వరి అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.


## ఉపాధి హామీ పెండింగ్ బిల్లులను చెల్లించండి.. అధికారులకు సూచించిన ఎమ్మెల్యే

చీపురుపల్లి, ఆగస్టు 16, ప్రభాతవార్త

చీపురుపల్లి నియోజకవర్గ పరిధిలో గ్రామీణ ఉపాధి హామీ పథకం పెండింగ్ బిల్లులను అధికారులు తక్షణమే చెల్లించుటకు చర్యలు చేపట్టాలని చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు అధికారులకు సూచించారు. శనివారం నాడు చీపురుపల్లి మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో చీపురుపల్లి, గరివిడి, మేరకముడిదాం గుర్ల మండలాల ఉపాధి హామీ అధికారులు ఫీల్డ్ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు .ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చేపట్టిన పలు పనులకు సంబంధించి విత్ హెల్డ్‌లో ఉన్న నిధులు తక్షణమే చెల్లించాలన్నారు. నియోజకవర్గంలో ఐదు వందల వర్కులు గాను రూ.91 లక్షలు వరకు చెల్లించడం జరుగుతుందని అధికారులు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కళా వెంకటరావుకి వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం నాయకులు రౌతు కామ నాయుడు, దన్నాన రామచంద్రుడు, ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు, గరివిడి మండలం నాయకులు పైల బలరాం, గుర్ల మండలం నాయకుడు సన్యాసినాయుడు, మేరకు ముడుదాం మండలం నాయకులు సన్యాసి నాయుడు, నాలుగు మండలాల ఎంపీడీఓ లు,ఏపీవోలు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, నాలుగు మండలాల ఎన్డీయే కూటమి నాయకులు, పాల్గొన్నారు.

## జామి దంపతులకు సాయి పాదుకలు

కోటబొమ్మాళి-ప్రభాతవార్త



సత్యసాయి శత జయంతి ఉత్సవాల్లో భాగంగా స్థానిక సత్యసాయి మందిరంలో శనివారం 108 దంపతులతో లక్కిడ్రా ఏర్పాటు చేశారు. అయితే విడివిడిగా క్యాపనులు తీయగా కొత్తపేట గ్రామానికి చెందిన జామి రమేష్ దంపతులకు స్వామి వారి పాదుకలు అందాయి. అంతకు ముందు 108 దంపతులచే మహానగర్ సంకీర్తన అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించారు. స్వామి దీక్షలు ప్రారంభమయ్యాయి. ఈ నగర్ సంకీర్తనలలో లాడి వెంకటరావు, జామి శ్రీధర్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి సర్దార్ గౌతు లచ్చన్న జయంతి

లక్కవరపుకోట, ఆగస్టు 16, ప్రభాతవార్త



మండలంలోని జమ్మదేవి పేట గ్రామ కేంద్రంగా నడపబడుతున్న కొత్త వలస మహాత్మ జ్యోతి బా పూలే భి సి బాలికల పాఠశాలలో స్వతంత్ర సమర యోధుడు కాంగ్రెస్ పార్టీ ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షులు మాజీ మంత్రి అయినా సర్దార్ గౌతు లచ్చన్న 115 వ జయంతి వేడుక ప్రిన్సిపాల్ యూ విజయకుమార్ పాత్ర ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌతు లచ్చన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం జరిగిన సమావేశంలో గౌతులచ్చన్న గొప్పదనాన్ని విద్యార్థినిలకు ఉపాధ్యాయులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినిలు విద్యార్థినీ పాల్గొన్నారు.

## మా సమస్యను పరిష్కరించండి మహాప్రభో!

### చెరువును తలపిస్తున్న మెంటాడ రోడ్డు..ప్రజలకు తప్పని ఇక్కట్లు..



గజపతినగరం, ఆగస్టు 16, ప్రభాతవార్త

గజపతినగరం పట్టణ కేంద్రానికి ఆనుకుని ఉన్న మెంటాడ రోడ్డు చినుకు పడితే చాలు చెరువులా మారుతుంది. దీంతో వర్షం పడినప్పుడల్లా వాహనదారులకు, పాదచారులకు, పురిటిపెంట న్యూకాలనీ వాసులకు తీవ్ర ఇక్కట్లు తప్పడం లేదు. అధ్వానంగా ఉన్న మెంటాడ రోడ్డుకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సుమారు 35 లక్షల రూపాయలతో మరమత్తుపనులు చేపట్టింది. ఈ పనులు సమయంలో సంబంధిత అధికారులు పర్యవేక్షణ లోపంతో గుత్తేదారు తన ఇష్ట రాజ్యంగా పనులు చేపట్టాడన్న విమర్శలు ఉండనే ఉన్నాయి. మెంటాడ రోడ్డులోని కొల్లా సాంబమూర్తి కాంప్లెక్స్ వద్ద, ఆర్కే ఫ్యామిలీ మార్ట్ వద్ద కూడా రోడ్డు పల్లం చేయడంతో, వర్షం పడినప్పుడల్లా ఈ రెండు ప్రాంతాల్లో చెరువులను తలపించేలా నీరు నిలిచి పోతుంది. అలాగే వ్యాపారులు కాలువ గట్లపై సిమెంట్ పలకలతో పక్కా నిర్మాణాలు చేయడంతో, నీరు కాలువల్లోకి వెళ్లే పరిస్థితి లేకపోతుంది. ఈ పరిస్థితి పై పలుమార్లు పత్రికల్లో వార్తలు ప్రచురితమైన పట్టించుకునే నాధుడే కరువయ్యారు. ఇంతకీ ఈ సమస్యను ఇలాగే వదిలేస్తారా? పరిష్కరిస్తారా? అన్న ప్రశ్నలు ఈ కాలనీ వాసులు నుంచి వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తమ బాధ్యతగా ఈ సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

రామభద్రపురం,ఆగస్టు 16, ప్రభాతవార్త



రామభద్రపురంమండల పరిధిలో పాత రేగ గ్రామంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయం 6 గంటల నుండి జగద్గురు శ్రీకృష్ణ పరమాత్మ అభిషేకాలు మరియు స్వామివారికి వెన్నతో పూజలు ఘనంగా నిర్వహించారు పురోహితుడు రామ్ జోగారావు ఆధ్వర్యంలో యాదవ కులస్తులం దరితో పూజలు నిర్వహించారు మధ్యాహ్నం మూడు గంటల స్వామివారు అమ్మవారును పల్లకిలో ఊరేగించారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## కురుపాంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



కురుపాం, ఆగస్టు 16, ప్రభాతవార్త

కురుపాంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం బిజెపి నాయకుడు బోటు అనిల్ కుమార్ ఆధ్వర్యంలో కురుపాం బస్టాండ్‌లో కృష్ణాష్టమి సందర్భంగా రాధా కృష్ణుల డ్రెస్ కాంపిటేషన్ నిర్వహించారు. ఉట్టితో వేలాడు తీసిన పాల బిడ్డిని కొట్టే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## గిరిజనులకు తప్పని ఇబ్బందులు

మక్కువ ఆగస్టు 16 ప్రభాతవార్త



వర్షాకాలం వస్తే చాలు వాగులు వంకలు పొంగి ప్రవహిస్తూ ఉంటే వాటిని దాటుకుంటూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుంటూ గిరిజనులు జీవనం సాగించాల్సిన పరిస్థితి ఉంది. ప్రభుత్వాలు ఎన్ని మారిన గిరి శిఖర గ్రామాల గిరిజనుల రహదారి సమస్యలు తీరడం లేదు. పనసభద్ర పంచాయతీ గుంట భద్ర గ్రామానికి చెందిన కొండతామర మనోజ్ అనారోగ్య బారిన పడటంతో, గ్రామస్తులు కుర్చీ డోలిలో గెడ్డ దాటించి దుగ్గేరు గ్రామంలోని తీసుకువెళ్లి అనంతరం ఆస్పత్రికి తరలించారు. అక్కడ నుంచి విశాఖపట్నం ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు సోమవారం రావాలని చెప్పడంతో మరలా సొంతగూటికి వెళ్లలేక దుగ్గేరులో ఆశ్రయం పోందినట్లు మనోజ్ ఆవేదన వ్యక్తం చేశారు.ఇదిలా ఉండగా సాలూరు మండలం పోయమూల గ్రామానికి చెందిన చోడిపల్లి చంద్రావు ఆడారు. గెడ్డను ద్విచక్ర వాహనంపై దాటుతుండగా వాగు ఉధృతకి ద్విచక్రవాహనం కొట్టుకుపోయింది. చంద్రావుకు ఏ ప్రమాదం సంభవించకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. అడారు గెడ్డపై వంతెన నిర్మించాలని ఆ ప్రాంత గిరిజనులు కోరుకుంటున్నారు.

## పద్మశాలి కుటుంబాల సంక్షేమానికి కృషి

నెల్లిమర్ల, ఆగస్టు 16, ప్రభాతవార్త



పద్మశాలి కుటుంబీకుల సంక్షేమానికి ప్రతి ఒక్కరు కట్టుబడి పని చేయాలని టిడిపి పద్మశాలి సాధికారిక సమితి జిల్లా కన్వీనర్ వానపల్లి వీరభద్రరావు అన్నారు. నెల్లిమర్ల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శనివారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తొలుత సంఘం నాయకులు చేతుల మీదుగా పద్మశాలి పేద కుటుంబాలకు చెందిన వృద్ధులకు చీరలు, బియ్యంలతోపాటు నగదును వితరణగా అందజేశారు. సంఘం నాయకులు వానపల్లి వీరభద్రరావుతోపాటు పొన్నగంటి కృష్ణ, మాడిమి అప్పారావు, కొల్లి కొండలరావు, కానూరి రవణ, వానపల్లి రామానుజులు, కొండేటి శివరాం, తెడ్లాపు బంగారయ్య, కొండేటి రాంబాబు, కొండేటి జగన్నాథం, ఏలూరి రాంబాబు, రాపర్తి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## నానో చిప్‌ల తయారీకి సెంచూరియన్ విద్యార్థులు సిద్ధం!

### ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ డి.ఎన్.రావు



నెల్లిమర్ల, ఆగస్టు 16, ప్రభాతవార్త

ఈ ఏడాది భారత్ తొలిసారిగా స్వదేశీ పరిజ్ఞానంతో సెమి కండక్టర్ తొలి చిప్‌ను తయారు చేయనుండగా, సెంచూరియన్ విద్యార్థులు కూడా ఈ ఏడాది తొలిసారిగా చిప్ ను తయారు చేయనున్నారని విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ డి.ఎన్.రావు వెల్లడించారు. శనివారం ఆయన విశ్వవిద్యాలయంలో స్టాల్ ను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ వచ్చే ఏడాది నాటికి సెంచూరియన్ విద్యార్థులు ఏడు రకాల చిప్‌లను తయారు చేయడానికి కృషి చేస్తొన్నారని ఆయన స్పష్టం చేశారు. ప్రధాని మోదీ వికసిత్ భారత్-2047 లక్ష్యంగా దేశంలో పేదరిక నిర్మూలన, ఆహార కొరత నివారణ, మనిషి సగటు ఆయుర్దాయం పెంపు, సాంకేతిక పరిజ్ఞానంలో స్వయం సమృద్ధి వంటి లక్ష్యాలతో ప్రధాని ముందుకెళ్తున్నారన్నారు. దేశ భవిష్యత్ విద్యార్థుల చేతుల్లోనే ఉందన్నారు. విద్యార్థులు అన్ని విధాలుగా ఉన్నత శిఖరాలు అధిరోహించడానికి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు డి.ఎన్.రావు సతీమణి పద్మ, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత కుమార్ మహంతి, రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఎంఈఓ అవార్డు అందుకున్న సాయిచక్రధర్



గజపతినగరం, ఆగస్టు 16, ప్రభాతవార్త

గజపతినగరం ఎంఈఓ-2గా పనిచేస్తున్న బి.సాయి చక్రధర్ జిల్లా ఉత్తమ మండల విద్యాశాఖ అధికారిగా అవార్డు అందుకున్నారు. 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఉత్తమ ఎంఈఓగా ఎంపికైన సాయి చక్రధర్ శుక్రవారం విజయనగరం పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో జరిగిన కార్యక్రమంలో జిల్లా మంత్రివర్యులు కొండపల్లి శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు.ఎంఈఓ1 ఎస్. విమలమ్మ, ప్రధానోపాధ్యాయులు, మండల ఉపాధ్యాయులు అవార్డు గ్రహీత సాయి చక్రధర్ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా అక్షరాస్యత వేదిక ద్వితీయ వార్షికోత్సవం

శృంగవరపుకోట,ఆగస్టు16,ప్రభాతవార్త



ఎస్.కోటలోని గ్రంధాలయంలో ఓటరు అక్షరాస్యత వేదిక ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. వేదిక నిర్వాహకులు దొడ్డి సూర్యారావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు ఆర్.త్రినాథరావు, పొట్నూరు వరలక్ష్మీ లను ఘనంగా సన్మానించారు. అనంతరం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా వేదిక ఆధ్వర్యంలో పలు కళాశాలలో రెండు రోజుల పాటు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు శంకరనారాయణ డిక్షనరీలు అందజేశారు. గ్రంధాలయం శాఖాధికారి శ్రీధర్, కళాశాల ఉపాధ్యాయులు మోహన్‌రావు, వేదిక ప్రతినిధి ఎల్.సాంబమూర్తి, తాతారావు, అప్పారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చెట్టుకు ఉరివేసుకొని వ్యక్తి మృతి



దత్తిరాజేరు ఆగస్టు 16 ప్రభాతవార్త

మండల పరిధిలో గల దాసరి పేట గోపీనాథ్ చెరువుగట్టు మీద మహంతి రాము నాయుడు (45) సం చెట్టుకు ఉరి వేసుకుని శనివారం మృతి చెందాడు పెదమానాపురం పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి మెంటాడ మండలం మీసాల పేట గ్రామానికి చెందిన మహంతి రాము నాయుడు ఉదయం ఇంటి నుంచి పొలానికి వెళ్తాను అని చెప్పి రాకపోవడంతో చెరువు గట్టుమీద చెట్టుకు ఉరి వేసుకున్నాడని వరసకు కొడుకైన తమ్మి నాయుడు చూసి నాకు చెప్పగా వెంటనే వెళ్లి సరికి నా భర్త చెట్టుకు వేలాడి చనిపోయాడని భార్య రవణమ్మ లబోదిబోమని కన్నీరు. రవణమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## వేణుగోపాల స్వామి ఆలయంలో వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు



గరివిడి ఆగస్టు,16 ప్రభాతవార్త

స్థానిక వేణుగోపాల స్వామి ఆలయంలో కృష్ణాష్టమి వేడుకలు శనివారం రాత్రి వైభవంగా జరిగాయి. భక్తి ప్రపత్తులతో భక్తులు వేణుగోపాల స్వామిని కొలుచుకున్న అనంతరం భక్త కోటి జనావళి ఉట్టి కొట్టే కార్యక్రమం ఉత్సాహవంతంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో చిన్నారులు తమ హావభావాలతో ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు సభికులను మంత్రముగ్ధులను చేశాయి. కళాకారులు ప్రదర్శించే సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. ఆలయ వ్యవస్థాపకులు బమ్మిడి అప్పలస్వామి, ఎంపీపీ ప్రతినిధి,మండల వైకాపా అధ్యక్షుడు మీసాల విశ్వేశ్వర రావు,మాజీ వైస్ ఎంపిపి ముల్లు రాంబాబు, మాజీ డీసీసీబీ డైరెక్టర్ శివుకు కాంతారావు, కొండపాలెం ఉప సర్పంచ్ బమ్మిడి కార్తీక్,వైకాపా నాయకులు వలిరెడ్డి లక్ష్మణ్, పి.కుమార్ పాల్గొన్నారు.

## నెల్లిమర్లలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

నెల్లిమర్ల, ఆగస్టు 16, ప్రభాతవార్త



మండల కేంద్రం నెల్లిమర్లలో శ్రీ గోపాలకృష్ణ యాదవ్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. సంఘం ప్రతినిధులు, శ్రీకృష్ణ భక్తులు నెల్లిమర్ల మెయిన్ రోడ్ లో శ్రీకృష్ణుని విగ్రహాన్ని ఘనంగా ఊరేగింపు చేశారు. కీర్తనలు పాడుతూ నృత్యం చేశారు. సంఘం నాయకులు కారుకొండ పాపారావు, గుడ్డాల సూరిబాబు, కారుకొండ శ్యామ్ కుమార్ తదితరుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. భక్తులు పాల్గొన్నారు. శని వారం సాయంత్రం నిర్వహించిన ఉట్టే కొట్టిన కార్యక్రమంలో యువకులు చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేపై నిరాధారణమైన ఆరోపణలు చేయడం తగదు..



ఆముదలవలస, ఆగస్టు,16, ప్రభాతవార్త

పొందూరు కేజీబీవీ ప్రిన్సిపాల్ సౌమ్య ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్‌పై నిరాధారణమైన ఆరోపణ చేయడం ప్రిన్సిపాల్ సౌమ్యకు తగదని మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తమ్మినేని గీత, పిఎసిఎస్ అధ్యక్షురాలు సిమ్మ మాధవి అన్నారు. టిడిపి కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మెల్యే రవికుమార్‌పై తప్పుడు ఆరోపణలు చేయడం తగదన్నారు. ఎమ్మెల్యే రవికుమార్ తన 30 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఏరోజు కూడా మహిళలు పట్ల అనుచితంగా ప్రవర్తించలేదని అన్నారు. ప్రిన్సిపల్ సౌమ్య పొందూరు కేజీబీవీ పాఠశాలలో అనేక అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ తప్పులను ఎమ్మెల్యే ప్రశ్నించినారనే అక్కసుతో ఎమ్మెల్యే రవికుమార్‌పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రిన్సిపల్ సౌమ్య ఓ అధికారిగా కాకుండా వైకాపా నాయకులతో మీడియా సమావేశంలో పాల్గొనడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. రాజకీయాలు చేయాలనుకుంటే ఉద్యోగానికి రాజీనామా చేసి వైకాపాతో పని చేయాలని హితవు పలికారు. అనారోగ్య కారణాలతో సెలవులో ఉన్న ప్రిన్సిపాల్ సౌమ్య ఆరోజు మీడియా సమావేశంలో పాల్గొనటం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. మహిళల పట్ల ఎంతో గౌరవంతో నడుచుకుంటున్న ఎమ్మెల్యే పై లేనిపోని ఆరోపణ చేయడం ప్రిన్సిపాల్ సౌమ్య మానుకోవాలని అన్నారు. ఎన్ని శ్రీదేవి, బోయిన సునీత, సైలాడ అప్పలసూరి,నవిరి చిన్నారావు, పాల్గొన్నారు.

## సంతబొమ్మాళిలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు..

సంతబొమ్మాళి, ఆగస్టు 16,ప్రభాతవార్త



శ్రీ కృష్ణాష్టమి పర్వదినం సందర్భంగా సంతబొమ్మాళి మండలంలోని కారిపేట, గొదలాం గ్రామాలలో కృష్ణాష్టమి వేడు కలు ఘనంగా జరిగాయి. కారిపేట శ్రీ కృష్ణ మందిరంలో కొమర అప్పయ్య ఆధ్వర్యంలో ఏటా ఈ వేడుకలు జరుగుతున్నాయి. అత్యంత భక్తి శ్రద్దలతో జరిగే ఈ వేడుకలు హరే రామ హరే కృష్ణ నామ సంకీర్తనతో ప్రారంభమై ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అలాగే గొదలాంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. గోపూజా, తప్పిటి గుళ్ళుఆట, ఉట్టి కొట్టే శన్నివేశం, శ్రీ కృష్ణుని ఉయ్యాల జోలపాటలు జరిగాయి. కారిపేటలో నిరంజనా నంద గిరి స్వామి పర్యవేక్షణలో సత్సంగ కార్యక్రమం జరిగింది. శ్రీనివాసనంద సరస్వతి, ప్రకాశనంద సరస్వతి, నిర్విసాయనందలు శ్రీ కృష్ణ తత్వాన్ని భక్తులకు వివరించారు. అలాగే సంతబొమ్మాళి, నౌపడ, కోటబొమ్మాళి ఆర్.ఎస్.తదితర గ్రామాలలో శ్రీ క్రిష్టాష్టమి వేడుకలు వైభావంగా జరిగాయి.

## సంతబొమ్మాళిలో కూలిన విద్యుత్ స్తంభాలు..తృటిలో తప్పిన పెను ప్రమాదం



సంతబొమ్మాళి, ఆగస్టు 16,ప్రభాతవార్త

మండల కేంద్రం సంతబొమ్మాళి ప్రధాన రహదారిలో శుక్రవారం రాత్రి 8విద్యుత్ స్తంబాలు నెలకొరిగాయి. అయితే ఆ సమయంలో సరఫరా లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. సంతబొమ్మాళి గ్రామం నుంచి పాలేశ్వరస్వామి ఆలయం వరకు ఆర్అండ్ బి రోడ్డుకు ఆనుకొని మురికి కాలువ నిర్మాణానికి కోటి 80 లక్షల రూపాయల ఉపాధి హామీ నిధులు మంజూరయ్యాయి. దీని నిర్మాణంలో భాగంగా కాంట్రాక్టర్ మురికి కాలువ నిర్మాణ పనులు చేపట్టారు. మురికికాలువ నిర్మాణానికి అడ్డంగా విద్యుత్ స్తంభాలు ఉన్నాయి. మురికి కాలువలు నిర్మాణంలో భాగంగా విద్యుత్ స్తంభాలు ఆనుకొని మట్టిని తీయడం జరిగింది. దీనికి తోడు వర్షాలు పడడంతో 8 విద్యుత్ స్తంభాలు శుక్రవారం రాత్రి నేలకూలి రోడ్డుకు అడ్డంగా పడిపోయాయి. ఆ సమయంలో విద్యుత్ సరఫరా లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. సుమారు నాలుగు గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిపివేయబడింది. ట్రాఫిక్ కూడా నిలిచిపోవడంతో ఇతర మార్గాల ద్వారా రాకపోకలను సాగించారు. శనివారం ఉదయం విద్యుత్ శాఖ డిఈ పర్యవేక్షణలో పనుల చేపట్టి విద్యుత్ సరఫరాను యధావిధిగా పునరుద్ధరించారు.

## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

కంచిలి, ఆగస్టు 16,ప్రభాతవార్త



స్థానిక రాధాకృష్ణ మందిరంలో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైయస్సార్ పార్టీ ఎమ్మెల్సీ నర్తు రామారావు దంపతులు చేతులమీదుగా దేవతామూర్తులకు ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు చేయించారు. రాధాకృష్ణ మందిరంలో కంచిలి కళింగ కోమటి వైశ్య మహిళలచే కోలాటం నృత్య కార్యక్రమం నిర్వహించారు. శ్రీకృష్ణులకు ఉంజల్ సేవ నర్తు శివాజీ దంపతులచే జరిపించారు. పూజల్లో పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ భక్తులు పాల్గొన్నారు.

## మంత్రి రాకతో సంతబొమ్మాళిలో గోతులు మాయం



సంతబొమ్మాళి, ఆగస్టు 15, ప్రభాతవార్త

మండల కేంద్రం సంతబొమ్మాళి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ముందు ప్రధాన రహదారిపై పడిన పెద్ద గుంతలు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు రాకతో మాయమయ్యాయి. అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా మంత్రి అచ్చెన్నాయుడు ఆధ్వర్యంలో గురువారం స్థానిక పాలేశ్వరస్వామి ఆలయం నుంచి కొత్త పేట మార్కెట్ యార్డ్ వరకు ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. దీనితో అధికారులు పోర్టు అధికారుల సహకారంతో హుటా హుటిన గుంతలలో మెటల్ గ్రావెల్ వేసి పూడ్చి వేశారు. స్థానిక వెనుక బడిన తరగతుల బాలుర వసతి గృహం, కంద్రవీధి నుంచి వచ్చే మురుగు నీరు దారి లేక రోడ్డు పై నిలిచి పోయి గోదావరి పోలమ్మ తల్లి ఆలయం ముందు బురద గుంటగా మారింది. గత నెలరోజులగా ఈ గుంతలు వల్ల స్థానికులు, వాహన చోదకులు, పాఠశాల విద్యార్థులు, భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దీంతో పోర్టు అధికారులు దగ్గరుండి గోతులు పూడ్చి తాత్కాలిక మరమ్మత్ పనులు చేశారు. ఏది ఏమైనా మంత్రి పుణ్యమా అని ఈ రోడ్డు పై పడిన పెద్ద పెద్ద గోతులు పూడ్చి వేయడం తో రహదారి కష్టాలు కొంత వరకైనా నెరవేరాయని స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# శ్రీకాళహస్తీశ్వరాలయంలో గోకులాష్టమి సంబరాలు



శ్రీకాళహస్తీశ్వరుని దర్శనం కోసం నిరీక్షిస్తున్న భక్తులు

**శ్రీకాళహస్తి, ఆగస్టు 16 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. ఉదయం నుంచి ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామస్మరణతో పునీతమైంది. ఓ వైపు వారాంతపు రద్దీ. మరో వైపు వరుస సెలవులు,వెరసి జనంతో కిట కిట లా డింది. శనివారం శనీశ్వరుని ఆలయం వద్ద భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. కాగా ఆలయంలో అభయ వెంకటేశ్వరస్వామి నిలువెత్తు విగ్రహం వెలసింది. ఇక్కడ స్వామికి ప్రత్యేక అలంకారాలు భక్తుల్ని ఇట్టే ఆకట్టుకుంటున్నాయి. సాధారణంగా వెంకటేశ్వరస్వామి హస్తం కిందకు చూపుతుంటుంది. కానీ శ్రీకాళహస్తీశ్వరాయంలో వెలసిన వెంకటేశ్వరస్వామి విగ్రహం అభయమిస్తున్నట్లు ఉంటుంది. దీని ప్రాశస్త్యంను బాగా ప్రచారం చేస్తున్నారు. వేదపండితులు,అర్చకులు స్వామి సన్నిధిలో వేద మంత్రాలను పఠిస్తూ షోడశాభిషేకాలు జరిపారు. ఇక రాహుకేతుదోష నివారణ పూజలు కూడా రికార్డు స్థాయిలో జరిగాయి. ముఖ్యంగా రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగింది.శనివారం ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరోవైపు అతిధులతో కళ కళ లాడింది.రాహుకేతుదోష నివారణ పూజలుసుమారు 6 వేలు జరిగాయి. ఇక అభిషేకాలు విశేష సంఖ్యలో జరిగాయి.ఇక్కడ సూచిక బోర్డులేకపోవటంతో ఎవరు టిక్కెట్లు కొంటున్నారో? ఎవరు ఎటు వెళ్ళాలో తెలియక తిప్పలు పడ్డారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శివానందైక నిలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. దక్షిణ కైలాసంలో వెలసిన వాయులింగేశ్వరుడు భక్తులు తమ ఇష్టదైవం ముక్కంటీశునికి దర్శించుకొని శుభాలు పొందాలని వరుసలు తీరారు. ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరో వైపు అతిధుల తాకిడితో ఆలయం కిట కిట లాడింది.అడుగు తీసి అడుగు వేయలేని స్థితి చోటు చేసుకుంది. తిరుమలేశుని దర్శనానికి వచ్చిన భక్తులు దర్శనం ఆలస్యం అవుతుండటంతో సమీపంలోని ఆలయాల దర్శనానికి రద్దీ ఏర్పడింది. ఒక్కసారిగా జనం తండోపతండాలుగా కదలి తరలిరావడం కదలి వచ్చారు. రెండు రోజులుగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీ అధికమైంది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి ఇబ్బంది లేకుండా సిబ్బంది ఆలయ డిప్యూటీ ఇ.ఒ. ఎన్ ఆర్ కృష్ణారెడ్డి ఎఇఒ. ఎఇఒ. మోహన్,టెంపుల్ ఇన్స్పెక్టర్లు వెంకటస్వామి, సుదర్శనం నాయుడు వారి సహకారంతో ఏర్పాట్లు పర్యవేక్షించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన శనీశ్వరునికి విశేషాభిషేకాలు నిర్వహించారు. దక్షిణభారత దేశంలో ఎక్కడ లేని విధంగా వాయులింగేశ్వరుడు స్వయంభువుగా శనీశ్వరక్షేత్రంలో శనీశ్వరుడు విగ్రహ రూపంలో వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నాడు. ఈ నేపధ్యంలో శనీశ్వరునికి షోడశాభిషేకాలు అందించారు.అభిషేకాలు సుమారు 101 మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 44 జరిగాయి.

రాహుకేతుదోష నివారణ పూజలు 6వేలు జరిగినట్లు దేవస్థానం అధికారులు ప్రకటించారు.ఈ ఆలయం వద్ద భక్తుల తాకిడి అధికంగా కనబడింది.

అయితే దళారుల అట కట్టించుటకు అధికారులుసిసి కెమెరాలను పరిగణలోకి తీసుకున్నారు.

# ఇస్కాన్ టెంపుల్ అభివృద్ధికి కృషి చేస్తున్నాం

## ప్రత్యేక సావనీర్‌ను ఆవిష్కరించిన వేమిరెడ్డి



**నెల్లూరు, ఆగస్టు 16, ప్రభాతవార్త** నెల్లూరు కేంద్రంలో ఉన్న ఇస్కాన్ టెంపుల్ ను అభివృద్ధి చేసేందుకు ప్రయత్నిస్తున్నామని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతమ్మ అన్నారు. శనివారం శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా నగరంలోని ఇస్కాన్ టెంపుల్‌లో వేమిరెడ్డి దంపతులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకం చేశారు. ముందుగా ఇటీవల కృష్ణాష్టమి నేపథ్యంలో చిన్నారులకు నిర్వహించిన ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటీషన్, శ్లోక పఠనం, డ్రాయింగ్ వంటి పోటీల్లో గెలుపొందిన వారికి ప్రశంసాపత్రాలు, మెడల్స్‌ను వేమిరెడ్డి దంపతులు అందజేశారు. అనంతరం శ్రీ కృష్ణ ఆలయాలపై రూపొందించిన సావనీర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి మాట్లాడుతూ.. భక్తులకు శ్రీకృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలియజేశారు. నెల్లూరు ఇస్కాన్ టెంపుల్ ను అభివృద్ధి చేసేందుకు ప్రయత్నిస్తున్నామని, ఈ విషయంపై సీఎం చంద్రబాబు గారితో కూడా చర్చిస్తున్నామన్నారు. ఇస్కాన్ టెంపుల్‌ను మరో చోట ప్రశాంతమైన వాతావరణంలో ఏర్పాటు చేసేలా స్థలాన్ని కూడ చూస్తామన్నారు. ఆలయానికి వచ్చే భక్తుల తాకిడి పెరిగిందని, అందుకు తగ్గట్లుగా మార్పుటు చేయాల్సి న అవసరం ఉందన్నారు. కృష్ణాష్టమి సందర్భంగా స్వామివారి ఆశీసులు ప్రజలందరిపై ఉండాలని ఆయన ఆకాంక్షి ంచారు.ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ.. నెల్లూరు ఇస్కాన్ టెంపుల్‌తో తమకు 13 ఏళ్ల అనుబంధం ఉందని, స్వామివారి ఆశీసులతో ప్రజలకు సేవల చేస్తున్నామన్నారు. శ్రీ కృష్ణుడు మనకు అందించిన అద్భుత వరం భగవద్‌గీత అని, ప్రతి ఇంట్లో పిల్లలకు భగవద్గీత చదివించడం అలవాటు చేయాలన్నారు. భగవద్గీత వద్ద మానసిక ప్రశాంత, ఆత్మస్థైర్యం సిద్ధిస్తుందన్నారు. పర్వదినం సందర్భంగా ఆలయానికి వచ్చే ప్రతి ఒక్కరికీ శ్రీ కృష్ణుడి ఆశీసులు సంపూర్ణంగా ఉంటాయని ఆమె కోరుకున్నారు. నెల్లూరు ఇస్కాన్ అధ్యక్షులు సుఖదేవ్ స్వామి మాట్లాడుతూ.. నెల్లూరు ఇస్కాన్ టెంపుల్ అభివృద్ధిలో వేమిరెడ్డి దంపతుల పాత్ర అమోఘమన్నారు. ప్రతి ఏటా స్వామివారి సేవకు ఆర్థిక సహాయం చేయడంతో పాటు అనేక విధాలుగా ఆలయానికి అండదండలు అందిస్తున్నారని చెప్పారు.

# నాగాలాండ్ గవర్నర్ లా గణేశన్ మరణం బాధాకరం

## కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** నాగాలాండ్ గవర్నర్ లాగణేషన్ మరణం బాధాకరం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ అన్నారు. శనివారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. లా గణేషన్ జీవితకాలం భారతీయ జనతా పార్టీ కోసం పనిచేశారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బీజెపి రాష్ట్ర పార్టీ ఇంచార్జ్‌గా పనిచేసి పార్టీ అభివృద్ధికి కృషి చేశారని అన్నారు. ఇటీవల నాగాలాండ్ పర్యటనలో భాగంగా లా గణేషన్ చూపిన ఆప్యాయత మరువలేనిదని అన్నారు.లా గణేషన్ మరణం పట్ల ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలియజేస్తున్నా లా గణేషన్ ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నానని అన్నారు. నాగాలాండ్ గవర్నర్ లాగణేషన్ అనారోగ్యంతో మరణించారన్న వార్త తీవ్రంగా బాధించిందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్‌రావు అన్నారు. రాజ్యసభ సభ్యులుగా, తమిళనాడు బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా, భారతీయ జనతా పార్టీ జాతీయ స్థాయిలో అనేక బాధ్యతలు నిర్వహించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర పార్టీ ఇంచార్జ్‌గా వ్యవహరించి పార్టీ అభివృద్ధికి కృషి చేసిన వ్యక్తి అన్నారు. జాతీయ భావంతో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌లో సేవలందించిన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు, నాయకులు వారితో కలిసి పార్టీ అభ్యున్నతికి పనిచేశారని అందరితో కలుపుగోలుగా ఉంటూ ఉత్సాహాన్ని కల్పించేవారు అన్నారు. తన జీవితకాలం పార్టీ కోసం, ప్రజల కోసం పనిచేసిన వ్యక్తి. లా గణేషన్ మరణం పట్ల ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలియజేస్తూ వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నానని అన్నారు.

# అమాయకులకు ఆశ చూపి శిశువులను విక్రయించాం

## సృష్టి ఫెర్టిలిటీ కేసులో నేరాన్ని అంగీకరించిన నిందితురాలు డా.నమ్రత

## సరోగసీ ప్రక్రియనే లేదని డిసిపి వెల్లడి

## బాధితుల నుంచి రూ.30 లక్షల వసూలు

## ఏజెంట్లతో అక్రమ దందాకు తెర

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** సికిందరాబాద్ సృష్టి ఫెర్టిలిటీ కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నా యి. అమాయక మహిళల ఆర్థిక పరిస్థితి ఆసరగా చేసుకొని సరోగసి పేరిట గర్భినుల శిశువులను కొనుగోలు చేసి దంపతులేని వారికి ఇచ్చినట్లు నిర్వాహకురాలు డా. నమ్రత శనివారం హైదరాబాద్ పోలీసుల ముందు నేరాన్ని అంగీకరించింది. సుమారు ఇరవై రోజు లుగా కొనసాగిస్తున్న దర్యా ప్తులో ఎన్నో



డా. నమ్రత

అక్రమాలు బయటపడ్డాయి. అయితే నేరాంగీకార పత్రంలో పలు కీలక అంశాలను పోలీసులు నమోదు చేశారు. ఇందులో ఏపీలోని విజయవాడ, విశాఖ, తెలంగాణలోని సికిందరా బాద్‌లో ఫెర్టిలిటీ సెంటర్లనే ఏర్పాటు చేశారని,సరోగసి పేరుతో పిల్లలు లేని బాధితుల రూ.30 లక్షల వరకు డబ్బులు తీసుకున్నారని పేర్కొన్నారు. అక్రమ దందాకు ఆయా నగరాల్లో పదుల సంఖ్యలో ఏజెంట్లను నియ మించుకొని పిల్లలను కొనుగోలు చేశారు. అంతేకాకుండా ఆసుపత్రికి వచ్చే గర్భిణులకు డబ్బుల ఆశచూపి శిశువుల విక్రయానికి అక్రమంగా ఒప్పందం చేసుకున్నారు. ప్రసవం తర్వాత బాలింతల నుంచి పిల్లల్ని వేరు చేసి సరోగసి ద్వారా పుట్టినట్లు నమ్మిస్తారు. దీంతో పలు పోలీసు స్టేషన్లలో తనపై కేసులు నమోదైనట్లు నమ్రత ఒప్పుకున్నట్లు డిసిపి రష్మిపెరుమాళ్ వెల్లడించారు.

**ఫిర్యాదుతో వెలుగులోకి..**

జూలై 27న సృష్టి ఆస్పత్రిపై ఓ దంపతులు ఫిర్యాదు చేయడంతో లోగుట్టు అక్రమాలు వెలుగుచూశాయి. కేసు నమోదు చేసుకొని పోలీసులు లోతుగా దర్యాప్తు చేయడంతో అమ్మతనానికి మచ్చ పడేలా డాక్టరు వ్యవహారించదనే తెలుస్తుంది. సదరు నిందితురాలైన నిర్వహాకురాలు డా. నమ్రత విశాఖలో డా.కల్యాణి, టెక్నీషియన్ చెన్నారావులతో పాటు సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రి ఎనస్తీషియన్ సదానంద్‌లను అరెస్టు చేసింది తెలిసిందే. సరోగసి పద్దతి ద్వారా పిల్లలు లేని వారికి ప్రయోజనం చేకూరుస్తామని నమ్మబలికి నమ్రత వేరే వారి శిశువులకు కొనుగోలు చేస్తున్నారనే ఆరోపణలతో నేరాన్ని అంగీకరించడంతో రాష్ట్రవ్యాప్తంగా చర్చానీయాంశమైంది. విచారణ చేపట్టిన పోలీసులు సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్‌కు సరైన అనుమతులు లేవని, సదరు హాస్పిటల్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లకు 2021లోనే గడువు తీరాయని గుర్తించారు. అంతేకాకుండా సంతానం కలగని దంపతులు సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్‌కు వెళ్లిన అనంతరం దంపతులకు డాక్టర్ నమ్రత పలుటెస్ట్‌లు నిర్వహించి ఐవీఎఫ్ సాధ్యం కాదని సరోగసీ ద్వారా బిడ్డను పొందవచ్చుని చెప్పి మోసం చేశారని డీసీపీ అన్నారు. సరోగసీ కోసం రూ.30 లక్షలు ఖర్చు అవుతుందని, విశాఖకు చెందిన ఓ దంపతులను ఒప్పించానని నమ్రత ఒప్పించినట్లు రష్మి పెరుమాళ్ తెలిపారు. ఆ దంపతుల నుంచి అండం, వీర్యం సేకరించి సరోగసీ చేస్తున్నట్లు చేస్తారని చెప్పారు. విశాఖలోని ఓ గర్భిణిని సరోగసీ మదర్ అని చూపించి మోసం చేశారన్నారు. కొన్నాళ్లు గడిచిన తర్వాత విశాఖ హాస్పిటల్‌లో ఓ బాబును పిల్లలు కావాలనుకునే దంపతులకు ఇచ్చారు. సరోగసీకి అంగీకరించిన మహిళ అదనంగా డబ్బు అడుగుతున్నట్లు చెప్పి డాక్టర్ వాటిని తీసుకున్నట్లు విచారణలో గుర్తించామని డిసిపి తెలిపారు. ఈ కేసులో డాక్టర్ నమ్రత అసలు సరోగసీ పద్దతే చేయలేదు. శిశువు వద్దనుకున్న ఓ మహిళకు రూ.90వేలను చెల్లించారు. ఆమెకు శిశువు జన్మించగానే తీసుకున్నారు. ఆ తర్వాత దంపతులకు అను మానం వచ్చి డీఎన్‌ఏ టెస్టు చేయిస్తే మ్యాచ్ కాకపోవడంతో ఆ బిడ్డ తమకు చెందినది కాదని తేలినట్లు డిసిపి రష్మి పెరుమాళ్ తెలిపారు. సృష్టి టెస్ట్ ట్యూబ్ సెంటర్ నిర్వాహకులు చాలా నిబంధనలను ఉల్లంఘించారని వివరించారు.

# శరవేగంగా కొత్త రైల్వే ట్రాక్ పనులు

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** తెలంగాణ నుంచి ఉత్తరాదికి ట్రైన్ ప్రయాణాన్ని సులభతరం చేయడానికి కాజీపేట– బల్లార్షా మార్గంలో మూడో, నాలుగో రైల్వే లైన్ల నిర్మాణం కొనసాగుతుంది. రూ.వేల కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న నిర్మాణ పనులు 88 శాతం పూర్తయ్యాయని కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు. ప్రస్తుతం రూ. వేల కోట్ల అంచనా వ్యయంతో 234 కిలోమీటర్ల పొడవైన నాలుగో లైన్ కోసం ఫైనల్ లొకేషన్ సైతం సర్వే పూర్తయిందన్నారు.ప్రయాణీకులు ఇబ్బందులు ఉండవని, ఇక సరుకు రవాణా మెరుగుపడుతుందని వివరించారు. ఉత్తరాది రాష్ట్రాలకు రైలు రవాణాకు కీలకమైన కాజీపేటబల్లార్షా మార్గంలో రైళ్ల వేగాన్ని సైతం పెంచేందుకు రైల్వేశాఖ చర్యలు తీసుకుంటోందని తెలిపారు.పనులు తుదిదశకు రాగానే..నాలుగో రైల్వే లైన్ నిర్మాణం ప్రారంభిస్తామన్నారు. అయితే మూడవ లైన్ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ. 2,063 కోట్లతో 205 కిలోమీటర్ల మార్గంలో 177 కిలోమీటర్ల పనులు ఉండగా.. తెలంగాణలో మొత్తం 159 కిలోమీటర్ల మార్గంలో 131 కిలోమీటర్ల పనులు పూర్తయ్యాయి. రేచిని రోడ్‌బెల్లంపల్లిమందమర్రి, ఆసిఫాబాద్‌సిర్పూర్ కాగజ్‌నగర్ మధ్య మిగిలిన 28 కిలోమీటర్ల పనులు వేగవంతంగా సాగుతున్నాయని చెప్పారు. అదేవిధంగా మహారాష్ట్రలో 46 కిలోమీటర్ల మార్గంలో పనులన్నీ పూర్తయ్యాయని, 80 శాతం మార్గం తెలంగాణలో ఉండగా,మిగిలినది మహారాష్ట్రలో ఉంది.అధికారులు సమగ్ర ప్రాజెక్టు నివేదిక సిద్ధం చేసి ఆగస్టులో రైల్వే బోర్డుకు సమర్పించనున్నారు. ఈ మార్గం దేశంలో ఉత్తరాదిని దక్షి ణాదితో కలిపే గ్రాండ్ ట్రంక్ రూట్‌లో భాగమని, గూడ్స్, ప్రయాణికుల రైళ్లు ఎక్కువగా తిరగడం వల్ల ఈ మార్గం రద్దీగా ఉంటుందని వెల్లడించారు. మూడో, నాలుగో లైన్లు పూర్తయితే.. గూడ్స్ బండ్లకు ప్రత్యేక ట్రాక్ అందుబాటులోకి వస్తుంది. ముఖ్యంగా సికింద్రాబాద్ నుంచి ఢిల్లీ, పాట్నా, లక్నో వంటి ప్రధాన నగరాలకు బొగ్గు, సిమెంట్ వంటి సరుకుల రవాణా కూడా వేగవంతమవుతుంది.

# ప్రత్యేక రైళ్లలో తేదీలు మార్పు

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** సికిందరాబాద్ రైల్వే స్టేషన్‌లో పలు అభివృద్ధి పనుల కారణంగా పలు రైళ్లు చర్లపల్లి, నాంపల్లి, కాచిగూడ స్టేషన్ల నుంచి బయలుదేరుతాయి. అయితే వీటిలో ప్రయాణికుల రద్దీ దృష్ట్యా పలు వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైళ్లను కూడా ఉన్నాయని దక్షి ణ మధ్య రైల్వే శాఖ వెల్లడిం చింది. అయితే చర్లపల్లి నుంచి నడిచే పలు వీక్లీ స్పెషల్ ట్రైన్స్ పొడిగిం చినట్లు పేర్కొన్నారు. కొన్నిరైళ్లను తాత్కాలికంగా ఇతర స్టేషన్ల నుంచి నడుపు తున్నారు. చర్లపల్లి నుంచి కాకినాడ టౌన్ వరకు వెళ్లే ప్రత్యేక రైలు సెప్టెంబర్ 2వ తేదీ వరకు ప్రతి శుక్రవారం నడుస్తుంది. అదేవిధంగా కాకినాడ టౌన్‌చర్లపల్లి (07032) ప్రత్యేక రైలు సెప్టెంబర్31 వరకు ప్రతి ఆదివారం కొన సాగుతుంది. ఇక నాందేడ్‌తిరుపతి (07015) ప్రత్యేక రైలు 2026 మార్చి 28 వరకు ప్రతి శనివారం, తిరుపతినాందేడ్ (07016) ప్రత్యేక రైలు 2026 మార్చి 29 వరకు ప్రతిఆదివారం స్పెషల్ రాకపోకలు సాగిస్తాయని వివ రించారు. అమృత్‌భారత్ పథకం కింద సికిందరాబాద్ రైల్వేస్టేషన్‌లో అత్యా ధునిక సౌకర్యాల ఏర్పాటుకై నిర్మాణ పనులు జరుగుతున్నాయని, పనులు పూర్తికాగానే రైళ్లు యథావిధిగా నడుస్తాయని అధికారులు స్పష్టం చేశారు.

# అన్నదాతకు కూలీల టెర్రర్

## భారీగా పెరిగిన రేట్లు

## వరి, పత్తి పంటలకు కూలీల కష్టాలు

## ఇతర రాష్ట్రాల నుండి తీసుకొస్తున్న రైతులు

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** తెలంగాణలో ప్రస్తుత వానాకాలం సీజను ముమ్మరంగా కొనసాగుతున్న నేపథ్యంలో రైతులు కూలీల కొరతను ఎదుర్కొంటున్నారు. ఏటా సాగు విస్తీర్ణం పెరుగుతుండగా, అందుకు అనుగుణంగా కూలీలు లేక వ్యవసాయ పనులకు తీవ్ర అవాంతరాలు కలుగుతున్నాయి. ప్రధానంగా వరి, పత్తి వంటి ప్రధాన పంటలకు నాట్లు వేసే సమయంలో కూలీల కొరత అన్నదాతలను వేధిస్తోంది. గతంలో రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ పనులకు ఒక జిల్లా నుండి మరొక జిల్లాలకు కూలీలు వచ్చే వారు. ఇప్పుడా పరిస్థితి లేదు. వ్యవసాయ పనులకు బదులుగా ప్రత్యమ్నాయ పనులు చూసుకోవడంతో కూలీల సమస్య రానురాను తీవ్రతరం అవుతోంది. దీంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో ఇతర రాష్ట్రాల నుండి కూలీలను తీసుకువచ్చి సాగు చేస్తున్నారు. మెట్ట తదితర ప్రాంతాల్లో వర్షాలు కురియడంతో నేలలు తడిశాయి. ఈ సమయంలో పత్తి విత్తనాలు నాటితే మొలకలు బాగా వచ్చి పంట ఏపుగా పెరుగుతుందని భావిస్తున్న రైతులు అందుకు అనుగుణంగా పనుల్లో నిమగ్నమయ్యారు. పత్తి విత్తనాలు నాటేందుకు ఒకటి రెండు చోట్ల యంత్రాలు అందుబాటులో ఉన్నా 75 శాతం మంది రైతులు తప్పనిసరిగా కూలీల మీదే ఆధారపడాల్సిన పరిస్థితి తప్పనిసరి అయ్యింది. ఈ పరిస్థితుల్లో కూలీలు దొరకక పోవడంతో నేల తడిగా ఉన్న సమయంలోనే విత్తనాలు నాటకపోవడం వల్ల పంటల దిగుబడులుతగ్గే అవకాశం ఉందని రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. మరోపక్క వరి నాట్లు వేసేందుకు అవసరమైన యంత్రాలు లేకపోగా, వాటి ధరలు భాగా పెంచేయడంతో సన్న, చిన్నకారు రైతులతోపాటు, మధ్యతరగతి రైతాంగానికి అందుబాటులో లేకుండా పోయాయి. ట్రాక్టర్లు తదితర వ్యవసాయ పరికరాల ధరలు 20 నుండి 100 శాతం పెరగడంతో రైతులకు సాగు చేయడం తలకు మించిన భారంగా పరిణమించింది. నారుమడి, పొలం దున్నడానికి 8,500 రూపాయలు, చదును చేయడం, వేయడం 2,500 రూపాయలు, గట్లు చెక్కడం, పెట్టడానికి 1,600 రూపాయలు, వరి నాట్లకు 5,500 రూపాయల చొప్పున వసూలు చేస్తుండడంతో సామాన్య రైతులకు అందుబాటులో లేకుండా పోయాయి. పలు జిల్లాల రైతులు ఉత్తరప్రదేశ్, బీహార్, కర్నాటక, మహా రాష్ట్ర, చత్తీస్‌గఢ్ తదితర రాష్ట్రాల నుండి కూలీలను తీసుకొస్తున్నారు. కూలీల కొరత ఏర్పడడంతో కూలీ ధరలు పెంచేశారు. రోజు 800 రూపాయలకు పైగా ఇస్తేనే కాని కూలీలు రావడం లేదు.

# పోలవరం కాఫర్‌డ్యామ్ స్వల్ప కుంగుబాటు

## పది అడుగుల వెడల్పు ఎనిమిది అడుగుల లోతు చిన్నగోతి

**హైదరాబాద్, ఆగస్టు 16,ప్రభాతవార్త:** పోలవరం ప్రాజెక్టులో ఎగువ కాఫర్ డ్యాం ఎడమ వైపు ఎగువన స్వల్పంగా కూలిపోవడం నీటిపారుదల శాఖ అధికారులు గర్తించారు .పోలవరం ప్రాజెక్టు కాఫర్ డ్యాం వద్ద మట్టి కుంగడంతో ఎన్‌డిఎస్‌ఎ కేంద్రప్రభుత్వం సౌజన్యంతో ఆంధ్రప్రదేశ్‌లో నిర్మిస్తున్న పోలవరం డ్యాంభద్రతపై చర్చకు దారితీసింది. సిడబ్ల్యుసి అధికారి చంద్రశేఖర్ అయ్యర్ నేతృత్వంలో పోలవరండ్యాం కోసం నిర్మించిన నిర్మాణాలు గతంలో కొట్టుకు పోయి భారీగా ఆర్థిక నష్టం కలిగింది.ప్రస్తుతం 10 అడుగుల వెడల్పు. 7 నుంచి 8 అడుగుల లోతున చిన్నగోతి ఏర్పడింది. శుక్రవారం ఉదయం దీన్ని గుర్తించిన అధికారులు యుద్ధప్రాతిపదికన ఆ ప్రాంతాన్ని పటిష్ఠపరిచే పనులు పూర్తిచేశారు. ప్రస్తుతం పోలవరం వద్ద గోదావరి నీటిమట్టం +28 మీటర్ల వద్ద ఉంది. పైగా ఎగువనే నిర్మాణంలో వాడిన మెటీరియల్ మట్టి పడిపోయింది తప్ప దిగువ నుంచి ఎలాంటి సమస్య లేదు. దిగువన ఇప్పటికే బట్రస్ డ్యాం నిర్మాణం పూర్తి చేసినందువల్ల ఎగువ కాఫర్ డ్యాం కట్టడానికి వచ్చిన సమస్య ఏమీ లేదని జలవనరుల శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ నరసింహమూర్తి తెలిపారు. ఆయనతో పాటు పోలవరం ఎస్‌ఈ రామచంద్రరావు ఆ ప్రాంతాన్ని సందర్శించినారు. మట్టి మెటిరియల్ జారినంత మేర పటిష్ఠపరిచే పనులు చేయించారు. ప్రధాన జలాశయం నిర్మాణమయ్యేలోపు నీటిని మళ్లించేందుకు వీలుగా నిర్మించిన తాత్కాలిక కట్టడమే ఇది. ఎగువ కాఫర్ డ్యాం కడుతారు. దీనికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకే విదేశీ నిపుణుల బృందం సిఫార్సు మేరకు బట్రస్ డ్యాం నిర్మించారు. ఎగువ కాఫర్ డ్యాం పైనుంచి పోశమ్మ గండి వైపు (అల్లూరి సీతారామరాజు జిల్లా) నుంచి వాహనాలు కూడా ప్రయాణిస్తున్నాయి. 2022 ఆగస్టులో గోదావరికి భారీ వరదలు వచ్చాయి. అప్పట్లో మరింత వరద పెరుగుతుందేమోనన్న ఉద్దేశంతో ఎగువ కాఫర్ డ్యాం వెడల్పు 9 మీటర్లు ఉండేలా,ఎత్తు మరో 2 మీటర్ల మేర పటిష్ఠం చేశారు. అలా పైన పెంచిన ప్రాంతంలో మాత్రమే ఇప్పుడు కొద్దిగా జారిందని అధికారులు వివరించారు. మళ్లీ వాహనాల రాకపోకలు కూడా ప్రారంభమయ్యాయని, సమస్య ఏమీ లేదని తెలిపారు. నిరంతరం పర్యవేక్షణ ఏర్పాటు చేశామని వెల్లడించారు.

# వాజపేయి పాలన దేశానికి స్వర్ణయుగం



శనివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మాజీ ప్రధాని వాజపేయి వర్థంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు తదితరులు

## బిజెపి కార్యకర్తతోపాటు అంతా ఆయన అడుగుజాడల్లో నడవాలి

## పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** మాజీ ప్రధాని వాజపేయి పాలన భారతదేశ చరిత్రలో స్వర్ణ యుగమని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు అన్నారు. శనివారం అటల్ బిహారీ వాజ పేయి వర్థంతి సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యా లయంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు వాజపేయి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. కాసం వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల రామచంద్రా రెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు డా. ఎస్. ప్రకాష్ రెడ్డి, మాధవి, సీనియర్ నాయకుడు మర్రి శశిధర్ రెడ్డితో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు మాట్లాడుతూ అటల్ బిహారీ వాజపేయి ఒకసారి 13 రోజులు, మరోసారి 13 నెలలు, తర్వాత నాలుగున్నర సంవత్సరాలు ప్రధానమంత్రిగా పనిచేశారన్నారు. ఆయన నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలో అగ్రస్థానంలో నిలిచిందని అన్నారు. ఆర్థికంగా కూడా దేశాన్ని ముందుకు తీసుకెళ్లడంలో ఆయన పాలన ఒక నిదర్శనంగా పేర్కొన్నారు. గ్రామీణ సడక్ యోజన, ప్రధాన మంత్రి స్వర్ణ చతుర్భుజ ప్రాజెక్ట్ ద్వారా జాతీయ రహదారులు, ఎయిర్ పోర్టులు వంటి అనేక మౌలిక వసతుల నిర్మాణాలు జరిగాయని, ఫోక్రాన్ అణు పరీక్షలు నిర్వహించిన సమయంలో ప్రపంచంలోని అనేక దేశాలు భారత్‌పై ఆంక్షలు విధించినప్పటికీ వాజ పేయి నాయకత్వంలోని ప్రభుత్వం ఏమాత్రం వెనుకడుగు వేయకుండా దేశాన్ని ఆర్థికంగా ముందుకు నడిపించారన్నారు. బియ్యం, గోధుమల వంటి ముఖ్యమైన ధాన్యాల సరఫరా, ఎగుమతి వ్యవస్థలో మార్పులు ఆయన పాలనలోనే చోటుచేసుకున్నాయి.వాజపేయి జయంతిని ప్రతి సంవత్సరం భారత ప్రభుత్వం, బిజెపి "గుడ్ గవర్నెన్స్ డే"గా నిర్వహిస్తుందని, వాజపేయి స్వయంసేవక్ సంఘ్ ప్రచారకుడిగా తన జీవితం ప్రారంభించి, ఆర్‌ఎస్‌ఎస్ నుంచి భారతీయ జనతా పార్టీలో చేరి దేశ ప్రధానిగా కావడం ఆయన అసామాన్య వ్యక్తిత్వానికి నిదర్శనం అన్నారు. అలాంటి గొప్ప వ్యక్తులను తీర్చిదిద్దిన ఆర్‌ఎస్‌ఎస్‌కు మనమంతా రుణపడి ఉన్నామని, వాజపేయి లాంటి మహనీయులను దేశానికి అందించిన ఆర్‌ఎస్‌ఎస్, ప్రస్తుత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ లాంటి నాయకులను కూడా తీర్చిదిద్దిందని అన్నారు. రహదారుల నిర్మాణం ద్వారా దేశాన్ని అభివృద్ధి దిశగా పరుగులు పెట్టించిన వాజపేయి ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన దార్శనిక నాయకుడని, కొందరు ఆర్‌ఎస్‌ఎస్‌పై తప్పుగా మాట్లాడు తున్నారు. కానీ ఆర్‌ఎస్‌ఎస్ భారతదేశంలో పుట్టిన, భారతదేశం కోసం పుట్టిన సంస్థ అన్నారు. విమర్శకుల్లా చైనా, పాకిస్థాన్ ప్రయోజ నాల కోసం మాట్లాడే పార్టీ కాదన్నారు. పేదలకు ఇండ్లు కల్పించాలనే సంకల్పంతో వాజపేయి గారు వాంబే అనే పథకాన్ని ప్రారంభించారు. అప్పట్లో దత్తాత్రేయ పార్లమెంట్ సభ్యులుగా ఉండగా, ఈ పథకం కింద అనేక మంది పేదలకు ఇండ్లు నిర్మించి ఇచ్చారు.

ఇప్పటికీ వారు ఆ ఇళ్లలో నివసిస్తూ లబ్ది పొందుతున్నారు. కానీ బిఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీలు అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచిపోయారన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజున సిఎం రేవంత్ రెడ్డి అబద్ధపు వాగ్దానాలతో ప్రజలను మభ్యపెట్టారు. రూ.22,500 కోట్లు కేటాయించి ఇండ్లు నిర్మిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇండ్లు కడతామని హామీ ఇచ్చిందని, కానీ 19 నెలలు గడిచినా ఇప్పటి వరకు ఇండ్లు ఇచ్చిన దాఖలాల్లేవు. నిజమైన పేదలకు ఇండ్లు ఇవ్వకుండా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు మాత్రమే డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు కేటాయించే ప్రయత్నం జరుగుతోంది. దీని వలన అర్హులైన పేదలు మోసపోతున్నారన్నారు. అటల్ బిహారీ వాజపేయి ఆదర్శపురుషుడని, ఆయన పాలన మనకు స్ఫూర్తి అన్నారు. మార్గదర్శనం. బిజెపి కార్యకర్తలు మాత్రమే కాకుండా, ప్రతి పౌరుడు, ప్రతి రాజకీయ నాయకుడు కూడా ఆయన ఆశయబాటలో నడవడానికి కృషి చేయాలని కోరుతున్నానని అన్నారు.

# కిస్త్‌వాడ్ క్లౌడ్‌బరస్ట్ భయానక ఘటన విడియో సోషల్ మీడియాలో వైరల్

## మేఘ విస్ఫోటనం ఇంత భయానకంగా ఉంటుందా?

## ఆందోళనతో యాత్రికులు వాహనాలను వదిలి పరుగులు

**హైదరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త:** జమ్మూ కాశ్మీర్‌లోని కిస్త్‌వాడ్ జిల్లా చిషోటి గ్రామంలో గురువారం ఉదయం పెనువిధ్వంసానికి కారణ మైన భారీ మేఘ విస్ఫోటనం (క్లౌడ్ బరస్ట్) తాలుకు వీడియో తాజాగా వెలుగులోకి వచ్చింది. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఈ వీడియోలో క్లౌడ్ బరస్ట్ సంభవించిన సమయంలో తలెత్తిన పరిస్థితులు, అక్కడికి సమీపంలో గల మచ్చైల్ మాత ఆలయానికి వచ్చిన భక్తులు తమ వాహనాలను వదిలి చెల్లాచెదురుగా పారిపోతుం డడం స్పష్టంగా వుంది. క్లౌడ్ బరస్ట్ సమయంలో చిషోటి గ్రామంలో సుమారు వెయ్యి మంది వరకు యాత్రికులు, గ్రామస్తులు ఉండగా ఈ సమ యంలో ఒక్కసారిగా విరుచుకుపడ్డ వరదల వల్ల ఇళ్లతో పాటు తాత్కాలిక నిర్మాణాలు, వాహనాలు కొట్టుకుపోయాయి. ఈ ఘటనలో 60 మందికి పైగా మరణించగా వంద మందికి పైగా గల్లంతయ్యారు. మరో 200 మంది వరకు గాయపడ్డారు. ఒక్కసారిగా పోటెత్తిన వరద ఉధృతి కారణంగా అక్కడ వున్న యాత్రికులు, గ్రామస్తులు ప్రాణాలు కాపాడుకోవడానికి హాహాకారాలు చేయడం, భయంతో అరుస్తూ పరుగెత్త డం విడియోలో స్పష్టంగా కపిపించింది. ఇదే విడియోలో వరద ఉధృతి మరింత దగ్గరగా రావడం కనిపించింది. నదులు, వాగులు, ఉప్పొంగి ప్రవ హిస్తూ పలు నిర్మాణాలను, చెట్లను పెకిలించుకు పోవడం కనిపించింది. వరద నీటి ధాటికి బండరాళ్లు, చెట్లు కొట్టుకుపోగా వాటి కింద అనేక మంది కూరుకుపోయి వుంటారని స్థానికులు చెబుతున్నారు. మృతుల్లో భద్రతా బలగాలకు చెందిన వారు కూడా వున్నారు. జమ్మూ కాశ్మీర్‌కు చెందిన అవు ట్‌లెట్ జమ్మూ లింక్స్ ఈ వీడియో పోస్ట్ చేసింది. వరద ప్రారం భమైన తరువాత నిలిపివున్న వాహనాల్లో కొన్ని ఒక్కసారిగా నీటిలో మునిగి పోవడం, మరికొన్ని కొట్టుకు పోవడం ఈ వీడియోలో కనిపించింది.

కాగా శిధిలాల్లో చిక్కుకుపోయిన వారిని ఆసుపత్రికి తరలించగా వీరిలో 40 మంది పరిస్థితి తీవ్రంగా వుందని వైద్యులు తెలిపారు.

# సెప్టెంబరు 15లోగా చేపపిల్లల పంపిణీ

## సర్కార్ గ్రీన్ సిగ్నల్

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** మత్స్యకారులకు ఆర్థికంగా చేయూత ఇచ్చేందుకు ఉచితంగా చేపపిల్లల పంపిణీకి ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు నెలాఖరులోగా టెండర్లు పూ ర్తి చేసి, సెప్టెంబరు 15లోగా చేప పిల్లల పంపిణీ ప్రక్రియను పూర్తిచేయాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీచేశారు. దీంతో అధికారులు 2025-26 సంవత్సరం కోసం ఉచిత చేపపిల్లల పంపిణీకి షెడ్యూల్ ప్రకటించారు. ఈ నెల 18 నుంచి 30 వరకు టెండర్లు స్వీకరించనున్నట్టు తెలిపారు. తాజాగా కురుస్తున్న వర్షాలతో చెరువులు, కుంటల్లోకి నీరు చేరుతోంది. ఈ నేపథ్యంలో చేపపిల్లల పంపిణీకి ప్రభుత్వం ఆమోదముద్ర వేసింది. దీంతో చేప పిల్లల పంపిణీకి అధికారులు కార్యాచరణ రూపొందిస్తున్నారు. వారంలో రోజుల్లోగా సాగునీటి శాఖల నివేదిక మేరకు జిల్లాలోని చెరువుల్లో నీటి సామర్థ్యాన్ని బట్టి చేప పిల్లలు పంపిణీచేయనున్నారు. మత్స్యకారులకు ప్రభుత్వం ఏటా ఉచితంగా చేపపిల్లలను పంపిణీ చేస్తోంది. ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరంలోనూ చేప పిల్లల పంపిణీకి మత్స్య శాఖ అధికారులు ప్రణాళికను రూపొందించారు. రాష్ట్రంలోని మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల పరిధిలోని చెరువులు, జలాశయాల్లో చేపపిల్లలను వదలాల్సి ఉన్న నేపథ్యంలో అధికారయంత్రాంగం అందుకు సమాయుత్తమవుతోంది. మరోపక్క పాత బకాయిలు ఇప్పిస్తేనే చేప పిల్లలు సరఫరా చేస్తామని వ్యాపారవర్గాలు స్పష్టం చేస్తున్నాయి.

17-8pgCheli 9.qxd:17-8pgCheli 9.qxd 1/1/02 5:59 AM Page 1



# వానాకాలం ఆనందంగా !



**వానాకాలం.. వ్యాధుల కాలం కూడా. వర్షాకాలాన్ని ఆస్వాదించాలంటే ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి.** వైరస్‌లూ ఇతర రకాల సూక్ష్మక్రిములవల్ల ఇంట్లో చిన్న, పెద్ద అందరికీ ఆరోగ్య సమస్యలు వస్తాయి. ఇంటిల్లిపాది ఆరోగ్యాన్ని కాపాడ్డానికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలంటే..

వర్షాకాలం నీటి వనరులు కలుషితమవుతాయి. కాబట్టి నీటిద్వారా వచ్చే వ్యాధుల బారిన పడే ముప్పు ఎక్కువ. దీనివల్ల జ్వరంలాంటి సమస్యలూ వస్తాయి. నీటిని మరిగించి తాగడం మర్చిపోవద్దు. బయటకు వెళ్లినప్పుడూ వెంట మంచినీటిని తీసుకువెళ్లలి.

- వాతావరణం చల్లగా ఉందంటే.. వేడివేడిగా ఏదైనా తినాలనిపిస్తుంది. ఈ సమయంలో బయట ఆహారాన్ని అస్సలు తినొద్దు. బహిరంగంగా ఉంచే ఆహార పదార్థాలమీద చెడు బ్యాక్టీరియా పెద్ద మొత్తంలో చేరుతుంది. అవి తింటే అంటువ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది.
- దోమల సంతానోత్పత్తికి ఇది అనుకూల సమయం. ఇంట్లో మూతలు లేని నీటి నిల్వవలు, ఇంటి చుట్టూ నీటి గుంతలు లేకుండా చేసుకోవాలి.
- పండ్లు, కూరగాయలపై ఈ సీజన్లో వివిధ రకాల సూక్ష్మక్రీములు వృద్ధి చెందుతాయి. కాబట్టి ఇంటికి తెచ్చిన వాటిని మంచినీటతో లేదంటే గోరువెచ్చని నీటితో ఉప్పువేసి శుభ్రపరిచి తీసుకోండి.
- ఫ్లూ, జలుబు నుంచి రక్షించుకోవాలంటే 7-8 గంటలు నిద్రపోవాలి.
- వర్షం అనగానే వ్యాయామానికి బై చెప్పేస్తారు. కానీ వాకింగ్, స్కిప్పింగ్, యోగా, సైక్లింగ్.. మీకు ఏది వీలుటే అది చేయడం మర్చిపోవద్దు. వ్యాయామంతో రోగనిరోధక శక్తి పెరుగుతుంది.
- బయట నుంచి వచ్చిన ప్రతిసారీ, భోజనానికి ముందు సబ్బుతో చేతులు తప్పనిసరిగా కడుక్కోవాలి.
- బయటకు వెళ్లినప్పుడు రోజూ తడిచి అనారోగ్యానికి గురికాకుండా జాగ్రత్తపడాలి. గొడుగు లేదా రెయిన్‌కోట్ వేసుకోవడం మర్చిపోవద్దు. *

# దేశ రక్షణలో మహిళలు

**నేడు మనమంతా స్వేచ్ఛగా జీవిస్తున్నమంటే దాని వెనక మహిళల పాత్రా ఎక్కువే. తండ్రి, భర్త, కొడుకుల్ని ఉద్యమంలోకి పంపించడమే కాదు, మేము సైతం అన్నారు పోరాటాలు చేసి, లాఠీ దెబ్బలూ తిన్నారు, జైలుశిక్షలూ అనుభవించారు.**

**ఉయ్యాల నుంచే దేశభక్తి: కర్నల్ సోఫియా ఖురేషి ..**

వీరుల కుటుంబం కర్నల్ సోఫియా ఖురేషిది గుజరాత్‌కు చెందిన ఈమె పూర్వికులు ఝాన్సీ లక్ష్మీ   ్మబాయితో కలిసి యుద్ధం చేశారు, తాతలూ, తండ్రులూ సైన్యంలో పనిచేసినవారే. దీనితో 'పసితనం నుంచీ జోలపాటలు ఎరుగను. దేశంకోసం పోరాడిన వారి ధైర్యసాహసాలు, వాళ్ల దేశభక్తినే కథలుగా విన్నా. అందుకే ఆర్మీ యూనిఫామ్ ధరించాలని కలలుగన్నా' అంటారు సోఫియా. కానీ అప్పటికి ఆర్మీలోకి అమ్మాయిలకు ప్రవేశం లేదు. దీనితో రక్షణ రంగానికి సాయపడొచ్చని డిఫెన్స్ రిసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ (డీఆర్డీఓ)లో చేరారు. పరిస్థితులు మారి, ఆర్మీలో అమ్మాయిలకి అవకాశమిచ్చాక తన కలల సర్వీసులోకి అడుగుపెట్టారు. 26ఏళ్లుగా సేవలందిస్తున్నారు. ప్రస్తుతం భారత ఆర్మీకి కీలక కంబాట్ విభాగమైన కార్ప్స్ ఆఫ్ సిగ్నల్స్‌ని నడిపిస్తున్న ఈమె తిరుగుబాట్లు, తీవ్రవాదులకు వ్యతిరేకంగా బృందాలను నడిపించారు. ఐరాస పీస్ మిషన్‌లో భాగంగా ౖకాంగోలో విధులు నిర్వర్తిస్తున్నప్పుడు... తప్పిపోయిన ఆరేళ్లమ్మాయిని తల్లి దండ్రుల దగ్గరికి చేర్చారు. వాళ్ళు కృతజ్ఞతతో తరువాత ఆ చిన్నారి పేరును 'సోఫియా'గా మార్చారట. దాన్ని తన కెరియర్లో మర్చిపోలేని సంఘటనగా చెబుతారామె. తరవాత 'ఆపరేషన్ సిందూర్కి బ్రీఫింగ్ ఇవ్వడాన్నీ మర్చిపోలేనంటారు.



2016లో పుణె వేదికగా భారత్ ఎక్సర్‌సైజ్ 18' పేరుతో మల్టీ నేషనల్ మిలిటరీ ఎక్సర్‌సైజ్‌కి ఆతిథ్యమిచ్చింది. దానిలో 18 దేశాలు పాల్గొంటే... భారత ఆర్మీలో మాత్రమే బృందానికి నాయకురాలున్నారు. అలా నిలిచిన ఏకైక మహిళగా చరిత్ర సృష్టించారు సోఫియా. వివిధ దేశాలూ పాల్గొనే ప్రపంచంలోనే అతిపెద్ద ఫీల్డ్ ట్రైనింగ్ ఎక్సర్సైజ్‌లోనూ బృందాలకు నాయకత్వం వహించిన అతికొద్దిమంది ఆఫీసర్లలో కర్నల్ సోఫియా ఒకరు. 'కలలు కనండి. వాటిని నిజం అంతే ధైర్యంగా చేయండి... మన దేశ భవిత మీ చేతుల్లోనే ఉంది' అంటూ యవతకు పిలుపునిస్తున్నారు సోఫియా.

**యూనిఫామ్‌పై మనసు పడి : కెప్టెన్ ఒజస్వితా శ్రీ**



నచ్చిన పాటలకు నృత్యం చేయడం, దూరాలు పరుగెత్తడం, సైక్లింగ్ ట్రిప్‌లు, స్కూబా డైవింగ్.. మామూలు అమ్మాయిలకు ఉండే వ్యాపకాలే ఇవి. ఒకప్పుడు కెప్టెన్ ఒజస్విత కూడా ఇలాగే ఉండేవారు. అలాంటి తను ఆర్మీలోకి అడుగు పెట్టడానికి యూనిఫామే కారణం అంటారామె. తనది పట్నా. నాన్న ప్రభుత్వోద్యోగి, అమ్మ గృహిణి. ఆర్మీ నేపథ్యమేమీ లేదు. కానీ ఎన్‌సిసి క్యాడెట్. కాలేజీలో ఎన్‌సిసి యూనియన్‌కి లీడర్‌గానూ వ్యవహరించారు. ఇవే ఆమెను ఆర్మీవైపు వెళ్లేలా చేశాయి. పొలిటికల్ సైన్స్‌లో డిగ్రీ పూర్తయ్యాక 2019లో కార్ప్స్ ఆఫ్ ఆర్మీ ఎయిర్ డిఫెన్స్‌లో చేరారు. కాశ్మీర్‌లో క్విక్ రియాక్షన్ టీం (టీమ్‌క్యూఆర్టీ) ఆఫీసర్‌గా సేవలందించక కఠినమైన పారా ప్రొబేషన్ ట్రైనింగ్‌లో ఉంది. ప్రతిష్టాత్మక అవార్డునూ అందుకున్నారు. ప్రస్తుతం ప్యారాచూట్ ఎయిర్ డిఫెన్స్ యూనిట్‌లో పనిచేస్తున్నారు. దాడుల సమయంలో శత్రు దేశాల డ్రోన్లు, హెలికాప్టర్లు, ఫైటర్ ఏర్ క్రాఫ్ట్ వంటి ఏరియల్ ప్రమాదాలను పసిగట్టి, వాటి నుంచి ప్రజలకు, ఆస్తులకు రక్షణ కల్పించడం ఆమె విధులు. 'కంబాట్ దుస్తుల్లో 100కి.మీ. ఎండ్యూరెన్స్ రన్, లద్దాఖ్‌లో 15 వేల అడుగుల ఎత్తులో 96 గంటల పహారా... అదీ కఠినమైన వాతావరణ పరిస్థితుల్లో! కానీ దేశ రక్షణముందు అన్నీ చిన్నవిగా కనిపిస్తాయి. ఏర్‌క్రాఫ్ట్ ద్వారం వద్ద దూ నిలబడి పదివేల అడుగుల ఎత్తునుంచి దూకడానికీ చాలా ధైర్యం కావాలి. ప్యారాచూట్ దళంలోని అతితక్కువ మంది మహిళల్లో ఒకరిని చాలా వరకు బృందాల్లో ఏకైక మహిళను. తోటివారితో సమానంగా సాగాలన్న కసితో ముందడుగు వేసేదాన్ని. తోటి సభ్యులు తమ కూతుళ్లను నాలా తయారు చేయాలని చెప్పడం నా సామర్థ్యానికీ, అంకితభావానికీ నిదర్శనంగా భావిస్తున్నా'నసే కెప్టెన్ ఒజస్విత... 'మీరు తీసుకునే నిర్ణయాలకు బాధ్యత వహించండి. ఎంతమంది నిందిసునతన్నా పట్టించుకోవద్దు. మధ్యలో ఆపొద్దు. మీరు నమ్మిన మార్గంలో గెలిచి, అవతలివాళ్లను తప్పని నిరూపించండి' అని సలహానిస్తారు.

**ఆర్మీ అధికారిణి కావాలని: ఫ్లయింగ్ ఆఫీసర్ తనుష్కా సింగ్..** భూమిపై ఉన్న టార్గెట్లను ధ్వంసం చేయడానికి యుద్ధభూమిలోకి దూసుకువెళ్లి మిషన్ పూర్తి చేయడానికి.. రహస్యంగా శత్రు దేశాలు సేకరించడానికి వెబ్‌సైట్ ఫైటర్ జెట్లలో జాగ్వార్ స్క్వాడ్రన్ ఒకటి. 1979లో వాయుసేనలో భాగమైన ఈ జెట్... యుద్ధ వాతావరణంలో ఇప్పటికీ ప్రథమ ఎంపిక. అయితే అప్పట్నుంచి దీన్ని నడిపినవారిలో పురుషులే ఎక్కువ. అలాంటి వ్యూహాత్మకమైన, కచ్చితమైన వైమానిక దాడులకు పేరొందిన జాగ్వార్‌ను నడిపే స్వాధీనం చేసుకున్నారు తనుష్కా సింగ్. అంతేకాదు, వాయుసేనలో ఈ బాధ్యతల్ని తీసుకున్న మొదటి మహిళ కూడా ఇదే. తనుష్క పుట్టింది ఉత్తరప్రదేశ్. పెరిగింది, చదువుకున్నది అంతా మంగళూరులోనే. ఈమె తండ్రి మాజీ లెఫ్టినెంట్ కల్నల్ అజయ్ ప్రతాప్ సింగ్ తాత ఆర్మీ మాజీ కెప్టెన్ దేవేంద్ర బహదూర్ సింగ్. మిలిటరీ నేపథ్యం వల్లే తనుష్క కూడా ఆర్మీ అధికారిణి కావాలని కలలు కన్నారు. అందుకు అనుగుణంగానే ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. మణిపాల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్‌లో బీటెక్ పూర్తిచేసి, ఆర్మీలో చేరేందుకు సిద్ధమవుతున్న సమయంలో... వాయు సేనలో మహిళలకు అవకాశాలు ఉన్నట్లు తెలుసుకున్నారు తనుష్క తండ్రి సలహాతో ప్రయత్నించి, శిక్షణకు ఎంపికయ్యారు. షార్ట్ సర్వీస్ కమీషన్‌లో ఉత్తీర్ణురాలై దుండిగల్ ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో 18 నెలలు శిక్షణ తీసుకున్నారు. తర్వాత హాక్ ఎమ్కే 132 ఎయిర్ క్రాఫ్ట్ నడపడంలో స్పెషలైజేషన్ చేసి... జాగ్వార్కు ఫైటర్ పైలెట్ అయ్యే అవకాశాన్ని దక్కించుకున్నారు. *



# మీది ఉంగరాల జుట్టా ?

**ఉంగరాల జుట్టు నలుగురిలో మనల్ని ప్రత్యేకంగా నిలుపుతుంది. హడావుడిగా** బయటకెళ్లేటప్పుడు చిన్న క్లిప్‌తోనే సహజసిద్ధమైన లుక్‌ని తెచ్చుకోవచ్చు. ఇలా ప్రయోజనాలెన్నో ఉన్నా చినుకుల్లో తడిచినప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. లేదంటే పలు సమస్యలెదురై శిరోజాలు సహజ అందాన్ని కోల్పోతాయి. చినుకుల ప్రభావంతో శిరోజాలు తేమను కోల్పోతాయి. దీన్ని తిరిగి పొందాలంటే గోరువెచ్చని కొబ్బరి, ఆలివ్ నూనెల మిశ్రమంతో మసాజ్ చేయాలి. ఆ తర్వాత తలస్నానం చేస్తే జుట్టుని మృదువుగా ఉంచుకోవచ్చు.



- తలపై చేరిన దుమ్ముతో వర్షపునీరు కలిసి మాడుపై చుండ్రుగా మారుతుంది. దీంతో శిరోజాలు రాలే సమస్య మొదలవుతుంది. క్లెన్సింగ్‌తో ఈ సమస్యను నివారించొచ్చు. దీన్నే హెయిర్ డిటాక్స్ అనొచ్చు. మూడొంతుల గోరువెచ్చని నీటికి ఒకవంతు బేకింగ్‌సోడా కలిపి మాడుకు రాసి మృదువుగా మసాజ్ చేసి, తలస్నానం చేస్తే చాలు. క్లెన్సింగ్ అవుతుంది. జుట్టూ పొడిబారదు.
- తలస్నానం తర్వాత రెండు చెంచాల తేనె, నాలుగు చెంచాల ఆలివ్‌నూనె కలిపిన మిశ్రమాన్ని తలకు పట్టించి, 20 నిమిషాల తర్వాత షాంపూతో తిరిగి తలను శుభ్రపరిస్తే చాలు. శిరోజాలకు పోషకాలు అందుతాయి. పొడిబారకుండా, మృదువుగా ఉంటాయి.
- వేడి ఎక్కువగా ఉన్న నీటితో తలస్నానం చేస్తే శిరోజాల్లో తేమ దూరమై నిర్జీవంగా మారుతుంది. బదులుగా గోరువెచ్చని నీటి స్నానంన మంచిది. *

## దానిమ్మ జ్యూస్ కోసం..

ఎర్రటి దానిమ్మ గింజలు చూడ్డానికి భలే ఆకర్షణీయంగా ఉంటాయి కదా. తినడానికి రుచిగానూ ఉంటాయి. కానీ బలుచుకుని తినాలంటేనే ఎక్కడలేని నీరసం ముంచు కొస్తుంది. పోనీ మిక్సీలో వేసి జ్యూస్ తీసుకోవాలంటే జార్ సిద్ధం చేసుకోవాలి. సమయానికి కరెంటు లేకపోతే మరో ఇబ్బంది కానీ ఇలాంటి జ్యూసర్ ఒకటి ఉంటే ఎలాంటి ఇబ్బందులూ ఉండవు. గింజలనుదీంట్లో వేసి చేత్తో ఒత్తుతూ పైభాగాన్ని తిప్పితే చాలు జ్యూస్ కింది పాత్రలోకి దిగుతుంది. తర్వాత దీన్ని సులువుగా శుభ్రం చేసుకోవచ్చు కూడా. *



# చినుకుల్లో పావ్ భాజీ

పావ్ అంటే బన్ను, భాజీ అంటే కూరగాయలు. వీటితో తయారయ్యే పావ్‌బాజీ.. మనందరికీ మహా ఇష్టం. చిన్న చిన్నగా చినుకులు పడుతుంటే. వేడి వేడిగా పావ్‌భాజీ తింటుంటే ఆహా.. ఎంత బాగుంటుందో.. వీధుల్లో దొరికే పావ్‌భాజీ రకాలు ఇంట్లోనే చేసుకుందామా !

## జైన్ పావ్‌భాజీ..



**కావలసినవి:** కాశ్మీరీ మిర్చి-12, నూనె-టేబుల్ స్పూన్, వెన్న-మూడు చెంచాలు, జీలకర్ర-చెంచా, క్యాప్సికం ముక్కలు- అర కప్పు, టొమాటో ముక్కలు-రెండు కప్పులు, కారం-2 చెంచాలు, పావ్‌భాజీ మసాలా-ఒకటిన్నర చెంచా, ఉప్పు-తగినంత, సన్నగా తుంచిన క్యాలీఫ్లవర్, పచ్చి బఠాణీలు-ఒక కప్పు చొప్పున, కొత్తిమీర తరుగు-అర కప్పు, బన్నులు-8, వేయించిన అప్పడాలు-8, నిమ్మరసం-చెంచా,

**తయారీ:** కాశ్మీరీ మిర్చిని కొద్ది నీళ్లతో గ్రైండ్ చేసుకోవాలి. కడాయిలో నూనె, కొద్దిగా వెన్న వేసి వేడయ్యాక జీలకర్రను వేయించాలి. అందులో మిర్చి పేస్టు, క్యాప్సికం, టొమాటో ముక్కలు, అర కప్పు నీళ్లు,కారం, పావ్‌భాజీ మసాలా, ఉప్పు వేసి 5 నిమిషాలు ఉడికించాలి. తర్వాత క్యాలీఫ్లవర్ ఉడికించిన బఠాణీల గుజ్జు, కొత్తిమీర తరుగు వేసి మరో 5 నిమిషాలు ఉడికించాలి. మధ్య మధ్యలో కలియతిప్పుతూ, మెదుపుతూ ఉండాలి. కడాయిలోరెండు చెంచాల వెన్న, పావు చెంచా పావ్‌భాజీ మసాలా వేసి రెండు వైపులా వేయించుకోవాలి. ఉల్లి, టొమాటో స్లయిసులు, నిమ్మ చెక్క, పాపడ్‌లతో ఈ జైన్ పావ్ భాజీ సూపర్‌గా ఉంటుంది.

## చీజ్ పావ్‌భాజీ ...



**కావలసినవి :** నూనె-3 చెంచాలు, బంగాళదుంపలు-3, టొమాటోలు-5, క్యారెట్-1, బీన్స్-6, ఉల్లిపాయలు-2, పచ్చిమర్చి-3, క్యాప్సికం-1, కాశ్మీరీ చిల్లీ పౌడర్-2 చెంచాలు, జీలకర్ర పొడి, ఆమ్‌చూర్-చెంచా చొప్పున, ఉప్పు- తగినంత, పసుపు-అర చెంచా, ధనియాల పొడి, గరం మసాలా-రెండు చెంచాల చొప్పున, పావ్‌భాజీ మసాలా, బన్‌లు-8, చీజ్-కప్పు, నెయ్యి-2 చెంచాలు,కొత్తిమీర తరుగు-అరకప్పు

**తయారీ :** బంగాళదుంపలు, టొమాటోలు,క్యారెట్ బీన్స్‌లను కడిగి ముక్కలు కోసి ఉడికించాలి. చల్లారాక మెత్తగా మెదపాలి. కడాయిలో నూనె వేడయ్యాక ఉల్లి, పచ్చిమర్చి, క్యాప్సికం వేసి వేయించాలి. ఉడికించిన కూరగాయల మిశ్రమం, ఉప్పు, పసుపు, కారం, జీలకర్ర పొడి, ఆమ్‌చూర్, ధనియాల పొడి, గరం మసాలా, పావ్‌భాజీ మసాలా,కొన్ని నీళ్లు వేసి కలియతిప్పి మగ్గనివ్వాలి. కొత్తిమీర, చీజ్ తరుగు వేసి దించేయాలి. పావ్‌ను నేతిలో వేయించాలి. వేడివేడిగా ప్లేటులో వడ్డించుకుని తినడమే తరువాయి.

## ముంబై పావ్‌భాజీ..



**కావలసినవి :** బన్నులు-8, వెల్లుల్లి ముక్కలు-2 చెంచాలు, ఉల్లి, క్యారెట్, టొమాటో,క్యాబేజ్, పచ్చి బఠాణీలు- ఒక కప్పు చొప్పున, క్యాప్సికం-అర కప్పు, కట్ చేసిన క్యాలీఫ్లవర్-2 కప్పులు, బంగాళదుంపలు-4, పావ్‌భాజీ మసాలా-3 చెంచాలు, అల్లం మిర్చి ముద్ద-చెంచా, నిమ్మరసం-చెంచా, వెన్న-2 చెంచాలు, కొత్తిమీర తరుగు-పావు కప్పు, ఉప్పు-తగినంత నూనె- అరకప్పు.

**తయారీ :** ముందుగా బన్నులను నేతిలో వేయించి పెట్టుకోవాలి. కడాయిలో నూనె కాగాక వెల్లుల్లి, అల్లం మిర్చి ముద్ద వేసి కొన్ని క్షణాలు వేయించాలి. తర్వాత ఉల్లి, టొమాటో, క్యారెట్ ముక్కలు, క్యాలీఫవర్ , క్యాబేజ్, పచ్చి బఠాణీలు, బంగాళదుంప ముక్కలు వేయించాలి. చివర్లో పావ్‌భాజీ మసాలా, ఉప్పు, నిమ్మరసం వేసికలియబెట్టి దించేయాలి. ఉల్లి, మిర్చి ముక్కలు, కొత్తిమీర తరుగుతో గార్నిష్ చేస్తే సరి ఘుమఘుమలాడే పావ్‌భాజీ సిద్ధం. ఎక్కువ మంది ఇష్టంగా తినే ముంబై రకం ఇది.

## పనీర్ పావ్‌భాజీ ..



**కావలసినవి :** బన్నులు-8, బంగాళదుపంలు-3, టొమాటోలు-4, ఉల్లిపాయలు-2, పనీర్-కప్పు, ఉప్పు-కొద్దిగా,అ ల్లం వెల్లుల్లి ముద్ద-చెంచా, కారం-చెంచా, పసుపు-అరచెంచా, నెయ్యి, కసూనతరి మెంతి,, పావ్‌భాజీ మసాలా-2 చెంచాల చొప్పున, కొత్తిమీర తరుగు-అర కప్పు, నిమ్మరసం-చెంచా.

**తయారీ :** అడుగు భాగం మందంగా ఉన్న పాత్రలో కొద్దిగా నెయ్యి వేసి అందులో టొమాటో ముక్కలు, పచ్చి బఠాణీలు, క్యాప్సికం, ఉడికించి చిదిమిన బంగాళదుంప, అల్లం వెల్లుల్లి ముద్ద, ఉప్పు వేసి రెండు నిమిషాలు వేయించాలి. అరకప్పు నీళ్లు పోసి మూత పెట్టాలి. మగ్గిన తర్వాత మెత్తగా మెదపాలి. కారం, పసుపు, పావ్‌భాజీ మసాలా, కస్తూరి మెంతి వేసి కలియతిపానపలి. చరివర్లో పనీర్ నెయ్యి, ఉల్లి, కొత్తిమీర తరుగు, నిమ్మరసం వేసి ఒక నిమిషం ఉంచి దించేయాలి. అంతే నేతిలో వేయించిన బన్నుతో భాజీ అమోఘంగా ఉంటుంది.

## గ్రీన్ పావ్‌భాజీ



**కావలసినవి :** బన్నులు-6, క్యాలీఫ్లవర్, క్యాప్సికం, బూడిద గుమ్మడి ముక్కలు, సొరకాయ ముక్కలు, బచ్చలి కూర, కొత్తిమీర, ఉల్లి కాడల తరుగు, పచ్చి బఠాణీలు-అన్నీ ఒక కప్పు చొప్పున, వెల్లుల్లి ముక్కలు- 2 చెంచాలు, బంగాళ దుదంపలు-3, పచ్చిమిర్చి ముద్ద-చెంచా, ఉప్పు, పసుపు-చెంచా చొప్పున, వెన్న, నూనె-పావు కప్పు చొప్పున, పావ్‌భాజీ మసాలా-3 చెంచాలు,ఉల్లి ముక్కలు-కొద్దిగా, నిమ్మకాయ-ఒకటి.

**తయారీ :** బన్నులను నేతిలో వేయించాలి. బూడిద గుమ్మడి, సొరకాయ, బంగాళదుంపల ముక్కలు, పచ్చి బఠాణీలనుకుక్కర్లో ఉడికించుకోవాలి. బచ్చలి, ఉల్లికాడల ముక్కలను రెండు నిమిషాలు ఒక పాత్రలో ఉడికించి చల్లారాక గ్రైండ్ చేయాలి. వెల్లుల్లి, మిర్చి ముద్దను నేతిలో వేయించాలి. అందులో సన్నగా తుంచిన కానయలీఫ్లవర్, క్యాప్సికం ముక్కలు వేసి అడుగంటకుండా కలియతిప్పుతూ మగ్గనివ్వాలి. ఇందులో కుక్కర్లో ఉడికించిన ముక్కలు,కొన్ని నీళ్ల, పసుపు వేయాలి. దగ్గర పడ్డాక బచ్చలి పేస్టు, పావ్‌భాదజీ మసాలా వేసి నిమిషం పాటే సన్న సెగ మీద ఉంచి దించేస్తే సరిపోతుంది. ఉల్లి, నిమ్మ రసాలతో వహ్వా అనిపిస్తుంది. *

# క్షమించే దేవుడే మనకు ఆశ్రయం




'ఆమె సర్వశక్తుడు నాకు చాలా దుఃఖము కలుగజేసెను గనుక నన్ను నయోమి (మధురము) అనక మారా(చేదు) అనుడి. నేను సమృద్ధిగలదాననై వెళ్లితిని, యెహోవా నన్ను రిక్తురాలినిగా తిరిగి రాజేసెను. మీరు నన్ను నయోమి అని పిలవనేల?' (రూతు 1:20,21). రూతు గ్రంథంలో మనం చాలాసార్లు రూతు గొప్పతనం గురించి చెప్పుకుంటాం. ఇందులో ఎలాంటి సందేహం లేదు. రూతు మోయాబీయురాలు. ఆమె ఇశ్రాయేలుకు చెందిన మహిళ కాదు. ఆమెకు యెహోవా దేవుడిగురించి తెలియదు. కానీ సర్వశక్తిమంతుడైన దేవుడి గురించి రూతుకు ఎవరివల్ల తెలిసింది? తన అత్త అయిన నయోమి వల్లే కదా! నయోమి తన కోడళ్లు అయిన ఒర్పా, రూతులకు 'యెహోవా మీ యెడల దయచూపునుగాక' (రూతు 1:8) అంటూ దేవుడి పేరిట వారిని ఆశీర్వదించింది. తన దేవుడి మహాత్యం గురించి కోడళ్లతో పంచుకోకపోతే రూతు తన భర్త మరణించిన తర్వాత అత్తతో కలిసి తన దేశం కాని దేశమైన బెత్లేహేంకు రావాలని ఎందుకు అనుకుంటుంది? తన అత్తతో కలిసి జీవించాలని, తన దేవుడి కోసం చనిపోయేందుకు కూడా వెనుకాడని ధైర్యం, ఆత్మవిశ్వాసం ఎక్కడ నుంచి వచ్చింది? అత్త వల్లే కదా. సరే నయోమి తన కష్టాల్లో వృద్ధురాలిని కదాని మోయాబు దేశం లోనే చనిపోయేందుకు ఇష్టపడలేదు. తిరిగి బెత్లేహేం వచ్చింది. తనకు భర్త, ఇద్దరు కుమారులు లేరు. ఒంటరిగా అయిపోయింది. ఇద్దరు కోడళ్ల భర్తలు మరణిస్తే, సహజంగానే పుట్టింటికి వెళ్లిపోతారు. అయినా నయోమి తన దేవుడి పట్టణమైన బెత్లేహేంకు వచ్చింది. దేవుడు దయగలవాడని నయోమికి తెలుసు. దేవుడి నిర్ణయానికి వ్యతిరేకంగా బెత్లేహేం నుంచి మోయాబు దేశానికి వెళ్లిపోయినా ఆ దేవాదిదేవుడు క్షమిస్తాడని నయోమి ఎరిగింది. అందుకే ఏమాత్రం సందేహం లేకుండా తన దేశానికి తిరిగి వచ్చింది. దేవుడిపై నిందలు వేసినా, తన నష్టాన్ని బట్టి అలా మాట్లాడింది అని దేవుడు అనుకున్నాడు. అందుకే ఆమెను ఆశీర్వదించాడు. ఎప్పుడైతే నయోమి తిరిగి వచ్చిందో, కోల్పోయిన భర్తను కొడుకులను తిరిగి పొందలేదు కానీ, వృద్ధాప్యంలో దేవుడు నయోమికి రూతు ద్వారా మనవడిని ఇచ్చాడు. తన చివరిరోజుల్లో నయోమి దేవుడిపై విశ్వాసంతో మనవడితో ఆనందంగా జీవించింది. తన కోడళ్లకు దేవుడి గురించి చెప్పడం మాత్రమే కాదు రూతు ఆ దేవుడి కోసం జీవించేందుకు తీర్మానించుకుంది. ఈ క్రెడిట్ అంతా నయోమికే చెందుతుంది. మనం కూడా దేవుడికి వ్యతిరేకంగా అనేకసార్లు పాపం చేసి ఉండవచ్చు. అయినా పర్వలేదు. తిరిగి దేవుడి చెంతకు చేరి, క్షమించమని వేడుకుంటే చాలు నయోమిని ఆశీర్వదించిన దేవుడు మనల్ని కూడా దీవిస్తాడు.

-పి.వాణిపుష్ప

అంతర్వాణి

## క్యారెట్‌తో ఫ్లూట్

వేణువు.. వహ్వా అనిపించే వాయిద్యం కదూ! దీనికి మురళి, పిల్లనగ్రోవి, ఫ్లూట్.. అంటూ చాలానే పేర్లున్నాయి. తియ్యటి రాగాలు పలికించే వేణువును వెదురు కర్రతో చేయడమే మనందరికీ తెలుసు.కానీ ఇప్పుడు ఎథాన్ టైలర్ స్మిత్ అనే డిజిటల్ క్రియేటర్ క్యారెట్‌తో ఫ్లూట్ తయారుచేశాడు. ముసోరా అఫీశియల్ పేరుతో ఇన్‌స్టాలో పోస్టయిన ఈ వీడియో వైరలై వీక్షకులను మురిపిస్తోంది. క్యారెట్‌కు రంధ్రాలు చేసి, క్షణాల్లో మన కళ్లముందే మురళిగా మార్చడం అబ్బురపరిచేలా ఉంది. పోస్టయిన కొన్ని గంటలకే ఈ వీడియోకి 56 లక్షల వ్యూస్, దాదాపు నాలుగు లక్షల లైక్స్ వచ్చాయి. మీరూ ఓ లుక్కేయండి. *



16-8-TERA PAGE 8.qxd:16-8-TERA PAGE 8.qxd 1/1/02 6:09 AM Page 1



# ' కన్యాకుమారి' హై ఎంటర్టైన్‌మెంట్ సినిమా



**ప్రముఖ నటి** మధు శాలిని ప్రెజెంటర్‌గా రూరల్ లవ్ స్టోరీ "కన్యా కుమారి" చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నారు. రాడికల్ పిక్చర్స్ బ్యానర్‌పై సృజన్ అట్టాడ రచన, దర్శకత్వం, నిర్మాతగా రూపొందించిన ఈ చిత్రంలో గీత్ సైని, శ్రీచరణ్ రాచకొండ ప్రధాన పాత్రల్లో నటించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రం ఆగస్టు 27న వినాయక చవితి సందర్భంగా గ్రాండ్ గా రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ప్రెస్ మీట్ లో మూవీ ప్రజెంటర్ మధు షాలిని మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. అందరికీ శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు. ఈ వేడుకకు విచ్చేసి మమ్మల్ని సపోర్ట్ చేసిన ప్రవీణ్‌కి ధన్యవాదాలు కన్యాకుమారి టీజర్ చూడగానే నాకు చాలా నచ్చేసింది. గీత్ చాలా అద్భుతమైన క్యారెక్టర్ లో చాలా అందంగా కనిపించారు. సృజన్ తీసిన పుష్పక విమానం సినిమా నాకు చానా నచ్చిం.ది అలాంటి కొత్త టాలెంట్ ని సపోర్ట్ చేయాలనిపించింది. మీ అందరూ కూడా సినిమాను సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను. సృజన్ చాలా కష్టపడి పాషన్ తో ఈ సినిమా చేశారు. ఈ సినిమాని బన్నీ వాసు కిచూపించబోతున్నాము. ఆయనకి నచ్చాలని కోరుకుంటున్నాము. ఆయన మాకు ఇచ్చిన ధైర్యం మర్చిపోలేము. ఈ సందర్భంగా ఆయనకి హృదయపూర్వక కృతజ్ఞతలు. వినాయక చవితి రోజు ఈ సినిమా ప్రేక్షకులు ముందుకు వస్తుంది. మరిన్ని బ్యూటిఫుల్ ఫిలిమ్స్ తో మీ ముందుకు రావాలని ప్రయత్నిస్తున్నాను. మీ అందరికీ సపోర్ట్ కావాలి. గీత్ షైని మాట్లాడుతూ... ఇది ఒక డ్రీమ్ లాగా ఉంది. చాలా గ్రేట్ ఫుల్ గా ఫీల్ అవుతున్నాను. ఈ మూమెంట్ మధు గారి వలన ఇది పాజిబుల్ అయింది. వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు. ఇది విలేజ్ బ్యాక్ డ్రాప్ లో ఉండే యూనిక్ లవ్ స్టోరీ. వర్షం పడినప్పుడు వచ్చే మట్టి సువాసన అంతా స్వచ్ఛంగా ఉంటుంది. ఈ సినిమాచూసినప్పుడు కూడా మనసును హత్తుకునే అనుభూతిని ఇస్తుంది. ఇందులో కన్యాకుమారి లాంటి పాత్ర చేయడం చాలా ఆనందంగా ఉంది. ఇలాంటి రోల్ వచ్చినందుకు చాలా అదృష్టంగా భావిస్తున్నాను. డైరెక్టర్ గారు అంత అద్భుతంగా ఈ క్యారెక్టర్ రాశారు. ఈ సినిమా చూశాక ఒక మంచి సినిమా చూసామని అనుభూతి ప్రేక్షకులకు రావాలని ఆ దేవున్ని కోరుకుంటున్నాను.

డైరెక్టర్ సృజన్ మాట్లాడుతూ. కన్యాకుమారి దర్శకుడిగా నాకు రెండో చిత్రం. ప్రంట పొలాల్లో గట్ల మీద పుట్టిన ఒక వైల్డ్ ఫ్లవర్ లాంటిది. నటీనటులందరినీ శ్రీకాకుళం తీసుకెళ్ళిపోయి ఆ ప్రాసెస్ లో తయారు చేసిన సినిమా ఇది. గీత్ అద్భుతంగా నటించింది. సినిమా అంతా పూర్తయిన తర్వాత ఇక్కడ కొంత మందికి చూపించాం. వాళ్ళందరూ కూడా చాలా అద్భుతమైన రెస్పాన్స్ ఇచ్చారు. రియల్ ఎమోషన్స్ వుంటాయి. మంచి అనుభూతిని పొందాలంటే కన్యాకుమారి సినిమా చూడాలని కోరుకుంటున్నాను ఈ సినిమాని ముందుకు తీసుకొస్తున్న మధు మేడంకి మరోసారి కృతజ్ఞతలు.డైరెక్టర్ ప్రవీణ్ మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. సృజన్ నాకు చిన్నప్పటి నుంచి ఫ్రెండ్. తన ఫస్ట్ సినిమా పుష్పక విమానం నాకు చాలా ఇష్టం. ఈ సినిమా చాలా మంచి పాజిటివ్ వైపు ఇచ్చింది. ఒక పల్లెటూరి లవ్ స్టోరీ చూసి చాలా కాలం అయింది. అందరూ చాలా నేచురల్ గా చేశారు. ఇలాంటి సినిమా చేయడం చాలా కష్టం. లాంటి సినిమాలు రావాలి. చాలా పాజిటివ్ వైస్ కనిపిస్తున్నాయి. ఒక ఫ్రెష్ ఫీలింగ్ కనిపిస్తుంది. తప్పకుండా థియేటర్స్ కి వెళ్లి ఈ సినిమా చూడాలని కోరుకుంటున్నాను. మ్యూజిక్ డైరెక్టర్ రవి మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. మంచి కంటెంట్ ఉన్న కథని సపోర్ట్ చేసిన మధుషాలిని గారికి థాంక్యూ. ఈ సినిమా చేయడం అదృష్టంగా భావిస్తున్నాను. మా దర్శక నిర్మాతలకు ధన్యవాదాలు తప్పకుండా మీ అందరికీ ఈ సినిమా నచ్చుతుంది. ఎడిటర్ నరేష్ మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. ఈ సినిమాని సపోర్ట్ చేసిన మధుశాలిని గారికి థాంక్యూ. ఒక మంచి సినిమా చూశామనే అనుభూతినిచ్చే సినిమా ఇది. తప్పకుండా ఆగస్టు 27న ఈ సినిమాని థియేటర్స్ లో చూడాలని కోరుకుంటున్నాను.కో ప్రొడ్యూసర్ అప్పలనాయుడు మాట్లాడుతూ.. ఈ సినిమా నిర్మాణం నుంచి ముగింపు వరకు చూశాను. పల్లెటూరి ప్రేమ కథ వచ్చి చాలా రోజులైంది. ఇది నేచురల్ లవ్ స్టోరీ. చాలా అద్భుతమైన లొకేషన్స్ ఈ సినిమాలో చూస్తాం. సజీవమైన కళింగాంధ్ర భాషను కూడా ఈ సినిమాలో చూపించారు. తప్పకుండా ఈ సినిమాని అందరూ చూసి ప్రోత్సహించాలని కోరుకుంటున్నాను.

కో ప్రొడ్యూసర్ సతీష్ రెడ్డి మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. ఈ సినిమాకి మధు శాలిని చాలా సపోర్ట్ చేశారు. సృజన్ గొప్ప విజన్ తో తీశారు. తప్పకుండా ఈ సినిమా మీ అందరికీ చాలా కొత్త అనుభూతిని అందిస్తుంది.




# కన్మణిగా ఆకట్టుకున్న అరుల్‌మోహన్

**కన్మణిగా** ఆకట్టుకుంటున్న ప్రియాంక అరుల్ మోహన్‌పవర్‌స్టార్‌పవన్ కళ్యాణ్ అభిమానులతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియు లంతా ఎంతగానో ఎదురుయ చూస్తున్న చిత్రం ఓజీ.




డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై డీ వీ వీ దానయ్య ప్రతిష్టాత్మ కంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి సుజీత్ దర్శకత్వం వహిస్తున్నారు. పవన్ కళ్యాణ్ ఓజాస్ గంభీరగా గ్యాంగ్‌స్టర్ అవతార్‌లో కనిపించనున్న ఈ చిత్రంలో ప్రియాంక అరుల్ మోహన్ కథానాయికగా నటిస్తున్నారు.అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఓజీ సినిమా నుంచి ప్రియాంక అరుల్ మోహన్ ఫస్ట్ లుక్‌ను తాజాగా చిత్ర బృందం విడుదల చేసింది. ఈ చిత్రంలో ఆమె కన్మణిని పాత్రలో అలరించనున్నారు. ఓజీ రూపంలో ఓ భారీ యాక్షన్ చిత్రాన్ని వెండితెరపై చూడబోతున్నామనే హామీని ఇప్పటిదాకా విడుదలైన ప్రచార చిత్రాలు ఇచ్చాయి. తాజాగా విడుదలైన ప్రియాంక మోహన్ ఫస్ట్ లుక్ మాత్రం అందుకు భిన్నంగా ఉంది. ఒక పోస్టర్ దయ, బలం, నిశ్శబ్దాన్ని ప్రదర్శిస్తోంది. మరో పోస్టర్ ప్రశాంతత, గృహ వాతావరణాన్ని సూచిస్తుంది. ఇప్పటికే విడుదలైన పవన్ కళ్యాణ్ పాత్రకు సంబంధించిన ప్రచార చిత్రాలకు అద్భుతమైన స్పందన లభించింది. ఇప్పుడు ప్రియాంక అరుల్ మోహన్ ఫస్ట్ లుక్ కూడా కట్టిపడేస్తోంది. సుజీత్ యొక్క విస్ఫోటన కథనానికి భావోద్వేగ లోతును, ఆకర్షణను పవన్ కళ్యాణ్ , ప్రియాంక అరుల్ మోహన్ జోడిస్తున్నారు. ప్రతి తుఫానుకు అవసరమైన ప్రశాంతత ప్రియాంక మోహన్ పాత్ర అని నిర్మాతలు అభివర్ణించారు.ఇటీవల విడుదలైన ఓజీ మొదటి గీతం ఫైర్ స్టార్మ్‌కికు విశేష స్పందన లభించింది. ఇప్పుడు రెండవ గీతాన్ని విడుదల చేయడానికి నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. త్వరలో ప్రోమో విడుదల కానుంది. ఈ చిత్రంలో పవన్ కళ్యాణ్, ప్రియాంక అరుల్ మోహన్ తో పాటు ఇమ్రాన్ హష్మి, అర్జున్ దాస్, ప్రకాష్ రాజ్, శ్రియా రెడ్డి కీలక పాత్రలు పోషిస్తున్నారు. 2025లో అతిపెద్ద సినిమాటిక్ ఈవెంట్‌గా ఇది రూపుదిద్దుకుంటోంది. సంగీత సంచలనం ఎస్. తమన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి ఛాయాగ్రాహకులుగా రవి కె చంద్రన్, మనోజ్ పరమహంస వ్యవహరిస్తున్నారు. నవీన్ నూలి ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు.


# 'ఫైటర్‌శివనుంచి టీజర్

కౌండిన్య ప్రొడక్షన్స్, అరుణ గిరి ఆర్ట్స్ బ్యానర్ల మీద ఉన్నం రమేష్, నర్సింహా గౌడ్ నిర్మించిన



చిత్రం ఫైటర్ శివ్వ. ప్రభాస్ నిమ్మల దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో మణికాంత్, ఐరా బన్సాల్ జంటగా నటించారు. ఈ మూవీలో సునీల్, వికాస్ వశిష్ట వంటి వారు కీలక పాత్రలను పోషించారు. ఈ టీజర్‌ను ప్రముఖ నిర్మాత అశ్వనీదత్ రిలీజ్ చేశారు.యముడుకి పోలీస్ ఉద్యోగం దొరికితే ఎలా ఉంటుందో చూపిస్తా. నేను పవన్ కళ్యాణ్ లెక్క.. గెలిచే వరకు పోరాడుతా వంటి పవర్ ఫుల్ డైలాగ్స్‌తో 'ఫైటర్ శివ్వ టీజర్‌ను అద్భుతంగా కట్ చేశారు. ఈ 'ఫైటర్ శివ్వ టీజర్‌ను గమనిస్తే ఫుల్ యాక్షన్ ఓరియెంటెడ్ మాస్ కమర్షియల్ సినిమానిచూడబోతోన్నామని అర్థంఅవుతోంది. టీజర్‌లాంచ్ అనంతరం.హీరోమణికాంత్ మాట్లాడుతూ,నన్ను హీరోని చేయాలని ఈ 'ఫైటర్ శివ్వకోసం మా నాన్న చాలా కష్టపడ్డారు. పెట్టిన ప్రతీ రూపాయిని వడ్డీతో సహాఇండస్ట్రీ నుంచి తీసుకు వెళ్తాను. సురేందర్ ప్రతీ ఫ్రేమ్ అద్భుతమనే చెప్పాలి. గౌతమ్ ఇచ్చిన సంగీతం అందరినీ ఆకట్టుకుంటుంది. 'ఫైటర్ శివ్వ అందరినీ ఆకట్టుకునేలా ఉంటుంది.అని అన్నారు.దర్శకుడు ప్రభాస్ నిమ్మల మాట్లాడుతూ, అశ్వనీదత్, సంపత్ నందివల్లే ఈ 'ఫైటర్ శివ్వఇక్కడి వరకు వచ్చింది. మా మూవీ పోస్టర్‌ను సంపత్ నంది, టీజర్‌ను అశ్వనీదత్ రిలీజ్ చేసినందుకు ధన్యవాదాలు నేను ఇప్పుడు చిన్న సినిమా తీస్తున్నాను కావొచ్చు.. ఓ సందేశాత్మకంగా చిత్రంగా 'ఫైటర్ శివ్వను తెరకెక్కించాం. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా మన ప్రభుత్వాలు ఎంతో ప్రయత్నిస్తున్నాయి. . నర్సింహగౌడ్ వాళ్ల అబ్బాయిని హీరోగా పరిచయం చేయాలని అనుకున్నారు. ఆ క్రమంలో యాక్షన్, మాస్, కమర్షియల్, మెసెజ్ ఓరియెంటెడ్ 'ఫైటర్ శివ్వ సబ్జెక్ట్ చెప్పాను. రమేష్ మా వెన్నంటే నిల్చున్నారు. తెలంగాణ నుంచి మణికాంత్ అనే స్టార్ హీరో రాబోతోన్నాడు. మా మూవీని అందరూ ఆశీర్వదించండి అని అన్నారు..ఎమ్మెల్యే రామలింగం మాట్లాడుతూ ఫైటర్ శివ కోసం ప్రభాస్ ఎంతో కష్టపడ్డారు. ప్రభుత్వం డ్రగ్స్ మీద చేసే పోరాటం ఆధారంగా 'ఫైటర్ శివ్వను తెరకెక్కించారు. చిరంజీవి ఎప్పుడూ కూడా కొత్త వాళ్లు రావాలని చెబుతుంటారు. ఇప్పుడు మణికాంత్ అనే కొత్త హీరో రాబోతోన్నారు. 'ఫైటర్‌శివ్వను అందరూ ఆదరించండిఅని అన్నారు.నిర్మాత నర్సింహా గౌడ్ మాట్లాడుతూ,నేను చాలా కథలు విన్నాను. ఓ టైంలో ప్రభాస్ ఈ 'ఫైటర్ శివ్వ స్టోరీ చెప్పారు. ఈ మూవీని అద్భుతంగా తెరకెక్కించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి డ్రగ్స్ మీద పోరాడుతున్నారు. అదే సందేశాన్ని ఈ మూవీతో మేం ఇవ్వబోతోన్నాం. యువతను మేల్కొపేలా మా 'ఫైటర్ శివ్వ ఉంటుంది. త్వరలోనే ఈ మూవీ విడుదల కాబోతోంది. అన్ని వర్గాల వారిని ఆకట్టుకునేలా మాచిత్రం ఉంటుందిఅని అన్నారు.నిర్మాత ఉన్నం రమేష్ మాట్లాడుతూ,డ్రగ్స్

# రోలెక్స్‌ని టచ్ చేయలేకపోయిన అమీర్ ఖాన్ '..!





దర్శకుడు లోకేష్ కనగరాజ్ డైరెక్షన్‌లో వచ్చిన కూలీ చిత్రం రిలీజ్‌కు ముందు సాలిడ్ అంచనాలు క్రియేట్ చేసింది. ఈ సినిమాలో సూపర్ స్టార్ రజినీకాంత్ హీరోగా నటిస్తుండటంతో ఈ మూవీ బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి సెన్సేషన్ క్రియేట్ చేస్తుందా అని అందరూ ఆసక్తిగా చూశారు. కట్ చేస్తే.. ఈ సినిమా రిలీజ్ తర్వాత మిక్సిడ్ టాక్‌తో రన్ అవుతుంది. లోకేష్ నుంచి వచ్చిన వీక్ రైటింగ్ అంటూ క్రిటిక్స్ కామెంట్స్ చేస్తున్నారు.

ఇక కూలీ చిత్రంలో భారీ క్యాస్టింగ్ ఉండటంతో వారి పాత్రలు ప్రేక్షకులను సర్‌ప్రైజ్ చేస్తాయని చిత్ర యూనిట్ చెబుతూ వచ్చింది. ముఖ్యంగా బాలీవుడ్ స్టార్ హీరో అమీర్ ఖాన్ ఈ సినిమాలో ఓ క్యామియో రోల్ చేస్తున్నాడని మేకర్స్ రివీల్ చేయడంతో.. ఆయన పాత్ర విక్రమ్ చిత్రంలోని సూర్య పోషించిన రోలెక్స్ తరహాలో ఉంటుందని అందరూ ఆశించారు. నిజానికి రోలెక్స్ ని మించిన పాత్ర ఇది అవుతుందని లోకేష్ అండ్ టీమ్ ప్రచారం చేశారు. కానీ, సినిమా రిలీజ్ తర్వాత అమీర్ ఖాన్ పోషించిన దాహా పాత్ర చాలా చప్పగా అనిపించింది. ఏమాత్రం పవర్‌ఫుల్‌గా లేకుండా ఈ పాత్రను లోకేష్ ప్రెజెంట్ చేసిన తీరు ప్రేక్షకులను మెప్పించలేకపోయింది.

దీంతో రోలెక్స్ తరహా పాత్రను బీట్ చేయాలంటే చాలా కష్టమని సూర్య ఫ్యాన్స్‌తో పాటు లోకేష్ ఫ్యాన్స్ కూడా అంటున్నారు. ఏదేమైనా అమీర్ ఖాన్ రోలెక్స్‌ని టచ్ కూడా చేయలేకపోయాడని వారు కామెంట్స్ చేస్తున్నారు మహారాజ్ సంగీతం అందించిన ఈ సినిమాకు హాలేస్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ఎడిటర్ : కృష్ణ, కొరియోగ్రాఫర్: సాధిక్ సర్దార్, నిర్మాత:చంద్ర శేఖర్... సహనిర్మాత : అరుణ్ కుమార్. పిఆర్‌ఓ లక్ష్మీ శ్రీనివాస్

# మిస్టీరియస్ థ్రిల్లర్ 'కిష్కిందపురి'



బెల్లంకొండ సాయి శ్రీనివాస్, అనుపమ పరమేశ్వరన్, కౌశిక్ పెగల్లపాటి, సాహు గారపాటి, షైన్ స్క్రీన్స్ "కిష్కిందపురి "మిస్టీరియస్ అకల్ట్ థ్రిల్లర్ గ్రిప్పింగ్ టీజర్ రిలీజ్‌బెల్లంకొండ సాయి శ్రీనివాస్ మిస్టీరియస్ అకల్ట్ థ్రిల్లర్ "కిష్కిందపురి"లో పవర్ ఫుల్ ఎమోషనల్ అవతార్ లో కనిపించనున్నారు. సెప్టెంబర్ 12న విడుదలకు సిద్ధవ వుతున్న ఈ చిత్రానికి కౌశిక్ పెగల్లపాటి దర్శకత్వం వహించారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మించిన ఈచిత్రం టీజర్ విడుదలైంది. చేసిన"కిష్కిందపురి" టీజర్ మిస్టీరియస్, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ తో అదిరిపోయింది. మొదటి షాట్ నుంచే ఓ మిస్టరీ స్టార్ట్ అవుతుంది. ఒక వింటేజ్ మాన్షన్‌లోకి వెళ్లిన ఓ అమ్మాయి ఒక్కసారిగా అదృశ్యం అవుతుంది. ఇంతలో రేడియో నుంచి ఒక మెసేజ్ ప్రసారం చేస్తుంది. ఇది కథలో పారానార్మల్ ఎనర్జీ తో పాటు డిఫరెంట్ టైమ్ లైన్స్ ని ప్రజెంట్ చేసింది.బెల్లంకొండ సాయి శ్రీనివాస్ ఇంటెన్స్ రోల్‌లో అదరగొట్టారు.

అనుపమ పరమేశ్వరన్ ఆయన లవ్ ఇంటరెస్ట్‌గా కనిపించింది. టీజర్‌లో ఈ ఇద్దరి క్యారెక్టర్లను పరిచయం చేశారు.టెక్నికల్ గా టీజర్ అద్భుతంగా వుంది. చిన్మయ్ సలస్కర్ కెమెరా వర్క్ ఓ సస్పెన్స్, హారర్ ని ఎలివేట్ చేసింది. చైతన్ భరద్వాజ్ ఇచ్చిన బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ టీజర్ ని మరో లెవల్ కి తీసుకెళ్ళింది. ప్రొడక్షన్ డిజైనర్‌గా మనీషా ఏ దత్, ఆర్ట్ డైరెక్టర్‌గా డి. శివ కామేష్, నిరంజన్ దేవరమనే దితర్, క్రియేటివ్ హెడ్ జి. కనిష్క, కోరైటర్‌గా దరహాస్ పాలకోలు వర్క్ చేస్తున్నారు.థ్రిల్స్, ఎమోషన్స్, సూపర్‌న్యాచురల్ సస్పెన్స్ తో టీజర్‌తో "కిష్కిందపురి"పై క్యూరియాసిటీని పెంచింది. కిష్కిందపురి ఈ ఏడాది థియేటర్స్‌లో చూడాల్సిన మస్ట్‌వాచ్ మూవీ. తారాగణం: బెల్లంకొండ సాయి శ్రీనివాస్, అనుపమ పరమేశ్వరన్.సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: కౌశిక్ పెగళ్లపాటి నిర్మాత సాహు గారపాటి,బ్యానర్ : షైన్ స్క్రీన్స్, సమర్పణ: అర్చన,సంగీతం: చైతన్ భరద్వాజ్, డిఓపి :చిన్మయ్ సలాస్కర్‌ప్రొడక్షన్ డిజైన్, మనీషా ఎ దత్‌ఆర్ట్ డైరెక్టర్ డి శివ కామేష్ ఎడిటర్: నిరంజన్ దేవరమానే,సహ రచయిత దరహాస్ పాలకొల్లు,స్క్రిప్ట్ అసోసియేట్: కె బాల గణేష్.

# ఫ్యామిలీ ఎంటర్‌టైనర్



**సుందరకాండ** మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్. ఆగస్ట్ 27న ఫ్యామిలీ అంతా కలసి థియేటర్స్ లో ఈ సినిమాచూసి మమ్మల్ని ఆశీర్వదించాలని కోరుకుంట న్నాను: ప్రెస్ మీట్ లో హీరో నారా రోహిత్‌హీరో నారా రోహిత్ మైల్ స్టోన్ 20వ మూవీ 'సుందరకాండ'. నూతన దర్శకుడు వెంకటేష్ నిమ్మలపూడి దర్శకత్వం వహిస్తున్నారు. సందీప్ పిక్చర్ ప్యాలెస్ (ఎస్‌పిపి) బ్యానర్‌పై సంతోష్ చిన్నపొల్ల, గౌతమ్ రెడ్డి, రాకేష్ మహంకాళి నిర్మిస్తున్నారు. టీజర్, పాటలు, ట్రైలర్ స్ట్రాంగ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. ఈ సినిమా ఆగస్టు 27న విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ప్రెస్ మీట్ లో హీరో నారా రోహిత్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. సుందరకాండ ట్రైలర్, సాంగ్స్ కి చాలా మంచి రెస్పాన్స్ ఉంది. ఈ సినిమా చాలా కొత్తగా ఉంటుంది. మంచి ఫ్యామిలీ ఎంటర్టైనర్. ఫ్యామిలీ అంతా కలిసి వెళ్లి ఈ సినిమాను చూడొచ్చు. సినిమా మొదలైనప్పుడు ఎంత హ్యాపీగా ఉన్నామో ఇప్పుడు అంతే హ్యాపీగా ఉన్నాం. వినాయక చవితికి ఈ సినిమా రిలీజ్ చేయడం చాలా హ్యాపీగాఉంది. మా టెక్నీషియన్స్‌కోస్టార్స్ అందరికీ చాలా మంచి హిట్ అవుతుందని ఆశిస్తున్నాను. ట్రైలర్ ని లాంచ్ చేసిన ప్రభాస్‌కి థాంక్యూ. అలాగే మా ఫ్రెండ్స్ అందరు కూడా లాంచ్ చేశారు.వినాయక చవితి రోజు ఫ్యామిలీ అంతా కలసి థియేటర్స్‌లో ఈ సినిమా చూడాలని కోరుకుంటున్నాను. శ్రీదేవివిజయ్ కుమార్ మాట్లాడుతూ. అందరికి నమస్కారం. ఆగస్టు 27న ఈ సినిమా రిలీజ్ కాబోతోంది. ఆ రోజు కోసం మేమంతా ఎంతగానో ఎదురు చూస్తున్నాం. మా టీమ్ అందరికీ థాంక్యు వెరీ మచ్. సినిమా మొత్తం చాలా ఎంజాయ్ చేశాం. ప్రమోషన్స్‌లో ఇంకా ఎంజాయ్ చేస్తున్నాము. చాలా కాలం తర్వాత ఈ సినిమా చేయడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. . మంచి ఎంటర్టైనర్ ఇది. థియేటర్ కి వచ్చి అందరూ హ్యాపీగా చూడొచ్చు. ఈ సినిమా చాలా ఫ్రెష్‌గా ఉంటుంది. థియేటర్స్‌కి వెళ్లి ఫ్యామిలీతో పాటు ఈ సినిమా చూడాలని కోరుకుంటున్నాను. ఇలాంటి రొమాంటిక్ కామెడీ ఇప్పటి వరకు రాలేదు. వినాయక చవితికి ఈ సినిమా వస్తోంది. రొమాంటిక్ కామెడీతో పాటు చాలా మంచి ఫ్యామిలీ ఎంటర్టైనర్ ఇది. తప్పకుండా ఈ సినిమా మిమ్మల్ని అలరిస్తుంది. ఈ క్యారెక్టర్ లో నారా రోహిత్ ని తప్ప మరెవరిని ఊహించ లేను. ఈ సినిమాకి తనే బ్యాక్ బోన్. సినిమాలో చాలా మంచి క్యారెక్టర్ చేశాను..తారాగణం: నారా రోహిత్, వృతి వాఘాని, శ్రీదేవి విజయ్ కుమార్, నరేష్ విజయ కృష్ణ, వాసుకి ఆనంద్, సత్య,అజయ్, వీటీవీ గణేష్, అభినవ్ గోమటం, విశ్వంత్, రూప లక్ష్మి, సునైనా, రఘు బాబు.

# ఎమోషనల్‌గా కనెక్ట్‌అయ్యే సినిమా .పరదా'

ది క్ష దర్శన రాజంద్రనతో పాటు, సంగీత ఇతర కలక పాత్రల్లో నటిస్తున్నారు. ఆనంద మిడియా బ్యానర్‌పై శ్రీనివాసులు పివి, శ్రీధర్ మక్కువతో కలిసి విజయ్ దొంకడ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టీజర్ ట్రైలర్ పాటలు మంచి బజ్ క్రియేట్ చేశాయి. 'పరదా'ఆగస్ట్ 22న థియేటర్స్‌లో రిలీజ్ అవుతోంది. ఈ సందర్భంగా డైరెక్టర్ ప్రవీణ్ కాండ్రేగుల విలేకరులు సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**ఈ ప్రాజెక్ట్ ఆలోచన ఎప్పుడు మొదలైంది ?**

ఈ కథ ఆలోచన నాకు ఎప్పటినుంచో ఉంది. నేను దుల్కర్ తో ఒక సినిమా చేయాలి. . కొన్ని కారణాల వల్ల దాదాపు మూడేళ్లు పట్టింది మనాలి, ధర్మశాల ఇలా ఎన్నో అద్భుతమైన లోకేషన్‌లో వందమంది క్రూ తో కలిసి ఈ సినిమాని షూట్ చేశాము. గౌతమ్ మేనన్ రాజేంద్రప్రసాద్ , రాగ్ మయూర్ ఇలా చాలా పెద్ద కాన్వాస్ ఉంది. వరకు ఇది బాహుబలి లాంటి ప్రాజెక్టు. ఈ సినిమా చూస్తున్నప్పుడు మీకు ప్రతిసారి సర్ప్రైజ్ ఎలిమెంట్స్ వస్తూనే ఉంటాయి.రివ్యూస్ నచ్చితేనే సినిమాకి వెళ్ళమని చెప్పారు.

**అంత నమ్మకం ఏమిటి?**

సినిమాకి ఆడియన్స్ న్యాయ నిర్ణేతలు. రివ్యూస్ ఎలా వచ్చిన సరే వాటిని మేము యాక్సెప్ట్ చేస్తాము. సినిమాలో ఏముందో జెన్యూన్‌గా అదే చెప్తారని నమ్ముతున్నాను.. ఈ సినిమా చూసి నేను విజువల్ గా పెద్ద సినిమాలు కూడా హ్యాండిల్ చేయగలనని నమ్మకాన్ని ప్రేక్షకులు కల్పిస్తే చాలా హ్యాపీగా ఫీలౌతాను.

రాగ్ మయూర్ మీ లక్కీ చార్మ్ నా?నా మూడు సినిమాల్లో తను ఉన్నాడు. శుభంలో చాలా సర్ప్రైజ్ గా తన క్యారెక్టర్ కుదిరింది. పరదా లో కూడా తన క్యారెక్టర్ చాలా అద్భుతంగా ఉంటుంది.



ప్రవీణ్ కాండ్రేగుల

**ట్రైలర్ కి ఎలాంటి రెస్పాన్స్ వచ్చింది?**


ట్రైలర్ కి చాలా అద్భుతమైన రెస్పాన్స్ ఉంది. ఇండస్ట్రీలో ఉన్న దాదాపు అందరూ కూడా చాలా పాజిటివ్‌గా రెస్పాన్స్ రెస్పాండ్ అవుతున్నారు.ఈ సినిమాని కొత్తగా ప్రమోట్ చేయాలని ఆలోచన ఎప్పటినుంచో ఉండింది. అనుపమ థియేటర్స్ కి వెళ్లి పరదా వేసుకుని రీల్స్ చేసి రిలీజ్ చేయడం, అలాగే వైజాగ్ లో ర్యాలీ చేయడం ఇవన్నీ కూడా తన భుజాన వేసుకుని నడిపిస్తుంది. సినిమా మాకు అంత నమ్మకాన్ని ఇచ్చింది. చాలా మంచి సినిమా తీశాం. జనాల్లోకి తీసుకువెళ్తే కచ్చితంగా ఆదరిస్తారు అనే నమ్మకంతో ముందుకు వెళుతున్నాం.

17-08pg10.qxd:17-08pg10.qxd 1/1/02 6:05 AM Page 1



# ఆసియా కప్‌లో సెంచరీల హీరోస్

## నంబర్ 1 గా శ్రీలంక జయసూర్య






**న్యూఢిల్లీ:** ఆసియా కప్ 2025 ప్రారంభం కావడానికి ఇక నెల కంటే తక్కువ సమయమే ఉంది. సెప్టెంబర్ 9న ఈ టోర్నమెంట్ ప్రారంభం కానుంది. ఇది ఆసియా కప్‌కు 17వ ఎడిషన్. గతంలో చాలాసార్లు వన్డే ఫార్మాట్‌లో జరగగా ఈసారి టీ20 ఫార్మాట్‌లో జరగనుంది. ఆసియా కప్ చరిత్రలో అత్యధిక సెంచరీలు సాధించిన ఆటగాళ్ల రికార్డును శ్రీలంక దిగ్గజం సనత్ జయసూర్య పేరు మీద ఉంది. ఈ జాబితాలో టాప్5లో ఒక భారతీయ స్టార్ ఆటగాడి పేరు కూడా ఉంది. శ్రీలంక మాజీ డాషింగ్ బ్యాట్స్‌మెన్ సనత్ జయసూర్య ఈ జాబితాలో మొదటి స్థానంలో ఉన్నాడు. ఆయన ఆసియా కప్‌లో ఆడిన 25 మ్యాచ్‌లలో 6 సెంచరీలు సాధించాడు. ఈ క్రమంలో 53.04 సగటుతో 1220 పరుగులు చేశాడు. జయసూర్య దూకుడుగా ఆడే తన శైలితో శ్రీలంకకు చాలా విజయాలను అందించాడు. అలాగే భారత్ స్టార్ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీ ఈ జాబితాలో రెండో స్థానంలో ఉన్నాడు. కోహ్లీ ఆసియా కప్‌లో ఆడిన 16 మ్యాచ్‌లలో 4 సెంచరీలు సాధించాడు. ఈ సెంచరీలు 61.83 అద్భుతమైన సగటుతో 742 పరుగులుగా నమోదయ్యాయి. ఇందులో పాకిస్తాన్‌పై 183 పరుగుల ఇన్నింగ్స్ సాధించిన రికార్డు కూడా ఉంది. అలాగే శ్రీలంక మాజీ కెప్టెన్, వికెట్ కీపర్ కుమార్ సంగక్కర ఈ జాబితాలో మూడో స్థానంలో ఉన్నాడు. సంగక్కర 24 మ్యాచ్‌లలో 4 సెంచరీలు చేసి 48.86 సగటుతో 1075 పరుగులు సాధించారు. పాకిస్తాన్ ఆల్‌రౌండర్ షోయబ్ మాలిక్ ఈ జాబితాలో నాలుగో స్థానంలో ఉన్నాడు. మాలిక్ 17 మ్యాచ్‌లలో 3 సెంచరీలు చేసి, 65.50 మంచి సగటుతో 786 పరుగులు చేశారు. శ్రీలంక బ్యాట్స్‌మెన్ లహిరు తిరిమన్నే ఐదో స్థానంలో ఉన్నాడు. తిరిమన్నే కేవలం 8 మ్యాచ్‌లలోనే 2 సెంచరీలు సాధించి, 45.37 సగటుతో 363 పరుగులు చేశాడు. కాగా టీ20 ఫార్మాట్‌లో సెంచరీలు కొట్టడం కష్టమే అయింది. ఆసియా కప్ గతంలో 2016, 2022లో టీ20 ఫార్మాట్‌లో జరిగింది. ఈ ఫార్మాట్‌లో కేవలం ఇద్దరు ఆటగాళ్లు మాత్రమే సెంచరీలు సాధించారు. హాంకాంగ్ కు చెందిన బాబర్ హయత్ 5 మ్యాచ్‌లలో ఒక సెంచరీ, 47 సగటుతో 122 పరుగులు చేశాడు. విరాట్ కోహ్లీ 10మ్యాచులు ఆడి ఒక సెంచరీ, 85.80 సగటుతో 429 పరుగులు చేశాడు.

# డబ్ల్యూటిటి వియంటియాన్ ఛాంపియన్‌గా



**న్యూఢిల్లీ:** డబ్ల్యూటిటి ఫీడర్ వియంటియాన్ ఛాంపియన్‌గా భారత్ టేబుల్ టెన్నిస్ స్టార్ సత్యన్ జ్ఞానశేఖరన్ నిలిచాడు. టోర్నమెంట్‌లో రెండవ సీడ్ అయిన జ్ఞానశేఖరన్, ఫీడర్ వియంటియాన్‌లో పురుషుల సింగిల్స్ టైటిల్‌ను గెలుచుకోవడం ద్వారా అద్భుతమైన ఫామ్‌లోకి వచ్చాడు. జపాన్‌కు చెందిన టాప్ సీడ్ రియోచి యోషియామాతో శనివారం జరిగిన పోరులో, సాథియన్ ఫైనల్‌లో ఆధిపత్య ప్రదర్శన ఇచ్చాడు. తన ప్రత్యర్థిని 3-0 (11-4, 11-6, 12-10) తేడాతో ఓడించి అద్భుతమైన విజయం సాధించాడు. ఈ టోర్నమెంట్ ఆగస్టు 11-15, 2025 వరకు లావోస్‌లోని వియంటియాన్‌లోని ఐటిఇసిసి మాల్‌లో జరిగింది. ఈ విజయం అతనికి ఛాంపియన్‌షిప్‌ను ఖరారు చేయడమే కాకుండా కీలకమైన ర్యాంకింగ్ పాయింట్లు మరియు 30,000 ఈవెంట్ నుండి ప్రైజ్ మనీని కూడా అందించింది. కాగా ఈ తాజా విజయం సత్యన్ సాధించిన మరో ముఖ్యమైన విజయానికి దగ్గరగా ఉంది. కొన్ని వారాల క్రితం, అతను ఆకాష్ పాల్‌తో కలిసి డబ్ల్యూటిటి కాంటెండర్ లాగోస్‌లో పురుషుల డబుల్స్ టైటిల్‌ను గెలుచుకున్నాడు. 3-0 స్కోరుతో బలమైన ఫ్రెంచ్ ద్వయం జూల్స్ రోలాండ్ మరియు లియో డి నోడ్రెస్ట్‌పై వారి విజయం సత్యన్ యొక్క బహుముఖ ప్రజ్ఞ మరియు నైపుణ్యాన్ని ప్రదర్శించింది, సింగిల్స్ మరియు డబుల్స్ ఫార్మాట్లలో రాణించగల అతని సామర్థ్యాన్ని ఈ ఛాంపియన్‌షిప్ హైలైట్ చేసింది.




# సిన్సినాటి ఓపెన్‌లో.. సబలెంకా ఓటమి

## ప్రతీకారం తీర్చుకున్న రైబాకినా

**న్యూఢిల్లీ:** సిన్సినాటి ఓపెన్ 2025లో ప్రపంచ నెంబర్ వన్ క్రీడాకారిణి, టాప్ సీడ్ సబలెంకా సంచలన ఓటమి చవిచూసింది. 2022 వింబుల్డన్ విజేత రైబాకినా సబలెంకాను ఓడించి సెమీఫైనల్‌కు చేరుకుంది. దీంతో తన 12 మ్యాచ్‌ల వ్యక్తిగత పోటీలో ఐదవ విజయాన్ని సాధించినట్లయింది. రెండు నెలల క్రితం బెర్లిన్‌గ్రాస్‌లో సబలెంకా చేతిలో జరిగిన ఓటమికి ఈ విజయంతో ప్రతీకారం తీర్చుకుంది. శనివారం జరిగిన డబ్ల్యూటిఎ మరియు ఎటిపి సిన్సినాటి ఓపెన్ క్వార్టర్ ఫైనల్స్‌లో ఎలెనా రైబాకినా 6-1, 6-4 తేడాతో టాప్ సీడ్ అరినా డిఫెండింగ్ ఛాంపియన్ సబలెంకాను ఓడించింది. రైబాకినా 11 ఏస్‌లు కొట్టి సబలెంకాను చిత్తు చేసి తన తొలి సిన్సినాటి సెమీఫైనల్‌ను సాధించింది. ఈ సీజన్‌లో ఆడిన చివరి మూడు మ్యాచ్‌ల్లో స్వియాటెక్‌ను గెలుచుకుంది. ఆమె రెండవ సెట్‌లో కజకిస్తాన్‌పై తన పట్టును నిలుపుకుంది, సబలెంకా రెండు గేమ్‌లు ఆడింది, రైబాకినా ఏస్‌లతో రెండు బ్రేక్ పాయింట్లను సేవ్ చేసి సెట్ మరియు 53 ఆధిక్యంలో ఉంది. ఇక 34వ ర్యాంక్‌లో ఉన్న మాజీ ప్రపంచ నంబర్ వన్ కాలిన్స్ కయా చివరి ఆటలో నాలుగు మ్యాచ్ పాయింట్లను కాపాడుకున్న తర్వాత, చివరకు సిన్సినాటి ఫైనల్ ఫోర్‌లోకి ప్రవేశించింది. అయితే ఆమెను ఓడించడానికి స్వియాటెక్‌కు 93 నిమిషాల ఐదు మ్యాచ్ పాయింట్లు అవసరం అయ్యాయి. కానీ మూడవ సీడ్ స్వియాటెక్, 30 సెల్సియస్ ఉష్ణోగ్రతలను తట్టుకుని, చివరకు విజయం సాధించి ఈ సీజన్‌లో తన నాల్గవ 1000స్థాయి సెమీఫైనల్‌కు చేరుకుంది.

# చెన్నై గ్రాండ్ మాస్టర్స్‌లో టైబ్రేక్‌లో అర్జున్ ఓటమి

## రెండో రన్నరప్‌తో సరి



**న్యూఢిల్లీ:** చెన్నై గ్రాండ్ మాస్టర్స్ 2025లో భారత్ గ్రాండ్ మాస్టర్ ఎరిగేసి అర్జున్ రెండవ రన్నరప్‌గా నిలిచాడు. సూపర్ బిలీ టోర్నమెంట్, చెన్నై గ్రాండ్ మాస్టర్స్ టోర్నమెంట్ చివరి రౌండ్‌లో డ్రా చేసుకోవడంతో అర్జున్ ఏకైక రెండవ స్థానంలో నిలిచే అవకాశాన్ని కోల్పోయాడు. అతను ఫామ్‌లో ఉన్న కార్తికేయన్ మురళితో 49-మూవ్‌ల డ్రా ఆడి, తొమ్మిది ఆటల్లో 5 పాయింట్లతో నెదర్లాండ్స్‌కు చెందిన కార్తికేయన్, అనిష్ గిరితో కలిసి రెండవ స్థానంలో నిలిచాడు. ఎనిమిది వరుస మ్యాచ్‌ల డ్రాలకు ముగింపు పలికిన అనిష్, తన తోటి దేశస్థుడు జోర్డెన్ వాన్ ఫారెస్ట్‌తో జరిగిన చివరి రౌండ్‌లో ఘన విజయం సాధించి, రెండవ స్థానంలో ఉన్న ఇద్దరు భారతీయ ఆటగాళ్లతో జతకట్టాడు. అయితే, డచ్ నంబర్ 1 ఆటగాడు టైబ్రేక్‌లలో అర్జున్ మరియు మురళి ఇద్దరినీ ఓడించి, మాస్టర్స్ విభాగంలో రన్నరప్ స్థానాన్ని దక్కించుకున్నాడు, దీంతో అర్జున్ అదే టైబ్రేక్ నియమం ఆధారంగా తోటి భారతీయుడి కంటే ముందు మూడవ స్థానంలో నిలిచాడు. ఇక ఇతర మ్యాచ్‌లలో, నిహాల్ సరిన్ ప్రణవ్ జు పై క్లినికల్ విజయాన్ని నమోదు చేసి 4.5/9 పాయింట్లతో టోర్నమెంట్‌ను టాప్ 5లో ముగించాడు. అయితే విదిత్ గుజరాతీ 4/9 పాయింట్లతో 7వ స్థానంలో నిలిచాడు. ఛాలెంజర్ టైటిల్ గెలుచుకున్న ఎం ప్రాణేష్ ఛాలెంజర్స్ విభాగంలో ఎం. ప్రాణేష్ తన చివరి రౌండ్ మ్యాచ్‌లో ఓటమిని ఎదుర్కొన్నప్పటికీ టైటిల్‌ను కైవసం చేసుకున్నాడు, అతని సమీప ప్రత్యర్థి అభిమన్యు పురాణిక్ కూడా తొమ్మిదవ రౌండ్‌లో ఓటమిని ఎదుర్కొని, టైగా రెండవ స్థానంలో నిలిచాడు.

# స్క్వాష్ బేగా ఓపెన్‌లో.. ఫైనల్‌కు అనహాత్




**న్యూఢిల్లీ:** ఎన్ఎస్‌డబ్ల్యూ స్క్వాష్ బేగా ఓపెన్।-2025లో భారత్ అథ్లెట్ అనహత్ సింగ్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. ఐదు గేమ్‌ల సెమీఫైనల్ మ్యాచ్‌లో ఆమె ఈజిప్ట్‌కు చెందిన నూర్ ఖఫాగీని ఓడించింది. ఆస్ట్రేలియాలో శనివారం జరిగిన పిఎస్ఎ టూర్ కాపర్ ఈవెంట్, ఎన్ఎస్‌డబ్ల్యూ బేగా ఓపెన్‌లో భారత ఏస్ స్క్వాష్ క్రీడాకారిణి అనహత్ సింగ్ ఈజిప్టుకు చెందిన నూర్ ఖఫాగీపై ఐదు గేమ్‌ల ఘన విజయంతో ఫైనల్‌కు దూసుకెళ్లాడు. 54 నిమిషాల పాటు సాగిన అలసిపోయిన సెమీఫైనల్ మ్యాచ్‌లో అనాహత్ ఒక గేమ్‌లో వెనుకబడిన తర్వాత బలంగా పుంజుకుని ఖఫాగీని 10-12, 11-5, 11-5, 10-12, 11-7తో ఓడించాడు. ఈజిప్షియన్ క్రీడాకారిణి మ్యాచ్‌ను స్వల్ప ఆధిక్యంతో ప్రారంభించింది, దానిని అనాహత్ నెమ్మదిగా వెనక్కి నెట్టి, ప్రారంభ గేమ్‌లో డ్యూస్‌ను బలవంతంగా కొట్టినా ఆమె దానిని కొనసాగించలేక నూర్ చేతిలో చివరి రెండు పాయింట్లను కోల్పోయింది. అయితే టాప్ సీడ్ అనహత్ బలంగా పుంజుకుని, తదుపరి రెండు గేమ్‌లను సౌకర్యవంతమైన తేడాతో గెలిచి మ్యాచ్‌లో తొలిసారి ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. కానీ ఆ తర్వాత ఈజిప్ట ప్లేయర్ వరుసగా ఐదు పాయింట్లు గెలుచుకుంది. అదే సమయంలో మూడు మ్యాచ్ బంతులను ఆదా చేసే ప్రయత్నంలో నిర్ణయాత్మక ఆటలో భారత క్రీడాకారిణి మరో మూడు మ్యాచ్‌ల బంతి అవకాశాలను పొందింది, ఈసారి ఆమె ఖఫాగీకి తిరిగి వచ్చి మొదటి మ్యాచ్ బంతిని 11-7తో గోల్‌గా మార్చడానికి అవకాశం ఇవ్వలేదు.

# వాణిజ్యం




## అంతర్జాతీయ విపణికి 4 ఎస్‌యువిలు!

**ముంబయి, ఆగస్టు 16:** మహీంద్రా చివరకు తన నాలుగు కొత్త విజన్ కాన్సెప్ట్ ఎస్‌యువీలను ఆవిష్కరించింది. ఇవి బ్రాండ్ కొత్త ఎన్‌యూఐక్యూ మాడ్యులర్ మోనోకోక్ ప్లాట్‌ఫామ్ ఆధారంగా రూపొందించారు. ఈ ఎస్‌యువి ల ఉత్పత్తికి సిద్ధంగా ఉన్న వెర్షన్లు 2027లో రావడం ప్రారంభిస్తాయి. ఆటోమేకర్ ఇంకా ప్రతి మోడల్ పూర్తి వివరాలను వెల్లడించనప్పటికీ, మహీంద్రా విజన్ ఎస్ కాన్సెప్ట్ స్కార్పియో కుటుంబంలో చేరే అవకాశం ఉంది. పంద్రాగస్టు సందర్భంగా కంపెనీ తన గ్లోబల్ విజన్ 2027ను ప్రదర్శించింది. దీని కింద ఎన్‌యు ఐక్యూ ప్లాట్‌ఫారమ్ ఆధారంగా నాలుగు కొత్త ఎస్‌యువిలు తయారు చేయనుంది కంపెనీ. అవి ప్రపంచ స్థాయి డిజైన్‌తో పాటు ఫీచర్లు, భద్రత ఫీచర్స్ ఉంటాయి. ఈ సందర్భంగా కంపెనీ విజన్‌ఎస్, విజన్‌టి, విజన్ ఎస్పెక్స్‌టి, విజన్ ఎక్స్ వంటి నాలుగు రాబోయే ఎస్‌యువిల కాన్సెప్ట్ మోడళ్లను కూడా ఆవిష్కరించింది. ఈ వాహనాలన్నీ కొత్త ఎన్‌యుఐక్యూ ప్లాట్‌ఫారమ్‌పై తయారు అవుతాయి. కంపెనీ వాటిని ప్రపంచవ్యాప్తంగా మార్కెట్లలో పరిచయం చేస్తుంది. ఈ సందర్భంగా మహీంద్రా ఆటోమోటివ్ బిజినెస్ (నియమిత) ప్రెసిడెంట్, మహీంద్రా ఎలక్ట్రిక్ ఆటోమొబైల్ మేనేజింగ్ డైరెక్టర్ ఆర్. వేలుస్వామి మాట్లాడుతూ ఎన్‌యుక్యూఐ అనేది ప్రపంచవ్యాప్తంగా మహీంద్రా ఎస్‌యువి భవిష్యత్తు కోసం రూపొందించిన ఒక వ్యూహాత్మక ప్రణాళిక. ఈ ప్లాట్‌ఫామ్ మాడ్యులర్, మల్టీఎనర్జీ నిర్మాణంతో రూపొందింది. అందుకే తాము వివిధ రకాల టాప్ హాట్స్, పవర్‌ట్రెయిన్లతో కొత్త ఆవిష్కరణలు చేయగలుగుతున్నామని చెప్పారు. అంతేకాకుండా, ఇది మహీంద్రా ఎస్‌యువిల స్వభావాన్ని నిలుపుకుంటుందని స్పష్టం చేశారు. ఎన్‌యుక్యూఐ ప్లాట్‌ఫామ్ భవిష్యత్ తరాల ఎస్‌యువిలకు పునాది అని, ఇది వినియోగదారులకు రాజీ పడాల్సిన అవసరం లేకుండా, కోరుకునే ప్రీమియం ఎస్‌యువిని అందిస్తుందని వివరించారు.

## దీపావళి నుంచి రెండు శ్లాబుల్లోనే 90% వస్తువులు!

### ఇక సామాన్యులకు అందుబాటులో నిత్యావసరాలు




**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** జీఎస్టీలో మార్పులు చేయడం ద్వారా సామాన్యులకు, చిన్న, మధ్య తరగతి వ్యాపారులకు భారీగా ఉపశమనం కల్పించనున్నట్లు మోడీ తన స్వాతంత్ర్యదినోత్సవ ప్రసంగంలో తెలిపారు. కేంద్రం తాజాగా జీఎస్టీలో రెండు శ్లాబుల విధానాన్ని ప్రతిపాదించింది. ఈ విధానంలో వస్తుసేవలను రెండు శ్లాబులుగా విభజించి 5 శాతం, 18 శాతం పన్నులు వసూలు చేయనున్నారు. ప్రస్తుతం 12% శ్లాబ్‌లో ఉన్న 99% వస్తువులు.. 5% పన్ను శ్రేణిలోకి, ప్రస్తుతం 28%పన్ను శ్లాబులో ఉన్న వస్తు సేవల్లో 90%. 18%పన్ను రేటుకు మారనున్నాయి. దీంతో వస్తుసేవల ధరలు తగ్గుతాయి. టూత్ పేస్ట్, టూత్ పౌడర్, హెయిర్ ఆయిల్, సబ్బులు, లిక్విడ్ సోప్స్, గొడుగులు, కుట్టు మెషీన్లు, ప్రాసెస్డ్ ఫుడ్, కండెన్స్‌డ్ మిల్క్, శీతలీకరించిన కూరగాయల వంటి ప్యాకేజ్డ్ ఫుడ్స్, ప్రెజర్ కుక్కర్లు, వాటర్ ఫిల్టర్లు, ప్యూరిఫయర్లు(నాన్ ఎలక్ట్రానిక్) ఎలక్ట్రానిక్ ఐరన్స్, కంప్యూటర్లు, గీజర్లు, వాక్యూమ్ క్లీనర్లు (నాన్ కమర్షియల్), రెడీమేడ్ దుస్తులు, రూ.500-1000లోపు ఉన్న చెప్పులు, షూస్, పలు రకాల వ్యాక్సిన్లు, డయాగ్నోస్టిక్ కిట్లు, కొన్ని రకాల ఆయుర్వేద ఔషధాలు, జామెట్రీ బాక్సులు, మ్యాప్‌లు, గ్లోబ్‌లు, సోలార్ వాటర్ హీటర్లు, అల్యూమినియం, స్టీల్ వంటపాత్రలు, నాన్ కిరోసిన్ స్టవ్‌లు, సైకిళ్లు, ప్రజా రవాణా వాహనాలు, వ్యవసాయ పరికరాలు, వెండింగ్ మెషీన్లు, గ్లేజ్డ్ టైల్స్ (లగ్జరీ కానీ వేరియంట్లు), సిమెంట్, రెడీ మిక్స్ కాంక్రీట్, ఏసీ, టీవీ, రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మెషీన్లు, డిష్ వాషర్లు, కార్లు, మోటార్ సైకిల్ సీట్లు, సైకిళ్లు, వ్యవసాయ వాహనాలకు వాడే రబ్బర్ టైర్లు, ప్లాస్టర్, ప్రొటీన్ సప్లిమెంట్లు, షుగర్ సిరప్‌లు, అరోమా కాఫీ, కాఫీ ఉత్పత్తులు, టాంపర్డ్ గ్లాస్, అల్యూమినియం ఫాయిల్, రేజర్లు, ప్రింటర్లు, మ్యానిక్యూర్/పెడిక్యూర్ కిట్లు, బీమా ప్రీమియం తగ్గనున్నాయి. ఇక, సేవల రంగంపై 18 శాతం జీఎస్టీ విధించే అవకాశం ఉంది.

## తొలిరోజే 1.4 లక్షల 'ఫాస్టాగ్'ల కొనుగోలు!




**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** స్వాతంత్ర్య దినోత్సవం నుంచి దేశంలో ఫాస్టాగ్ టోల్ చెల్లింపు విధానంలో పెనుమార్పులు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. తరచూ ప్రయాణించే వారికి మరింత సులభ, చౌక హైవే ప్రయాణాన్ని కల్పించేందుకు కొత్తగా ఫాస్టాగ్ వార్షిక పాసును నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఎన్‌హెచ్ఏఐ) అందుబాటులోకి తెచ్చింది. ప్రైవేట్ కార్లు, జీపులు, వ్యాన్ల కోసం ప్రవేశపెట్టిన రూ.3,000 వార్షిక హైవే టోల్ పాసు అమల్లోకి వచ్చింది. దేశవ్యాప్తంగా ఉన్న జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేలలోని సుమారు 1,150 టోల్ ప్లాజాల్లో వార్షిక పాస్ సౌకర్యాన్ని ఎన్‌హెచ్ఏఐ విజయ వంతంగా అమలు చేసింది. తొలి రోజు సాయంత్రం 7 గంటల వరకు దాదాపు 1.4 లక్షల మంది వినియోగదారులు వార్షిక పాస్‌ను కొనుగోలు చేసి యాక్టివేట్ చేసుకున్నట్లు ఎన్‌హెచ్ఏఐ వెల్లడించింది. అదేవిధంగా టోల్ ప్లాజాల్లో దాదాపు 1.39 లక్షల లావాదేవీలు నమోదైనట్లు తెలిపింది. ఈ వార్షిక పాస్ తీసుకున్న వినియోగ దారులు ఎస్ఎమ్ఎస్ ద్వారా జీరో టోల్ మెసేజ్ అందుకుంటున్నట్లు ఎన్‌హెచ్ఏఐ వివరించింది. ప్రైవేట్ కార్లు, జీపులు, వ్యాన్లకు మాత్రమే ఈ వార్షిక ఫాస్టాగ్ పాస్ వర్తిస్తుంది. ఎన్‌హెచ్ఏఐ నిర్వహించే జాతీయ హైవేలు, ఎక్స్‌ప్రెస్‌వేలపైన టోల్ చార్జీలు చెల్లించేందుకు ఒకేసారి డబ్బు చెల్లించి ఫాస్టాగ్ వార్షిక పాసును తీసుకోవచ్చు. ఈ పథకం కింద వాహన యజమానులు ఒకేసారి రూ. 3,000 చెల్లించాల్సి ఉంటుంది. ఏడాదిపాటు ఎన్‌హెచ్ఏఐ నిర్దేశించిన జాతీయ రహదారుల్లో 200 వరకు టోల్ ప్లాజాలను దాటవచ్చు. ఒకవేళ గరిష్ఠ పరిమితి 200 టోల్ క్రాసింగ్‌లు ఏడాదిలోపలే ముగిసిపోతే ఆటోమేటిక్‌గా సాధారణ విధానంలోకి ఫాస్టాగ్ మారి పోయి డబ్బు చెల్లించి టోల్ దాటవలసి ఉంటుంది. వార్షిక ఫాస్టాగ్ పాసు కొనేందుకు వాహనదారులు తమవాహన నంబరు, ఫాస్టాగ్ ఐడీ ఉపయోగించి రాజ్‌మార్గ్ యాత్ర యాప్ లేదా ఎన్‌హెచ్ఏఐ/ఎంఒఆర్‌టీహెచ్ వెబ్‌సైట్‌లోకి లాగిన్ అవ్వాలి. తమ ఫాస్టాగ్ యాక్టివ్‌గా, సక్రమంగా ఇన్‌స్టాల్ అయి ఉందో లేదో ధ్రువీకరించుకోవాలి. యూపీఐ, డెబిట్ లేదా క్రెడిట్ కార్డు లేదా నెట్ బ్యాంకింగ్ ద్వారా ఆన్‌లైన్‌లో రూ. 3,000 చెల్లించాలి. పాసు యాక్టివేట్ అవుతుంది. యూజర్లకు ఎస్ఎంఎస్ ద్వారా కన్ఫర్మేషన్ మెసేజ్ అందుతుంది. ఫాస్టాగ్ వార్షిక పాసు ఇతరులకు బదిలీ కాదు. రిజిస్టర్డ్ వాహనానికి మాత్రమే పనిచేస్తుంది. అంతేగాక ఈ పాస్‌ను ఒకసారి కొనుగోలు చేస్తే మళ్లీ డబ్బు వాపసు వచ్చే అవకాశం ఉండదు.

## ఐపిఒకు వస్తున్న ఆర్ఎస్‌బి రిటైల్ ఇండియా!

**ముంబయి, ఆగస్టు 15:** ఆర్ఎస్ బ్రదర్స్, సౌత్ ఇండియా షాపింగ్ మాల్ పేర్లతో రిటైల్ అవుట్‌లెట్లను నిర్వహిస్తున్న ఆర్ఎస్‌బీ రిటైల్ ఇండియా లిమిటెడ్..స్టాక్ మార్కెట్లోకి అడుగుపెట్టడానికి సిద్ధమవుతున్నది.

ఇందుకు సంబంధించి మార్కెట్ నియంత్రణ మండలి సెబీకి దరఖాస్తుచేసుకున్నది కూడా. ఈ ఐపీవో ద్వారా రూ.1,500 కోట్ల వరకు నిధులను సమీకరించాలని యోచిస్తున్నది. దీంట్లో తాజా ఈక్విటీలను జారీ చేయడంతో రూ.500 కోట్లు, ఆఫర్ ఫర్ సేల్ రూట్‌లో ప్రమోటర్లకు చెందిన 2.98 కోట్ల షేర్లను అమ్మకానికి పెట్టింది. ఇలా సేకరించిన నిధుల్లో రూ.275 కోట్లను రుణాల చెల్లింపుల కోసం, మరో రూ.118 కోట్లను నూతన స్టోర్లను ఏర్పాటు చేయడానికి వినియోగించనున్నది. ప్రస్తుతం సంస్థకు తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటకల్లో 22 నగరాల్లో 73 స్టోర్లను నిర్వహిస్తున్నది.

సౌత్ ఇండియా షాపింగ్ మాల్, ఆర్ఎస్ బ్రదర్స్, కాంచీపురం నారాయణి సిల్క్స్, డీప రాయల్, వాల్యూ జోన్ హైపర్ మార్ట్ పేర్లతో అవుట్‌లెట్లను నిర్వహిస్తున్నది. 202425 ఆర్థిక సంవత్సరంలో రూ.2,694 కోట్ల ఆదాయంపై రూ.104.4 కోట్ల నికర లాభాన్ని గడించింది.

దేశీయ రిటైల్ రంగం అంచనాలకుమించి రాణిస్తున్నదని, గడిచిన ఆర్థిక సంవత్సరానికిగాను రూ.92.6 లక్షల కోట్లుగా నమోదైంది. దీంట్లో దుస్తులు, యాక్సెసరీస్ రూ.6.90 లక్షల కోట్లుగా ఉన్నది.

## వడ్డీరేట్లు తగ్గించిన 3 బ్యాంకులు!




**ముంబయి, ఆగస్టు 16:** దేశంలోని ప్రముఖ బ్యాంకులైన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండి యా, బ్యాంక్ ఆఫ్ బరోడా, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ తమ కస్టమర్లకు గుడ్ న్యూస్ తెలిపాయి. ఎందుకంటే మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ ఆధారిత రుణ రేటును (ఎంసిఎల్ఆర్) తగ్గిస్తున్నట్లు ప్రకటించాయి. దీంతో లోన్ తీసుకోవాలనుకుంటున్న వారికీ, ఇప్పటికే ఫ్లోటింగ్ రేట్ లోన్లు తీసుకున్న వారికీ ఇది శుభవార్త అని చెప్పవచ్చు. వడ్డీ రేట్లు తగ్గితే నెలవారీ ఈఎంఐల భారం కొంత తగ్గనుంది. ప్రధానంగా హౌసింగ్ లోన్, కార్ లోన్, పర్సనల్ లోన్ తీసుకునే వారికి ఇది ఎక్కువగా ఉపయోగపడుతుంది. అయితే ఈ కొత్త రేట్లు ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చాయనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం. ఎంసిఎల్ఆర్ అనేది బ్యాంకులు ఒక లోన్‌కు కనీసంగా వసూలు చేయగల వడ్డీ రేటు. దీన్ని బ్యాంకులు తమ ఖర్చులు, ఆర్బీఐ రెపో రేటు ఆధారంగా నిర్ణయిస్తాయి. ప్రధానంగా ఈ బ్యాంకుల్లోహోం లోన్ తీసుకుంటే ఎక్కువగా ఫ్లోటింగ్‌రేటు మీద ఆధారపడుతుంది. కాబట్టి ఇది 8.80% నుంచి 8.75%కి తగ్గడం మంచి పరిణామం. రీఫైనాన్స్ చేయాలంటే చేసుకునే అవకాశం ఉంటుంది. ఈ మూడు ప్రధాన బ్యాంకులు వడ్డీరేట్లు తగ్గించాయంటే, మార్కెట్‌లో ఇతర బ్యాంకులు కూడా వడ్డీ రేట్లను క్రమంగా తగ్గించే అవకాశం ఉంది

## విదేశీ చిప్‌లపై ట్రంప్ ట్యారిఫ్ వడ్డన

**వాషింగ్టన్, ఆగస్టు 16:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సెమీకండక్టర్ల దిగుమతులపై కఠిన వైఖరి అవలంబించనున్నారు. విదేశాల నుంచి వచ్చే చిప్‌లపై భారీ సుంకాలను విధించేందుకు సిద్ధమవుతున్నట్లు ఆయన స్వయంగా వెల్లడించారు. వచ్చే వారం లేదా ఆ తర్వాత వారంలోనే దీనిపై అధికారిక ప్రకటన వెలువడుతుందని ట్రంప్ స్పష్టం చేశారు. ఈ నిర్ణయంతో శాంసంగ్ ఎలక్ట్రానిక్స్, ఎస్‌కే హైనిక్స్ వంటి దక్షిణ కొరియా టెక్ దిగ్గజాలు అమెరికా విధానాలతో ఆందోళనలో పడ్డాయి.



అమెరికాలో సెమీకండక్టర్ల తయారీని ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. మొదట తక్కువ స్థాయిలోనే సుంకాలు ఉంటాయి. విదేశీ కంపెనీలు అమెరికాకు వచ్చి ఫ్యాక్టరీలు నిర్మించడానికి ఇది ఒక అవకాశం. నిర్దిష్ట గడువులోగా ఇక్కడ తయారీ ప్రారంభించకపోతే, ఆ తర్వాత చాలా ఎక్కువ మొత్తంలో సుంకం చెల్లించాల్సి ఉంటుందని ఆయన వివరించారు. గత వారం కూడా ట్రంప్ మాట్లాడుతూ, చిప్‌లపై దాదాపు 100 శాతం వరకు టారిఫ్ విధించే అవకాశం ఉందని సంకేతాలు ఇచ్చారు. జాతీయ భద్రతకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని భావించినప్పుడు, దిగుమతులను నియంత్రించేందుకు అధ్యక్షుడికి అధికారం కల్పించే ట్రేడ్ ఎక్స్‌ప్యాన్షన్ యాక్ట్ 1962 లోని సెక్షన్ 232ను ఉపయోగించి ఈ సుంకాలను విధించనున్నారు. అలాస్కాలోని యాంకరేజ్‌లో రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ట్రంప్ జరిపిన ఉన్నత స్థాయి సమావేశం ఎటువంటి ఒప్పందం లేకుండానే ముగిసింది. ఉక్రెయిన్‌లో సుదీర్ఘంగా కొనసాగుతున్న యుద్ధానికి ముగింపు పలికేందుకు జరిగిన ఈ చర్చలు ఫలించలేదు. అయితే, భేటీ చాలా ఫలప్రదంగా, నిర్మాణాత్మకంగా జరిగిందని ఇరువురు నేతలు పేర్కొన్నారు. చాలా విషయాలపై ఏకాభిప్రాయం కుదిరినప్పటికీ, కొన్ని కీలక అంశాలపై ఇంకా స్పష్టత రాలేదు. పూర్తి ఒప్పందం కుదిరే వరకు ఏదీ ఖరారైనట్లు కాదని ట్రంప్ సమావేశం అనంతరం వ్యాఖ్యానించారు. 2022 ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌పై రష్యా పూర్తిస్థాయి దండయాత్ర ప్రారంభించిన తర్వాత, యుద్ధాన్ని ఆపేందుకు జరుగుతున్న దౌత్యపరమైన ప్రయత్నాల్లో భాగంగా ఆరేళ్ల తర్వాత ట్రంప్, పుతిన్ సమావేశమవడం గమనార్హం.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.